## One Day National Level Seminar

**On**

## సమకాలీన భారతీయ సాహిత్యంలో మహిళా సాధికారికత చిత్రీకరణ

## *समकालीन भारतीय साहित्य और मीडिया में नारीवाद और लिंग सशक्तिकरण पर प्रवचन*

# The Discourses on Feminism and Gender Empowerment in Contemporary Indian Literature and Media

**(Under Assistance of UGC Autonomous Grant)**

ज्ञान-विज्ञान विमुक्तये


### Editorial Board

**U. Surya Kumar,** Principal – Editor

**Dr. S. Sankar,** Advisor – Editor-in-charge

**Dr. G. Venkata Ramana** **Dr. K. Janakee Devi**

**Smt. B. Subhashini** **Smt. G. Tara Kumari**


**Organised by**


**INTERNAL QUALITY ASSURANCE CELL**
**Akkineni Nageswara Rao College**
**Autonomous & Affiliated to Krishna University**
**Gudivada-521301, Krishna District, Andhra Pradesh**


**ISBN No-978-93-89488-17-3**



**ISBN No-978-93-89488-17-3**

# One Day National Level Seminar

on

## సమకాలీన భారతీయ సాహిత్యంలో మహిళా సాధికారికత చిత్రీకరణ

## *समकालीन भारतीय साहित्य और मीडिया में नारीवाद और लिंग सशक्तिकरण पर प्रवचन*

The Discourses on Feminism and Gender Empowerment in Contemporary Indian Literature and Media

(Under Assistance of UGC Autonomous Grant)

**ORGANISING COMMITTEE**

| | |
|---|---|
| U. Surya Kumar | PRINCIPAL |
| Dr. N. Krishna Mohan | Vice-Principal |
| Dr. P J S Kumar | Director |
| Dr. M. Sivanadh | Additional Director |
| Dr. K. Venu Madhava Rao | IQAC Coordinator |
| Dr. S. Sankar | Advisor |

**Subject Coordinators (HODs)**

| | |
|---|---|
| **English** | Smt. B. Subhashini |
| **Telugu & Sanskrit** | Dr. G. Venkata Ramana |
| **Hindi** | Dr. K. Janaki Devi |
| **WDC** | Smt. G. Tara Kumari |

<><><>

## మాటే గాయమైతే అదే స్త్రీవాదకవిత్వం



సమకాలీన భారతీయ సాహిత్యం మహిళా సాధికారికత అనే అంశం మీద ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొండేపూడి నిర్మల గారు మాట్లాడుతూ "ఆధునిక సమాజంలో మహిళకు దక్కాల్సిన గౌరవం గాని, సమానత్వం గాని, ఆర్థిక స్వాతంత్ర్యం గాని ఇంకా సముచిత స్థానంలో దొరకడం లేదు. భారతీయ సాహిత్యంలో తెలుగు సాహిత్యానికి ఒక గొప్ప స్థానం ఉంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో వచ్చిన సంస్కరణవాదఉద్యమాలలో, వాదాలలో స్త్రీవాద కవిత్వం ఉద్యమం ప్రముఖమైందని చెప్పుకోవచ్చు. స్త్రీకి స్వేచ్ఛ కావాలని చలం పరితపించి సాహిత్యాన్ని వెలువరించారు. అంతకుముందే మహాకవి గురజాడ అప్పారావు గారు దిద్దుబాటు అనే కథలో చదువుకున్న స్త్రీ కమలిని గురించి చెప్పారు. ఆధునిక కాలంలో అయితే స్త్రీవాద కవయిత్రులు బలంగా స్త్రీవాద గొంతుకను వినిపిస్తున్నారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను హత్యలను అత్యాచారాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని వాటిపై పోరాటం జరపాలని తెలిపారు. నేను స్త్రీవాద రచయిత్రిగా మారటానికి గల ప్రధాన కారణం మా మేనమామ అని చెప్పవచ్చు. ఎందుకంటే నా చిన్నతనంలో నా మీద ఎన్నో ఆంక్షలు ఉండేవి. నేను ఎదిగే క్రమంలో కూడా ఆంక్షలు ఇంకా అధికమయ్యాయే గాని తక్కువకాలేదు. వాటన్నిటి నుండి బయట పడాలనే ఒక రోషంతో ఎదిరించాలనే బలమైన సంకల్పంతో నేను రచనా వ్యాసంగానికి పూనుకున్నాను. ఫలితంగా స్త్రీవాద కవిత్వాన్ని బలంగా వినిపించే గొంతుక నయ్యాను. నా కవితల్లో లేబర్ రూమ్ చాలా ప్రాముఖ్యమైనది. చివరిగా విద్యార్థులందరినీ నేను కోరుకునేది ఏమిటంటే స్త్రీలను గౌరవించడం కుటుంబం నుండే నేర్చుకోవాలి. మనల్ని మనం చదువు ద్వారా సంస్కరించుకోవాలి. నలుగురికి మాట్లాడే, హాయిగా బ్రతికే స్వేచ్ఛను ఇవ్వాలి. ఎవరు ఎవరి స్వేచ్ఛకు భంగం కలిగించకూడదు. స్త్రీవాదం కోరుకునేది ఇదే. స్త్రీకి కావాల్సింది స్వేచ్ఛ సమానత్వం ఆర్థిక స్వాతంత్ర్యం. ఇవి మూడు కోరుకున్నట్లుగా స్త్రీకి దొరికిన నాడు స్త్రీ ఒక బలమైన సాధనంగా ఈ సమాజంలో ఎదుగుతుంది. "గురజాడవారన్నట్టు" 'ఆధునిక మహిళ చరిత్ర తిరగ రాస్తుంది' అనేది అక్షర సత్యం అవుతుంది. విద్యార్థినులు అందరూ బాగా చదువుకొని, మీ కాళ్ళ మీద నిలబడి, సమాజాన్ని చైతన్యవంతంగా ముందుకు నడపాలని కోరుకుంటూ, ఈ సదస్సు అలాంటి కొత్త ఆలోచనలకు వేదికవ్వాలని ఆశిస్తున్నాను.

కొండేపూడి నిర్మల

ISBN No-978-93-89488-17-3




I am glad to participate in this One Day National Level Seminar on "The Discourses on Feminism and Gender Empowerment in Contemporary Indian Literature and Media" organized by IQAC, Akkineni Nageswara Rao College, Gudivada. I think this is the right time to discuss a topic like this. Women empowerment is the most crucial point to be noted for the overall development of a country. It is the process that creates power in women to live a happy and respectable life in a society. Women play an important role in the development of a family and society. For a long time women in India remained within the four walls of their household. Women writers like Toru Dutt, Kamala Das, Sarojini Naidu and other writers came up and started appearing in cult anthologies along with a generation of Indian English poets. Their writings support women that they must be given equal opportunities in every field, irrespective of gender. Women can be empowered through education, awareness, literacy and training.

**Prof. N. Usha**
**Krishna University**
**Machilipatnam**

**AKKINENI NAGESWARA RAO COLLEGE**
(with Post - Graduate Courses)
Autonomous & Affiliated to Krishna University
Accredited by NAAC at 'A' level
Aided College by Govt. of A.P., An ISO 9001:2008 Certified Organization

Smt. K. Padmini
Principal
SVU College (Tirupathi)




అందరికీ నమస్కారం. ఈ శీర్షిక యెప్పటికప్పుడు కొత్తదే. అంత పాతది కూడానూ. అందుకే యిన్ని చర్చలు. అసలు అవసరం ఎక్కడ వుంది? ముఖ్యంగా సమాజం. అంటే మనమందరం. సమాన దృక్పథం ఇంటి నుంచే మొదలు కావాలి. మగపిల్లలకి ఆడపిల్లల పట్ల గౌరవభావం పెరిగేలా, ఆడపిల్లలకి ఆత్మస్థైర్యం కలిగేలా పెంచుతూ, ఆడపిల్లలకి సహజసిద్ధమైన అసౌకర్యాల గురించి తెలియచేస్తూ, వాటిని ఎలా అధిగమించాలో నేర్పుతూ పెంచడం నిజంగా ఒక సవాలే. విద్యాసంస్థలలో కూడా స్ఫూర్తిప్రదాతలైన వ్యక్తుల గురించి చెబుతూవుండడం వలన విద్యార్థులు ప్రభావితులు కావడానికి అవకాశాలు ఎక్కువ.

మనుషులను రకరకాలుగా, అంటే రచనల ద్వారా, సినిమాల ద్వారా, వివిధ మాద్యమాల ద్వారా, ప్రభావితం చెయ్యెుచ్చు. ఎక్కువమంది బలహీనతల వలన చెడు వైపు త్వరగా ఆకర్షితులయ్యే ప్రమాదం వుంది కాబట్టి మాధ్యమాల ప్రసారంలో మరింత శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా వుంది. వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వం అనే పదాలకి అర్థం, వాటి విలువ తెలిస్తే, స్త్రీవాదం అనే దానికి తావేవుండదని నా అభిప్రాయం.

-ఆచార్య కాజా పద్మిని

ప్రిన్సిపాల్

SVU కళాశాల, తిరుపతి

ISBN No-978-93-89488-17-3

**AKKINENI NAGESWARA RAO COLLEGE**
(with Post - Graduate Courses)
Autonomous & Affiliated to Krishna University
Accredited by NAAC at 'A' level
Aided College by Govt. of A.P., An ISO 9001:2008 Certified Organization

**Sri. Parvataneni Nageswara Rao**
President

## MESSAGE



6 జనవరి 2020 న  మా అక్కినేని నాగేశ్వరరావు కాలేజ్ గుడివాడలో జరిగే జాతీయ సదస్సులో "సమకాలీన భారతీయ సాహిత్యం, ప్రసార మాధ్యమాలలో మహిళా సాధికారికత చిత్రీకరణ" అనే అంశం మీద  చైతన్య వంతులు, పండితులు,  పరిశోధకులు, స్త్రీ స్వేచ్ఛ కోసం, స్త్రీ ఉనికి కోసం ఆధునిక సాహిత్యంలో, సమాజంలో ఎలాంటి పరిస్థితులున్నాయనే సామాజిక అంశంపై చర్చించుటకు ఒక జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం.

ఇలాటి సదస్సులలో సామాజిక చైతన్యాన్ని వ్యక్తీకరించటమే కాక గుర్తించిన సమస్యల పరిష్కారానికి సూచనలను కూడా చేస్తారని నేను విశ్వసిస్తున్నాను.  మా కళాశాలలో ఈ విధమైన సదస్సులు జరగటం పరిపాటి.

ఇందులో తమ సందేశాన్ని ఇవ్వటానికి వచ్చిన ప్రముఖులకు, పాల్గొంటున్న వారందరికీ మా యాజమాన్యం తరపున స్వాగతం పలుకుతూ, ఈ సదస్సు విజయవంతమవ్వాలని కోరుకుంటున్నాను.

*Sri. Parvataneni Nageswara Rao*
President
A.N.R. College Committee

**AKKINENI NAGESWARA RAO COLLEGE**
(with Post - Graduate Courses)
Autonomous & Affiliated to Krishna University
Accredited by NAAC at 'A' level
Aided College by Govt. of A.P., An ISO 9001:2008 Certified Organization

**Sri. K. S. APPA RAO** **91-8674-242145, 245737, 243950**
**SECRETARY & CORRESPONDENT** **Mobile - 9849047592**

## MESSAGE



Today, women are educated like never before. Most of them are earning more than they did in the past. Several have started their own businesses and people like Melinda Gates and Sudha Murthy have establised themselves as philanthropists with a strong desire to bring about change in society. Even in a coutry like India, which is known for its traditions, women are stepping into all the roles which were once earmarked only for men. It may be space science, literature, administration, law, media or politics.

Anita Desai, Kiran Desai, Arundhati Roy, Jhumpa Lahiri, Shashi Deshpande and the like have established a name for themselves and are lauded nationally and internationally. Most of the women writers question societal norms and patriarchal standards through their writing. Their writings are not just about the domestic space but also deal with broader issues like physical abuse, domination in the name of tradition. To them Feminism is not a badge but a way of life. A feminist wishes to live in a society that supports a sensibility based on reason and fairness irrespective of gender. It is believed *that "an empowered woman lives with dignity. Further she can contribute as a valued partner in sustainable development of the self, families and the nation."*

I congratulate the organisers of the One Day National Level Seminar for choosing an important topic like *"The Discourses on Feminism and Gender Empowerment in Contemporary Indian Literature and Media"*. I am sure that the resource persons and the paper presenters in this seminar will touch upon the material realities of daily conditions of existence, gender issues, as portrayed in Contemporary Indian Literature and Media.

Sri. K. S. APPA RAO
SECRETARY & CORRESPONDENT

**AKKINENI NAGESWARA RAO COLLEGE**
(with Post - Graduate Courses)
Autonomous & Affiliated to Krishna University
Accredited by NAAC at 'A' level
Aided College by Govt. of A.P., An ISO 9001:2008 Certified Organization

**Dr. S. Sankar,** M.A. M.Phil., Ph.D. 944086044
**Advisor** anrcadvisor@gmail.com

==========================================================================



## MESSAGE

It is heartening to learn that Akkineni Nageswara Rao College is organising a National Level Seminar on "The Discourses on Feminism and Gender Empowerment in Contemporary Indian Literature and Media". The intention of the organisers is to bring together resource persons, Academics and Scholars together to share their points of view on feminist discourses. It is hoped that the participants in this Seminar will share their views on the several issues related to gender from an interdisciplinary perspective.

This seminar, may raise key questions related to gender studies, both historical and contemporary. We look forward to see how the participants explore gender issues for a critical understanding of structures of power in family, society and culture. The participants may present their own understanding of "Feminist opposition to women's subordination in the hierarchical order of society and how the forms of resistance are given expression in literature and media." *A Room of One's Own and A Life of One's Own* is the right of Women and the Seminar Presentations may highlight that idea. I wish the organisers a grand success in their undertaking.

*Dr. S. Sankar*
Advisor

**AKKINENI NAGESWARA RAO COLLEGE**
(with Post - Graduate Courses)
Autonomous & Affiliated to Krishna University
Accredited by NAAC at 'A' level
Aided College by Govt. of A.P., An ISO 9001:2008 Certified Organization

**Sri. U. Surya Kumar**
**Principal**

**Cell No- 9440943413**
**Mail Id: - uskmaths@gmail.com**



అక్కినేని నాగేశ్వర రావు కళాశాల IQAC ఆధ్వర్యంలో ఇంగ్లీషు హిందీ తెలుగు శాఖలు, ఉమెన్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో “సమకాలీన భారతీయ సాహిత్యం మహిళా సాధికారికత” అనే అంశంపై జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం చాలా సంతోషించాల్సిన విషయం. ఇది వరకే ఈ విద్యా సంవత్సరంలో ఓ బి ఈ మీద ఒక వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఇలాంటి జాతీయ సదస్సులు జరగటం వల్ల విద్యార్థులలో ఒక కొత్త ఆలోచనలు, చైతన్యం కలిగించే అవకాశముంది. కొత్త పుస్తకాలు చదవాలనే ఆలోచన కూడా విద్యార్థుల్లో రేకెత్తించే అవకాశం ఉంది.

ఈనాడు స్త్రీ సమాజంలో ఎంతో కీలకమైన పాత్రను పోషిస్తోంది. అన్ని రంగాలలో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందున్నారు. కాబట్టి మహిళా సాధికారికత అనేది కొంత సాధించామని అనుకోవచ్చు. ఈ సదస్సులో ఆయా విశ్వ విద్యాలయాల నుండి, కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు మంచి పరిశోధన పత్రాలను సమర్పించాలని మంచి చర్చను జరిపే విధంగా తమ పత్రాలు సమర్పించాలని కోరుకుంటూ ఈ సదస్సు విజయవంతం కావాలని ఆశిస్తున్నాను.

**Sri. U. Surya Kumar**
**Principal**

# ఆకాశంలో, అవకాశాల్లో, అభివృద్ధిలో సగం – స్త్రీ

Dr. G. V. Ramana
Dr. K. Janaki Devi

ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో వచ్చిన అస్తిత్వవాద ఉద్యమాలలో స్త్రీవాద సాహిత్య ఉద్యమం చాలా బలమైంది అని చెప్పవచ్చు. ఈ సృష్టిలో మిగుల విలువైన రత్నం ఏదని గురజాడ అప్పారావు గారిని అడిగితే 'విద్య నేర్పిన స్త్రీ రత్నమే' అంటాడు. చలం స్త్రీ అభ్యున్నతి కోసం, ఔన్నత్యం కోసం స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం తన రచనలు చేసినట్లు చెప్పారు. అలాగే "స్త్రీ ఒక మాట వల్ల, చూపు వల్ల పురుషునికి సందిచ్చిందా. ఇక అతని అధికారానికి, కోరికలకి, విన్నపాలకి అంతం ఉండదు. అసలు పర్యవసానం అక్కర్లేని స్త్రీ మొదటినించి విముఖంగానే ఉండాలి. నిప్పు వలె ఉండాలి" – చలం . చలం స్త్రీని నిప్పులాగా ఉండమంటున్నాడు.

స్త్రీ వాద సాహిత్యంలో తమ పదునైన భావాల్ని తమ కవిత్వం ద్వారా అందించిన స్త్రీ వాదులున్నారు. స్వేచ్ఛ అనే నవలను అందించిన ఓల్గా, ప్రముఖ స్త్రీవాద కవయిత్రులు రాసిన కవితలన్నిటినీ కలిపి 'నీలిమేఘాలు' అనే పేరుతో ఒక కవితా సంపుటిని వెలువరించారు. కథలు కవితలు, నవలలు స్త్రీవాద సాహిత్యకారులు వెలువరించారు. ఆధునిక సమాజంలో స్త్రీ తాననుకున్నంత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించలేదనే చెప్పాలి. స్త్రీ ఇంకా సమాజంలో అనేక ఘర్షణలకు, అవమానాలకు, దాడులకు బలైపోతోందనే చెప్పాలి. నేటి ఆధునిక కాలంలో స్త్రీ అన్ని విషయాల్లో సాధికారికతను సాధించాల్సిన అవసరం ఉంది. అప్పుడే సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఆర్థిక స్వాతంత్ర్యం అనేవి స్త్రీలు అనుభవించగలరు.

"సమకాలీన భారతీయ సాహిత్యం, ప్రసార మాధ్యమాలలో మహిళా సాధికారికత" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. మా కళాశాల యాజమాన్యం ఇలాంటి జాతీయ సదస్సులు నిర్వహించడంలో ఎప్పుడూ ముందుంటారు. ఈ సదస్సు ద్వారా ఒక మంచి చైతన్యం, ఒక మంచి చర్చ, మంచి స్ఫూర్తిని విద్యార్థులు, పరిశోధకులు, పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఈ సదస్సు విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటూన్నాను.

ఆధునిక హిందీ సాహిత్యంలో స్త్రీని సాక్షాత్తు శక్తి స్వరూపిణిగా హిందీ సాహిత్యకారులు అభివర్ణించడం జరిగింది. సృష్టి క్రమంలో స్త్రీ సౌందర్యానికి, మమతకి, కరుణకి, వాత్సల్యానికి, త్యాగానికి మరియు సమర్పణ భావానికి సాక్షాత్తు ఒక దేవతా మూర్తిగా మనం చూస్తున్నాము. అలాంటి స్త్రీ మూర్తి ఈనాటి సమాజంలో ఎన్నో రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంది. ఇబ్బందులకు బలైపోయే వారిని కూడా మనం చూస్తూ ఉన్నాం. సమాజంలో ఈనాడు స్త్రీ ఎన్నో విషయాల్లో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోరుకుంటుంది. కానీ ఈ విషయాన్ని ఈనాడు ఎంతో మంది సాహితీకారులు సమానత్వం కోరుతున్నది అనిఅంటున్నారు దీన్నే హిందీలో స్త్రీవాదసాహిత్యం అని సాహిత్యకారులు, కవులు, రచయితలు వారివారి రచనలలో స్త్రీ ఏ ఏ విషయాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ఈనాటి సమాజానికి తెలియజేస్తూ స్త్రీని జాగరూకత తో ఉండమని హెచ్చరిస్తూనే తన హక్కుల కోసం పోరాడతామని సమానత్వం కోసం కూడా పాటుపడని మన సాహిత్యకారులు రచనలలో స్త్రీ కి తోడ్పాటును ఇస్తూ రచనలు చేయడం జరిగింది.

ఈనాటి కంప్యూటర్ **యుగం లో** కంప్యూటర్ కంటే త్వరితంగా లెక్కలు చేయగల స్త్రీ శకుంతలని మనం మరువకూడదు అలాగే అంతరిక్షంలో వెళ్లి రాగలిగిన స్త్రీ ఈ రోజున అన్నిరంగాలలో పురుషుడి కంటే ఏమాత్రం ముందంజలో ఉండే స్త్రీ సమానత్వం కోరడంలో తప్పేమీ లేదని నా అభిప్రాయం. ఈ సెమినార్ ఉద్దేశ్యం కూడా ఇదే.

## Back ground Note for the National Seminar

**Smt. B. Subhashini**
**Smt. G. Tara Kumari**

The UN Sustainable Development Goals speak about Promoting Equality & Empowerment of Women. Gender Equality, Empowerment of Women and addressing diverse needs of women requires enabling communities, enabling policies and enabling programmes of the government. The UN also reminds that Women's rights are in fact, human rights. Not only in India but all over the world there has been a close link between feminism and the women's movement, each inspiring and enriching the other.

Feminism is not a badge but a way of life. Being a woman does not make one a feminist nor is it a precondition to being one. A feminist lives his or her life in a way that supports and encourages a shift from the selective and masculine sensibility to a sensibility based on reason and fairness.

Various *Women's Studies Centers* have been set up by the UGC, as a lot needs to be done to help advance feminist studies. (https://www.ugc.ac.in/pdfnews/3849681_Guidelines-for-Womens-Studies-Centres-for-Universities-and-Colleges-05-03-2019.pdf) It is believed that "an empowered women lives with dignity and can contribute as a valued partner in sustainable development of the self, families and the nation."

The paper presenters in this seminar may touch upon the material realities of daily conditions of existence, ideological sensitivity to gender issues, the linguistic and political competencies, and historical events *as portrayed in Contemporary Indian Literature and Media.*

We hope that the paper presenters will also speak about the role of Media as being social gate-keeper. They may present the aspects of Feminism that deal with social, cultural and political movements, theories and moral philosophies concerned with gender inequalities and equal rights for women. It is hoped that the discourses and the discussions in this seminar will be able to bring women's issues center stage and make them more visible.

## CONTENTS

### Papers Received



| S. No | Paper Title | Author | P. No. |
|---|---|---|---|
| 1. | స్త్రీవాద కవిత్వ స్పృహ – కథలు, నవలలు | డి. వెంకట రమణ | 1-4 |
| 2. | అపరకాళి నాంచారి | డా॥ ఓభిన్ని శ్రీహరి | 5- 8 |
| 3. | సామాజిక సంకెళ్ళ నుంచి స్వేఛ్ఛా ప్రపంచంలోకి | డా॥ జి.వి. రమణ | 9-12 |
| 4. | గురజాడ మహిళావరణం | పి. నాగలక్ష్మి | 13-16 |
| 5. | అబ్బూరి ఛాయాదేవి కథలలో స్త్రీ స్థితిగతులు | బి. మేరికుమారి | 17-19 |
| 6. | రాయలసీమలో ముద్దరలున్నాయి | డా॥ పి. నాగరాజు | 20-22 |
| 7. | ఆధునికులు తెలుసుకోవలసిన 'కథ' – వేదకాలంలోనే మహిళా సాధికారి'కత' | కురిచేటి జగదీష్ | 23-26 |
| 8. | నవతరానికి కావలసిన యువతి ప్రగతి | యల్లావుల నాగరాణి | 27-29 |
| 9. | కసిరెడ్డి కవిత్వంలో 'స్త్రీ' ప్రగతి | నక్కల ప్రభాకర్ | 30-34 |
| 10. | భారతీయ సాహిత్యం – ఆధునిక తెలుగు కవుల రచనలు – స్త్రీ వాదము | యస్. రాధారమణ | 35- 38 |
| 11. | స్త్రీ వాద కవిత్వం స్థితి దళిత స్త్రీల స్థితి | డా॥ సి.హెచ్ శ్యామల కుమార్ | 39-42 |
| 12. | మహిళ పయనం – 'హింస ధ్వని' నుంచి సాధికారికత' వైపు | యల్లావుల శ్రీలత | 43-45 |
| 13. | ఆమె ఎవరైతే మాత్రం | సుంకర గోపాలయ్య | 46-48 |
| 14. | ఎండ్లూరి సుధాకర్ కవిత్వంలో 'స్త్రీ' | వై. ప్రవీణ్ | 49-53 |
| 15. | ప్రసార మాధ్యమాలలో వాణిజ్య ప్రకటనలు – మహిళా సాధికారికత | డా॥ పి. అప్పారావు | 54-58 |
| 16. | సమ సమాజ నిర్మాణంలో " స్త్రీ వాద సాహిత్యం" | డా॥ జె.వి. చలపతిరావు | 59-60 |
| 17. | ఆధునిక కథలలో దివ్యాంగులైన మహిళలు సాధికారికత | యద్దనపూడి దీప్తి | 61-65 |
| 18. | ఓల్గా విముక్త కథా సంపుటి – స్త్రీ వాదం | దాకరపు రెడ్డి కనక మహాలక్ష్మి | 66-68 |
| 19. | తెలంగాణా కథలు – దళిత స్త్రీ జీవన చిత్రణ | డా॥ డి. విజయ కుమారి | 69-73 |
| 20. | పురాణాలు కావ్యాల కోణంలో స్త్రీ వాదం | ఐ. యల్. నాగమణి | 74-76 |
| 21. | సామాజిక మాధ్యమాలు – మహిళా సాధికారత | షేక్ జరీనా బేగం | 77-80 |

| | | | |
|---|---|---|---|
| 22. | తెలుగునాట స్త్రీ వాద కవిత్వం | డా॥ జూరెడ్డి నిర్మల | 81-85 |
| 23. | జయరాజు పాటలు స్త్రీ జీవిత చిత్రీకరణ | ఏలకంటి రవీందర్ | 86-89 |
| 24. | స్త్రీ వాద కవిత్వం – సాంఘీక వివక్షత | పోతుల శివాజి | 90-93 |
| 25. | తెలుగు ప్రసార మాధ్యమాలలో మహిళా సాధికారకత మందగమనం | పుషాడపు సుబ్బారావు | 94-96 |
| 26. | స్త్రీ వాద కవిత్వం – సామాజిక వివక్షత | టి. రామకృష్ణ | 97-100 |
| 27. | స్త్రీ – నాటి నుండి నేటి వరకు ఒక అవలోకనం | సొనబోయిన సతీష్ | 101-104 |
| 28. | స్త్రీఔన్నత్యం "యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" | డా॥ యన్. సుజాత | 105-108 |
| 29. | స్త్రీల సమస్యలు – స్త్రీల కథలు కలిగించిన చైతన్యం | టి. శ్రీ రామ మూర్తి | 119-113 |
| 30. | కరణం బాల సుబ్రహ్మణ్యం పిళ్ళై పద్య కావ్యాలు – స్త్రీ చైతన్య వాహికలు | తంగి ఓగేశ్వరరావు | 114-130 |
| 31. | స్త్రీ వాద కవిత్వం – పరిశీలనం | ఆచార్య. జి. బి. ఆనంద కుమార్ | 131-136 |
| 32. | అత్యాచారాల పై అక్షర పోరాటం నవల – సమాలోచన | డా॥ ఉడుము ఝాన్సీ | 137-141 |
| 33. | భారతంలో స్త్రీ పర్వం – గాంధారి ఫెమినిజం | డా॥ గుంటుపల్లి గౌరి | 142-145 |
| 34. | తెలుగు సాహిత్యంలో స్త్రీవాద సాహిత్యం నాటి నుండి నేటి వరకు వచ్చిన పెను మార్పులు | ముద్దాడ మురళీ | 146-148 |

**CONTENTS**

Papers Received


| S. No. | Paper Title | Author | Page Number |
|---|---|---|---|
| 1. | स्त्री सशक्तीकरण और आधुनिक हिन्दी उपन्यास। | प्रोफेसर. यस.वि.यस.यस.नारायणा राजू | 1-5 |
| 2. | इक्कीसवीं सदी की हिन्दी कविता में स्त्रीसंघर्ष। | डॉ पठान रहीम खान . | 6-12 |
| 3. | अन्तर्वंशी"में चित्रित अप्राकृतिक यौवन संबंध। | डॉ.काकानि श्रीकृष्णा | 13-14 |
| 4. | हिन्दी लेखिकाओं की कहानियों में नारी का मानसिक व्दंव्द" । | डॉ.के.जानकी देवी | 15-17 |
| 5. | भीष्म सहानीकथासाहित्य में मध्यवर्गीय नारी। | आर.उदय भास्कर राव<br>डॉ.टी.साई शंकर | 18-21 |
| 6. | नारीसंघर्ष-चेतना : अब्दुल बिस्मिल्लाह की कहानियों की परिप्रेक्ष्य में। | आलपाटि. भानुप्रसाद | 22-25 |
| 7. | डॉ. सुशीला टाकभौरे की कहानियों में दलित नारी संवेदना। | डॉ. जी.विजय रत्ना कुमार | 26-27 |
| 8. | महिला सशक्तीकरण में शिक्षा की भूमिका। | डॉ. के. जास्मिन | 28-31 |
| 9. | साहित्य और स्त्रीत्ववादी विमर्श। | डॉ. पि.शांति | 32-33 |
| 10. | हिन्दी के आधुनिक उपन्यासों में स्त्री विमर्श। | डॉ. श्रीनिवासराव बंड्ल | 34-36 |
| 11. | समकालीन कथाकर मेहरून्निसा परवेज के उपन्यास 'कोरजा' में चित्रित नारी संघर्ष चेतना। | यस. कृष्णा | 37-41 |
| 12. | महिला सशक्तीकरण में शिक्षा की भूमिका। | शेक. बाजी | 42-49 |
| 13. | नासिरा शर्मा के शाल्मली उपन्यास में पत्नी की समझौतावादी प्रवृत्ति। | के. विजय कुमारी | 50-53 |
| 14. | आधे-अधूरे'नाटक में स्त्री सामाजिक परिस्थितियाँ। | शेक. अनवर | 54-55 |
| 15. | समकालीन दौर में स्त्री - विमर्श की चुनौतियाँ। | डॉ .जे .आत्माराम | 56-60 |
| 16. | **कृष्णा सोबती के उपन्यासों में नारी विमर्श।** | **डॉ. के.नीरजा** | 61-63 |
| 17. | भीष्म सहानी कथा साहित्य में चित्रित नारी की सामाजिक समस्याएँ। | डॉ. टी. साईं शंकर | 64-67 |
| 18. | Feedback Form | | 68-69 |
| 19. | Empirical Analysis | | 70-71 |

# స్త్రీవాద కవిత్వ స్పృహ – కథలు, నవలలు

**దకర వెంకట రమణ,**
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం–533 296,
తూ॥గో॥జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, చరవాణి : 88867 26408.

పురాణ సాహిత్య మంతా స్త్రీలు ఇష్ట పూర్వకంగా బానిసత్వాన్ని వరించే పద్ధతిని బోధించింది. పాతివ్రత్యానికి, పవిత్రతకు, స్వామి భక్తికి నాటి స్త్రీ ప్రతీక అయింది. మంచి భార్య అయితేనే ఆమెను ఉత్తమ జాతి స్త్రీయని పొగిడే వారు. నల – దమయంతులు, సీత – రాములు, సావిత్రీ – సత్యవంతుల కథల్లో స్త్రీ, భర్త యెడల విధేయత తో ప్రవర్తించాలని, త్యాగం చేయాలని నాటి సాహిత్యం నిర్దేశించింది. నాటినుంచి దమయంతి, సావిత్రి, సుమతి, అహల్య, ద్రౌపదులను ఆదర్శ మహిళలుగా పొగుడుతున్నారు. పతివ్రతగా మాత్రమే ఆనాటి స్త్రీ కి వ్యక్తిత్వముండేది. అగ్నిలో దూకమంటే దూకింది సీత, భర్తచే అమ్ముడు పోయింది చంద్రమతి, రేణుకా దేవి భర్త ఆజ్ఞాపిస్తే కొడుకుచే చంపబడింది. సుమతి భర్తను వేశ్య వద్దకు మోసుకెళ్ళింది. పంచభర్తృక అయింది పాంచాలి.

గాంధారి భర్తకొరకు గ్రుడ్డిగా జీవించింది. భర్త కామం కోసం శర్మిష్ఠ కన్యగా జీవితాంతం బ్రతికింది. సతిగా నాటి స్త్రీ సహగమనం చేసింది. ఇలా వందల వేల సంఖ్యలో పతివ్రతగా పేరు పొందిన ఆదర్శ మహిళలు వున్నారు. అసలు స్త్రీకి పతిసేవ తప్ప ఏ కోరికా ఉండరాదు అనేది పవిత్ర దర్మమైంది.తనకుశృంగార వాంఛ వున్న శూర్పణఖను అవమాన పరిచారు. తప్పుచేసింది ఇంద్రుడైన అతనికన్నా అహల్యకే ఎక్కువ శిక్షపడింది. భర్త సమ్మతితో కుంతి ఇతరులకు సంతానం కనడం కూడా స్త్రీకి ప్రతివ్రతా ధర్మమైనా కన్యకు పుట్టిన కర్ణుడు గంగపాలు అవ్వడం కూడా ప్రవిత్రమేనని పొగిడారు. ధర్మశాస్త్రాల సారస్వతం, పురాణాల సాహిత్యమంతా స్త్రీని పుట్టు బానిసలగా బ్రతకాలని తెలియజేశాయి. ఈ క్రమంలో స్త్రీ పై జరుగుతున్న అణచవేతలు ప్రతిఘటిస్తూ స్త్రీలో చైతన్యం తీసుకురావడం కోసం స్త్రీవాద కవిత్వం ఆవిర్భవించిందని చెప్పవచ్చు. ఆంగ్లంలో ఫెమినిజం అనే పదానికి సమానార్ధంగా తెలుగులో స్త్రీవాదం అనే పదాన్ని వాడతున్నాం.

1970 లో తెలుగు లో స్త్రీ వాద కవిత్వ స్పృహ ప్రారంభమైనా 1980 తరువాత మాత్రమే తీవ్ర రూపం దాల్చింది. లింగ వివక్షత ఆధారంగా వెలువడిందిఈ స్త్రీ వాదం. "ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది" అని గురజాడ అప్పారావు మాటలకు నిదర్శనంగా 1975 వ సంవత్సరంలో యు.యన్.ఓ.మహిళా సంవత్సరంగా ప్రకటించింది. 1975 – 85 కాలాన్ని యు.యన్.ఓ. మహిళా దశాబ్దం గా ప్రకటించింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వం మహిళా సాధికారిత సంవత్సరంగా ప్రకటించింది. స్త్రీలనుచైతన్య పరుస్తూ స్త్రీ వాద కవిత్వంలో ఎక్కువగా వచ్చిన రచనలు కవితలు. స్త్రీవాద భావాలను ప్రసారం చేసిన పత్రికల స్త్రీ స్వేచ్ఛ, సార్వ జనని, భూమిక. స్త్రీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాక్షించిన వారుచలం, కందుకూరి. స్త్రీ హృదయపులోతుల్ని, మానసిక క్షోభను, వారి అంతరంగిక ఆవేదనను క్షుణ్ణంగా పరిశీలించారు చలంగారు. అందుకు "నాకు ఒకనిమిషం విశ్రాంతి నివ్వక మహా ప్రణయ మారుతవేగం మీదనో ఆగాధవియోగభారం కిందనో చీల్చినలిపి ఊపిరాడనియ్యక నా జీవితాన్ని పాలించే స్త్రీ లోకానిక నివేదితము"అని స్త్రీ పుస్తకానికి అంకితం రాస్తూ చలం గారు అన్నారు. స్త్రీ కూడా మనిషే అని ఆమెకు కూడా రంగు, రుచి, వాసన కావలసి ఉంటుందని గుర్తించాలని అంటూ **స్త్రీకి శరీరం ఉంది, దానికి వ్యాయమం ఇవ్వాలి స్త్రీకి మెదడు ఉంది, దానికి విజ్ఞానం ఇవ్వాలి స్త్రీకి హృదయం ఉంది, దానికి అనుభవం ఇవ్వాలి** –అని చలం అంటారు.

స్త్రీని వంటింటి కుందేలు చేసి ఓహో భారతనారీ! నీవు పతివ్రతవు, నీవు పావన మూర్తివి అని కీర్తించి వెనుక గోతులు తవ్వలేదు వీరు. మనసా, వాచా, కర్మణా స్త్రీ వికాసాన్ని కోరుకుంటున్నాయన యావత్ స్త్రీజాతి చలంగారి ఋణం తీర్చుకోలేదేమో! నేడు సమాజంలో స్త్రీబానిసగా తయారైందని బాధపడతారు. నేను చూసిన సంఘంలోని లోపాలు ఈ దేశస్థులలోనే కాదు లోకం అంతటా ఉన్నాయి. తర తరాల నుంచి పురుషుడు స్త్రీకి చేస్తున్నది అన్యాయమేనని ఆవేదన వ్యక్తంచేశారు చలం గారు.

ISBN No-978-93-89488-17-3 

**స్త్రీవాద కవిత్వం – నిర్వచనం** : సమాజంలోనూ, కుటుంబంలోనూ, పనిలోనూ స్త్రీలు గురౌతున్న అణచివేత, దోపిడికి సంబంధించిన అవగాహన కలిగి ఉండి, ఈ పరిస్థితి మార్చడానికి స్త్రీలు పురుషులు చేపట్టే చైతన్యవంతమైన కార్యక్రమం స్త్రీ వాదం అని ఫెమిస్ట్ స్టడీ సర్కిల్‌వారు చెప్పుకొచ్చారు.

**"స్త్రీ పురుషుల మధ్య అసమానతలు ఉన్నాయని వాటి కారణంగా కుటుంబం లోనూ, సమాజంలో నూ స్త్రీ అణచివేతకు, పీడనకు గురౌతున్నారని తెలిసి ఆ విధమైన స్త్రీల జీవితాలను, అనుభవాలను వస్తువు గా చేసి రాస్తే అది స్త్రీవాద కవిత్వం" – అని డా॥ కాత్యాయని విద్మహేగారు వివరించారు.**

తొలి తెలుగు స్త్రీవాద కవితా సంకలం 'గురిచూసిపాడేపాట' ఇందులో 16 మంది రచనాకారులు రాసిన 25 కవితలు ఉన్నాయి. ఇది1990లో త్రిపురనేనిశ్రీనివాస్ సంపాదకత్వంలో వెలువడింది. స్త్రీవాద కవిత్వంలో సంచనలం కలిగించిన సంకలనం 'నీలమేఘాలు' 30 మంచి రచనాకారులు రాసిన 92 కవితలు ఉన్నాయి. ఈ గ్రంథాన్ని 1993లో అస్మిత (హైదరాబాద్) వారు ముద్రించారు.స్త్రీవాదం అనే పదాన్ని మొదటిగా "భావ కవిత్వంలో స్త్రీ" అనే గ్రంథంలో జయ ప్రభ గారు వాడారు. తెలుగు లో స్త్రీ వాద కవిత్వం పై మొదటి పరిశోధన జయ ప్రభ గారు చేశారు. స్త్రీలకు జరుగుతున్న అణచివేత కు ప్రతి ఘటిస్తూ అనేక మంది కవయిత్రులు మరియు రచయతలు స్త్రీలను చైతన్యపరచడానికి అనేక రచనలు చేశారు. జయప్రభ – వామనుడి మూడవ పాదం, చూపులు, పైటను తగ లెయ్యాలి,యుద్ధోన్ముఖం గా, యశోధరావగపెందుకే, నాదేశం లో స్త్రీ,పతిచర్యగా, విస్తరిస్తున్న ఎడారులం, సూర్యడు కూడా ఉదయిస్తాడు, మనవి (కవితాసంపుటి) మొదలైన రచనలు చేశారు. స్త్రీ ఇంటి నుంచి బయటకు వచ్చి ఎదుర్కొనే సమస్యలు, పురుషాధిక్య సమాజం,వారిని కించపరచి, అవమానించి, అణచవేసే విధానాలు కవితా వస్తులయ్యాయి. జయ ప్రభ తన 'చూపులు' కవితలో ఇలా అంటుంది.

'ఆ చూపుల్లో ఎప్పుడూ
ఒకేటే సంకేతం ఉంటుంది
చొంగకార్చే కుక్కలాంటి ఆకలుంటుంది
వికృతమైన భల్లూకపు పుట్టులాంటిదేదో
విడవక కలల్లో సైతం వెంటాడుతుంది
చిక్కని ఈ ఆడవిలో' అంటూ సాగి,
'అప్పుడనుకుంటాడు
కళ్ళకేకాదు
ఈ దేశంలో ఆడదానికి
వళ్ళంతా ముళ్ళుండే రోజు
ఎప్పుడొస్తుందా అని'

స్త్రీలపై రాజ్యం చేసే లైంగిక హింసను కొండేపూడి నిర్మల కవితా వస్తువుగా చేసుకున్నారు. కొండేపూడి నిర్మల – నడిచే గాయాలు, బాధా సప్తనది, రహస్తంత్రి, సందిగ్ధ సంధ్య, మల్టీ నేషనల్ ముద్దు, లేబర్ రూం, హృదయానికి బహువచనం, కర్ణుడు మునిగిన దుఃఖ గంగ ఇది, మదర్ సీరియస్ (ఒక వృద్ధ స్త్రీ ఆవేదన గురించి). కొండేపూడి నిర్మలగారు మాతృత్వ భావన గురించి పితృస్వామ్య వ్యవస్థ కల్పించిన అలౌకిక భావనను 'లేబర్ రూం' కవితలో –

"లేబర్ రూమ్‌లో అడుగుపెడితే చాలు,
మీరంతా చెబుతున్న తెల్లచీర మల్లెపూలు పాల గ్లాసు వరసల్లో
పరాధీనత బానిస కన్నీరు ద్వీపాంతర వాసం .......
కాళ్లనలా ఎడం చేసి దీనంగా హీనంగా నీచాతి నీచంగా
ఒక హింసాతల పరాకాష్ఠ కోసం ఎదురుచూడ్డమంటే
రైలు పట్టా మీద నాణెం విస్తరించిన బాధ." – అంటూ తన ఆవేదన తెలియజేశారు.

1984లో "బంది పోట్లు" అనే కవితను ఆంధ్రజ్యోతి ముద్రించింది. స్త్రీవాద కవిత్వానికి అనధికార మేనిఫెస్టో వంటిది "బందిపోట్లు" దీనిని సావిత్రి రచించారు.

విమల – వంటిల్లు, సౌందర్యాత్మక హింస, దిగంబరుల ఊరేగింపు, అడవి పొంగిన రాత్రి, అడవి నా రక్షణ కవచం మొదలైన రచనలు చేశారు. స్త్రీ జీవితాన్ని ఎలా పరిమితం, సంకుచితం చేస్తుందో ఆమె అస్తిత్వాన్ని ఎలా హరిస్తుందో విమల తన “వంటిల్లు” కవితలో అద్భుతంగా వర్ణించింది.“వంటింటి ఆట”లో స్త్రీ బాల్యం ప్రారంభమౌతుందని చెబుతూ.....

మా అమ్మ మా అమ్మమ్మా
ఇంట్లో అమ్మలంతా ఇక్కడ స్త్రీలయ్యారట ......
భయం, భయంగా, నిశ్శబ్దంగా, నిరాశగా
మా అమ్మొక ప్రేతంలా తేలుతూ ఉంటుందిక్కడ
అసలు మా అమ్మే నడుస్తున్న వంటగదిలా ఉంటుంది .......
ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి
అయినా, చివరకు వంటింటి గిన్నెలన్నిటిపైనా
మా నాన్న పేరే”

పాటిబండ్ల రజని – అబార్షన్ స్టేట్‌మెంట్, ఎర్రజాబిల్లి ఎరీనా, జీతం రాలేదు, స్వరస్థానం, అలాగే కె. గీత – ద్రవభాష, ఋతువైన వేళ రాశారు.

నాలో నేను
ఘనంద్రవమయ్యా
మళ్ళీ గట్టిపడీ
ముక్కలయ్యా
నెలకోసారి చచ్చినట్టు నన్ను నేను నెప్పిగా మార్చుకోవాల్సొచ్చీ... – అంటూ అప్పటి భాధను వర్ణించింది.

బి.పద్మావతి – గుక్కపట్టినబాల్యం, ఘంటశాల నిర్మల – జుగల్బందీ, ఏకాల్ గర్ల్స్ మోనోలాగ్, నిర్వచనం. కె. వరలక్ష్మి – అవ్యక్త వేదనా రాగం, జీవనరాగం వంటి రచనలు చేశారు. చల్లపల్లి స్వరూపరాణి – పెట్టుబడీదారి పెనిమిటి. ఓల్గా – సంకెళ్ళు తెగుతున్న సంగీతం, మెహందీ స్త్రీలకు విజ్ఞప్తి ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి, ఓల్గా 1972లో రాసిన “ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి” కవితను

తెలుగులో తొలి స్త్రీవాద కవితగా చెబుతున్నారు. శిలాలోహిత – పరాయి ముఖం, పంజరాన్ని కానల పక్షిని కాను. రేవతి దేవి – శిలాలోహిత, మూగబోయిన గొంతు, అనురాగ దగ్ధ సమాధి, సుధ – లొంగుబాటు సంగీతాన్ని నేను. ఈశ్వరి – నిన్ను నీవు ప్రశ్నించుకోకు, తుర్లపాటి రాజేశ్వరి – తాళికట్టిన మృగం. అనిసెట్టి రజిత – జన్మగండం. మందవరపు హైమావతి – సర్ప పరిస్వంగం, సూర్యుడు తప్పి పోయాడు. రెంటాల కల్పన – నేను కన్పించే పదం. షాజహానా – ఖబద్ధార్, నకాబ్. శ్రీమతి – నే నొక నిషిద్ధ జీవిని. రజియా బేగం – అలాగే అన్నాను, పెద్దవ్వనీ చెప్తా. మొక్క పాటి సుమతి – మిత్రవైరుధ్యమ. అబ్బూరి ఛాయాదేవి – విన్నావా. రావుల పల్లి సునీత – ఆత్మహత్యనా నిరసన. మహజబీన్ – ఆకురాలు కాలం. షిలా సుభద్రా దేవి – ఆవిష్కారం, ఒప్పుల కుప్ప, తెగిన ప్రేగు, ఆకలి నృత్యం, మోలి. తెన్నేటి సుధ – విజయకాంత. కుప్పిలి పద్మ – అమృత వర్షిణి మొదలైన స్త్రీవాద రచయిత్రులు స్త్రీలలో చైతన్యం కొరకు అనేక రచనలు చేశారు.

**స్త్రీ వాద కవిత్వం – కథలు** : స్త్రీ వాద కథలు – జయధీర్ తిరుమల రావు, పి. సత్యవతి – ఇల్లు అలకగానే, మృణాళిని – కొమల గాంధారం కథలు, రాజకీయ కథలు – ఓల్గా, మా ఊరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు – పి. యశోధా రెడ్డి, మసిగుడ్డ, ముస్త, మనసుకో దాహం – కుప్పిలి పద్మ, ఉష్ణ పక్షి, అబద్ధం, అతని భార్య – కొండేపూడి నిర్మల మొదలైన స్త్రీ వాద కవయిత్రులు తమ శరీరాల గురించి, వివాహం, దాంపత్య, వ్యభిచారం పేర్లతో తమ మీద జరుగుతున్న వ్యాపారం గురించి, ఇంటి చాకిరీ, బైట చాకిరితో సతమతవుతు తాము గురవుతున్న రెండు దోపిడీల గురించి తమ లైంగికత్వం దాని గురించిన తమ ఇష్టానిష్టాల గురించి, పునోరోత్పత్తి స్వేచ్ఛ గురించి మాతృత్వ పేరిట జరిగే మోసం గురించి అనే కథల రూపంలో తెలియజేశారు.

**స్త్రీవాద కవిత్వం – నవలలు** : తెలుగులో మొదట స్త్రీవాద నవల ‘జానకి విముక్తి’ – రంగనాయకమ్మ, ఓల్గా – స్వేచ్ఛ, సహజ మానవి, ప్రయోగం,కన్నీటి కెరటాల వెన్నెల, గులాబీలు, ఆకాసంలో సగం, పి. శ్రీదేవి – కాలాతీత వ్యక్తులు, కుప్పిలి పద్మ–

అహల్య, ఏకాంతంలో ఇద్దరు, మూడు రూపాయల  జపాతం, వనజ – అడవి పుత్రిక, సైలకుమార్ – వరుడుకావాలి, గీతాంజలి –ఆమె అడవిని జయించింది, యుద్దనపూడి సులోచనారాణి –సౌగంధి, ఇనాక్ –సమత, వాసిరెడ్డి సీతాదేవి – మట్టిమనిషి, మల్లాది సుబ్బమ్మ – వంశాంకురం, వేగుచుక్క, సతి మంటలు, జీవిత గమ్యం, రక్తం కార్చిన కాటుక కళ్ళు మొదలైననవలను రచించారు. సమాజంలో స్త్రీ యొక్క పాత్రను తమ నవలలో చిత్రికరిస్తూ తెలియజేశారు.

స్త్రీని దేవత గా, ఆరాధ్య మూర్తిగా ఆరాధిస్తూ నిత్య జీవితం లో ఆమెకు ఇవ్వవలసిన స్వేఛ్చా స్వాతంత్ర్యాలు కాని, సముచితమైన స్థానం కాని, గౌరవం కాని ఇవ్వ లేక పోతున్నారు. పట్ట పగలు నడి బజారు లో నిల్చుని జుగుప్సాకరంగా, హేయంగా, నీచంగా, అంగాంగాల్ని నగ్నంగా నిర్మొగమాటంగా నిటారున చూపిస్తూ అర్ధకో, పావలా కో శరీరాన్ని అమ్ముకొనే స్థితి నుంచి స్త్రీ బయట పడాలి. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం స్త్రీఅందచందాల్ని, ఒంపుసొంపుల్ని, సోయగాల్ని, హొయల్ని, వ్యాపారాభివృద్ధి నిమిత్తం వాడుకోవడం మానాలి. క్లబ్ల్లో, సినిమాల్లో, వాల్ ఫోస్టర్లో, పత్రికల్లో, టి.వి.ల్లో, పుస్తకాల్లో, విచిక్షణా రహితంగా స్త్రీని నగ్నంగా చిత్రీకరించడం మానుకోవాలి. ఏనాడైతే ఇవన్నీ మనం రూపు మాపగలుగుతామో అనాడే స్త్రీకి మనం మేలు చేసిన వాళ్ళం అవుతాం.

ఉపన్యాసాల్లో స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కావాలని అరిచేవారికాని ఆదరణలో అమలు చేసినవారు ఎవ్వరూ కనబడరు. అందుకే స్త్రీల స్థితి, పరిస్థితివాళ్ళ గతి ఇంత దౌర్భాగ్యంగా అధ్వాన్నంగా తయారైంది. అసలు ప్రతీమనిషి ఆలోచనా విధానంలో మానసిన వైఖరిలో మార్పులు రావాలి. అంత వరకూ ఈ సమాజం మారదు. ముఖ్యంగా ఆచార సంస్కృతి సంప్రదాయాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చినప్పుడే స్త్రీకి సంపూర్ణ న్యాయం జరిగినట్లు. తరాలు మారాయి. అంతరాల్లో కూడా అనంతమైన మార్పులు వచ్చాయి. ఇది హర్షించ దగ్గ విషయం.కానీ స్త్రీని స్త్రీగాచూసే నాగరికత మాత్రం ఇంకా మనం అలవరచు కోలేదు. అసలు సమాజమే ఆ స్థాయికి ఎదగలేదేమో?

నేడు సమాజంలోని స్త్రీకన్నా సాహిత్యంలోని స్త్రీ అన్నిరంగాల్లో మునుముందుకు పోతుంది. దీనికి కారణం సాహిత్యంలో స్త్రీ అభ్యుదయాన్ని ప్రబోధించిన వారు నిజ జీవితం లో ఆచరణ లో పెట్టలేకపోవడమే. సమాజం లోని స్త్రీ సనాతన మూఢాచార సంప్రదాయాల ముసుగు లో నత్తనడక నడుస్తుంది. పురుషునితో సమానంగా స్త్రీ ఏనాడైతే ముందుకు నడుస్తుందో ఆనాడే దేశం బాగుపడుతుంది. దీనికి సమాజంలో వున్న అన్ని వర్గాల వారు ముఖ్యంగా రాజకీయ నాయకులు ముందుకురావాలి. ఒక రకంగా చెప్పాలంటే అస్తవ్యస్థమైన మహిళా చట్టాలవల్లే స్త్రీకి సంపూర్ణ న్యాయం జరుగులేదు. చట్టాన్ని పగడ్బందీగా అమలు పరచడం లో విఫలులైనారు రాజకీయనాయకులు. చిన్నాపెద్ద అనే తారతమ్యం లేక అందరూ ముక్తకంఠంతో స్త్రీ జనోద్ధరణకోసం పాటుపడడమే తక్షణ కర్తవ్యం.

స్త్రీ ఒక వ్యక్తికాదు. ఒక శక్తి. స్త్రీ మాతృమూర్తియే కాదు.మనవతా మూర్తి కూడా.

ఆధార గ్రంథాలు :

1. తెలుగులో కవిత్వోద్యమాలు – తెలుగు అకాడమి.
2. సాహిత్య విమర్శ సిద్ధాంతాలు – వెలమల సిమ్మన్న.
3. తెలుగు సాహిత్య చరిత్ర – ద్వా నా శాస్త్రి.

## అపరకాళి నాంచారి

**డా. ఒభిన్ని శ్రీహరి, తెలుగు శాఖాధ్యక్షులు**

**రాజీవ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, నూజివీడు**

**చరవాణి 9912393495, విద్యుల్లేఖ:** obhinni@gmail.com

తెలుగు సాహిత్యంలో వచ్చిన బలమైన వాదాలలో స్త్రీ వాదం ఒకటి. స్త్రీ పురుష సమానత్వం కోసం స్త్రీ వాదం ఎలుగెత్తి చాటింది. స్వేచ్ఛా, సమానత్వం ప్రాతిపదికగా స్త్రీ వాదం ఉద్భవించింది. ఎందరో కవులు కవయిత్రులు స్త్రీల సమస్యల మీద రచనలు చేశారు. కొందరు చలం వంటి స్త్రీ వాదం పేరుతో కాక పోయినా వారు స్త్రీల సమస్యలను వారి రచనల్లో బలంగా వివరించారు. ఆధునిక కాలంలో స్త్రీలు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన స్త్రీ వ్యధను కళ్ళకు కట్టి నట్లు చెప్పిన రచయితల్లో రసాని ఒకరు.

వి. ఆర్. రాసాని అసలు పేరు రాసాని వెంకట్రామయ్య. ఈయన చిత్తూరు జిల్లా వాసి. రాయలసీమలోని పేద, మధ్యతరగతి జీవితాలలోని వ్యధలను కళ్ళకు కట్టినట్లు తన సాహిత్యంలో చూపిన మహనీయుడు. ఈయన కథ, నవల, నాటక కర్తగా, విమర్శకుడి గానే గాక కవిగా, కాలమిస్టుగా, నాటక ప్రయోక్తగా కూడా పేరెన్నిక గడించారు.. వీరి రచనలు అనేక భాషల్లోకి అనువాదం చేయబడ్డాయి. **వి.ఆర్.రాసాని లబ్ద ప్రతిష్టుడైన రచయిత. ఆయన అర్థవంతముగానూ, శక్తివంతముగానూ ఆయన ఎన్నో కథలూ, నవలలు, నాటకాలు రచించారు.** ప్రస్తుత వ్యాసంలో ఆయన వ్రాసిన నల్ల పూసలు కథలో నాంచారి అనే ధీర వనితను నేటి సమాజానికి చూపిన మహనీయుడు రసాని. ఆమె తన జీవితంలో అనేక కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని అనేక సందర్భాలలో అపరకాళిగా మారింది. ఈ నల్లపూసలు కథ “మెరవణి” అనే కథా సంపుటి నుండి గ్రహించబడినది. మొత్తం దీనిలో 15 కథలు ఉన్నాయి.

**కథా సారాంశం :** ఈ కథలో ప్రధాన పాత్ర నాంచారి. ఈమె ఎరుకల తెగకు చెందిన స్త్రీ. ఈమె చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో తండ్రి ఎంతో ప్రేమగా పెంచుతాడు. తండ్రి మరొక పెళ్లి చేసుకొంటే అప్పుడు వచ్చే భార్య తన కూతురును సరిగ్గా చూడదని మరలా పెళ్లి చేసేకోలేదు. నాంచారి అజ్జప్పను ప్రేమిస్తుంది. అయితే పెళ్లి చేసుకొవాలనుకొంటున్నప్పుడు తండ్రి మాటను కాదనలేక యాదయ్యను పెళ్లి చేసుకొంటుంది. అయితే నాంచారికి బిడ్డలు పుట్టరు. ఈ కారణంతో యాదయ్య ఆమెను చిత్ర హింసలు పెట్టి నాంచారిని వదిలేస్తాడు. అప్పుడు నాంచారి తండ్రి ఆమె ప్రేమించ్చిన అజ్జప్పను ఇచ్చి పెళ్లి చేస్తాడు. అప్పుడూ పిల్లలు పుట్టక పోతే అజ్జప్ప కూడా ఆమెను వదిలేస్తాడు.

ఈ క్రమంలో ఆ గ్రామంలో గెంగి నాయుడు ఆమెను బలాత్కరించబోతే సరైన బుద్ధి చెపుతుంది. చివరకు నాంచారి తండ్రి ఆమెకు మూడవ పెళ్లి చేస్తే అప్పుడు పడ్డంటి బిడ్డను కన్నది. కొద్ది రోజులకు ఆ ఊరికి

కరువు వస్తుంది. నాంచారి ఆమె భర్త నెల్లూరుకు వెళతారు. నెల్లూరు ఊరి బయట గుడారాలు వేసుకొని అక్కడ ఉంటూ భయట పూసలు, దారాలు, బొమ్మలు అమ్ముకొంటూ జీవనం సాగిస్తారు. తర్వాత ఒక్కసారి వీరు ఉండే సమూహం దగ్గరకు మరొక ఎరుకల కుటుంబం వచ్చి చేరింది. ఈ క్రమంలో వారిలో నాంచారి భర్త ఆసమూహంలో ఉన్న దూరపు చుట్టమైన ఒక అమ్మాయి మోజులో పడి నాంచారిని వదిలి వెళ్ళి పోతాడు.

నాంచారి తండ్రి దగ్గరకు ఇంటికి వస్తుంది. కూతురు జీవితం పాడైందన్న బాధతో నాంచారి తండ్రి మరణిస్తాడు. ఈమె తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన రెండు కుడతల చేనును సాగు చేసుకొంటూ, పూసలు, దారాలు అమ్ముకొంటూ బిడ్డను పెంచుకొంటుంది. ఈ సమయంలో ముందు ముగ్గురు భర్తలు వచ్చి చేను అమ్మేసి తనతో వచ్చేయమంటారు. వారు చెప్పినట్లు చేస్తే తనను మరొక్కసారి మోసం చేస్తారని వారికి ఛీకొట్టి పంపుతుంది.

**కథా విశ్లేషణ:** తను భర్తగా నమ్మిన ముగ్గురు మొగవాళ్ళ చేతిలో మోసపోయి జీవితం మీద విరక్తి చెందక ఎటువంటి సదర్భంలోనూ ఏ రకంగానూ దిగజారకుండా విలువలతో జీవించిన ధీర వనిత నాంచారి. అందుకే ఆమె తన జీవితం గురించి, వారి అలవాట్ల గురించి చెపుతూ "అబ్బయ్య! నేను తప్పు సెయ్యనేదు. నాకు ముగ్గురితో మనువాయ. మూడు తావల సంసారామాయ. నేను నిప్పులాంటి దానయ్యా. కల్లు తాగడం మాకు తప్పు కదబ్బయ్యా?.. మీరు ఇంటికొచ్చే సుట్టాలకు ఏతల టీలు కాపీలు ఇస్తారో, అట్లా మేం కల్లు ముంతలిస్తాం." అంటుంది. కథలో ఒకసారి గెంగినాయుడు ఆమెను బలాత్కరించపోతే అతడికి సరైన బుద్ధి చెపుతుంది. గెంగినాయుడితో "తూ ... దర్బేసి నా కోడకా, ధన్ గర్ నాకోడకా, పరా ఆడది వోగ సెళ్ళిరా. వొగ తల్లిరా...నన్ను బట్టుకొనే బదులు నీయమ్మను, నీయక్కను, నీ కూతుర్ని బట్టుకో, నీ జిమ్మడ జీనగా..........." అంటుంది. అలా తన మీదికి వచ్చిన అతడిని ఒక్క తన్ను తన్నే సరికి అతడు అక్కడి నుండి పారిపోతాడు. ఇక్కడ నేటి సమాజంలో స్త్రీలు కూడా నాంచారి వలే కొంతమంది మానవ మృగాలు దాడిచేసినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి వారిని వారు కాపాడుకోవాలి. వారు భయటకు చెపితే పరువుపోతుందని ఆ బాధను దిగమింగుకొని మానసిక వెధన చెందుతున్నారు. చాలామంది తాము అబలలమని పురుషులు తమకంటే బలవంతులని అనుకోవడం తప్పు. కాబట్టి నాంచారి వలే ఎదిరించి బుద్ధి చెప్పాలి. ఇక్కడ మరొక విషయం గెంగి నాయుడు వంటి వారు కుల, ధన మదంతో వారు అనుకొన్నది చేయాలనుకొంటే నాంచారి వంటి వారు అపర కాళిగా మరి వారిని శిక్షిస్తారన్న విషయం మరువకూడదు. ఈ కథలో మరో దారుణమైన విషయం ఒక స్త్రీకి పిల్లలు పుట్టకపోతే గొడ్రాలని సమాజం వేలెత్తి చూపుతుంది. అప్పుడు ఆమెలో ఏ రకమైన లోపం లేకపోయినా, భర్తలో లోపం ఉన్నా నిందలు మాత్రం భార్యే ఇప్పటికీ కూడాభరించాల్సి రావడం దారుణం. ఈ కథలో లోపం నాంచారిలో లేదు ఎందుకంటే నాంచారి పెళ్ళి చేసుకొన్న

ముందు ఇద్దరిలో లోపం ఉండడం వలన పిల్లలు పుట్టలేదు, మూడవ వాడిలో లోపం లేదు, కాబట్టిపిల్లలు పుట్టారుఈవిషయాన్ని పక్కనపెట్టినాంచారినినానామాటలనిమానసికంగా,శరీరకంగా వేధించారు.

నాంచారి వంటి వారు చదువుకోకపోవడం, సామాజికంగా ఆర్థికంగా వెనకబడడం వలన ఈ విధంగా జరిగింది. అయితే ఇటువంటి స్త్రీలు నేటి సమాజంలోనూ కనిపిస్తూనే ఉన్నారు. సమాజంలో కూడా బిడ్డలు పుట్టలేదంటే మొదటిగా ఆడవాళ్ళలో లోపం అన్న విధంగా ఆలోచిస్తారు, కాని మొగవాళ్ళని ఏమీ అనరు. అదృష్టవశాత్తు అభివృద్ధిచెందిన వైద్యపరీక్షలవలన లోపంఎవరిలో ఉందన్నది తెలుస్తుండడం శుభపరిణామం.

ఈ కథలో మరో దారుణమైన విషయమేటంటే యాదయ్య నాంచారికి బిడ్డలు పుట్టలేదని అందరూ తన మగతనాన్ని అవహేళన చేస్తున్నారని అతడు దిగజారి నాంచారిని తప్పు చేయమన్నప్పుడు నాంచారి గూబ గుయ్యమనేలా సమాధానం చెపుతుంది. యాదయ్య నాంచారి తో " వసే, గాట్లో గెడ్డితో కడుపు నిండకపోతే గొడ్డు సేన్లో నన్నా బడి ఎవ్వరూ గానకుండా పైరుమేసేసి కడుపు నింపుకోవాల. తెలీకపోతే యెట్టనే. అది కూడా నేనే సెప్పల్నా". అంటాడు. దానికి నాంచారి కోపంతో " తు...,నీ జిమ్మడజీనగ......ఎంత మాటంటివిరా పార్దేసినా బట్ట. అంత వగాతగాలేనోడివి ఎందుకు కట్టుకొంటివి. ఈ మాట ఎందుకంటివి. దానికంటే ఆడ యాదన్నా బడి సావరదా" అంటుంది. ఈ విధంగా తనలోని లోపంతో తన భార్యను ఎంతకైనా దిగజార్చడానికి వెనకాడని యాదన్న లాంటి రాక్షసులు సమాజంలో చాలామంది ఉన్నారు. తమలోని తప్పును భార్య మీదకు నెట్టివేసి సమాజంలో తాము మాత్రం మగ మహారాజుగా చెలామణి కావాలనుకొంటారు. అదే విధంగా నాంచారిని ముగ్గురు భర్తలు వదిలివేశాకా, నాంచారి ఒంటరిగా ఉన్నప్పుడూ ముందు భర్త యాదన్న ఆమె చేనుకోసం ఆశపడి ఆమెను ఉంచుకొంటానని వస్తే సరైన బుద్ధి చెప్పింది. నాంచారి ఆమె మాటల్లో " తొలి మొగుడు యాదన్న గాడొచ్చే నిన్ను ఉంచుకుంటాననే. ఉచ్చలో తడిపిన పొరకతో కొడతాను సుడు అంటి. వాడు మళ్ళా తిరిగి చూడలా అనాక అజ్జప్ప గొడువచ్చే . అదే మాదిరనే. వాడికి రెండు వడ్డిస్తే వోడూ పాయ" అంటుంది. ఈ కథలో నాంచారికి భూదేవి కున్నంత ఓర్పు ఉందని తెలుస్తుంది. జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన తనకు మంచి జరుగుతుందన్నా ఆశతో జీవించిన ధీరవనిత నాంచారి. తాను ప్రామిచ్చిన అజ్జపను పెళ్లి చేసుకొన్న తర్వాత పిల్లలు పుట్టకపోయేసరికి ఆమె బాధ వర్ణనాతీతం. ఆమె మొక్కని దేవుడు లేదు. తిరగని గుదిలేదు. అనేక ఆకు పసర్లు మింగింది తల్లికలేకపోయింది. రోజు తాగి వచ్చి అజ్జప్ప ఆమెకు తాగించి పిడి గుద్దులు గిద్ది , గొద్దును బాదినట్లు ఆమె ఒళ్ళు హూనమైపోయి " తూ.. ఈ పాపిస్తి మొగవంటా ఇంతే అనుకోండి కానీ భర్తను వదిలి వెళ్లలేదు.భర్త చేత ఇంటి నుండి గెంటి వేయబడ్డా, పిల్లలు పుట్టని గొడ్రాలని సమాజంలో అకారణంగా ముద్ర వేయించుకొన్నా, తను పెళ్ళిళ్ళు చేసుకొన్న భర్తలు మోసం చేసినా మనోధైర్యంతో బుట్టలు, బొమ్మలు, అద్దాలు, పిన్నులు మొదలైనవి అమ్ముకొని జీవించింది. ఊర్లో వారందరూ కష్ట జీవి అనుకొనేటట్లు జీవించింది కానీ ఎప్పుడు

ఒకరు వేలెత్తి చూపించేలా ఏ తప్పు చేయలేదు. కష్టాలు నిరంతరం వెంటాడినా తట్టుకొని నిలబడింది, కానీ భయపడలేదు. కథలో నాంచారికి చివరకు బిడ్డ పుడితే ఎంతో మురిసిపోయింది. అప్పటివరకూ గొడ్రాలని నా నా మాటలని హేళన చేసిన సమాజం ఒక్కసారి ఆలోచించుకోవాలి. బిడ్డలు పుట్టకపోతే స్త్రీని ప్రశ్నించే సమాజం అదే విధంగా భర్తను ప్రశించాలి. ఎందుకంటే నాంచారిని సమాజం అన్ని మాటలు అటుంటే ఆమె ముందటి భర్త లిద్దారూ సమాజంతో పాటు నాంచారి మీద బురదవోశారు, కానీ వెనకేసుకు రాలేదు. మరొక విషయం ఆమెకు బిడ్డలు పుట్టలేదని ముందు ఇద్దరు భర్తలు వదిలేస్తే, మూడవ వాడు పర స్త్రీ మీద వ్యామోహంతో నాంచారి వదిలి వెళ్ళాడు. నాంచారి వారి కులంలో స్త్రీల దీనస్థితి గురించి చెపుతూ " అబ్బాయా బాగాయుంకోండి యిప్పుడు మళ్ళా తప్పు సెయ్యసెదబ్బా! నేను నిప్పులాంటిదానే. ఆ అంతే అబ్బాయా. మా కులంలో మొల్తాడు గట్టిన పెతి మొగ నా కొడుకు ఆడదాన్ని వోగ వస్తువు మాదిరి చూస్తాడు. మాసిపోతానే వదిలేసే కట్టుగుడ్డ మాదిరి, కట్టుకున్న దాన్ని వదిలేస్తాడు. మొలకు మొల్తాడు మార్చుకుణ్ణట్టు ఆడదాన్ని మార్చేస్తాడు. ఇట్టే వుంటే మా బతుకులేప్పుడు బాగుపడతాయో ఏమో. మొగోడి సెతిలో ఆడది ఇట్ట ఎన్ని తరాలు ? " అంటుంది.

ఈ ప్రశ్న నాంచారిది కాదు ఆ జాతి స్త్రీలందరిదీ అని చెప్పవచ్చు. ఆడదాన్ని ఒక ఆట వస్తువుగా చూసే సమాజం మారాలనే సదేశం ఇక్కడ మనకు కనిపిస్తుంది. కేవలం పెళ్లి చేసుకొని భార్య మీద అధికారం చెలాయించి వేధింపులకు గురిచేసే దుర్మార్గులకు ఈ నాటకం ద్వారా రాశాని చివర్లో నాంచారి మెడలో నల్లపూసలు తీసివేసి, స్త్రీ అబల కాదు సబల అని నిరూపించాడు. నాంచారి " నా మెడలో కట్టి నోళ్ళకే నా నల్లపూసల పైన గౌరవం లేనప్పుడు ఇది మాత్రం నా మెడలో ఎందుకు ?" అంటుంది. ఇది సన్నివేశం స్త్రీజాతి చైతన్యానికి నాంది. ఆచారాలు, కట్టుబాట్లు అంటూ స్త్రీలను వేధించే మృగాలకు ఈ సన్నివేశం ద్వారా కవి ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని చెప్పాడు. ఈ విధంగా రాసాని నల్లపూసలు కథను అద్భుతంగా నాటకీయంగా రాశారని చెప్పవచ్చు. పెళ్ళి అన్నది నమ్మకానికి, భార్య భర్తలిద్దరూ విశ్వాసానికి పునాదిగా ఉండాలి. కానీ తాళి కట్టాడని వాడు మృగాడుగా శరీరకంగా, మానసికంగా వేధించినా భరించమని ఏ మత గ్రంథము చెప్పలేదు. అటువంటి వారికి ఎదురు తిరిగి కథలో నాంచారి వలే బుద్ధి చెప్పాలి. చివరిగా రసాని గొప్ప కథకుడు అయిన ఊహల్లో కథలు అల్లడు, సమాజలో బడుగుజీవుల ఆక్రందనలు, ఆవేదనలు ఉంటాయి. కేతు విశ్వనాథరెడ్డి గారు రసాని గురించి చెపుతూ" రసాని కథల్లో పాత్రలు కళాత్మకంగా కత్తిరించిపెట్టిన రంగుల బొమ్మలా కాకుండా సంస్కృతిక జీవనం గడుపుతూ , మన కళ్ళముందు కదలాడుతున్న ప్రాణమున్న మనుషుల్లా నిలుస్తాయి" అన్న ఈ మాటలు అక్షర సత్యాలు.

# సామాజిక సంకెళ్ళ నుంచి స్వేఛ్ఛా ప్రపంచంలోకి

**Dr. G. Venkata Ramana**
HOD, Dept. of Telugu
A.N.R. College, Gudivada, Krishna Dt.

ఆధునిక సమాజంలో వచ్చిన మార్పులలో మహిళాసాధికారికత కూడా ఒకటి ఆధునిక సాహిత్యంలో వచ్చిన వాదాలలో స్త్రీ వాదం చాలా బలమైనది. అలా వచ్చిన సాహిత్యంలో స్వేఛ్ఛ నవల స్థానం ప్రధమమం అని చెప్ప వచ్చు ఈ నవలలోని స్త్రీ పాత్రలు వారి చైతన్యం, స్వేఛ్ఛ వైపు వారి ప్రయాణం మొదలగు అంశాల్ని చర్చించడం ఈ వ్యాసం ఉద్దేశ్యం

ఈ నవల ప్రారంభంలో రచయిత్రి తనను గురించి తన స్వేచ్ఛను గురించి చెబుతూ **"ఆంధ్రదేశంలో ఏ ఆడపిల్లా పెరగనంత స్వేచ్ఛగా పెరగనిచ్చి ఆ స్వేఛ్ఛ వల్ల ఎన్ని ఇబ్బందులొచ్చినా భరించి నన్ను ప్రేమించిన అమ్మా నాన్నా పోపూరి వెంకట సుబ్బమ్మ, పోపూరి వెంకట సుబ్బారావులకు ప్రేమతో అంకితం ఈ స్వేఛ్ఛ.నా మాట "Freedom is the recognition of necessity మన జీవితాలలోనయినా వాటి చుట్టూ ఉండే సమాజంలోనయినా వాటి చలన సూత్రాలను అన్వేషించటమే ఆవశ్యకత. ఆ ఆవశ్యకతను గుర్తించటమే స్వేఛ్ఛ. ఆ అన్వేషణ దశలో – స్వేఛ్ఛ నవలలోని హీరోయిస్ జీవితంలోల స్వేచ్ఛానంతర జీవితంలో సంఘర్షగే గాని సంక్షోభం వుండే అవకాశం లేదు"అని అంటుంది.**

**స్నేహం, ప్రేమ, ద్వేషం, సాహిత్యం, జీవితం, రాజకీయాలు , స్త్రీల సంఘాలు, స్త్రీల పరస్పర సహకారం వీటన్నిటి వల్ల విలువైన పాఠాలు నేర్చుకోన్నానని రచయిత్ర 'నా మాట' లో చెప్పుకున్నారు. బలమైన, స్థిరమైన అభిప్రాయాలతో నిలబడే శక్తిని ఈ నవల తనకిచ్చిందని ఆమే స్వయంగా చెప్పారు.**

**ఇంతవరకూ తప్పించుకున్న ప్రశ్నల్ని తమ ఇంట్లోని అక్క, చెల్లెలు స్త్రీలు అడిగే సరికి అందరికీ అభ్యంతరం ఏర్పడింది. అలా ప్రశ్నించే విధానాన్ని నేర్పించి ఈ నవలలోని పాత్ర(అరుణ). అందుకే మధ్యతరగతి వాళ్లకు ఈ అంశం మింగుకు పకలేదు. ఇంటో బయట ప్రత్యక్ష పనక్ష అడేచి వేళకు గురవుతున్న స్త్రీలు చైతన్యమలో లయ్యారు.**

**Liberty, Equality, Fraternity - French Slogan**

**స్వేఛ్ఛ సమానత్వాలు.**

- **సమాజంల్లో అసమానతలను పోగొట్టి సమానత్వం సాధించాలన్నో సమాన హక్కులూ,వకాశాలూ వున్నా మనుషులు పరస్పరం సహకరించుకుంటూ బతకాలన్నా మనిషి సాధించాల్సింది స్వేఛ్ఛ.**
- **ఈ స్వేఛ్ఛ ఎవరో ఒకరిచ్చేది కాదు. ఎవరి దగ్గర నుండో సాధించుకునేది కాదు.**
- **మన అవసరాలను. మన ఉనికికి అత్యవసరమైన విషయాలను, మనం గుర్తించటమే స్వేఛ్ఛ.**
- **మన నుండి మనకు స్వేఛ్ఛ. మనకు పుట్టుక నుండి అలవాటైన బావాల నుండీ, అభిప్రాయాల నుండీ, ఆచారాల నుండి స్వేఛ్ఛ. మనలో జీర్ణించుక పోయిన నమ్మకాల నుండీ బిడుదల.**

- సంక్షోభ దశ నుండి దాటే క్రమాన్ని అరుణ జీవితం ద్వారా చిత్రించారు. అరుణ నవల చివరకు సంక్షోభ దశ దాటి సంఘర్షణలో ఆనందాన్ని పొందగలిగే దశకు వచ్చింది.
- ప్రతి మనిషీ తన స్వేచ్ఛను – తాను ఎవరికీ, ఏ పెత్తనానికీ లొంగి వుండని స్వేచ్ఛను సాధించుకోవాలి. స్వేచ్ఛను సాధించే క్రమంలో ఎవరికీ అపకారం చేయరాదు. స్వేచ్ఛలో ఉన్న బాధ్యత స్వేచ్ఛారాహిత్యంలో ఉండదు.
- స్వేచ్ఛానంతర జీవితంలో తనకు తానూ, సమాజానికీ వ్యక్తి భాద్యుడాతాడు.
- స్త్రీ బాధ్యత :- పెళ్ళి చేసుకుని, భర్తతో సంసారం చేసి, పిల్లల్నికని పెంచడమే స్త్రీ బాధ్యత, భార్యాత్వం, మాతృత్వం, వేశ్యాత్వం స్త్రీలపై మోపబడ్డ శిలువలు.
- ఎంచుకున్న స్వేఛ్ఛ ఎప్పుడు సాధించుకోగలమని తహతహలతాం.
- స్త్రీలు వారి జీవితానుభవాల ద్వారా వూపిరాటేని అణచివేతకు, ఉనికిని హరించే హింసకు లోనై సంక్షోభానికి గురవుతారు.
- ఆ సంక్షోభంలోంచి  తమ అణచి వేతకు నిర్దేశించి కొనసాగిస్తున్న సామాజక చలన సూత్రాలను కనిపెట్టేలనే కోరిక కలిగినప్పుడు ఆ సంక్షోభంలో సంఘర్షణ పడతారు..

## అరుణ – మధ్యతరగతి ఆధునిక స్త్రీ

- సంఘర్షణకు పునుకోవటమే స్వేచ్ఛాకాంకకు సంకేతం.
- వ్యక్తుల స్వేచ్ఛాకాంకకు, సమాజంలో ఉండే కట్టుబాట్లకు ఎప్పుడూ ఘర్షణ ఉంటుంది. సమాజం మరింత ప్రజాస్వామికంగా మార్తానికీ వ్యక్తుల జీవితాలు మరింత సుఖంగా (మరదనికీ) సాగాతానికీ ఈ ఘర్షణ అత్యవసరం.
- ఎప్పుడైతే అమలులో ఉన్న భావజాలాన్ని ప్రశ్నించటం మొదలవుతుందో అప్పుడే వ్యక్తిగత స్థాయిలోనూ, సామజిక  స్థాయిలోనూ సంఘర్షణ మొదలవుతుంది.
- ఇంట్లో విధేయంగా అణిగి మణిగి వున్న స్త్రీ, ఉద్యోగంలో ధైర్యంగా, నైపుణ్యం గల దానిగా, పట్టుదలతో లక్ష్యం సాధించే దానిలా, తెలివితో బాధ్యతలో  వ్యవహరించే  స్త్రీగా చైతన్యం పొందింది. ఆబిధ్యతత్న, తెలివినీ, ఇంటికి కూడా తెస్తుంది. దాంతో పేచీ వస్తుంది.
- తమని తాము పోషించికుని రక్షించుకోగలం అనేది స్రీలలో బాగాపెరుగుతోంది.
- కుటుంబం  1. వ్యక్తిగా  స్త్రీ కి వుండే చోటును లేకుండా చేస్తుంది.

  2. ఆమెను వ్యక్తిగా సహకరించడం వల్ల ఆమెను కుటుంబం శాంతిగావుంది.
- మామూలు విషయాల్ని, న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా అనిపించే హింసలను పైకి తీసినందుకు అవి మింగుదు పకలేదు. అన్న పెద్దవిషయాలనిపించాయి

- అరుణ భార్యత్యం వదులుతుంది. వామపక్ష పార్టీల వారికీ పడలేదు. కుటుంబ స్త్రీలు మాత్రమే మంచి స్త్రీలుగా భావించారు. వారికీ వ్యక్తిగతం కూడా రాజకీయమే నవల ఎటువంటి పరిష్కారమించింది ?

రచయితలను సమస్యలకు పరిష్కారాలు, అందులో కరెక్టు పరిష్కార మర్గాలు అడగటం, వారి రచనల్లో అలాంటివి దొరుకుతాయేమో అని వెతకడం తెలివి తక్కువ పని అంటారు ఓల్ల. ఒక వ్యక్తి తన సమస్యను తెలివిగానే పరిష్కరించుకున్నట్లు రాసినంత మాత్రాన అది నిజమైన పరిష్కారం కాదు. అది అందరికీ వర్తించదు.

స్త్రీ స్వేఛ్ఛ గురించీ, లైంగిక పునరుత్పత్తి హకుల్ని గురుంచీ రాసే రచయిత చేయగలిగిందేమంటే, యింతవరుకు వ్యక్తిగతమైన విషయాలు, ప్రైవేటు విషయాలు అనుకుంటున్న వాటిని బయటికి తిసి వాటిని సాంఘిక విషయాలుగా నిరూపించి సాంఘిక పరిష్కారాల కోసం వెతకరుని సూచించటం ఆ పని స్త్రీ వాదులు చేస్తున్నారు. స్వేఛ్ఛ నవల అలాంటి ప్రయత్నమేనంటారు ఓల్గా గారు.

జానకి రామయ్య భార్యాభర్తలు. సీతమ్మ గోపాల్రావు కొడుకు కోడలు.సుశీల రాజేశ్వరి, అరుణ – కూతుర్లు కనకమ్మ – మేనత్త.ఉమ – అరుణ.

ఉమ M.Sc. M.A అరుణ. ప్రేమించి పెళ్ళి చేసుకున్నవారు ప్రకాశం అరుణ. ఉమ సుధీర్ Living together. కమలమ్మ ప్రకాశం తల్లి.5 ఆడ పిల్లలు1 కొడుకు . కనకమ్మ : గోపాల్రరావు - మేనత్త

కనకమ్మ జానికిరామయ్య అక్క. చిన్నపుడే పెళ్ళి, కాపురాలని కెళ్ళకు ముందే భర్త పోవడం.

అప్పట్నించీ పుట్టింట్లోనే ఉండటం. అందర్ని విమర్శించటం.

కేశవరావు ...... సుగున- ఏముంటుందో వెళ్ళ చూడాలి అంటుంది.

విమల కుమారి - (మీటింగులంటే చచ్చేంత బోరు)

ఆంజనేయులు - అన్నింటికీ స్తబ్ధంగా ఉండే లక్షణం.

ప్రభావతి - ఎత్తిన తల కిందకి దించదు. (ఈ విడకేందుకు వుద్యోగం సనాతన సాంప్రదాయాలకు సజీవ సాక్ష్యం ఈమె.)

వరలక్ష్మి - 'ఏ ముంటుంది ఆ మీటింగులో' అంటుంది.

తర్వాత కృష్ణ మూర్తి అరుణను పత్రికలో పని చెయ్యడం మానేసి కుటుంబ వ్యవహారాలు చక్కబెట్టుకోమని చెప్తాడు. అరుణను చాలా చికాకనిపిస్తుంది. పత్రిక ఒక సంసారాన్ని పడు చేసిందని పత్రికకు చెడ్డపేరోస్తోంది, కాబట్టి మానేయ్యమంటారు. మానేస్తాను. ఎందుకంటే మీ అందరితో కలసి పని చెయ్యట. ఇష్టం లేదంటుంది అరుణ. భర్తతో గోడవోస్తే ఆడదాని జీవితమంతా పాడయినట్లే అని వారందరూ అనటంలో వాళ్ళ సంస్కారమేందో ఆమెకు తెలిసొచ్చింది. అనేక విషయాలు మాట్లాడి అక్కడి నుంచి

బయలు దేరి ఢిల్లీకెళదామానుకుంటుంది సుజాత భారతి తోడుగా స్టేషన్ కోస్తామంటారు. సరేనంటుంది అరుణ. అరుణ ఇంటి కొచ్చి పాపను ఇమ్మంటుంది. అయితే ప్రకాశం ఒప్పుకోడు, అందుకు అరుణ "ప్రకాశం నువ్వింకా మాట్లాడొద్దు. ఒకరి నొకరు మాటలను  కోవద్దు. మనం కలిసి శాంతిగా బతకలేమని తెలిసింది. కనీసం వేరుగానన్న శాంతిగా బతుకుదాం" అమో ఇంట్లోంచి బయలుదేరి వచ్చేస్తుంది.

స్వేఛ్ఛ – జీవితం రెండూ ఉన్నాయి. రైలెక్క ఢిల్లీ కి బయలుదేరుతోంది. అరుణ ఢిల్లీ చేరుకుంటుంది ఉమ అరుణ పరిస్థితిని టేలిగ్రం ద్వారా అర్ధం చేసుకుంటుంది. ఏమైందని అడిగితే "నేను ప్రకాశంలో కలిసి బతకలేనని" వచ్చేశాను అనంటుంది. "నాకు ప్రపచంలో సజావ సంబంధం కావాలి. నా ఉనికి వల్ల సమాజానికేదో ఒక చలనం ఉండాలి. అది ప్రకాశం భరించలేదు" అందుకే వచ్చేశానంటుంది అరుణ ప్రకశాన్నొడలి ఉండగలవా అంటే అతని మీద నాకు ప్రేమ లేదంటుంది. "స్వేఛ్ఛ అంత తేలిగ్గా ఒక గడపదాటి ఇంకో గడపలో కాలు బెట్టినంత మాత్రాన కొరికేది కాదని" నా బతుకు మాత్రమె నేను బతకటానికైతే నాకే స్వేఛ్ఛ అక్కర్లేదు. నా స్వేఛ్ఛకు ఒక అర్ధం ఉండాలి. అర్ధం కోసం అన్వేషించటమే నా పని" అనుంటుంది నవల చివర్లో అరుణ.

# గురజాడ మహిళావరణం

**పంతంగి నాగలక్ష్మి (యంఏ తెలుగు)**

**హైదారాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం**

గురజాడ జీవితమంతా మహిళా విముక్తి కోసమే ఆశపడ్డాడు. ఆరాటపడ్డాడు. ఆయన రచనలన్నిటా చైతన్యవంతులైన స్త్రీ మూర్తులే తారసపడతారు. మధురవాణి, బుచ్చమ్మ, మెటిల్డా, పూర్ణమ్మ, కన్యక, పూటకూళ్లమ్మ, వెంకమ్మ, మీనాక్షి, సరళ, కమలిని, సౌదామిని... అలాంటివారే. 'వట్టి మాటలు కట్టి పెట్టోరు... గట్టి మేల్ తల పెట్టవోరు...' అని సమాజానికి తన రచనల్లో ప్రభోదం చేసి తెలుగు జాతి ఓ ఆధునిక జాతిగా మారడానికి తన వంతు కృషి చేసిన "కవి శేఖర" గురజాడ అప్పారావు. సామాజిక అభ్యుదయమే సాహిత్య ప్రయోజనమని బలంగా నమ్మి ఆచరించిన నవయుగ వైతాళికుడు. రాశి కన్నా వాసికి ప్రాధాన్యత యిచ్చే జనన మరణాల మధ్య సంవత్సరాలు కొనసాగించిన జీవన ప్రయాణంలో అక్షరాన్ని ఆయుధంగా మలచి తాను నివసిస్తున్న సమాజ ప్రజలల్లో నెలకొన్న అవిద్య, మౌఢ్యము, మత, వర్ణ కుల వ్యవస్థల అణచివేతపై పోరాటం చేసిన సాహిత్య పతాక. సామాజిక అభ్యుదయమే సాహిత్య ప్రయోజనమని నమ్మి సమాజంలో సృష్టిలో సగ భాగమైనా, దృష్టికోణంలో అట్టడుగు స్థాయిన చూడబడుతున్న మహిళా సమస్యలపై కొరడా ఝుళిపించిన సాహసికుడు.

**<u>కన్యక:</u>**

కన్యక స్త్రీకి శరీరంతోపాటు మనస్సు కూడా ఉంటుందని మనుగడ సాగించడం కష్టమనిపించిన సమయంలో మరణం ఓ లెక్క కాదని నిరూపిస్తుంది నాయిక. వివాహ వ్యవస్థలో స్త్రీల అసమ్మతిని ఆత్మాభిమానాన్ని పరిస్థితులు విషమించినపుడు తీసుకునే నిర్ణయాన్ని ప్రస్ఫుటింపచేస్తుంది. కామాంధుడైన రాజు పాలబడకుండా రాజు బలం, అధికారం ఎదురించలేనిస్సహాయత. కన్యక మరణం కథ రీత్యా ఆత్మహత్య . కానీ రాజులోని దుర్మార్గ మనస్తత్వానికి మరణ శాసనం. మనిషిని చంపడం కాదు. మృగత్వాన్ని చంపడం అని నిరూపించిన పాత్ర. ఈ పాత్ర స్వభావం ఆ కాలానికి సరిపోయింది. 68 సంవత్సరాల స్వాతంత్ర్య పర్వంలో అత్యాచార భారతం అవిఘ్నంగా సాగుతోంది. కారణం. సమాజంలోనూ, చట్టాలలోనూ వున్న డొల్లతనం. సాక్ష్యాలు కోరే న్యాయ వ్యవస్థలో మహిళలు ఆత్మాహుతికి పాల్పడడం కన్నా మానసికంగా హత్య చేయబడుతున్నారు. ఆత్మాభిమానాన్ని నిలుపుకోవడానికి తమదైన శైలిలో తంటాలు పడుతూనే వున్నారు. కన్యక ద్వారా గ్రహించవలసిందేమంటే అందం, ఆస్తి, వైభవం, అధికారం కన్నా ఆడవాళ్లు కోరుకునేది మానసిక అనుబంధం.రూపం లేకున్నా కలిగే భావపరంపర సంతోషం,మానసికఐక్యత.అవి లోపిస్తే ఏ బంధమైనా వ్యర్థమే.

ISBN No-978-93-89488-17-3 

**మధురవాణి :**

గురజాడ వారు సృజించిన మహిళామణులల్లో అగ్రగామి. వయస్సు, ఆలోచన, లలిత కళల ప్రవేశం, ప్రశ్నించేతత్వం, అన్యాయానికి గురవుతున్న సాటివారి పట్ల నైతిక బాధ్యత, అవసరమైతే ఏ స్థాయికైనా వెళ్ళి సమస్యను పరిష్కరించగలిగే నేర్పు. వేశ్య కులమంటేనే వెలివేయబడ్డ వారిగా పరిగణిస్తూ తమ పంచపాతకాలు అంటుకుంటాయన్నట్లు ప్రవర్తించే సభ్యసమాజంలో వారినే వెతుక్కుంటూ వెళ్ళే వ్యక్తుల నిజస్వరూపాలనునిగ్గదీస్తుందీపాత్ర.

"ఆడదానికైనా, మగవాడికైనా ఓ నీతి ఉండొద్దూ" అంటూ వృత్తిరీత్యా వేశ్యగా జీవించినా, ఉన్నంత వరకూ ఒక్కరికే అంకితమైన వనిత. స్త్రీ శిథిలమవుతున్న ఓ వ్యవస్థకు ప్రతిరూపం. నూతన వెలుగు ప్రసరించబోతున్న కాలంలో వెలుగు రేఖల వైపు నడక సాగించిన నర్తకి. స్త్రీ స్వేచ్ఛకు, స్త్రీ విద్యకు ఓ వైపు వ్యతిరేకత ఎదురవుతున్న కాలంలోనే విద్యంటే కేవలం రాయడం, చదవడం మాత్రమే కాదని, వ్యవస్థ మనుగడకు ఉపయోగపడేది సముచితమైనది ఆచరణీయమేనని నిరూపించిన పాత్ర. వృత్తి చేత మలినమయినది శరీరం తప్ప, మనస్సు కాదని నిరూపించే వ్యక్తిత్వం. మధుర వాణి వాక్కుల్లో, చేష్టల్లో దురాచారాలను హేళన చేయడం, ఛాందస స్వభావాలను ఈసడించడం జరుగుతుంది. "డబ్బు తేలేని విద్య, దారిద్ర్య హేతువని సంగీతం, నాట్యం, అగ్రవర్ణాల వశమై, ఒళ్ళమ్ముకుని బతకమంటుంది ఈ సమాజం" అంటూ వాపోతుంది. కించిత్ కూడా భద్రత లేని జీవితాలను, శాశ్వతం కాని యవ్వనాన్ని జీవనాధారం చేసుకొనే కుటుంబాల్లో పుట్టినప్పటికీ మనసులేని శృంగారం, వలపులేని కౌగిలింతల కాఠిన్యం వద్దనుకుంటుంది. అందుకే గిరీశమైనా, రామప్పంతులైనా నచ్చితేనే నడక సాగించింది. నచ్చనప్పుడు తప్పుల్ని ఎత్తి చూపింది. సంఘంలో అనేకానేక వ్యాపారాలున్నాయి. అన్నింటి అంతిమ లక్ష్యం జీవనోపాధే! రేపటి కోసం భద్రతే! ప్రత్యామ్నాయ పరిస్థితులు కల్పించలేని సమాజ తీరు ఎంత వరకు సబబు? సమంజసం? ఇది కేవలం నాటి సమస్యే కాదు. నేటి సమస్య కూడా! నాడు ఓ కులం ప్రత్యేకించి ఇదే వృత్తిగా భావించి వృత్తి ధర్మంగా దారుణంగా దెబ్బ తింది. కానీ నేడు చాపకింద నీటిలా ఆ వృత్తి అంతటా విస్తరించింది. పట్టుబడనంత వరకూ అందరూ పెద్ద మనుష్యులే! నీతి వంతులే! నైతిక రక్షకులే! బయటపడితేనే అసలు గుట్టు రట్టయ్యేది! మధుర వాణి పాత్ర ద్వారా మరో విషయం కూడా చూడవచ్చు.

వేశ్యగా వృత్తిరీత్యా దేహం మాత్రమే అమ్ముకుంటుంది. కానీ భార్య, ఇంటి చాకిరీ, అభిమానం, ఆత్మగౌరవం అమ్ముకుంటూనే భర్త కోరికను ఇష్టంగానో, కష్టంగానో భరిస్తుంది. కులం రీత్యా వేశ్యగా జన్మించడం తప్పు కాదని, వారిని సమాజంలో మరో వృత్తి స్వీకరించే అవకాశలివ్వక వేశ్యలను నిందించడం సమంజసం కాదని వేశ్య పాత్ర ద్వారా మానవత్వాన్ని గుర్తింపజేశారు గురజాడ ముప్పైమూడు దృశ్యాల నాటకంలో

మధుర వాణి కన్పించేది కేవలం ఎనిమిది దృశ్యాల్లోనే కాని మధుర వాణి పాత్రలేని 'కన్యాశుల్కం' ఊహించడం, చూడటం సాధ్యమా! మధురవాణి పాత్ర ద్వారా వేశ్యల మనోభావాలను హృద్యంగా చూపుతూనే సమాజంలోని సహజ స్వభావాలను విభిన్న పాత్రలతో ఈసడింపజేస్తారు గురజాడ వారు.

**బాల వితంతువు బుచ్చమ్మ:**

గురజాడ వారి అభిమాన పాత్ర ఇది. అమాయకత్వం తప్ప లోకజ్ఞానం లేని బాల వితంతువు. తల్లీదండ్రీ, తోబుట్టువులు తప్ప మరో ప్రపంచం ఎరుగని జీవి. భర్త తరపున వచ్చిన ఆస్తి విలువ తెలియని అమాయకురాలు. తనలాగా తన చిన్నారి చెల్లి జీవితం మోడు వారి పోకూడదని భావించే సహోదరి. అందుకే తనకొచ్చిన ఆస్తినిచ్చి వయసులో వున్న యువకుడిని అల్లుడిగా తెచ్చుకొమ్మని తండ్రికి అవసరమైనప్పుడు ఎదురు చెప్పే అక్క. గిరీశం ఎంతగా కవ్వించినా లొంగని అభిమానధనురాలు. తన చెల్లి భవిష్యత్తు కోసం కఠిన నిర్ణయం తీసుకొన్న వనిత. వైధవ్యం, ఇక్కట్లు స్వానుభవంతో ఎరిగిన యువతి. తన సమస్య మరొకరికి సంభవించకూడదన్న స్వభావమున్న వనిత.

**మీనాక్షి**:

తన ప్రమేయం లేకుండా వైధవ్యం బాల్యంలోనే సంభవించి హార్మోన్ల ప్రభావంతో పదే పదే చీకటి తప్పులు చేసిన మీనాక్షి నిజంగా దోషినా? కూతురి వైధవ్యానికి కారణం కుటుంబం కాదా? లైంగికత సహజమైనప్పుడు, భార్యతో సంసార జీవితం అనుభవిస్తున్న తండ్రి, అన్నలు మొదలగు కుటుంబ సభ్యులు మీనాక్షి పరిస్థితిని ఎందుకు అర్థం చేసుకో లేకపోయారు? మీనాక్షితో శారీరక సంబంధం పెట్టుకున్న పురుషుడు దోషి కాదా? ప్రకృతికి ఎదురీదాలంటే ఎంత సాధన, మనోబలం కావాలి స్త్రీకైనా? పురుషుడికైనా? సమాజ గమనంలో మనుషులు ఏర్పరుచుకున్న నియమావళి, మగువ విషయంలో ఎంత నిర్దయగా ఉందో చాటారు మహాకవి.

**వెంకమ్మ**:

భర్త మాటకెదురీదలేక, కూతుళ్ల వైధవ్యం భరించలేక అన్నను, ఆత్మహత్యా ప్రయత్నాన్ని ఆశ్రయించిన ఓ నిస్సహాయ మాతృమూర్తి.

**కమలిని:** భర్తను మార్చుకునే తపనున్న మహిళ. ఈ పాత్రలన్నీ ఆనాటి సమాజంలోని స్త్రీల జీవితాలకు నిలువెత్తు సాక్ష్యాలు. అన్నింటా సుస్పష్టంగా కన్పించేది ఒక్కటే... మగువల పట్ల మానవ సమాజం వ్యవహరించిన నిర్దయ వలన బలవుతున్న స్త్రీల వ్యథాభరిత జీవితాలు. తమ ప్రమేయం లేకుండా పుట్టి, తమ ఇష్టాలకు వ్యతిరేకంగా కన్యాశుల్కానికి అమ్ముడయిన బాలవితంతువుల జీవన వ్యథ, అసమాన వయోభేదాల

అవస్థలు. భర్త ఎటువంటి వాడైనా భరిస్తూ, వాడిని మార్చుకోవడానికి స్త్రీలు పడే రకరకాల అవస్థలు. స్త్రీలకు స్త్రీలే శత్రువులన్నట్లుగా వ్యవహరించే సమాజంలో వేశ్యల జీవితాలు, భర్త వేశ్యాసాంగత్యాన్ని భరిస్తూ సంసారం సాగించే వారు బ్రాహ్మణ బాలికైనా, కిరస్తానీ యువతి అయినా భారతీయ సమాజం స్త్రీల పట్ల విధించిన చిత్రవిచిత్ర ఆంక్షలతో మగ్గిన మహిళల సమస్యలు.

సమాజ గమనంలో, జోడెడ్ల బండిలా జీవితాలు సాగాలంటే మగవాడూ, మగువ సరిసమాన స్థాయిలో ఉండాలని, ఒంటెద్దు పోకడ అసంపూర్ణ జీవితాలకు నాంది అని నిరూపించారు గురజాడ. మహిళ మేల్కొంటేనే సమాజా భివృద్ధి అని తన రచనలతో సమాజాన్ని చైతన్యపరిచి జీవన సార్థకత చేకూర్చారు అప్పారావు గారు. అయితే ఆయన ఊహించిన ఆధునిక మహిళ, నాటి నుండీ నేటి వరకూ కొంత వరకూ పురోగమించింది. గమ్యం సాగుతుంది కానీ గమనం మందకొడిగా ఉంది. కారణం ఎదుగుతున్న క్రమంలో ఎదురవుతున్న సాంఘిక అవరోధాలు. ఆధిపత్య భావజాలంతో అహంకారపూరిత ధోరణులతో అడుగడుగునా సమస్యలు సృష్టించేది కొందరు కాగా, ఎదిగినవారిని కళ్లెత్తి చూడలేని మానసిక అంధత్వం.

మహిళల ప్రగతిని, అభివృద్ధిని కోరని అధికార గణం, మహిళా ఓటు బ్యాంకు కావాలి కానీ, మహిళా అధికారం వద్దనే రాజకీయ నాయకులు, పార్టీలు. వెలుతురుంటే నీడ ఉంటుంది. చీకట్లో సైతం వెన్నంటి ఉండేది ఆత్మస్థైర్యం... అదే ఆధునిక మహిళ అసలైన స్వరూపం. అందం కన్నా ఆత్మవిశ్వాసానికి, ఆర్థిక స్వాతంత్ర్యానికి, భావ ప్రకటనకు స్వేచ్ఛ ఉన్న మహిళే అసలైన ఆధునిక మహిళ. ఆమె కవిశేఖర గురజాడ అప్పారావు గారు కాంచిన మహోన్నత ఆధునిక మహిళా స్వరూపం.

**<u>పూర్ణమ్మ:</u>**

పూర్ణమ్మ పెద్ద కుటుంబంలో ప్రేమగా అన్నదమ్ముల వదినెల మధ్య ఎదిగిన ఓ చిన్నారి తల్లిదండ్రులు బిగింపజేసిన పసుపుతాడు, పలుపు తాడుగా మారిన సమయాన ముసలి భర్తతో సంసారం ఊహించడానికే వీలుగాని వేదనను ఎవ్వరితో పంచుకోలేక బతుకుని దుర్భరం చేసుకొని అనుక్షణం చస్తూ బతకలేక కొలనులో మునిగి తనువును చాలించిన బాల.తనలా మరో బాలిక బాల్యాన్ని కోల్పోకూడదని, వయస్సులేని భర్త సరసన భార్యగా నిలవకూడదని,

ముదసలి భర్తతో కాపురం, పిల్లలు రెండూ కల్లలేనని, ఆ ఘోరానికి మరో బిడ్డ బలి అవ్వకూడదన్న తపన కన్పించే పాత్ర 'పూర్ణమ్మ' ది.

# <u>అబ్బూరి ఛాయాదేవి కథలలో స్త్రీ స్థితిగతులు</u>

**బి. మేరికుమారి**

**తెలుగు శాఖాధ్యక్షులు, జె.యం.జె. కళాశాల, తెనాలి**

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి. ఛాయాదేవి స్టెఫాన్ త్వైక్ కథలకు అనుసరణ చేశారు. వీరి కథలు హిందీ, మరాఠీ, తమిళ, స్పానిష్ భాషలలోకి అనువదింపబడినాయి. వీరు రాసిన అనేక కథలు తెలుగు, ఆంగ్ల సంకలనాలలో చోటు చేసుకున్నాయి.

<u>కర్త – కర్మ – క్రియ</u> :

1975వ సంవత్సరము అంతర్జాతీయ మహిళా సంవత్సరముగా ప్రకటింపబడిన సందర్భముగా ఈ కథను ఆ సంవత్సరానికి అంకితం ఇచ్చారు. ఆఫీసుల్లో అధికారులు కొందరు, పురుషాధిపత్యాన్ని ప్రదర్శిస్తూ ఆడవాళ్ళను లైంగిక హింసకు ఎలా గురిచేస్తారో తెలియజేస్తూ, వారిలో మంచి వాళ్ళు ఉంటారని ఈ కథ తెలియజేస్తుంది.

వనజ పనిచేసే ఆఫీసు డైరెక్టర్ గౌరీ శంకర్ వనజ ఎంతో శ్రద్ధగా, దీక్షగా పనిచేస్తుందని అభినందించేవాడు ఆ అదృష్టానికి ఆమె మురిసిపోయేలా రెండో సంవత్సరం నుంచి ఆమె పాట్లు ప్రారంభమయ్యాయి. తర్వాత ఆమె పనిని మెచ్చుకోవడం మానేసి ఆమెనుమెచ్చు కోవటం ప్రారంభించాడు. మొదట్లో సహజంగా సిగ్గు పడింది. క్రమంగా అతనికి చెయ్యి వాటు తన ఆరంభమయ్యింది. నేనలాంటి మనిషిని కాను అని చీదరించింది వనజ.

అప్పటి నుంచి గౌరిశంకర్ కు వనజ అంటే మంట. ప్రతి పనిని విమర్శించడం మొదలు పెట్టాడు. ఒకొొక్కసారి రాజీనామా ఇవ్వాలన్నంత ఉద్రేకం కలిగింది కుటుంబ పరిస్థితిని తలచుకుని దు:ఖం మింగుకునేది.తననితానే సమాధాన పరచుకొని ఎక్కడికి వెళ్ళినా ఇంతే కదా!ఆఫీసు మానంత మాత్రాన,మనుష్యుల నైజగుణాలు మరతాయా అనుకుని నిర్లిప్తత అలవర్చుకుం గౌరీశంకర్ ప్రమోషన్ కోసం అప్లయ్ చేయించి కావాలని, అవమానించడం చేస్తాడు.వనజ తోటి ఉద్యోగస్తులు వనజచేత అర్జీ పెట్టించారు. కాపీ డైరెక్ట్‌కు వెళ్ళింది. అప్పటినుంచి వనజకు ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైంది.

ఈ సంగతి అంతా డైరెక్ట్ జనరల్‌కి పూసగుచ్చినట్లు ఉత్తరం రాసింది వనజ. ఆ ఉత్తరానికి

ISBN No-978-93-89488-17-3

గౌరిశంకర్ నవ్వుతూనే మందలించాడు, వనజకు అభయమిచ్చాడు. ప్రమోషన్ వచ్చే సమయంలో ఆమెకు అన్యాయం చేయాలని చూస్తాడు. వనజ ముందుగానే అర్జీ పెట్టుకోవటం వలన గౌరీశంకర్ గురించి తెలుసుకున్న డైరెక్టర్ ప్రమోషన్ వనజకే ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న ఆఫీసు సిబ్బంది అంతా సంతోషించారు. గౌరీశంకర్ సర్వాధికారని, సృష్టికర్త అనీ అనుకుంటాడు. తనేం చేసినా కింది వాళ్ళు నోరు మూసుకుని అనుభవించాలనుకుంటాడు. ప్రమోషన్ ఆర్డర్ చేతికిస్తూ గౌరీ శంకర్ నీచంగా మాట్లాడడంతో దు:ఖపడుతుంది వనజ. ఎంత బుద్ధి చెప్పినా గౌరీ శంకర్ లాంటి వారినైజం మారదు. స్త్రీల పట్ల, ఉద్యోగినుల పట్ల చిన్న చూపు చూడటం మానరు అని రచయిత్రి సందేశం.

**<u>ఉప గ్రహం</u>** :

ఒక శ్రీమతి కొత్తగా భర్త తో కాపురానికి వస్తుంది ఆ భర్త పొద్దున తొమ్మిదిన్నరకి ఆఫీసుకి వెళ్ళిన దగ్గర నుంచి సాయం కాలం ఆరుగంటల వరకు ఒంటరిగా గడిపి, ఆయన ఎప్పుడొస్తారా ? అని ఎప్పుడు కబుర్లు చెప్పుకుంటూ గడుపుదామా అని తహతహలాడుతుంది. కానీ ఆ భర్త మాత్రం ఆమెతో సరదాగా గడపాలనుకోడు. ఆదివారం సినిమా అంటేకూడ విసుగు, ఆమెతో ఎవ్వరితోనైనా సరదాగా మాట్లాడినా సహించడు. అప్పుడు భార్య ఇంట్లో కూర్చోకుండా, ఉద్యోగం చేస్తుంటే నాకు బోర్ ఉండదూ. నాకు ఫ్రెండ్స్ ఉండేవారు. నేనూ ఇలా భర్తను పట్టుకుని పాకులాడవలసిన అగత్వం కాని, భర్త చుట్టూ తిరగాల్సిన కర్మగానీ ఉండవు కదా అనుకుంటుంది. అవును నేను ఇలా భర్తను పట్టుకుని పాకులాడవలసిన అగత్యంకాని, భర్త చుట్టూతిరగాల్సిన ఖర్మగానీ ఉండవు అనుకుంటుంది. ఏదన్నా ఉద్యోగంలో చేరతాను అనుకుంటుంది ధైర్యంగా.

ఆడవాళ్ళు తమంతట తాముగా సంపాదించుకోవాలని రచయిత్రి సందేశం.

**<u>బోన్సాయ్ బ్రతుకులు</u>**

బోన్సాయ్ అనేది ఒక కళ. జపాన్ దేశంలో ఒక స్పెషల్ పద్ధతిలో చెట్లను పెంచడాన్ని బోన్సాయ్ అంటారు. మర్రిచెట్టు లాంటి మహావృక్షాన్ని కూడా పూలకుండీలో పెంచవచ్చు. ఊడలు దిగేటట్టు పెంచవచ్చు. చిన్నపూల తొట్టెలో దానిమ్మ మొక్క ఎప్పటికప్పుడు కొమ్మలు కత్తిరిస్తూ మధ్య మధ్య తొట్టెమారుస్తూ చిన్నసైజు చెట్టును చేసి కాయలుకాయిస్తే చూడటానికి ముచ్చటగా ఉంటుంది.

పెరట్లో తురాయి లాంటి చెట్లను కూడా కుండిలో బంధించవచ్చు. రచయిత్రి ఈచెట్లను ఢిల్లీ వెళ్ళినప్పుడు చూసి జండర్ వివక్షతో ఆడపిల్లను అణిచివేసే కుటుంబాలు గుర్తుకు వచ్చాయి.

ISBN No-978-93-89488-17-3

సంప్రదాయ కుటుంబాలలో ఆడపిల్లకు చదువు ఎందుకు? చాకలిపద్దు రాయటం వస్తే చాలదా అని మగపిల్లవాడిని మాత్రం చదువుకు పంపి, ఆడపిల్లకి పెళ్ళిచేస్తారు. ఒకదశాబ్దం తర్వాత పుట్టినచెల్లెలు అదృష్టవశాత్తు చదువుకుని ఉద్యోగం చేస్తుంటుంది. చాలారోజులు గడిచాక చెల్లె లింటికి చుట్టపు చూపుగా వచ్చిన అక్క ఈ బోన్‌సాయ్‌లను, కుండీలలో చూస్తుంది. చెల్లెలు వాటి ప్రత్యేకతను వివరిస్తుంది. ఎందుకో కళను మెచ్చుకోలేకపోతుంది.

నేల మీద పెరిగే చెట్టు ఎంతో మందికి నీడను ఇస్తుంది. దాన్ని విశాలంగా స్వేచ్ఛగా ఎదగ నివ్వాలి అని ఆవేదన చెందుతుంది. బోన్‌సాయ్ చూడటానికి ముచ్చటగా ఉంటుంది. వెయ్యి కళ్ళతో దాన్ని కాపాడాలి ఏ చిన్న తాకిడి తట్టుకోలేదు. తనే ఒకరి మీద ఆధారపడినప్పుడు మరొకరికి కూడ నీడ ఏమీ ఇవ్వగలదు? అని ప్రశ్నిస్తుంది. ఆడదానికి మగవానికి పెంపకంలో ఉన్న తేడా వల్లనే ఆడదాని బతుకు బోన్‌సాయ్ మాదిరి అయిందని అక్క బోన్‌సాయ్ తో తన జీవితాన్ని పోల్చుకుంది.

పంజరంలో బంధించిన చిలకను విడిచి పెట్టి స్వేచ్ఛా విహంగాన్ని చేసినట్టు బోన్‌సాయ్ చెట్లకీ పూల కుండీలు నుంచి విముక్తి కలిగించాలని, అలాగే స్త్రీ పురుష భేద భావం లేకుండా ఆడపిల్లని చదివిస్తే భర్త మీద ఆధారపడటం ఉండదనే ఉద్రేకం ఛాయాదేవి గారికథలో కన్పిస్తుంది. స్త్రీని నిస్సహాయురాలిని చేసి, ఆమెను మానసికంగా ఎదగనీయని ఈ పితృస్వామ్య సమాజాన్ని నిలదీసిన కథ బోన్‌సాయ్ బ్రతుకులు.

ISBN No-978-93-89488-17-3

# రాయలసీమలో ముద్దరలున్నాయి

**డా. పొదిలి నాగరాజు**

**తెలుగు శాఖాధిపతి**

Sri A.S.N.M. Govt. College, Palakol . W.G. Dt., A.P.

ఎంతోమంది స్త్రీల జీవితాలను ఛిద్రం చేసిన బసివిని దుచారాన్ని చిత్రిస్తూ వి.ఆర్. రాసాని 'ముద్ర' (2006) నవలను రచించాడు. దక్షిణ భారతదేశం చుట్టూరా మనకు బసివినులు కనిపిస్తారు. కేరళలో మహరి, అస్సాంలో నాటి, మహారాష్ట్రలో మురళి, తమిళనాడులో తెవర్‌డియార్, కర్నాటకలో బసివిని, ఆంధ్రాలోని రాయలసీమలో మాతంగులు, తెలంగాణాలో జోగినులు అని వీరిని అనేక రకాలుగా పిలుస్తారు.ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే వీరు 4500 మంది వుండేవార ని సర్వేలు చెబుతున్నాయి. ఎంతోమంది అమాయకులైన ఆడపిల్లలను నడుస్తున్న శవాలుగా మార్చిన సాంఘిక దురాచా రమిది. ఎక్కువగా నిమ్నకులాలకు చెందిన అందమైనఅమ్మాయిలనే ఈదురాచారంలోకి బలవంతంగా దింపేవారని 'ముద్ర' నవల తెలియజేస్తుంది.ఇది వాస్తవం.

ఊరిలోని కొంతమంది పెద్దమనుషులు తన కంటికి ఇంపుగా కనిపించిన అట్టడుగు వర్గాల కన్నెపిల్లలను ఈ దురాచారానికి పురిగొల్పి మితిమీరిన తమ కామవాంఛకు బలితీసుకునేవారు. ఊరికో, కుటుంబానికో ఏదో అరిష్టం జరుగుతుందనే మూఢ నమ్మకంతో బసివిని కుటుంబం నుంచో, అట్టడుగు కులాలలోని అందమైన అమ్మాయినో, పెద్దలు కన్నేసిన పిల్లనో బసివినిగామార్చేస్తారు. రాయలసీమలో ముద్రవేయించే ఈ దురాచారం జరిపించటానికి ఒక కులపెద్ద వుంటాడు.బసివినీల ఆధ్వర్యంలోనే ఈతంతంతాకొనసాగుతుంది. పల్లెంతా సంతోషంలో వుండగా బసివినిగా చేసే అమ్మాయితో వీధి గంగమ్మకు పూజలు చేయిస్తారు. అక్కడే తెరమరుగులో ఆ అమ్మాయికి స్నానం చేయించి, కన్నెరికం చేసే వ్యక్తి పంపిన చీరను కట్టి అలంకరిస్తారు. తలకు బాసికం కడతారు. వీధి గంగమ్మకు, సత్తెమ్మకు దండం పెట్టించి ఐతమ్మ గుడికి తీసుకెళ్తారు.ఐతమ్మ గుర్తు కలిగిన అచ్చును నిప్పుల్లో కాలుస్తారు. బసివిని అవుతున్న అమ్మాయి ఐతమ్మ గుడిచుట్టూ మూడుసార్లు తిరిగి పూజారి దగ్గర కూర్చుంటుంది. పూజారి ఆమెకు నొసటన బండారు బొట్టు పెడతాడు. అమ్మాయి తల్లితండ్రులను పిలిపించి, వారి చేతుల్లో ఆకు, వక్క పెట్టి 'ముద్దరేసేదానికి శెలవా' అని అడుగుతాడు. 'సామి శెలవ' అని వాళ్ళు చెప్పగానే గ్రామస్తులందరిచేత అలాగే పలికించి గౌడ బసివినితో మెడలో పసుపుదారం కట్టిస్తాడు. తర్వాత నిప్పుల్లో కాల్చిన ఐతమ్మ ముద్దరను భుజంపై వేయిస్తాడు.వేపమండలను దండలుగా కుట్టి బసివినయ్యేఅమ్మాయి నడుముకు, మెడకు అలంకరిస్తాడు. కల్లు తాగిస్తాడు. మిగిలిన బసివిరాద్రంతా కల్లు బాగా తాగి గుండం చుట్టూ చేరి చిందులేస్తారు. తరాల నుంచి కన్నెరికం చేసే పెద్దమనిషిని మేళ తాళాలతో ఊరేగింప గా తీసుకొచ్చి కన్నె పిల్లతో కలిపి బసివిని గుడెసెలోకి పంపిస్తారు. ఆ రాత్రికి అమ్మాయికి కన్నెరికం చేస్తాడా పెద్దమనిషి. తెల్లవారి ఊరిజనమంతా ఎంగిలి విస్తరి కోసం ఎగబడే కుక్కల్లా ఒకరి తర్వాత ఒకరు ఆమెను అనుభవిస్తారు.

ఊరి చివరన దళిత వాడ లో వున్న బసివిని గుడిసే ఓబులవ్వది. ఊళ్ళో మాతమ్మ ఆచారానికి ఎంతో మంది దళిత ఆడపిల్లలు బలైంది అక్కడే. దళిత యువతైన ఓబులవ్వ కూడా ఒకప్పుడు బసివినిగా ముద్ర వేయించుకుని చివరికి అనాధగా మారిందీ అక్కడే. ఒకరోజు హసీనా అర్ధరాత్రి ఆ గుడిసెకు వచ్చి ఓబులవ్వకు వంద రూపాయలు నోటిచ్చి నాలుగు రోజులు అక్కడే వుంటానని చెబుతుంది. కథాసారాంశమంతా ఈ ఇద్దరిమధ్యే కొనసాగుతుంది. కోటమ్మే హసీనాగా వచ్చిందనేది నవల చివరికి తెలుస్తుంది. వంకమద్దోళ్ళ పల్లె దళితవాడలో గుండెకాయలోని కూతురు కోటమ్మ. అందగత్తె. కోటమ్మ తనకు లొంగ లేదని ముసలయ్య, పూజారి శాస్త్రి తో కలిసి కుట్ర పన్ని ఆమెను బసివినిగా చేస్తారు. ముసలయ్య వల్ల కోటమ్మ కు కూతురు పుడుతుంది. ముసలయ్య తన అవసరం కోసం ఊళ్ళోకి వచ్చిన అధికారుల కు కోటమ్మ ను తార్చ బోతాడు. ఒప్పుకో లేదని హత్య చేయించ బోతాడు. కోటమ్మ బిడ్డను తల్లి తండ్రుల వద్ద వది లేసి

పొలంపనుల్లో పరిచయమైన మణియంతో వెళ్ళి పోతుంది. అక్కడ కన్నమ్మ గా పేరు మార్చుకుని మణియం కు కొంత కాలం భార్యగా ఉంటుంది. మణియం పెద్ద భార్య అలివేలుతో పేచీ వచ్చి కుల వివక్షతో అవమానింపబడి పల్లె నుంచి అనాధగా తరిమివేయబడుతుంది. మణియం నిరాదరణకు గురైన కన్నమ్మ ఐస్‌క్రీంలు అమ్ముకునే సలీం మాయ మాటలకు లొంగిపోయి అతని ఇంటికి వెళ్తుంది. సలీం కన్నమ్మకు హసీనాగా పేరుమార్చి ఉర్దూ నేర్పిస్తాడు. కువైట్‌కు పంపిస్తానని చెప్పి ముంబైలోని వైశ్యావాటికకు అమ్మేస్తాడు. కొన్ని సంవత్సరాల తరువాత అదే వేశ్యావాటికకు మోసంచేసి తీసుకొచ్చిన 'విజయ' అనే తెలుగమ్మాయిని చేరదీసి రౌడీషీటర్ సహకారంతో తనతోపాటు ఆ అమ్మాయిని తప్పిస్తుంది. ఈ కథనంతా కన్నీళ్ళతో ఓబులవ్వకు చెబుతుంది కోటమ్మ హసీనాగా మారి.

ఎప్పుడో వదిలెళ్ళిన కూతురి కోసం సొంతూరికే వస్తుంది కోటమ్మ. అప్పటికే తన కూతురు అరుణనుబసివినిగా చేయాలని ఊరు నిర్ణయిస్తుంది. రంగంలోకి దిగిన కోటమ్మ ఊర్లో నిశ్శబ్ద విప్లవాన్ని తీసుకొస్తుంది. తన కూతురు ప్రేమించిన కుమార్‌తోనే అరుణకు పెళ్ళి చేస్తుంది. మైలపడిన తన జీవితం తన కూతురికి అంటరాదని రాత్రికి రాత్రే ఊరొదిలి చీకట్లోకి వెళ్ళి పోతుంది. తెల్లవార గానే ఓబులవ్వ శవంగా మారిపోతుంది. హసీనా (కోటమ్మ) ఇచ్చిన వంద రూపాయల నోటు ఓబులవ్వ చేతిలోనే వుంటుంది. ఇదీ నవలా సారాంశం.

నవల లో ముద్ర వేయించు కున్న వారంతా నిమ్న కులానికి చెందిన స్త్రీలు. ఆ ఊళ్ళో బసివిని గుడిసె ఒకటి ఉంది. దాని పునాదులు ఏ కాలం నాటివో కానీ కొత్త బసివిని వస్తుందంటే చాలు అప్పుడే అది అందంగా సింగారించు కుంటుంది. అమాయక ఆడ పిల్లలకు కన్నెరికం చేయటమంటే దానికి బలే సరదా. ఓబులవ్వ తన గుడిసెలోకి వచ్చిన హసీనాతో "ఈ ఊర్లో ఎన్నో తరాల నుంచి ఆడబిడ్డల్ని మాతమ్మలు గా మార్చే ఆశారంవొగటుండాది. ఆ చింతలతోపు కవతల ఐతమ్మ దేవతుండాది కదా! ఆయమ్మ పేరుతో అప్పుడప్పుడూ కన్నె పిల్లను ముద్దరేసి వదిలేస్తారు. అట్టా వదిలేసి న ఆడిబిడ్డకు ఈ గుడిసెలోనే ఈ వూరి సర్పంచి కన్నెరికం చేస్తాడు" అంటూ తానున్న బసివినిగుడిసెగురించి పరిచయం చేస్తుంది. బసివిని గుడిసె మొదలైనప్పటి నుంచి కోటమ్మ వరకూ ఎంతోమంది స్త్రీల జీవితాలు ఆ గుడిసెలోనే మౌనరోద నల మధ్యే ముగిసి పోయాయి. ఈ దురాచారం ఒక అనాగరికతకు తార్కాణం. "అమ్మోరి మొక్కు తీర్చకుంటే కలరా వచ్చినా రావచ్చు. పెద్దమ్మోరన్నా రావచ్చు. దూము తగిల్నా తగలవచ్చు. ఊరు ఊరే ఊడ్చుకపోవచ్చు" అనే మూఢ నమ్మకాలతో అట్టడుగు వర్గాల స్త్రీలను భయపెట్టి బలవంతంగా ఈ దురాచారాన్ని సృష్టించారు. ఊరు మంచికోసం, ఊరు బాగుకోసం ఊళ్ళోని స్త్రీలను బసివినులుగా మార్చటం వదిలేసి కూటికీ, గుడ్డకీ, నీటికీ, కూలికీ నిత్యం దేవురించే వారినీ, ఊరి చివరన బతుకుతూ అంటుకుంటే మలినమయ్యే అంటరాని వారినీ, ఊరికి ఏమాత్రం సంబంధం లేని వారి నీ వెతికి వెతికి గుర్తించి ఊరి బాగుకోసమనీ, ఊరి మేలుకోసమనీ బసివినులుగా చేయటం ఎంత అన్యాయం? అన్ని విషయాలలో దళితులంటే అంటు. ఆ ఒక్క విషయం (శృంగారం)లో మాత్రం ఊరి పెద్ద మనుషులకు స్త్రీలపట్ల అంటు వుండదు. "నాకు అంటూ సొంటూ ఏమీ లేదు. అందునా కోరిక తీర్చుకుండేదానికి కులమేముండాది, మతమేముండాది" ఇవి ఊరి సర్పంచులుగా వుండే ముసలయ్య లాంటి వారి శ్రీరంగనీతులు.

వంకమద్దోళ్ళ పల్లెలో ఓబులవ్వ, బుడ్డమ్మ, కోటమ్మ అనే బసివినులు నవలలో ప్రధాన పాత్రలు. నవలా కాలా నికి ఓబులవ్వ ముసలిదైన బసివిని. కన్నెపిల్లగా ముద్ర వేయించుకున్నప్పటి నుంచి ముసలితనం వచ్చేంత వరకు బసివి ని జీవితం ఎంత దుర్భరంగా, నీచంగా ఉంటుందో ఓబులవ్వ పాత్ర ద్వారా రచయిత కళ్ళకు కట్టినట్టు వివరించాడు. "ఇప్పుడు సర్పంచ్‌గా ఉండే శంకరయ్య తాత నాకు కన్నెరికం ఈ గుడిసెలోనే జేశ. మాతమ్మలకు తొలి కన్నెరికం జేసే ఆచారం వాళ్ళ వంశానికొస్తా వుండే. ఆయప్ప నాకు కొన్ని దినాలు కూడూ గుడ్డాయేశ. ఆ తర్వాత వదిలేశ ..... నా లో వయసున్న దినాలు ఏదో గడుస్తా వుండే. వయసు పెరిగేగుందికీ, నాకు బతకడం కష్టమైపాయె. వయసులో నా పొందుతో ఆనందించిన ముండాకొడుకులూ నన్ను చూస్తానే తప్పుకొని తిరగబట్రి. దాంతో కన్నవాళ్ళను, కన్నఊరిని వదిలేసి ఎక్కడెక్కడో తిరిగితి. కొన్ని దినాలు పట్నంలో సాయిత్రమ్మ కంపెనీలోవుంటి. ఆముండ నన్ను వచ్చినోళ్ళందరిక

కొల్లగ్గవగా పడుకోబెట్టి నా వంటితో యాపారం జేసి సొమ్ము చేసుకుంటా వుండె. నాకు మాత్రం అన్ని గంజినీళ్ళు పోస్తా వచ్చె. రాను రాను నాకు వయసు మీద పడె. నా దెగ్గరికి ఏ మొగోడూ రాకపాయె. ముసలి తనం వచ్చేశ. పనులు జేసే శక్తి లేక పస్తులుంటా వస్తి. ఇంక యిట్ల కాదని ఇల్లిల్లు తిరిగి అడుక్కుతింటా వస్తి. అది సాలక నేను బతికిన బతుకి రోగాలు వచ్చె. ఇంక సచ్చే ముందు కనీసం పుట్టి నూర్లోనే చద్దామని ఈ ఊరికొస్తి. అట్ల ముప్పయ్యేండ్ల తర్వాత వచ్చిన నన్ను అక్కున చేర్చు కోవాల్సిన వాళ్ళే పురుగును చూసినట్లు చూసి, కన్నెగా వున్నప్పుడు బసివిని చేసేదానికి తెగ ఆరాటపడి పోయిన ఈ జనాలే వయసుడిగినాక యిండ్లల్లోకి కూడా రానియ్యలా" అని ఓబులవ్వ జరిగి పోయిన తన బసివిని బతుకును గురించి చెబుతుంది. ప్రతి బసివినీ అనుభవించే వాస్తవిక జీవితం ఇదే. ఇన్ని కష్టాలు అనుభవించిన ఓబులవ్వ తన కళ్ళ ముందే కన్నె పిల్లలను బసివినులు గా మారుస్తున్న సామాజిక వ్యవస్థను అడ్డుకునే ప్రయత్న మేమీ చేయదు. తనను ఇంతగా హింసించిన వ్యవస్థ పై గానీ, మనుషుల పైన గానీ ఎటువంటి ప్రతీ కార భావ జాలం లేక పోగా తిరిగి తిరిగి అదే ఊరికి వచ్చి తన జీవిత వినాశనానికి గోతులు తీసిన ఆ జనం పైనే ఆశలు పెట్టుకుంటుంది. అయితే నలవ చివరిలో మాత్రం బసివిని సాంప్రదాయాన్ని చేస్తున్న, చేయించుకుంటున్న, చూస్తున్న వారందరిపైన అసహ్యాన్ని ప్రకటిస్తుంది. "ముండనాబట్టల్లారా! ఎప్పుడు మారతారా మీరు" అని మగవాళ్ళను, "ముండ నా సవతుల్లారా! మీకన్నా తెలీదంటేనే.... ఈ అన్యాయం యితర కులాలలో యాడన్నా కద్దా! వొగటన్నా యిదేమిటని అడిగినాయా? తుఁ.... తుఁ..... ముండజనం ..... బుద్ధిలేని జనం" అంటూ ఆడవాళ్ళనూ తిడుతుంది. ఓబులవ్వ బసివిని దురాచారాన్ని అసహ్యించుకుందే కానీ అణచివేయటానికి ఏ ప్రయత్నమూ చేయలేకపోతుంది. దీనకి ప్రధాన కారణం తాను చిన్నతనం నుంచి ముసలితనం వరకూ మార్పులేని సమాజాన్ని చూడటమే.

నవలలో కోటమ్మకు ఆసరాగా నిలిచి బసివిని దురాచారాన్ని నిర్మూలించటానికి తమ సహాయసహకారాలు అందించిన పాత్రలు ఉదయ్‌కుమార్, ప్రకాష్, కిష్టయ్య. నిమ్నకులానికి చెందిన అరుణను ప్రేమించటమే కాకుండా ముద్రేసే దురాచారం నుంచి తప్పించి పెళ్ళిచేసుకున్న అగ్రకులానికి చెందిన టీచర్ ఉద్యోగి ఉదయ్ కుమార్. నవలలో ఇతని ఆధునిక భావజాలాలు ఎంతో ఉన్నతమైనవి. మరో అగ్రవర్ణానికి చెందినవాడు, సంఘసంస్కర్త ప్రకాష్. ఇతను తన తండ్రి శాస్త్రి లాగా కాకుండా ముద్రేసే ఆచారాన్ని నిరసిస్తూ ఉదయ్ కుమార్, అరుణలకు పెళ్ళి చేసి సంఘ సంస్కర్తలైన బ్రాహ్మణ పురుషోత్తముల లో ఒకడుగా నిలుస్తాడు. మూడవ వ్యక్తి కిష్టయ్య. తాను చిన్నప్పటి నుంచి ప్రేమించిన కోటమ్మను 'తన విషపు కోరల్లో బంధించిన బసివిని దురాచారంపై' కసిని పెంచుకుంటాడు. పాడుబడిన కోటలా కోటమ్మ జీవితాన్ని శిధిలం చేసిన ఐతమ్మ గుడిని, బసివిని గుడిసెను కాల్చి నేలమట్టం చేసి ఎంతో సంతోష పడతాడు. "నేను మనసుపడిన నువ్వు ఇట్టయిపోవటానికి కారణమైన ఆ గుడిని కూలకొట్టి ఆ గుడిసెను కాల్చేసినంతవ రకూ నాకు మనశ్శాంతి కలుగలేదు. ఇప్పుడు నాకు శ్యానా సంతోషంగా వుండాది" అన్న కిష్టయ్య మాటలలో పవిత్ర ప్రేమ, ఆడపిల్లల జీవితాలను అపశువులకన్నా హీనంగా చూస్తున్న బసివినుల జీవితాలను నేపధ్యంగా స్వీకరించి నవల గా రచించిన రాసానిగారు మహాగొప్ప రచయిత. ఎంతోకాలం నుంచి కొనసాగుతున్న సామాజిక నవలా ప్రయాణాన్ని మరో కొత్త సామాజికస్థితివైపు నడిపించిన ఘనత 'ముద్ర' కే చెందుతుంది. దళిత రచయిత గుఱ్ఱం జాషువా గారి కుమార్తె అయిన హేమలతా లవణం చొరవతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో ఈ దురాచారంపై నిషేధ చట్టం తెచ్చి నప్పటికీ చాలా చోట్ల ఇదింకా కొనసాగుతూనే వుందని చెప్పటానికి 2006లో వచ్చిన 'ముద్ర' నవలే సాక్షీభూతం. ఇప్పటికైనా ఈ దురాచారం తుడిచి పెట్టుకు పోవాలని ఆశించిన సామాజిక రచయిత రాసాని గారితో నేను కూడా ఏకీభవిస్తాను. అయితే రాసానిగారు ఈ నవలకు 'ముద్ర' అని కాకుండా రాయలసీమ యాసలో 'ముద్దర' అనే శీర్షికను పెట్టుంటే బాగుండునని నా అభిప్రాయం.

ISBN No-978-93-89488-17-3 

# ఆధునికులు తెలుసుకోవలసిన 'కథ' – వేదకాలంలోనే మహిళా సాధికారి'కత'

కురిచేటి జగదీష్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

భారతీయ ఇతిహాసాలు, పురాణాల్లో మహిళల ప్రాధాన్యతను, పాత్రలను బలంగా తీర్చిదిద్దారు. మహాభారతంలో ద్రౌపది, కుంతి, సుభద్ర, హిడంబి, గంగ, రామాయణంలో సీత, మండోదరి, మేనక లాంటి పాత్రలు నేటి తరం మహిళలకు ఎంతో ఆదర్శం. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పురాణల్లో ఆ మహిళల పాత్ర గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఆధునిక యుగంలో మహిళా సాధికారికత అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ, భారతీయ సమాజం పురాణ కాలంలోనే దీనిని గుర్తించింది. మహిళ ఔన్నత్యాన్ని గురించి కొన్ని వేల సంవత్సరాల కిందటే చర్చించింది. మహిళా సాధికారికతను వేదకాలం నాటి సమాజం చర్చించిందనడానికి పురాణాల్లోని ఈ పాత్రలే నిదర్శనం.

మహావిష్ణువు స్త్రీ రూపం మోహిని. దేవతలకు ఈ అవతారం ఓ పెద్ద వరం. మోహినిని అస్త్రంగా చేసుకున్న దేవతలు, క్షీరసాగర మథనంలో లభించిన అమృత కలశాన్ని రాక్షసుల నుంచి తెలివిగా దక్కించుకున్నారు. మహాభారతంలో వేదవ్యాసుడు మోహిని వృత్తాంతం గురించి తెలియజేశాడు. మోహిని పాత్రను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరంలో అందమైన మగువలు కూడా తమ కార్యాలను నెరవేర్చుకుంటున్నారు. హిడింబి ఎవరు సహకారం లేకుండా ఒంటరిగానే తన కుమారుడు ఘటోత్కచుడికి ఉన్నత విలువలను, సుగుణాలను నేర్పింది. హిడింబాసురుడనే రాక్షసుని సోదరి హిడింబి. మాయోపాయంతో తమ అంతం చేయడానికి ధుర్యోదనుడు లక్క గృహానికి పంపినప్పుడు ఈ విషయాన్ని గ్రహించిన పాండవులు అక్కడ నుంచి తప్పించుకుని ఓ అరణ్యంలో ప్రవేశిస్తారు. తమపై దాడిచేసిన హిడింబాసురుని భీముడు సంహరిస్తాడు. అతడి సోదరి హిడింబి మాత్రం భీముడి భారీ విగ్రహాన్ని చూసి ఆయనలో ప్రేమలో పడుతుంది. ఆ తర్వాత హిడింబిని వివాహం చేసుకున్న భీముడు కొంతకాలం తర్వాత హస్తినకు చేరుకుంటాడు. భీముడు అక్కడ నుంచి వెడలిపోయిన తర్వాత హిడింబికి ఘటోత్కచుడు జన్మిస్తాడు. అప్పటి నుంచి తన కుమారుడిని పెంచి పెద్ద చేసి ఆదర్శంగా నిలిపింది. అత్యంత శక్తివంతుడిగా తీర్చిదిద్దింది. ఇక, భర్త శాప విమోచనం కోసం అప్పుడే పుట్టిన తన పుత్రులను గంగ త్యాగం చేసింది. ప్రస్తుత ఆధునిక సమాజంలో మహిళలకు కూడా భర్త విజయంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. హిందూ పురాణాల్లో నిష్కల్మషమైన గంగ పవిత్రతను గురించి పేర్కొన్నారు.

రావణుడి భార్య మండోదరి తన ఆధ్యాత్మిక చింతనతో నిశ్శబ్దాన్ని పాటించింది. ఈమె అందమైన మహిళేకాదు, తెలివైనది కూడా. సీత విషయంలో రావణుడి చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. అంతే కాదు దీని

వల్ల అంతం తప్పదని కూడా హెచ్చరించింది. ఆమె హెచ్చరికలను పెడచెవినపెట్టిన రావణుడు ఎలా పతనమయ్యాడో రామాయణం వివరించింది. వాలి భార్య తార ఉన్నత విలువలగల తెలివైన మహిళ. అంతరిక్షంతో సంబంధం కలిగిన తార గూఢచర్యంలోనూ, ఇతరులపై దయ చూపడంలోనూ తన ప్రవీణ్యతను చాటుకుంది. జనకుడి కుమార్తె, శ్రీరాముని ధర్మపత్ని సీత సహనశీలి. తన క్షమాగుణంతో భూదేవిని మించిన మహిళ. భర్త కోసం అన్నింటిని త్యాగం చేసిన జానకి ఆయన వెంట అడవులకు వెళ్లింది. అంతేకాదు, రాముడు అనుమానించి ఆమెను అరణ్యాలకు పంపినా మనోస్థైర్యం కోల్పోలేదు. ఒంటిరి తల్లిగానూ లవకుశలకు జన్మనిచ్చి వారిని గొప్ప వీరులుగా తీర్చిదిద్దింది. ద్రుపదుడు యజ్ఞవాటికలో అగ్ని నుంచి జన్మించిన శక్తి స్వరూపిణి ద్రౌపది. అగ్ని జ్వాల మాదిరిగా అందమైన, బలమైన స్త్రీ. అలాగే మంచి వ్యూహకర్త కూడా. తనను నిండు సభలో అవమానించిన కౌరవులపై ప్రతీకారం తీర్చుకోవడంలో ఆమె సఫలమైంది. అంతే కాదు ఆ సంఘటనను పదేపదే గుర్తుచేసుకుంటూ పాండవులను కార్యోన్ముఖులను గావించి మహాభారత యుద్ధానికి పరోక్షంగా కారణమైంది. తనను వెలయాలిలా ఈడ్చుకొచ్చిన దుశ్శాసనుడి రక్తం కళ్లజూసిన వరకూ తన కురులను ముడివేయనని శపథం చేసింది. అందుకే 13 ఏళ్ల పాటు కురులు ముడివేయకుండా వేచిచూసింది.

మేనక కథను పరిశీలిస్తే, విశ్వామిత్రుడు తపస్సు చేస్తున్న సందర్భం గా దేవేంద్రుడు విశ్వామిత్రుని తపస్సుని భంగం చేయమని  ఆజ్ఞాపించాడు.ఆ మాటలు వింటూనే మేనక ఆందోళనపడింది. ఒకవైపు ఇంద్రునితో పాటుగా దేవతలందరూ గడగడవణికిపోయే కోపోదగ్రుడైన విశ్వామిత్రుడు. మరోవైపు కాదనలేని ప్రభువాజ్ఞ. ఏ మాత్రం ఏమరుపాటుకు లోనైనా విశ్వామిత్రుని శాపానికి గురికావలసిందే. దేవేంద్రుని తిరస్కరించే వీలే లేదు. సందేహిస్తూనే అమరపతి ఆజ్ఞకే తల ఒగ్గింది. భూలోకానికి పయనమైంది. విశ్వామిత్రుని తపోవనంలోకి ప్రవేశించింది. విశ్వామిత్రుడు కోపిష్టి అనే విషయాన్ని అంగీకరిస్తూనే, 'ఆపద కలగవచ్చునేమో' అనే సందేహంలో తలమునకలౌతూనే ప్రభువాజ్ఞను శిరసావహించడానికి సిద్ధమైంది. వ్యవస్థలలో రాజులకై కట్టుబడి ఉండాల్సిన నిబద్ధతలో భాగంగా ఆమె స్పందించింది. భూలోకానికి వచ్చి తపోవనంలో ప్రవేశించింది. పుష్పాపచయంలో సహాయం చేసే నెపంతో సఖులతోపాటు విహరించింది. అవకాశం చూసుకొని విశ్వామిత్రుని మనోజభావ కందళితుని చేసింది. ఆతనితో రమించింది. ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చింది. మొత్తమ్మీద విశ్వామిత్రునికి తపోభంగం కావించింది. దేవేంద్రుని ఆజ్ఞ అంతమేరకే. మాతృత్వంతో శిశువును దరిచేర్చుకునే అవకాశం పాపం ఆమెకు లేదు. ఆమెకే కాదు అప్సరసగణం పరిస్థితి అదే. ఆ కారణంగా ఆమె సైకతస్థలిలో ఆ శిశువునుంచి వచ్చిన మార్గాన్నే వెళ్ళిపోయింది. ఇందులో కార్యం దేవేంద్రుడిది. ఉపకరణం మేనక. విశ్వామిత్రుని తపోభగ్నం లక్ష్యం గా దేవేంద్రుని ఆశయం నెరవేరింది. ఈ కథ ప్రతీకాత్మకమైనది. సమాజంలో ఇటువంటి కథలనేకం. రాజరాజనరేంద్రుని కాలంలో ఇటువంటి సంఘటనలనేకం చోటుచేసుకుని ఉంటాయి. ఇప్పటికీ అటువంటి సంఘటనలనేకం పునరావృతం అవుతూనే ఉన్నాయి. పితృస్వామ్యంలో పురుష

ప్రయోజనాల దృష్ట్యా స్త్రీని ఎరగా ఉపయోగించుకుంటూ పరిణామాలకు వాళ్ళనే భాధ్యులను చేయడం తిరిగి వారినే నిందించడం పరిపాటి. మేనకలాంటి స్త్రీలెందరో తమ ప్రమేయం లేకుండానే పిల్లలకు జన్మనించ్చి కసాయి తల్లులుగా ముద్రవేసుకుంటున్నారు. విధివంచితులై పిల్లల్ని వదులుకోవడమో, సమాజంతో అపవాదుకు గురికావడమో ఆత్మాహుతి చేసుకోవడమోవంటి సంఘటనలు కోకొల్లలు. ఉపఖ్యానంలో మేనకపై అభాండాలు లేకపోయినా కన్నపేగు బంధాన్ని తెంచుకునిపోయిన ఆమె కడుపుకోతను వర్ణించకపోయినా అది భరించలేనిది. లక్ష్యం విశ్వామిత్రుని తపోభంగం అయినందున ఈ విషయాలను కవి ఏ మాత్రం స్పృశించలేదు. ఏది ఏమైనా విధివంచితులై అమాయకంగా కుంతీదేవిలా తల్లులైన స్త్రీలందరు లోకాపవాదానికి భయపడ్డవారే. లోకం తీరునే పట్టించుకోకుండా వారి బ్రతుకేదో వారు బ్రతికే వారు వేశ్యలు. ఈ విధంగా శకుంతల తల్లి కథ కూడా హృదయాన్ని ద్రవింపజేసేదే.

మేనక శకుంతల తల్లి, మేనక కథ ఆనాటి వేశ్యావ్యవస్థను అద్దం పడుతూ పురుషప్రయోజనాలకై ఉపకరణంగా ఉపయోగించుకోబడుతున్న వారి దీనావస్థను ముందుకు తెస్తుంది మానవుని వృత్తాంతాన్ని వేదాలు పంచభూతాలు ధర్మం, సంధ్యలు అంతరాత్మ యముడు సూర్యచంద్రులు రాత్రింబవల్లు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూనే ఉంటాయని చెప్పింది. దుష్యంతుడు అబద్ధమాడలాని చూసినా ఈ ప్రకృతిసాంతం పర్యవేక్షిస్తుందని చెప్పినపుడు ఆత్మపరిశీలన చేసుకునే దిశలో సత్యాన్ని అంగీకరిస్తాడని శకుంతల ఆశపడింది. అన్నిటినీ మించి ‘అంతరాత్మ ‘ నుండి మానవుడు తన్ను తాను మోసం చేసుకోవడం అసాధ్యమనే విషయాన్ని కూడా ఇందులో చేర్చింది. అంతరాత్మని శోధించుకునే వాడెప్పుడూ జీవితంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటాడు. తెలిసి తెలిసి తాను తప్పు చేసానని గ్రహించికూడా, సరిదిద్దుకునే ప్రయత్నం చేయక దుష్ఫలితాలకు దుర్మార్గాలకు కారకులైనవారు అంతరాత్మ మళ్ళీ మళ్ళీ ప్రశ్నిస్తున్న సందర్భంగా జీవితంలో ధైర్యంగా నిలదొక్కుకోవడం కష్టం. ఆ దుర్మార్గం, ఆ దుష్ఫలితం హృదయాన్ని నిలిపివేస్తుంది. పిండి పిప్పి చేస్తుంది. అశాంతితో కలవరపేదుతుంది. క్షణక్షణం నరకం చేస్తుంది. ఊపిరాడని పరిస్థితులను కల్పిస్తుంది. చివరిగా జీవితాన్ని ముగించుకునే పరిస్థితినే తీసుకురావచ్చు. ఇంతటి శక్తివంతమైన అంతరాత్మను శకుంతల దుష్యంతుని ముందుంచింది. వీటన్నిటికీ “మన వివాహవిషయం తెలిసుండీ నీవు తప్పించుకోలేవని.తెలియనట్లు నటించడం మంచిది కాదని హితం చెప్తుంది. ఈ ప్రయత్నంలోనూ ఆమె అతణ్ణి నిర్మలమైన యశస్సు గలవాడివనీ, రాజులలో శ్రేష్ఠుడివైనవాడివని సంబోధించి సన్మార్గానికి తిప్పే ప్రయత్నం చేసింది. అయినా రాజరికమర్యాదకై ప్రాకులాడుతున్న దుష్యంతుని ముందు శకుంతల ప్రయత్నాలేవీ ఫలించలేదు. వేడుకోళ్ళన్నీ పనికిరాకుండాపోయాయి. తన జీవితమే కష్టాలమయమైనందుకు ఎంతో దుఃఖించింది. భగవంతుడే శరణని నమ్ముతూ కొడుకును తీసుకొని వెనుదిరుగుతుంది. శకుంతల పలుకులు సత్యమని వినబడ్డాయి. ఈ మాటలు వినీవినపడక ముందే దుష్యంతుడు శకుంతలను స్వీకరించడానికి

ISBN No-978-93-89488-17-3 

సిద్ధమయ్యాడు. అంతవరకు తాను చేసిన వాదనను సొంతంగా ఉపసంహరించుకున్నాడు. నిరాకరణకు గల కారణాలను పౌరుల ముందుంచాడు.

దుష్యంతుడు లోకాపవాదభీతితో ఈమె నాకు తెలియదన్నానని నొక్కి చెప్తున్నాడు. పెళ్ళి చేసుకునే సందర్భంలో కాదు కూడదని తండ్రి చేతుల మీదుగా పాణిగ్రహణం జరుగుతుందని శకుంతల తెలియజేసినప్పుడు గాంధర్వవివాహం అంగీకారయోగ్యమైనదే అంటూ ప్రకృతిసాక్ష్యంగా ఉండటం వల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేదనే ధోరణిలో ఆమెను ఒప్పించాడు. గాంధర్వవివాహ విషయంలో లోకులు అనుమానించే అవకాశమున్నదని కాని, లోకాపవాదానికి తాను వెనక్కు తగ్గాల్సి వస్తుందేమో అనికాని అతడేమాత్రం ఆలోచించలేదు. రాజు తలచిందే ధర్మం, రాజు చెప్పిందే శాస్త్రం అన్నట్లుగా "లేడికి లేచిందే పరుగు" అను సామెతను సార్థకం చేస్తూ పెళ్ళిచేసుకున్నాడు. ముందూ వెనుకా ఆలోచించకుండా ఆమె కొడుకును యువరాజుగా పట్టాభిషిక్తుణ్ణి చేస్తానని మాట కూడా ఇచ్చాడు. అందరి స్త్రీల వలెనే శకుంతల గంధర్వ వివాహానికి తటపటాయించింది. అంతేకాదు రాజులకు బహుభార్యత్వం అంగీకారమైనదే. క్రితంలోనే వివాహం జరిగి వుండవచ్చు. భవిష్యత్తు లో మళ్ళీ పెళ్ళి చేసుకునే అవకాశమూ ఉంటుంది. తెలిసి తెలిసి తనకు కలుగబోయే సంతానాన్ని అనామకులను చేయడానికి శకుంతల మనస్సంగీకరించలేదు. శకుంతలకే కాదు. ఏ తల్లికీ అలాంటి మనస్సుండదు. అన్ని ఆలోచించిన శకుంతలకు కొలువుకూటంలో భంగపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. తన్ను తాను రక్షించుకోవడానికి లేక రాచరికహోదాను మేడిపండు గౌరవాన్ని కాపాడుకోవడానికి ఒక స్త్రీ జీవితాన్ని ఆమె సంతానాన్ని అపఖ్యాతి పాలు చేయడానికి అంధకారమయం చేయడానికి సిద్ధమయ్యడు. రాజుగా తాను ప్రజలకు ధర్మానికి కట్టుబడి ఆదర్శప్రాయుడై ఉండాలనే ఆలొచనే ఆయనకు రాలేదు. సాధారణ సామాజికుల వలె స్వార్థపూరితంగా ఆలోచించాడు. (పితృస్వామ్యంలోని అందరి మగవాళ్ళ వలెనే దుష్యంతుడూ ఆలొచించాడు ఆ ధోరణే ఈ దుష్యంతుడిలో కనబడుతున్నది. వ్యాసమహర్షి రచించినా నన్నయ అనువదించినా ఇది ఆనాటి సమాజాన్నే కాదు ఈనాటి సమాజాన్ని కూడా అద్దం పడుతున్న సంఘటన ఇది. ఈ మధ్య కాలంలో జరుగుతున్న అనేకానేక సంఘటనలకేమాత్రం తీసిపోదు.). ఏది ఏమైనా శకుంతల ఏమాత్రం భయపడకుండా తన ఉనికిని కాపాడుకోవడానికి కొడుకుకి ఒక మంచి భవిష్యత్ ని అందించడానికి పడిన ఆరాటాన్ని చేసిన పోరాటాన్ని మనం ఆదర్శంగా తీసుకోవాలి.

# నవతరానికి కావలసిన యువతి - ప్రగతి

**యల్లావుల నాగరాణి (ఐయంఏ తెలుగు)**

**హైదారాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం**

## రచయిత పరిచయం

పాలేరుగ పుట్టితి మా /మాలకు రుషి వారసత్వమార్జించితి, వాక్

శ్రీలలితను సేవించితి /పాలించితి కావ్యజగము, పద్మశ్రీనై!

అంటూ తాను పుట్టిన స్థితినుండి, సాధించిన స్థాయివరకు సగర్వంగా చెప్పుకున్న తెలుగు వాల్మీకి బోయి భీమన్న. గోదావరి జిల్లాలోని మామిడికుదురు గ్రామంలో 1911 సెప్టెంబర్ 19 న బోయి పల్లయ్య, నాగమ్మలకు జన్మించారు. రాజోలు హైస్కూలులో,1931-35 మధ్య కాకినాడలో పి.ఆర్ కాలేజ్ లో ఇంటర్, బి.ఎ చదివాడు. తరువాత బి,ఇడి చదివి టీచర్ ట్రెనింగ్ పూర్తిచేశారు. ఉద్యోగ పరంగా వివిధ పదవులు నిర్వహించి 1966 లో పదవీ విరమణ చేశారు.

పంచమ కులస్థులకు వేరుగా దూరంగా బెంచీలున్న స్కూలులో చదువుకున్న భీమన్న అంటరానితనం రుచిచూడటం చిన్నతనం నుంచే అలవాటైనది.అప్పటినుంచే కవిత్వం రాయడం మొదలు పెట్టి మధుగీత, మధుబాల, దీపసభ, బొమ్మ, భీమన్న కావ్య కుసుమాల వంటి పద్యకావ్యాలు, రాగోదయం, రాభీలు, అకాండ తాండవం మొదలైన గేయ కవితలు, రాగవైశాఖి గుడిసెలు కాలిపోతున్నాయి మొదలైన వచన కవితలుపాలేరు, కూలిరాజు, రాగవాశిష్టం, బాలయోగి, ప్రగతి వంటినాటకాలు రచించారుసమకాలీన సాంఘిక సమస్యలు ఎత్తి చూపడలో బోయి భీమన్న సిద్ధహస్తుడు.ఆయన రచించిన అనేక నాటకాల్లో ప్రగతి నాటకం ఒకటి

**కథా వస్తువు :** ఈ నాటకంలో ప్రధాన వస్తువు ప్రగతిని సాధించడమే… అది ప్రపంచ ప్రగతి కావచ్చు , దేశప్రగతి కావచ్చు రాష్ట్రప్రగతి కావచ్చు , స్త్రీ ప్రగతి కావచ్చు , కుటుంబ ప్రగతి కావచ్చు ఒక్క మాట చెప్పాలంటే సమసమాజ ప్రగతి కావచ్చు ఈ విధంగా సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రగతి నాటకాన్ని రచించి నాయకికి ప్రగతి అని నామకరణం చేసి ఆమె పేరునే నాటకం నామంగా అలంకరించి ఈ నాటకాన్ని ప్రగతి ప్రధానంగా నడిపించాడు భీమన్న

ISBN No-978-93-89488-17-3 

**ఇతివృత్తం:** నాటకానికి ప్రాణం ఇతివృత్తం ప్రగతిలోని కధాంశం సమాజంలోని బడుగు బలహీన వర్గాలకి సంబంధించింది కథ చుట్టూ తిరుగుతూ  ప్రగతిని సాధించడమే ప్రధాన ధ్యేయంగా ఏర్పరచి ఉత్కంఠ భరితంగా రక్తికట్టించారు భీమన్న. ఆరు దృశ్యాలుగా తొమ్మిది నుండి పది పాత్రలతో వైవిధ్య భరితంగా ఈ నాటకాన్ని తెరకెక్కించి ప్రేక్షకుల కళ్ళకు రససిద్ధిని కలిగింప చేశారు భీమన్న. ఈ నాటకంలో ప్రగతి నృత్యనాయిక కళావిద్యార్థి. నాయకుడు మార్గమిత్ర కవి. లంకేశం అనే పెద్దమనిషి కథానాయిక ప్రగతిని ఎలాగైనా వంచించి లొంగదీసుకోవాలని అనుకుంటాడు.లంకేశానికి సహకరించడంలో కృష్ణార్పణం, అబ్బులు, సుబ్బులు, అనే పాత్రలు సహకరిస్తారు ఈలోగా ప్రగతి ప్రచార్ అనే ఫోటోగ్రాఫర్,దొరబాబు మొదలగువారి బారినపడి ఎన్నో సమస్యల బారినపడి వాటిని ఎదురీదుతుంది

ఆమె అందర్నీ ప్రతిఘటిస్తుంది. ఎన్నో శ్రమలకోర్చి తన శీలాన్ని రక్షించుకుంటుంది. చివరికి కథానాయిక ప్రగతిని బుద్ధమూర్తి అనే పోలీస్ అధికారి సహాయంతో కథానాయకుడు మార్గమిత్ర ఆమెను కాపాడి వివాహం చేసుకుంటాడు. ఇలా నాయికా నాయకుల వివాహం కథ సుఖాంతమవుతుంది.

**రచనా వైశిష్ట్యం:** రచనకు రాణింపు తెచ్చేవి నాటకంలో అనేకం ఉంటాయి. ఇతివృత్తం పాత్ర చిత్రణ సంభాషణ సన్నివేశ కల్పనలతో పాటు కమ్మని పాటలు రచనకు విశిష్టతను తెచ్చిపెడతాయి. నాటకంలో ప్రారంభం ముగింపులు కూడా ప్రాధాన్యాన్ని వహిస్తాయి. ఇవన్నీ ప్రగతి నాటకంలో బోయిభీమన్న రచనా రాణింపుకు ఉపయుక్తం చేశాడు.ఇందులో నాటకంలో రచయిత కథానాయిక ప్రగతిని పాటతో ప్రవేశపెడతాడు ఎదలో ప్రగతిని ప్రతిష్టించుకోరా హే మానవుడా ప్రకృతి పురుషుడా....ఇలా సాగుతుంది పాట

నృత్యంముగుస్తుంది సభకు నమస్కరించి ప్రగతి నిష్క్రమిస్తుంది.తరువాత కథానాయకుడు మార్గమిత్రనుకూడా పాటతోనే ప్రవేశ పెడతాడు.  కులమతాలు ఉండకూడదు, వర్గం, జాతి అనే బేధాలు తగవని శాంతి సుఖాలతో నీతి నియమాలతో అందరూ ఆనందిస్తూ సమసమాజాన్ని స్థాపించాలనే మహోన్నతమైన సందేశం ఇవే జాతి ప్రగతికి రధచక్రాలు అని మనకు ఈ పాటల్లో కనిపిస్తుంది.మార్గమిత్ర చేత ఇక వదిలేద్దాం గతం, సమాజసేవే ఇక మన మతం, పరిణామ క్రమంలో మరొక మజిలీకి ఇదే మన స్వాగతం అంటూ... ధనం కృషి పరిశ్రమ ప్రచారం ప్రగతి పురోగమనానికి మూలపదాలుగా పలికిస్తాడు.

కథానాయిక ప్రగతిని ప్రచార్ అనే కెమేరామెన్ అనేక సమస్యలకు గురిచేస్తాడు ఆమె చూస్తూ ఊరుకునే అబల మాత్రం కాదు.తిరగబడి చెంప పగలగొడుతుంది. వీరి మధ్య వచ్చే సంభాషణలను చదివే పాఠకుడినైనా, చూసే ప్రేక్షకుడినైనా రచయిత చాలా ఆలోచింపచేశేలా రచించాడు.

దీనినిబట్టి మనకు అర్థమయ్యే విషయం ఏమంటే దుర్యోధనులు దుశ్శాసనులు రావణాసురులు మనకు అడుగడుగునా తారసపడుతూనే ఉంటారు. వాళ్ళను ఎదుర్కొనే విధంగా మన ఆలోచనలను మన వ్యక్తిత్వ వికాసాలను పెంపొందించుకోవాలి అని స్త్రీజాతి తెలుసుకోవలసిన ఆవశ్య కత ఎంతైనా ఉందనిపిస్తుంది.కామాంధుల కండకావరాన్ని ఆధిపత్యాన్ని త్రోసిపుచ్చి అతిదీన స్థితినుండి అత్యున్నతమైన స్థితిలో ఆలోచించేసేలా ప్రగతి జీవిత కథ సాగుతుంది

ఈ నాటకంలో ప్రచార్ , శ్రీరాం, దొరబాబు కృష్ణార్పణం, అబ్బులు, సుబ్బులు, లంకేశం లాంటి కామాంధుల వల నుండి వాళ్ళ రక్కసి చూపుల నుండి ఓర్పుతోనూ నేర్పుతోనూ తను ఎలా సహనాన్ని ప్రదర్శిస్తుంది అనే విషయం మనకు స్పష్టంగా అవగతమవుతుంది.స్త్రీవాద దృక్పథంలో చూసేవారికి ప్రస్తుత సమాజంలో పురుషాహంకారాలు, కామాంధుల కామపు చూపుల మధ్య అబల పడే దీనావస్థను చూపిస్తూనే ప్రతీకాత్మకంగా మన భారతమాత కంపుగొడుతున్న కుళ్ళు రాజకీయాల మధ్య, లంచగొండుల మధ్య అవినీతి నాయకుల మధ్య ఎలాంటి దౌర్భాగ్య పరిస్థితిని ఎదుర్కొంటుందో కళ్ళకు కట్టినట్లు చిత్రించి ఆ పరిస్థితి నుండి మన జాతి మన సంస్కృతి మన సమాజం ప్రగతి పథంలో పయనించాలనే సందేశాన్ని పాఠకులకు ప్రేక్షకులకు అందించారు భీమన్న.

# <u>కసిరెడ్డి కవిత్వంలో 'స్త్రీ' ప్రగతి</u>

**నక్కల ప్రభాకర్**

**పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,**

**ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖపట్నం.**

**ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి** తల్లిదండ్రులు శ్రీమతి ద్రౌపదమ్మ, శ్రీమేఘారెడ్డి గార్లు. వారి జన్మస్థలం పోలెపల్లి గ్రామం, ఆమనగల్లు మండలం, పాలమూరుజిల్లా. వారిది వ్యవసాయకుటుంబం, అందువల్ల ఆయన చదువుతోపాటే మోట కొట్టడం, పంటలు పండించడం నేర్చుకున్నారు. వారికి వ్యవసాయం చేయడం ఎంతో ఇష్టం ఉన్నా, చదువుకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి దానికనుగునంగా జీవితగమ్యాన్ని మార్చుకున్నట్లు తెలుస్తుంది. ముందు తెలుగుపండితులుగా, తరువాత కళాశాల లెక్చరర్ గా, ఆ తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో ప్రొఫెసర్ గా, శాఖాధ్యక్షులుగా సేవలందించారు. వారు కేవలం అధ్యాపకవృత్తికే పరిమితం కాకుండా సాధన, ధర్మసారధి, మాతృఅర్చన మొదలైన పత్రికలకు సంపాదకత్వం వహించారు. ఇప్పటివరకు 100కు పైగా రచనలు చేశారు, చేస్తున్నారు కూడా. అలాగె ఎన్నో ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక సదస్సులలో పాల్గొంటూ **ఉపన్యాసకేసరిగా** గుర్తింపు పొందారు. ప్రస్తుతం వారు పదవీ విరమణచేసి భాగ్యనగరంలో ఉంటూ అవిశ్రాంతంగా సాహిత్యసేవ చేస్తున్నారు. ఎంతోమంది పరిశోధకులకు సూచనలు, సలహాలను ఇస్తూ సహకరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన రచించిన కవిత్వంలో **'స్త్రీల'**ప్రగతిని, వాళ్లపరిస్థితిని, వారి బాధ్యతను, వారిపట్ల సమాజబాధ్యతను ఎలా తెలియజేశారో పరిశీలించడం ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశం.

**'యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః'** స్త్రీలు ఎక్కడ గౌరవాన్ని పొందుతుంటారో అక్కడ మంచి జరుగుతుందని, ఆ ప్రాంతం అభివృద్ధిపథంలో పయనిస్తుందని ఆ వాక్యానికి సూక్ష్మమయిన అర్థం ఉందని గమనించాలి. అటువంటి **స్త్రీ** కోసం తల్లిదండ్రులు, భర్త, సమాజం ఇవ్వవలసిన గౌరవాన్ని కసిరెడ్డి తన కవిత్వంలో తెలపడమే కాకుండా, స్త్రీలకు సమాజం పట్ల, కుటుంబం పట్ల ఉండవలసిన బాధ్యతనుకూడా చక్కగా తెలియచేశారు తన కవిత్వంలో.

పౌరాణిక స్త్రీలైన అహల్య, రుమ (సుగ్రీవుని భార్య), గాంధారి మొదలైన వాళ్లు ఆనాడు వ్యవహరించి ఉండాల్సిన తీరును ఆవేదనతో కడు రమణీయంగా వర్ణించి,వారి ద్వారా నేటిసమాజం ఏమి గ్రహించాలో చక్కగా వివరిస్తారు.జరిగిన దాంట్లో తన భార్య తప్పు ఉన్నదా? లేదా? అనికూడ చూడకుండ గౌతముడు తన భార్యను రాయిగా పడుండమని శాపమిస్తాడు. నీ బాధ వింటుంటెనె గుండెతరుక్కుపోతుంది, ఎందుకమ్మా భర్తను ఎదిరించలేదు నువ్వని ఆవేదనతో అంటాడు కవి.

ISBN No-978-93-89488-17-3 

**“మ్రానుగా మారి మ్రోడయ్యి రాయిగపడి/ఎన్ని యేండ్లట్లు ఉంటివో యింతి నీవు**

**గుండె చెరువవ్వుగదనమ్మ గోడువిన్న/ఎదురు తిరుగక పడి ఉంటి వేలనమ్మ”** (అహల్య-లేతమబ్బులుపు. 45)

తన తప్పులేకుంటే భర్తనుసైతం ఎదిరించాలని చెప్తున్నాడు కవి. అలాగె సుగ్రీవుని భార్యైన రుమ గురించి తన ఆవేదనను చెప్తాడు. రుమ యొక్క మనో వేదనను తన భర్త గాని, వాలి గాని తెలుసుకో లేదని, అటువంటి సమయంలో రుమ వ్యవహరించిన ఉండాల్సిన తీరును రచయిత చెప్తున్నాడు

**“నీవు వాలిని ఎదిరించి నిలిచి ఉంటె/అమ్మ నిజముగ నీకు జోహారు లందు**

**కీలుబొమ్మగ బతికితె, జాలికలము/ గిలికెనింతెయె దీనిపై నలుకవలదు”**(రుమ -ఖండిక -లేతమబ్బులు పు. 44)

నువ్వు వాలికిగాని ఎదురు తిరిగుంటే నీకు జోహార్లు చెప్పేవాడిని, కాని నువ్వలా చేయలేదు, కాబట్లి నా కలము ఇంతకన్నా నీగురించి రాయలేదు, అందుకని దానిపై అలక చెందవద్దని ఆవేదనతో చెప్తాడు. కాబట్టి స్త్రీలు అహల్య, రుమలా కాకుండా అన్యాయం ఉన్నచోట ఎదిరించేలా చైతన్యవంతులై ఉండమంటున్నాడు కవి.

అదేవిధంగా మహాభారతంలో ధృతరాష్ట్రుడి భార్యైన గాంధారి తనభర్తను అనుసరించాలనే భావంతో తన భర్తకులేని చూపు తనకెందుకని మరణించేవరకూ కల్లకు గుడ్డకట్టుకునే ఉంటుంది. ఇందులో ధర్మసూక్ష్మం ఏంటో దేవతలకే తెలియాలి నాకైతే తెలియదంటారు కవి.  అలా అనుసరించడాన్ని కసిరెడ్డిగారు తప్పుబడతారు తన కవితలో ఎందుకంటే

**“తల్లి కన్నులు మూసిన తనయు లెట్లు/నడచుచున్నారొ తెలియునా! .....**

**వారు తొక్కు దారులేమిటొ తెలియునా! .....”**(గాంధారి-ఖండిక -లేతమబ్బులు పుట. 50)

తల్లి కన్నుమూసుకున్నట్లు వ్యవహరిస్తేతమ పిల్లలు ఏమార్గంలో వెళ్తున్నారో తెలియదు, కాబట్టి పిల్లల వ్యవహారాన్ని జాగ్రత్తగా గమనిస్తూ,మంచిమార్గంలో వెళ్లేలా చేయడంలో ఒక తల్లిబాధ్యత ఎంత ఉంటుందో ‘గాంధారి’ ఖండికలో కవి తెలియజేశాడు.

నేడు ఆడపిల్లపట్ల తల్లిదండ్రుల వైఖరి, సమాజవైఖరి మారాలి. మగపిల్లాడుకుటుంబాన్ని  ఆదుకుంటాడు, ఆడపిల్లైతేఖర్చు ఎక్కువ, అలాగె ఆమె ఎప్పటికైనా అత్తారింటికి వెళ్లిపోవాల్సిందే అన్న భావవ పోవాలి. కుటుంబంలో మగపిల్లాడితో సమానంగా ఆడపిల్లను అన్నింట్లోనూ ప్రోత్సహించాలి.

తాను కోరుకున్న చదువును చదువుకునేలా సహకరించాలి. స్కూల్లోనూ, కాలేజిల్లోనూ  అధ్యాపకులు సైతం ఆడపిల్లలు భవిష్యత్తులో ఏమవ్వాలనుకుంటున్నారో తెలుసుకుని,ఏ విషయంలో ఎక్కువ శ్రద్ధను చూపిస్తున్నారో గమనించి, వారి వారి తెలివితేటలను గర్తించి  మార్గదర్శనం చేయాలి. కుటుంబంనుండి, సమాజంనుండి, గురువులనుండి ప్రోత్సాహం, సహకారం పొందిన అమ్మయిలు అన్ని రంగాల్లోనూ రాణించడం చూస్తున్నాం. కావున స్త్రీలు,పురుషులతో దేంట్లోనూ తీసిపోరని గుర్తించాలనీ, దానిద్వారా సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య అసమానత దృష్టి తొలగిపోవాలని కవి భావిస్తున్నట్లు అర్థమౌతుంది. ఇలా ఉంటేనే జగతికి ప్రగతి సాధ్యమౌతుందని కవి హెచ్చరిస్తున్నాడు.

**"అన్న చదువు చదివి అంత కట్నము దెస్తె/అమ్మ నీకు పెళ్ళి అయితదండ్రు**

**పిల్లవాని చదువు పెద్ద కట్నంకైతె/ పిల్ల చదువు బందు పెళ్లికొరకె"**(ఆడపిల్ల -ఖండిక , లేతమబ్బులు పుట. 55**)**

ఆడపిల్ల పెళ్లికి కట్నం ఇవ్వాల్సి ఉంటుందని కొడుకులతో సమానంగా పై చదువులు చదివించక మధ్యలోనే మాన్పించే తల్లిదండ్రులు చాలా మంది ఉంటారు. ఆడపిల్ల చదువుకు పెళ్లే ప్రతిబంధకంగా మారిందని పై పద్యంవల్ల తెలుస్తుంది. కాబట్టి స్త్రీలపట్ల సమాజంలోని వ్యక్తులకు, తల్లిదండ్రులకు ఉండవలసిన ఆలోచనావిధానంమారాలని, ప్రతివిషయంలోనూ మగవాడితో సమానంగా స్త్రీ రాణించగలదని ప్రతితల్లిదండ్రులూ, సమాజంగుర్తించాలంటున్నారు

**"ఆడపిల్లయన్న ఆ మగపిల్లన్న, ఇరువురొక్కటిగను ఈవు దలచి**

**విద్దెలన్నినేర్పి విజ్ఞులుగా దీర్చి, సాగినపుడె జగతి సరిగ ప్రగతి"**(ఆడపిల్ల-ఖండిక,లేతమబ్బులు పు. 55**)**

**"వృత్తివిద్యలందు విజ్ఞానములయందు, బాలుడెంతొ అంతె బాలికయును**

**దేశరక్షణన ధీశాలి తనమున, బాలుడెంతొ అంతె బాలికయును"** (ఆడపిల్ల -ఖండిక, లేతమబ్బులు పుట. 56**)**

కాని నేటి సమాజంలో స్త్రీ గొప్పతనాన్ని గర్తించక కూతురు పుడితే బాధపడేవాళ్లూ ఇంకా ఉన్నారు, వాళ్లను రచయిత ధూర్తులు, దుష్టబుద్ధి గలవారని తీవ్రంగా నిరసనను తెలియజేస్తున్నారు

**"ఆడపిల్లలు కలిగిన యంతలోనె/పుట్టి మునిగిన దుఃఖమూ, వొందనేల**

**కూతురొక యింటికే వెళ్లి కోడలగను/కోడలీయింటికె వచ్చి కూతురగును"** (సుభాషిత గీతాత్రిశతి- 283,184. పుట. 45)

**"ఆడపిల్లలు పుట్టిన హతము చేయు/దుష్ట బుద్ధులు ఉన్నారు ధూర్త జగతి**

**ఆదిశక్తియె లోకాన ఆద్యమండి/పురుష శక్తియె తర్వాత పుట్టెనండి"** అని తెలుసుకోమంటున్నాడు.

భార్యమాటకు విలువ ఇవ్వని భర్తజీవితం అధోగతే అవి **బానిస** అన్న ఖండికలో ఈ విధంగా చెప్తున్నాడు

**"భార్య తాగొద్దంది-/నీ మాట వింటానా?**

**నేను నీకు బానిసనా?/అంటూ బయట పడ్డ భర్త**

**బార్లో సీసా పట్టాడు/ఇప్పుడతను సీసాకు ...."**(బానిస- ఖండిక, సిందూరం పుట. 98**)**

ఇలా వ్యసనపరులై ఇల్లాలికి విలువ ఇవ్వనివారు ఈ సమాజానికి చీడ పురుగులు, అటువంటి వాళ్లు ఉన్నా, పోయినా ఒకటే. ఇప్పటి సమాజంలో మద్యాన్ని తాగి స్త్రీలపై పాశవికంగా ప్రవర్తించే మగాళ్లు ఎంతోమంది ఉన్నారు. తల్లదండ్రులు ఈ విషయం తెలుసుకోకుండా వాళ్లకు తమ పిల్లనిచ్చి పెళ్లిచేస్తే ఆ నవవధువు ఆశలు, కలలన్నీ కన్నీళ్లౌతాయి. అలా తాగి వచ్చి భార్యలను వేధించే భర్తలను కవి పాపి, పశువు అని ఆక్రోశిస్తున్నాడు, అటువంటి

భర్తలను ప్రయత్నించైనా మార్చకోవాలి, మారకపోతే వాళ్లకు భార్యతో జీవించే హక్కులేదని సమాజంనుండే తరిమేయాలని చెప్తున్నాడు-

**"భర్త కౌగిలిలో కర్గ భార్యవచ్చి/త్రాగివున్న పతిగని విరాగి అయ్యే**

**చేతనా హీనయై ఉండ చేయిపట్టి/బలిమి భోగించు ఆ భర్త పశువు పాపి"**(సుభాషిత గీతాత్రిశతి- 288. పుట. 66)

**"త్రాగి వచ్చి తిట్టి తన్నేటి భర్తలస్/మార్చవలయును పరిమార్చవలయును**

**అతివ పొత్తు వలదు అడవికి పంపండి.."**(ఆడపిల్ల -ఖండిక , లేతమబ్బులు పుట. 56)

దంపతుల మధ్య చిచ్చుపెట్టె సారా, మత్తుపదార్థాలను నిషేధించాలని దానికోసం మహిళలలు చైతవ్యవంతులై ముందుకు వచ్చి పోరాడాలని, అప్పుడే స్త్రీకి, సమాజానికి ప్రగతి సాధ్యమౌతుందని కసిరెడ్డిగారు తెలియజేస్తున్నారు.ఇక **'అన్నపూర్ణ'** అన్న ఖండికలో వ్యవసాయంచేసే స్త్రీని అన్నపూర్ణగా అభివర్ణిస్తాడు కవి. రచయితది వ్యవసాయకుటుంబమే కాబట్టి తెల్లవారుజామునే బ్రాహ్మీముహూర్తంలో లేచిన ఆ స్త్రీ ఏమేమి చేస్తుందో, భర్తకు వ్యవసాయపనులలో ఏవిధంగా సహకరిస్తుందో దృశ్యకళాత్మకంగా చెప్తాడు తన కవిత్వంలో

**"చేను పెరిగిన కలుపును తానె తీయు/నారు తుకమును పీకును నాట్లు వేయు**

**మెట్ట పంటైన పిట్టల గొట్టుతానె/వరిమడికినీళ్లు పెట్టును వరదమలిపి"**(అన్నపూర్ణ-లేతమబ్బులు పుట. 61)

ఉదయాన్నే మోట కొట్టడానికి వెళ్లిన భర్తకు సద్ది తీసుకెళ్లి ఆయనకు అన్ని సమకూర్చి ఆమె వ్యవసాయపనుల్లోకి వెళ్లడాన్ని కవి వర్ణిస్తున్నాడు-

"…**భర్త తింటుండ నాతని కన్నిపెట్టి/మడి ఒరాలను తిరుగుతు మళ్లనీళ్లు**

**చిల్లక్రిందంగ పోతున్న చిల్లగట్టి/ఒరములందున్న పొక్కల ఒత్తిమెత్తి**

**తిరిగి వచ్చును వరినీరు తీరు జెప్పు"** (అన్నపూర్ణ -ఖండిక , లేతమబ్బులు పుట. 61)

ఈ విధంగా వ్యవసాయదారుడికి స్త్రీ అన్నివిధాలా సహకరిస్తూ, అవసరమైన సలహాలను ఇస్తూ భర్తకు చేదోడు వాదోడుగా ఉంటుందని వర్ణించి, **ఆ స్త్రీని అన్నపూర్ణగా** కవి పేర్కొనడం ఎంతో సహజంగా అనిపిస్తుంది.

పిల్లల పెంపకంలో తల్లిగా స్త్రీ ఎలా బాధ్యత వహించాలో రచయిత తెలియజేస్తున్నాడు. చెడుమార్గంలో వెళ్తున్న పిల్లలను అవసరమైతె శిక్షించైనా సంస్కరించాలి తప్ప వారిని అలాగె వదిలేయవద్దంటున్నాడు.అలా సంస్కరిస్తే పెద్దైన తర్వాత తమ అమ్మను దేవతలా భావిస్తారని హితబోధ చేస్తున్నాడు రచయిత

**"పుత్రులను తిట్టిపోస్తుంటె పొట్ట చేటు/వాడు ఎందుకు పుట్టెనో, విశ్వమందు**

**జనము తక్కువయేమని సాగవలదు /దిద్దుమాతని శిక్షించి దేవి వగదు"** (సుభాషిత గీతాత్రిశతి- 36.పుట. 16)

స్త్రీ గొప్పతనాన్ని సమాజం గుర్తించి,వారిని తక్కువచేసి చూడడం మానుకోవాలని, వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని, అలా లేని వాళ్లను మృగాళ్లుగా భావించి శిక్షించాలని తీవ్రంగా అంటున్నారురచయిత-

**"మహిళకెవడు ఇంత మర్యాద ఇవ్వడో/వాడు అడవిలోన బ్రతుకవలయును**

**జాతిలోని మృగము జాతికే చేటండి/వాతపెట్టి తన్ని పంపవలయును"**

**(**ఆడపిల్ల -ఖండిక , లేతమబ్బులు పుట. 57**)**

ఆడపిల్ల ప్రగతిలో కుటుంబం ప్రగతి, జాతి ప్రగతి, దేశప్రగతి ఉంటుందని కసిరెడ్డి కవిత్వం ద్వారా తెలుస్తుంది. చివరగా ఆమెను ఎందుకు అంతలా గౌరవించాలో కవి ఒక చిన్న పద్యంలో తేలియజేస్తున్నాడు.

**ఉపయుక్త గ్రంథసూచిక:**


1. దివ్యభారతి (సాహిత్య ప్రత్యేక సంచిక) – ప్రచురణ 'జాతీయ సాహిత్య పరిషత్' - భాగ్యనగర్ శాఖ

2. లేత మబ్బులు 1994 (పద్యకవితా సంహిత) - డా॥ కసిరెడ్డి

3. సుభాషిత గీతాత్రిశతి -1994(పద్యకవితా సంపుటి) - డా॥ కసిరెడ్డి

4. శ్రీ చందనం - 1994 (వచన కవితా సంపుటి) - డా॥ కసిరెడ్డి

5. సిందూరం - 1988(కవితా సంహిత) - డా॥ కసిరెడ్డి


ISBN No-978-93-89488-17-3

# <u>భారతీయ  సాహిత్యం – ఆధునిక తెలుగు కవుల రచనలు – స్త్రీవాదము</u>

**S. Radha Ramana**
H.O.D Dept of Telugu
K.G.R.L Degree (A) College
Bhimavaram W.G.Dist

ఆంగ్లంలో  ఫెమినిజం అనే  మాటకు స్త్రీవాదమని అర్ధము. దీనికి స్త్రీ  విముక్తి, స్త్రీ స్వేచ్ఛ , స్త్రీ  విమోచన అని కూడా అర్థం. స్త్రీ వాదం  స్త్రీ -  పురుష సమానత్వాన్ని కోరుకొంటుంది. స్త్రీలకు అన్ని రంగాలలో సమాన గౌరవం, సమాన అధికారం కావాలి.  అదే సాధికారత అంటారు.

**<u>స్త్రీ నిర్వచనం:</u>**

ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్ స్త్రీ వాదానికి  ఇచ్చిన నిర్వచనమేమిటంటే సమాజంలోను, కుటుంబంలోనూ, పనిలోను, స్త్రీలు గురౌతున్న అణచివేత, దోపిడీకి సంబందించిన అవగాహన కలిగి ఉండి. ఈ పరిస్థితి మార్చడానికి స్త్రీ పురుషులు చేపట్టే చైతన్యవంతమైన కార్యక్రమం. ప్రపంచ వ్యాప్తంగా ఇది సామాజిక ఉద్యమంగా ప్రారంభమై 200 సం,, దాటింది. 1870  రష్యన్ విప్లవం వ్యక్తి స్వతంత్రాన్ని చర్చిస్తున్నప్పుడు స్త్రీ విముక్తికి ప్రాధాన్యమిచ్చింది. 1889 లో పారిస్ లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో స్త్రీ పురుషుల సమాన హక్కుల ప్రస్తావన వచ్చింది. ఈ సాధికారత గురించి చర్చించుకునే ముందుగా భారతీయ సమాజంలో స్త్రీ – పురుషులిద్దరిలోను, స్త్రీ కే మాతృ స్వామికయుగారంభం నుండి, స్వేచ్ఛ , గౌరవం, అధికారం ఎక్కువుగా ఉండేవి. సహజసిద్ధమైన మనవ సంబందాల ప్రాతిపదిక మీద వ్యవస్థ రూపొందుతుంది. మాతృ స్వామికయుగంలో తల్లీ సంతానం యొక్క రక్షణను స్వీకరించేది తద్వారా పోషణ – రక్షణ భారంతో ఆనాటి వ్యవస్థలో స్త్రీ పురుషు లిద్దరిలోనూ స్త్రీ కే అధిక ప్రాధాన్యం లభించింది. మాతృస్వామ్యం అంటే తల్లి ద్వారా గుర్తించడమే కాక, ఆ సంతానం యొక్క అన్ని అవసరాలను తీర్చే క్రమంలో అప్పటి ఆర్ధిక వ్యవస్థ స్త్రీ చేతిలో కేంద్రిక్రుతమైంది. తద్వారా ఆమెకే పాలనాధికారం దక్కింది. ఈ దశలో నాయకత్వం వహించేది స్త్రీ  కనుక ఆమెకే పురుషులను ఎంపిక చేసుకునే విషయంలో కూడా ప్రాదాన్యత ఉండేది. వైదిక సంస్కృతి సర్వతోముఖాభివృద్ధిగాంచిన తరువాత ఆర్యుల సామజిక జీవనంలో స్త్రీలకు అతి ప్రదానమైన స్థానం ఉంది. ఎందరో విద్యవిశారదులు, నాట్య శాస్త్ర, సంగీతం, చిత్ర లేఖ నందంటి కళలలో ఆరి తేరిన వారున్నారు. యుద్ధ నేర్పరులున్నారు. ఆనాటి యువతి తనంతట తానే భర్తను వరించేది. వేద వాఙ్మయంలో సంహితలు, బ్రాహ్మణములు ఆరణ్యకములు, ఉపనిషత్తులు అనే నాలుగు నిర్దిష్ట దశలలో వచ్చాయని చెప్పవచ్చు వీటిలో ఋగ్వేద సంహిత సాహిత్య సాధనానికి మొదటి సోపానం. వేదాలు అపౌరుషేయాలని మన వారి నమ్మకం. కానీ నెహ్రూ గారి డిస్కవరీ అఫ్ ఇండియాలో

ISBN No-978-93-89488-17-3

మానవులు రాసినవే వేదాలు అని ఈ వాస్తవాన్ని మనం మరచి పోతున్నామన్నారు. కాబట్టి మొదటగా ఋగ్వేదం చూసినట్లు అయితే ఆనాటి స్త్రీకి న్యాయ శాస్త్ర రిత్యా స్త్రీ ల ప్రతి పత్తిని ఉండేది. తండ్రి ఆస్తిలో కొంత హక్కు ఉండేది. అవివాహితలుగా ఉండి తండ్రి ఇంటినే ఉండే వారికీ ఆమెను ఆమె పోషించుకునేందుకు ఈ హక్కు ఉండేది. వివాహ సమయంలో లభించిన ధనం, నగలు ఆమెకే చెందుతాయి. దీనినే తరువాతి తరాల వారు స్త్రీ ధనం అన్నారు. అలాగే ఆనాటి సమాజంలో స్త్రీ కిచ్చిన స్వేచ్ఛాస్వాతంత్రాలు ఎక్కువే. ఆనాడు సమారోహం పేరిట సమావేశాలు జరిగేవి. వాటికి హాజరైన స్త్రీలు తమకు నచ్చిన వరులను ఎన్నుకునే వారు మొత్తం మీద ఋగ్వేద కాలం నాటి స్త్రీ పురుష సంబంధ భాందవ్యాలు ఈ కాలంలో ఉత్తమ శ్రేణిలో ఉండేవి.

అష్టాదశ స్మృతులలో మనుస్మృతి జగత్ప్ర సిద్దమైనది. దీనిలో ఒకదానికి ఒకటి సంబంధం లేని అనేక భావాలు వ్యక్తమవుతున్నాయి. ఒక చోట యత్ర నార్యస్తు పూజ్యన్తే – రమంతేతత్రదేవతాం అని అంతటి గౌరవాన్ని స్త్రీలకిచ్చిన మనువు మరొక చోట పితారక్షతి కౌమారే భర్తా రక్షతియౌవనే.... అంటు స్త్రీ స్వాతంత్ర మర్హతి అని శాసించాడు. కానీ అదే మనువు వారసత్వ విషయంలో మనుధర్మ శాస్త్రం ప్రకారం పుత్రిక వారసురాలు కారు కాని పుత్రిక పుత్రునితో సమానం అన్నాడు. ఆమె ప్రేమకుపాత్రురాలు" అని కూడా అన్నాడు. పుత్రిక తండ్రి యొక్క ప్రతి రూపం అంటూ మనువు పుత్రికకు అత్యున్నతమైన స్తానాన్ని కల్పించాడు. అయితే మను ధర్మశాస్త్రాన్ని ప్రమాణంగా తీసుకొచ్చి దాన్ని ఆచరించుటలో కొందరు స్వార్ధపరులు వక్ర భాష్యం చెప్పారు. స్త్రీలు కూడా సమాజంలో భాగస్వాములే కాబట్టి వారికి కూడా స్వాతంత్రం ఇవ్వటం, సమానంగా చూడటం న్యాయమని మనం ఈనాడు భావిస్తున్నాము. ఇవాళ్టి సమాజం వ్యక్తుల అభిరుచిని బట్టి ఉంది. ఆనాడు అలాలేదు. నిర్దేశించే వారు కాదు. దానికి బద్ధులై జీవించే వారు కాదు. కాల క్రమేణా వ్యర్ధ సూత్రాచారాల వలన మాతృస్వామ్య వ్యవస్థ పోయి, పితృ స్వామిక వ్యవస్థ సమాజంలో చోటు చేసుకుందో స్త్రీని నాలుగు గోడల మధ్య బందించి ఇంటికి మాత్రమే పరిమితం చేసారు. కృత్రిమ చట్టాల ద్వారా పురుషునికి లొంగి పోయి, అధికారాన్ని కోల్పోయి, వంటింటికే పరిమితమైపోయింది స్త్రీ. బ్రిటిషు వలన పాలనవలన 19 వ శతాబ్ది ప్రారంభానికి భారతదేశంలో ప్రారంభమైన ఆధునికీకరణ స్త్రీల సమస్య పై చర్చను అనివార్యం చేసింది. పాశ్చాత్య నాగరికత, చరిత్ర విజ్ఞానం, సంస్కృతి వీళ్ళ ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి హేతు దృష్టిని పెంపొందించాయి. ఈ క్రమంలోని స్త్రీల వెనుక చాటుతనాన్ని గుర్తించి స్త్రీల అభ్యుదయానికి ప్రాధాన్యతను ఇస్తూ సంస్కరణోద్యమం ప్రారంభమైంది. స్త్రీల ఉద్యమం ఒక సామాజిక సంఘర్షణను ముందుకు తీసుకుని వచ్చింది. స్త్రీల స్థితి గతుల గురించి కుటుంబంలో స్త్రీ పాత్ర గురించి స్థిర పడి ఉన్న సనాతన సంప్రదాయ భావాలతో విశ్వాసాలలో సంఘర్షణ ఆధునిక మహిళ ఆవిర్భవానికి అత్యవసరమూ, అనివార్యము అయింది. ఈ సంఘర్షణను ప్రతి ఫలించడంలో తెలుగు సాహిత్యం తెలుగు నాట ఉన్న మహిళా ఉద్యమ చైతన్య స్థాయిని మించి చాలా ముందుకు వెళ్ళింది. ఆధునిక భావ జాల నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించింది.

స్త్రీ విద్య గురించి స్త్రీల శరీర ఆరోగ్య విషయాల గురించి, తాను సామాజిక సంస్కర్తగా చెప్పుతున్న విషయాలు – చేస్తున్న ప్రచారం సంప్రదాయ ధర్మాలతో మొద్దు బారిన మన శరీరాలు కలిగిన మనుషులలో ఏ కదలికను కలిగించక పోవడం గమనించి షాక్ ట్రీట్మెంట్ గా సాహిత్య రచన చేసారు కందుకూరి. ఆయన స్త్రీ విద్య గురించి వివేకవర్ధినిలో 1875 – 1880 మధ్య కాలంలో వ్రాసిన వ్యాసాలలో పేర్కొన్నాడు. సత్యవతి చరిత్రలో సరిగ్గా ఆ అంశాలనే కథావస్తువుగా చేసుకొన్నాడు. 'సత్యవతి' ని విద్యావంతురాలైన ఆదర్శ స్త్రీ నమూనాగా తీర్చిదిద్దాడు.

సమకాలీన సమాజాన్ని తలక్రిందులు చేసి నిలబెట్టి ఈ సమాజంలో పురుషులకున్న అవకాశాలు సదుపాయాలు స్త్రీలకు ఉండి స్త్రీలకున్న రెండవ స్థానం పురుషులకు ఉంటే ఎలా ఉంటుందో హాస్యాస్పదముగా చూపించి ప్రస్తుత సమాజంలో స్త్రీకి ఉన్న స్థానం ఎంత అన్యాయమైందో గ్రహించటానికి ప్రేరణనిచ్చారు. స్త్రీ జాతి పట్ల చేస్తున్న ద్రోహం గురించిన చింతన పురుషులలో ప్రారంభం కావాలన్న బలీయమైన కోరిక మనకు కనపడుతుంది.స్త్రీ పురుషుల మధ్య ఉన్న సామజిక అసమానతలను గుర్తించి వాటిని వ్యంగ్య విమర్శకులోను చేయటం వరకు వీరేశలింగం సాహిత్యం ఒక అభివృద్ధికరమైన పాత్రను నిర్వహించింది. అయితే సమాజంలో సంస్కరణ ఆశించాడే కానీ మానవ సంస్కారంలో రావలసిన మార్పు గురించిన ఆలోచన లేదు. సమకాలంలో పరిణామాలను గమనిస్తూవున్న గురజాడ అప్పారావు విమర్శనాత్మక ద్రుక్పదంలో దానిని సాహిత్య వస్తువుగా చేసుకొన్నాడు. మగవాళ్ళ అధికారం కింద పెత్తనం కింద బానిసలుగా ఆడవాళ్ళు మ్రగ్గిపోతున్నారని గుర్తించడమే గురజాడ దృష్టి కోణంలోని నూతనత్వం స్త్రీ విద్య, వితంతు పునర్వివాహం, వేశ్యా వ్యతిరేకత అనే అంశాలను స్త్రీల అనుభవ కోణం నుండి చర్చకు పెడుతూ "కన్యాశుల్కం" నాటకాన్ని గొప్ప సాహిత్య కళాఖండంగా మలిచాడు. బుచ్చమ్మ లాంటి వితంతువులను వివాహమాడటానికి ముందుకు వచ్చే గిరీశం స్వభావాన్ని బట్ట బయలు చేసాడు. కీర్తి కాంక్ష వితంతువును పెళ్ళాడడం వలన వచ్చే ఆర్థిక ప్రయోజనం తప్ప ప్రేమ అనేది ఈ వివాహాలకు ప్రాతిపదిక కావడం లేదని గురజాడ ఆరోపణ. స్త్రీలు చదువుకొని వివేకవంతులై దేనికైనా స్వయం నిర్ణయాధికారం కలిగి ఉండాలనేది. గురజాడ ఆకాంక్ష గురజాడ దర్శించిన ఆధునిక మహిళ రూపొందేది. ఈ ప్రాతిపదిక మీదనే. ఆధునిక మహిళలు మనవ చరిత్రను తిరిగి రచిస్తారన్న విశ్వాసం గురజాడది.వీరేశలింగంపంతులును తన ఆధ్యాత్మిక గురువుగా చెప్పుకున్న చలం సాహిత్య రచనలో గురజాడ వారసత్వాన్ని అంది పుచ్చుకున్నారు. మాన్ అండ్ ఉమెన్ – స్త్రీ ఆయన రచించిన సైద్ధాంతిక రచనలు. స్త్రీకి శరీరం ఉంది దానికి వ్యాయామం ఇవ్వాలి. స్త్రీని హృదయం ఉంది దానికి అనుభవమివ్వాలి స్త్రీకి మెదడు ఉంది దానికి ఆలోచించనివ్వాలి అని స్త్రీలను ఇన్నాళ్ళు సాటి మనిషిగా కాక ఒక సాధనంగా వాడుకొంటున్న సమాజానికి తెలియ చెప్పిన వాడు చలం. దానిని సాహిత్యం ద్వారా చెప్పడానికి ప్రయత్నించిన క్రమంలోనే చలం తెలుగు సాహిత్య ప్రపంచంలో సంచలనం సృష్టించాడు. స్త్రీల జీవితాన్ని సమస్యలను సాహిత్య వస్తువుగా చేసుకున్న మరొక రచయిత కొడవగంటి కుటుంబరావు. "చట్టరీత్యా అయితేనేం, ఆచార్యరీత్య అయితేనేం ఒకరి కన్నా తక్కువుగా పుట్టడం చాలాశోచనీయం అయినా మన సమాజంలో కొందరు తక్కువ కులాల్లో పుడతారు, అనేక మంది బీదల కడుపున

పుడతారు మరికొందరు ఆడవాళ్ళుగా పుడతారు అని ఆడజన్మ నవలలో చెప్పి కుటుంబరావుకు అసమానతలు, ఆర్థిక అసమానతలలో భాగంగా స్త్రీ పురుషుల మధ్య అసమానతను అర్థం చేసుకోవాలనే కొత్త చూపునిచ్చాడు. ఆడ జన్మ నవలకు ప్రారంభంలో ఉపోద్ఘాత ప్రాయం వంటి మాటలున్నాయి. "నీవు మా తల్లివి, అక్కవు, చెల్లివి, భార్యవు అని ప్రారంభించి నువ్వు మా జీతం లేని నౌకరువు. నీది ఇరవై నాలుగు గంటల నౌకరీ. శెలవుల్లేవు నీకు. ఫించను లేదు నీవు చేతులు మారినా నౌకరి మారదు – అని కుటుంబరావు చెప్పిన మాటలు స్త్రీల శ్రమ ఆర్థిక విలువ లేనిది గాను, ఎటువంటి హక్కులు లేనిది గాను చేయబడిన స్థితిని గురించి ఆలోచింపచేస్తాయి. దీనికి కొనసాగింపుగానే నీపట్ల మేమంతా మతాను శాస కులమే. అందరమూ గట్టి సామ్రాజ్యవాదులమే. అందరమూ పెట్టుబడిదారులమే. అందరు అమాయకుల్లాగే ఆశక్తుల్లాగే ఘర్షణనీకిష్టం ఉండదు. మంచిది – అట్లా అయితే మాకు తల వంచి ఉండు – అంటూ స్త్రీలనుద్దేశించినట్లు గా కొడవగంటి కుటుంబరావు వ్రాసిన మాటలు స్త్రీల మీద అధికారం కుటుంబానికి మాత్రమే పరిమితమైనది కాదు అని, మతం, రాజ్యం ఆమె మీద పెత్తనం చేసే శక్తులేనని సూచిస్తున్నాయి. తన కంటే ముందే వ్రాసిన వీరేశలింగం, గురజాడ – చలం మొ,, రచయతల కంటే విశిష్టంగా స్త్రీ సమస్యలను రాజకీయార్థశాస్త్ర కోణం నుండి మొత్తం ప్రపంచంలోని పితృ స్వామిక రాజకకీయాధికార వ్యవస్థల సంబందంతో చర్చించవలసిన అంశంగా ప్రతిపాదించాడు కొడవగంటి కుటుంబరావు. ఆర్థికంగా సోషలిస్ట్ స్త్రీ వాద ధోరణికి అతని రచనలే వేగు చుక్కలైనాయి. 1950 దశకం ప్రారంభం నుండి స్త్రీలు కథలు నవలలు వ్రాయడం ఎక్కువైంది. రంగనాయకమ్మ ఇల్లిందల సరస్వతి, విశాలాక్షి మొదలైనవారు రచనా రంగంలోకి ప్రవేశించడంతో స్త్రీల అసంతృప్తులు, ఆకాంక్షలు తెలుగు సాహిత్య వస్తు సంపదలో భాగంకాగలిగాయి. వ్యక్తులుగా ఉనికి కోసం, గుర్తింపు కోసం స్త్రీలు పడే ఆరాటాన్ని పరిమితులోనైనా నమోదు చేయగలిగింది. విద్యావంతులవుతున్న మధ్య తరగతి మహిళల మనోభావాలను నమోదు చేయటంలో 60 వ దశకంలోను ఆ తరువాత స్త్రీలు వ్రాసిన సాహిత్యం ప్రముఖ పాత్ర వహించిందన్నది వాస్తవం. 1980 లలో స్త్రీలు సామజిక, రాజకీయ, ఆర్థిక ఉద్యమాలలో భాగస్వాములై పొందిన అనుభవానికి తోడుగా కొత్తగా అంది వచ్చిన వారి సైద్ధాంతిక భావ జాలం స్త్రీల సాహిత్యానికి కొత్త రాజకీయ పదునును సమకూర్చింది. పితృ స్వామ్య అధికారం స్త్రీల జీవితాన్ని ఎన్ని పార్శ్వాల నుండి ఎన్ని రకాలుగా నియంత్రిస్తున్నదో గుర్తించి దానిని సాహిత్య వస్తువుగా మలుచుకొన్నారు స్త్రీలు. అస్తిత్వేషణ లో తమను తాము తెలుసుకోవడం – తాము తాముగా నిలబడటం - తమను తాము రక్షించుకోవడం లక్ష్యంగా స్త్రీ వాద సాహిత్యాన్ని అభివృద్ధిపరిచారు. వర్తమాన తెలుగు సాహిత్య చరిత్రలో దీనిది ప్రముఖ స్థానం – బలమైనముద్ర.

**పరిశీలన గ్రంధాలు**

ఆధునిక తెలుగు కవుల రచనలు

ISBN No-978-93-89488-17-3

# స్త్రీవాద కవిత్వం - దళిత స్త్రీల స్థితి

డా. చుక్కా శ్యామల కుమార్
తెలుగు లెక్చరర్ ఎ.జి.కె.యం.కళాశాల
సత్తెనపల్లి, గుంటూరు

80 వ దశాబ్దంలో ముందుకొచ్చిన అస్తిత్వ ఉద్యమాల నేపథ్యంలో దళిత స్త్రీల అస్తిత్వం కూడా ఒకటి. ఇందులో భాగంగానే 90ల తర్వాత సాహిత్యమంతా కుల, పితృస్వామ్య, మత ఆధిపత్యాలను సవాలు చేశాయి. కుల, పితృస్వామ్య, వర్గ, ప్రాంతీయ అణచివేతలతో కూడిన బహుముఖ సమస్యలను ఏకకాలంలో ఎదుర్కొంటున్న దళిత స్త్రీ భావ వ్యక్తీకరణకు సాహిత్య శిబిరాలలో చోటు ప్రశ్నార్థకమే. ఈనాటికీ దళిత స్త్రీ సాహిత్యం అనగానే మౌఖిక సాహిత్యమే అనే వాస్తవ పరిస్థితి ఉంది. కానీ స్వాతంత్ర్యం, సంస్కరణ, కమ్యూనిస్టు, హేతువాద, అంబేద్కర్, వేమన, జాషువా, పూలేల సాహిత్యం ప్రభావంతో ఆది ఆంధ్ర ఉద్యమకాలం నుంచి ఇప్పటి ఆత్మగౌరవ పోరాటాల వరకూ దళిత స్త్రీలు రచనలు చేస్తున్నారు.

మొదటి తరం కవయిత్రులుగా తాడి నాగమ్మ, జాల మంగమ్మలు వలస పాలనకు వ్యతిరేఖంగా ఉద్యమించారు. ఇంకొక పక్క జ్ఞాన రత్తమ్మ, వేసపోగు గుల్లానమ్మ, పిల్లి విజయ ఛార్లెస్ లు భక్తీ తో రచనలు చేశారు. 1970 లో జరిగిన విద్యార్థి ఉద్యమంలో కారంచేడు, తిమ్మసముద్రం, నీరుకొండ, చుండూరు దళిత పోరాటాల్లో పాల్గొని 1992 లో జరిగిన సారా వ్యతిరేఖ పోరాటాల్లో విప్లవ పార్టీల్లో, వివిధ మహిళా సంఘాలలో, బస్తీ సంఘాలలో క్రియాశీలకంగా పాల్గొన్న వారందరూ తమ స్వానుభావాల్ని సాహిత్యం ద్వారా వ్యక్తం చేశారు.

వీరిలో చిత్రకళ, నాట్యం, సంగీతం వంటి కళల పట్ల అభిరుచి కలిగిన వారున్నారు. అలవోకగా పాటలు రాసినవారున్నారు. ప్రాచీన పద్య కావ్యాల దగ్గర నుంచి నేటి ఆధునిక హైకూల వరకు రాసినవారున్నారు. కొలకలూరి స్వరూప రాణి తొలి హైకూల కవయిత్రిగా పేరు తెచ్చుకున్నారు. తెలుగు సాహిత్యంలో వేమన భోగి నుండి యోగిగా విశ్వద అనే స్త్రీ కారణంగా చూపడం కనపడుతుంది.స్వరూపరాణి దానికి భిన్నంగా తనదైన శైలిలో స్త్రీవాద కోణంలో **నగ్న దేహము జూడగా భావో/ ద్విగ్న మతిపై పోతివందురు/చోద్యమంతకు క్రితము ఎన్నడూ/చూడనే లేదా?** అని ప్రశ్నిస్తుంది.

పురాణాలలో దళిత స్త్రీలను రాక్షస కాంతలుగా చిత్రించి వారిని హతమార్చడాన్ని నేటి చరిత్రలో అపర కాళికలుగా, దుర్మార్గులుగా, హంతకులుగా, అందవిహీనులుగా చిత్రించిన క్రమాన్ని విశ్లేషించారు. అలాగే మహాత్మాగాంధి తమను హరిజనులు అనడం గురించి స్వరూప రాణి

**పేదవారికి హరిజనులనే**

**బిరుదు తగిలించారు**

**మనుషులందరూ హరిజనులు కారా**

**కాకుంటే వారు శివ జనులయినా కావాలి కదా** అంటుంది.

గురజాడ రాసిన దేశమంటే మట్టి కాదోయ్ అనే కవితకు జ్యోతిర్మయి స్పందిస్తూ దేశమంటే మట్టి కాదని తెలుగు దేశమంటే మనుషులని తెలుసు కానీ ఆ మనుషుల మధ్య ఉన్న అంతరు లేమిటని ప్రశ్నిస్తుంది. స్వాతంత్రోద్యమ కాలంలో వెలువడిన గృహలక్ష్మి, భారతి, హిందూ సుందరి లాంటి పత్రికల్లో ఒకరిద్దరు దళిత రచయిత్రుల రచనలు చోటుచేసుకున్నాయి. మాల, మాదిగ, ఆది, జనమ భూమి బిడ్డలు మూలవాసికి సంబంధించిన సాహిత్యం లేదు. పైగా ఆనాటి దళితుల ది సందిగ్ధ పరిస్థితి.

క్రైస్తవంలో వుంటే అగ్రవర్ణాలకు కోపం, హిందువులలో వుంటే తెల్ల దొరలకి కోపం. ఇట్లా మత స్వేచ్ఛ, భావ స్వేచ్ఛా రెండు తమకు లేవనే విషయం జాలాది మంగమ్మ లాంటి అనేక మంది జీవితాల్లో కనిపిస్తుంది. ఇన్ని నిర్బంధాలు మధ్య వీరు సమయం దొరికినప్పుడల్లా పాటలు, ప్రసంగాలు, నాటకాలు వేసి దేశభక్తిని ప్రేరేపించారు. కానీ చివరికి వీరెవరి పేర్లు సాహిత్య పోరాట యోధుల జాబితాలో కనపడవు. దళిత స్త్రీలకు విద్య నేర్పించడా న్ని ఒక ఉద్యమంగా చేసి సావిత్రి బాయి పూలే మంచి రచయిత్రి.

1854 లోనే ఈమె కావ్య పూలే భావన కషి బోధ రత్నాకర్ అనే జ్యోతి భాయి పూలే జీవిత కథ రాసింది. భారత దేశ చరిత్ర పై పూలే ప్రసంగాలకు రచనలకు పుస్తక సంపాదకురాలిగా పని చేసింది. 1892 తారాబాయి అనే కవయిత్రి సమాజంలో ఉన్న అసమానత్వం గురించి స్త్రీపురుష తల్ నా అనే గ్రంథం రాసింది. గోగు శ్యామల సంపాదకత్వంలో వెలువడిన దళిత కవయిత్రులు కవితా సంకలనంలో 1821 నుండి 2002 వరకు ప్రాచీన ఆధునిక కవిత్వం రాసిన 54 మంది కవయిత్రులు ఉన్నారు.

ఫిలిప్ జ్ఞాన రత్నమ్మ , పేశపోగు గుల్బానమ్మ, తాడి నాగమ్మ, కొమ్ము కృప, కట్టా చంద్రమ్మ, జాల మంగమ్మ, బోయి ద్రౌపది, భూమి అన్న పూర్ణమ్మ, కొమ్ము దమయంతి దేవి, పంటగాడ శేషమ్మ, పిల్లి విజయ, చార్లెస్ టి.ఎస్ సదా లక్ష్మి, నంబూరి పరిపూర్ణ, డా. గ్లోరియా లలితా, పీటర్ థెరీసా దేవదానం, మోత్కుపల్లి దమయంతి దేవి, మామిడి సత్యవతి, డా. బి.విజయ భారతి, స్వరూపా రాణీ, సెంటినా జ్యోతిర్మయి, మానుకొం డ జ్యోతి, కే. దుర్గాదేవి, గెడ్డాడ కస్తూరి, గుజ్జర్లముడి నిర్మలా దేవి, జెల్లీ సీతమ్మ, ఎండ్లూరి విజయకు మారి, బి.జే స్వరూపరాణి , దాసరి శిరీష, ఝాన్సి, కే.వి కుమారి, డా.శరత్ జ్యోత్స్న రాణీ, డా. జయసలోని, బలిజేపల్లి విజయ లక్ష్మి, భూషి హేమ, జూపాక సుభద్ర, పుట్ల హేమలత, గద్ద సరోజినీ దేవి, జాజుల గౌరీ, చందశ్రీ, కొలకలూరి మధు జ్యోతి, కందాల లిల్లీ దళిత మహిళా జర్నలిస్టుల బిట్ల మేరీ లీలా కుమారి, లక్ష్మి వినోదిని,

ISBN No-978-93-89488-17-3

దనసరి అనసూయ, ఏర్రే రాణీ, పచ్చనురు అనురాధ, జాలాది విజయ కుమారీ, మేరీ మాదిగ, వి. నాగమణి, మద్దెల జ్యోతి మార్గరెట్.

నల్లపొద్దు ముందుమాట చదవటానికి ఆసక్తికరంగా అనిపించింది. వారి పుస్తకాలకు అగ్రకుల సాహిత్య సేవలు రాసిన ముందుమాటలు చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఈమెను చూస్తే రచయిత్రి లాగా అనిపించదు. "ఈమెకు దయ్యపట్టి నప్పుడు పద్యాలు రాస్తుందేమో లాంటి వ్యాఖ్యానాలు చేశారు. అప్పుడు ఆ దళిత రచయిత్రి అవధానాలలో పద్యాలను రాసింది నేనే, నా లోపల ఏ దెయ్యం లేదు. బయట ఎవ్వరూ నా పేరుతో రాయలేదని నిరూపించు కోవాల్సి వచ్చింది. కొన్ని సందర్భాలలో ఈమె బ్రాహ్మణ మగ గొంతు కలిగిన రచయిత్రి అని పొగడటం, దళిత రచయిత్రి పాల్గొన్న ప్రతి సాహిత్య సభలోనూ జరిగింది. ఈ దశలో తమ సామర్థ్యాన్ని నిరూపించు కోవటానికి శాయశక్తుల ప్రయత్నించాలి. దళిత రచయిత్రుల అనుభవాలను అంతరంగాలను సాహిత్యం గా రాసినపుడు అవి పత్రికల్లో అచ్చుకావు. ఈమె ప్రతి నమస్కారం చేస్తే వెంటనే నీకు కాదమ్మా, నీలోని సరస్వతికి చెబుతున్నా అని చెప్పడం, భాష గురించి ఆమె పద్యాలు రాసుకొని వెళ్ళినప్పుడు నీవు భాష గూర్చి రాయకూడదు, కుటుంబ నియంత్రణ పైనే రాయాలి అని ఆదేశించడం, ఈమె అంబేడ్కర్ పద్యాలు రాస్తే వాటిలో అంబేడ్కర్ పేరు తీసేసి గాంధీ పేరు పెట్టడం జరుగుతుంది. కే. దుర్గాదేవి రాసిన అన్ని వేదాల్లో నే ఉన్నాయట.

స్త్రీ పతనం కూడా అనే వ్యాసానికి స్పందిస్తూ ఒక హిందూ ప్రతినిధి ఇలా రాశాడు.హిందూ స్త్రీ కాబట్టి పొగరబోతు శీర్షికన రాయగలిగింది. ఇదే వ్యాసాన్ని ఒక ముస్లిం స్త్రీ గాని, క్రైస్తవ స్త్రీ గాని రాయగలుగుతుందా? రాస్తే బతుకుతుందా? అంటూ పత్రికా ముఖంగానే బెదిరింపులకు దిగడం, రామాయణం, భారతం లాంటి పురాణాలలో దళిత స్త్రీల చిత్రీకరణ వస్తువుగా తీసుకొని రచనలు చేసినపుడు జరిగిన దానిని ఎందుకు తవ్వుకోవడం, ఇప్పుడు ఏం చేయాలో రాయండి అని అజ్ఞాపించడం చాలా సార్లు రతపూర్వకంగా కాక అభిప్రాయాలూ వెలిబుచ్చే వరకు మాత్రమే జరుగుతాయి.

దళిత స్త్రీ ఇటు పురుషాధిక్య ధోరణి తోనూ, అటు కుల వ్యవస్థలోను నలుగుతూ బానిసలకు బానిసగా ఉంటుంది. వీరి చుట్టూ వాతావరణం అంతా రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలన్నీ ప్రతికూలంగాను అణచివేసేవి గా ఉన్నాయి. వీటన్నింటినీ ఎదుర్కొంటూ రచనలు సాగిస్తున్నారంటే మాములు విషయం కాదు. ఈ దశకంలో వచ్చిన సాహిత్యంలో నేను అనే ప్రత్యక్ష వ్యక్తీకరణ స్త్రీవాద రాజకీయాలలో కనిపించే వ్యక్తిగతం కూడా రాజకీయమే అనే దృక్కోణం ఇక్కడ కూడా కనిపిస్తుంది. వీరి కవిత్వంలో స్పష్టతతో పాటు ఆగ్రహం, ధిక్కారం, నిరసన, మార్పుకోసం పడే తపన కనబడతాయి.

అస్తిత్వ ఉద్యమాల్లో దళిత స్త్రీ ఎజెండాను పొందుపరుస్తూ కవయిత్రి జల్లి ఇందిర తన కవితలో –

**నేను మట్టి నుండి పుట్టాను**

**నా వర్ణం నలుపు**

**తెలుపంటే నాకు కోపమే, కానీ**

**నా మట్టిని లాక్కునే వాళ్ళంటే మరీ కోపం**

**ఇది ఆకాశంలో తిరుగుబాటు** అని ప్రకటించింది.

హిందూ మతాన్ని సవాల్ చేసే ఒరవడి దళిత వారసత్వంలో కొనసాగుతూ వస్తుంది. మనదేశం ప్రపంచంలోనే గొప్ప సెక్యులర్ ప్రజాస్వామ్య దేశంగా ప్రదర్శిస్తున్న పరిస్థితుల్లో కుల, పితృస్వామ్యాన్ని వినోదిని తన వొంటి నిట్టాడి గుడిసె అనే కవితలో...ఈ కులం ఓ పెద్ద ఆఫీసరై /అతడి స్పర్శలో తడ్సిపోయిన నన్ను/ వో కిరాస్తాని గొర్రెపిల్లనను చేసి ఊరిచివర వదలి వెళ్ళిపోయింది అని వివరిస్తుంది. క్రైస్తవులైనందుకు దళితులకు రిజర్వేషన్లు నిరాకరించడం, బాబ్రీ మసీదు కూల్చివేత, కారంచేడు, చుండూరు, వేంపెంట దళితుల హత్యలు గుజరాత్ నన్స్ పై, బీహార్ లో దళిత స్త్రీలపై జరిగిన ఊచకోత, అత్యాచారాలు వివిధ రాష్ట్రాలలో చర్చిల్లో జరిగిన దాడులు వీరి గొంతును మరింత పదును చేశాయి.

**ఆధార గ్రంథాలు :**


1నల్లపొద్దు – గోగు శ్యామల

2.కవిత్వంపై ఎర్రజెండా – విప్లవ రచయితల సంఘం

3.స్త్రీవాద సాహిత్యం ఒక పరిశీలన – డా. నళిని

4.నిలిమేఘాలు – అస్మిత ప్రచురణలు

5.సాహిత్యాకాశంలో సగం – కాత్యాయని విద్మహే

# మహిళ పయనం - 'హింసధ్వని' నుంచి 'సాధికారికత' వైపు

**యల్లావుల శ్రీలత (ఐయంఏ తెలుగు)**

**హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం**

స్త్రీలకు అనాదిగా ఎదురవుతున్న సమస్యలు తమ అస్తిత్వానికి విఘాతాలని స్త్రీలు గుర్తించగలిగినా, పోరాట పటిమను ప్రదర్శించినా పూర్తి స్థాయిలో విజయాన్ని సాధించలేదనే చెప్పవచ్చు. నెమ్మదిగా మాట్లాడ టం, గట్టిగా నవ్వక పోవడం, పదిమందిలో తన అభిప్రాయాలు ప్రకటించకపోవడం, మగవాన్ని చూడగానే సిగ్గు పడటం, తప్పుకు పోవడం, తన అలంకరణపై, అలవాట్లపై సకల హక్కులు తన జీవితంలోని పురుషుడికి ధారా దత్తం చేయడం, సమాజం లో తన ఉనికి... తన వ్యక్తిత్వం మీద కాక, తనపై అధికారం ఉన్న పురుషుడితో ముడిపడి ఉండటం ఇవన్నీ కూడా స్త్రీని స్త్రీగా గుర్తించ లేదనడానికి నిదర్శనాలుగా చూపవచ్చు.

స్త్రీ పుట్టిన దగ్గర నుంచి ఎవరో ఒకరి మీద ఆధారపడి బ్రతకడమే కానీ తన కాళ్ళ మీద తాను నిలబడ గలిగే స్థితి ఆడవాళ్ళకు ఇప్పటికీ లేదు. పెళ్ళికి ముందు తండ్రి దగ్గర, వివాహానంతరం భర్త దగ్గర, ఆ తరువాత కొడుకుల దగ్గర ఆ తరువాత కూడా బ్రతికి ఉంటే మనవళ్ళ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బ్రతకాలే కానీ తనకంటూ ఎలాంటి అస్తిత్వమూ లేని స్థితిలో స్త్రీ ఈ రోజు ఉద్యోగాలు చేస్తున్నా ఇంకా అలానే ఉన్నదనే విషయాన్ని మనకు ఈ క్రింది కథ తెలియ చేస్తుంది.

**హింసధ్వని ( నాతిచరామి కథల సంపుటి )**

మగాడు ఏనాడూ ఆడదానిని సమాన దృష్టితో చూడలేదు, చూడడు. ఒక వేళ చూస్తున్నాడంటే దాని వెనుక ఖచ్చితంగా తన స్వార్థం ఉండనే ఉంటుందనే విషయాన్ని నిరూపిస్తున్న కథ హింస ధ్వని. నాతి చరామి కథల సంపుటి నుంచి తీసుకున్న ఈ కథను కుప్పిలి పద్మ రచించారు.

ప్రభాకర్ తన భార్య రజనికి వంటిట్లో సహాయం చేస్తూ మాతరం వాళ్ళు వెనుకటి మగాళ్ళలా కాదు. ఆడవాళ్ళను తలుపు చాటున ఉంచడం లేదు. వంటింటికి మాత్రమే పరిమితం చేయడం లేదు. బయటి ప్రపంచా నికి మిమ్మల్ని పరిచయం చేస్తున్నాం. అంతే కాకుండా ఇంటి పనిలో, వంట పనిలో ఏతరంలోనూ ఏ మగాళ్ళూ చేయనంత హెల్ప్ మా తరం మగాళ్ళు చేస్తున్నారు. అందుకే మా తరం మగాళ్ళే గొప్పంటాను. అంటూ గొప్పలు పలుకుతున్న ప్రభాకర్ నిజ స్వరూపం తన భార్య రజని తాను ఆరు నెలల పాటు ఉద్యోగానికి సెలవు పెడుతున్నా ననడంతో బయట పడుతుంది. ఆర్నెల్లు ఉద్యోగం మానేస్తావా, నెలకు ఆరువేల చొప్పున ముప్పై ఆరు వేలు నష్టం. నీకేమైనా మతిపోయిందా, నువ్వు లీవ్ పెడితే చంపేస్తాను అంటాడు.

ISBN No-978-93-89488-17-3 

డిగ్రీ కాగానే ఉద్యోగం. ఉద్యోగం రాగానే పెళ్ళి, పెళ్ళితో పిల్లలు, రోజూ ఆఫీస్, ఎడతెగని శ్రమ, రొటీన్ లైఫ్ అయిపోయింది రజనికి, సెలవు పెడతానని, కనీసం ఈ ఆర్నెల్లైనా గృహిణిగా ఉండాలని ఆశపడుతున్నాని, అను భూతులను కోల్పోతుంటే జీవితం నిస్సారమై పోతుందని, ఏదో వెలితి అంతరాంతరాలల్లో పేరుకుంటున్న స్థితి ఏర్పడుతోందని భర్తను లీవ్ పెట్టడానికి అనుమతి అడిగితే అవన్నీ చాలా చిన్న విషయాలని, సెలవు పెట్టడానికి వీల్లేదని కోప్పడుతూ ఇంత పని చేస్తున్నా ఉద్యోగం చేయడానికి ఏమిటిబ్బందని తరిగి పెడుతున్న ఉల్లి గడ్డల ప్లేటత్తి పడేస్తాడు.

ఇది రజని విషయంలోనే కాదు ఉద్యోగాలు చేస్తున్న సగం మంది ఆడవాళ్ళ జీవితాల్లో అనుభవిస్తున్న సమస్య ఇది. ఉద్యోగాలు చేస్తున్న మగువల జీవితాల పై కూడా సర్వహక్కులూ మగవాళ్ళవే. బ్యాంక్ ఎకౌంట్ తన పేరు మీద ఉంటుంది. కాని అందులో డిపాజిట్ అయ్యే ప్రతి పైసా పై మగాడిదే ఆధిపత్యం. ఎ.టి.యమ్ కార్డు తనదే కాని దాని సీక్రేట్ పిన్ను కూడా తనకి తెలియని స్థితి. ఇది నేడు ఉద్యోగం చేస్తున్న మగువల పరిస్థితి. మగువలు ముందడుగు వేయడమంటే గడప దాటి కూడా మగ వాడిని ఏ విధంగా ఉద్ధరించవచ్చు, ఏ విధంగా పోషించవచ్చు  అనే విషయాన్ని తెలుసుకునే స్థాయికి చేరుకున్నారన్న మాట.

ఆర్థిక పరిస్థితులు లేదా మగవాడి బలవంతం ఇలా ఏదో ఒకటి ఆడవాళ్ళ చేత తమకు ఏమాత్రం ఆసక్తి లేని, తమ అస్తిత్వానికి అవకాశంలేని ఉద్యోగాలు చేస్తున్నారే తప్ప ఎవ్వరూ కావాలని ఇలాంటి ఉద్యోగాలు కోరుకోరు అంటున్న లేడీ కండక్టర్ మాటలు, డిగ్రీ డిస్ కంటిన్యూ అయి ఏడేళ్ళయ్యింది. మావారి బలవంతం మీద అది పూర్తి చేసి ఇప్పుడు ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాను. నాకైతే బొత్తిగా ఇష్టం లేదు. అంటున్న సంధ్య మాటల ద్వారా తప్పక ఉద్యోగం చేయడం అన్నది ఇక్కడ కనిపిస్తుంది. ఉద్యోగం ఉన్నప్పటికీ ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడంతో ప్రతి రూపాయికీ లెక్క చెప్పాల్సిన పరిస్థితి ఆడవారి జీవితాల్లో మనకు ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది. పాకీ పని చేసుకునే పని మనిషి నుండి మంచి హోదాలో ఉన్న ఉద్యోగి వరకు ఏ మహిళకూ కూడా ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. ఆఫీస్ పని మనిషి కడుపు నిండా మంచి తిండి తినడం కోసం, మంచి చీర కొనుక్కోవడం కోసం తన జీతం నుంచి వాడుకున్న పైసల లెక్క ఎలా చెప్పాలో అర్థం కాక భయపడి హోటల్ యజమాని కోరిక తీర్చి ఆ లెక్కను సర్దుబాటు చేసుకున్న దీన స్థితి హింస ధ్వనిలోని మరొక పాత్ర మనకు తెలియ చేస్తుంది.

ఈ పాపం ఎవరిది. ఆ పని మనిషికి అటువంటి ఆలోచన కలిగించడానికి దారి తీసిన పరిస్థితులకు బాధ్యత ఎవరు వహించాలి. ఇటువంటి మహిళలు ఈ కథల్లోనే కాదు నిజ జీవితంలోనూ మనకు తారస పడుతూనే ఉంటారు.

ఆడవాళ్ళు ఉద్యోగం చేయడం గొప్ప విషయం అయినప్పటికీ తద్వరా మహిళలు ఏం సాధిస్తున్నారు అన్నది ఆలోచించవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతగానో ఉన్నాయి. మగాడు మారలేదమ్మా, ఆడదానికి ఉద్యోగావకాశాలు పెరగడంతో మారినట్టు నటిస్తున్నాడు. మనం ఉద్యోగాలు చేయడం అనే గొప్ప సామాజిక మార్పు వెనుక ఒక నిశ్శబ్ద దోపిడీ సాగుతోంది. అనే ఒక భావనను ఈ కథ మనకు కలిగిస్తుంది. మగాడిలో ఇప్పుడున్న సహానుభూతి తెచ్చిపెట్టుకున్నదే కానీ శాశ్వతం కాదు. జీవితానికి తప్ప వ్యక్తిత్వానికి విలువివ్వకపోవడం పట్ల కల్లోల సంద్రమైపోతుంది. ఆ సంఘర్షణలో నుంచే మగాడు దిక్కనుకునే కన్నా విడాకులే ఉత్తమం అనుకునే ధోరణి మన దేశంలో కూడా చొచ్చుకొస్తోంది. ఒకప్పుడు భర్త క్రూరంగా ప్రవర్తిస్తేనే విడాకులకు కారణంగా కనిపించేది. కానీ ఇప్పుడు ఒకరి నుంచి ఒకరికి ఆశించిన మద్దతు లభించక పోతేనే విడాకులుగా మారిపోతు న్నాయి. అన్ని సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారుతున్న గొంగళి పురుగు దశ ఇది.

ఈ కథలను బట్టి సాధికారికత అనేది ఉద్యోగాలు చేయడం వల్లనో, ఊళ్ళు తిరగడం వల్లనో కాదు మన అనుకున్న వాళ్ళు మనల్ని అర్థం చేసుకోవడం వల్ల వస్తుంది అప్పుడే మహిళకి నిజమైన స్వేచ్ఛ లభిస్తుంది అనేది నా అభిప్రాయం.

ISBN No-978-93-89488-17-3

# <u>ఆమె ఎవరైతే మాత్రం</u>

**Sunkara Gopalaiah**
HOD in Telugu, P. R. College, Kakinada

మారుతున్న సమాజంలో పాటూ స్త్రీలు మారుతున్నారు. మారాలి కూడా పితృస్వామ్య భావజాలం నుండి, బానిసతనం నుండి వారు స్వేచ్ఛ పొందాలి. స్త్రీల పట్ల సమాజపు చూపుమారాలి. స్త్రీల అస్తిత్వం గురించి, బాధలగురించి స్త్రీలు రాసుకున్న కవిత్వం స్త్రీవాద కవిత్వం. ఏదో కంటి తుడుపుగా స్త్రీకి ప్రాధాన్యంతప్పితే, ఇప్పటికీ వివక్ష ఉంది. కానీ కె.శివారెడ్డి స్త్రీవాద దృక్పథంతో 1970ల నుండి కొన్ని కవితలు రాశారు.ప్రతీ కవీ ఏదో ఒక సందర్భంలో స్త్రీ గురించి రాసి ఉండవచ్చు.కానీ శివారెడ్డి విస్తృతంగారాశారు "ఆమె ఎవరైతే మాత్రం"అనే సంకలనంతో శివారెడ్డిగారు రాసిన కవితల్ని ఈవ్యాసంలో పరిశీలిద్దాం.

**"ఆమె ఎవరైతే ఏం/ ఆ కనీళ్ళు నావే**
**ఆమె ఎవరైతేం / ఆ ఆవేదనా నాదే**
**ఆమె ఎవరైతేం/ ఆమె నా ఆలోచన**
**ఆమె ఎవరైతేం / నా లోపలి అద్దం మీద చెరగని ముద్ర**
**ఆమె ఆనవాళ్ళు / నా అక్షరాల్నిండా ప్రత్యక్షం" (పుట – 116)**

ఇది శివారెడ్డి గారి ఆలోచన స్త్రీల పట్ల ఆయనికి ఉన్న అపార అభిమానానికి నిదర్శనం.

స్త్రీలు ఒక పురాతన విలువ మేకు చుట్టూ తిరుగుతున్నారు. స్వేచ్ఛలేకుండా బతుకుతున్నారు. పతిపత్రతలు, పవిత్రత పేరు మీద బానిసలుగా చూడబడుతున్నారు. ఈ జీవితం గురించి శివారెడ్డి "స్త్రీ మూర్తులందరికీ" అనే కవిత గొప్పకవిత.

**" ఆమె ఖాజాబి కావచ్చు**
**లేదు, మరో మరియమ్మ కావచ్చు**
**కామేశ్వరి కావచ్చు**
**సంఘం చట్రంలో ఇరుక్కుని**
**ఇనుప పుల్లల సందున సీసం కాయయితే**
**ఒక పురాతన విలువ మేకు చుట్టూ**
**ప్రదక్షిణలు చేస్తే ఫరవాలేదు "**
**(స్త్రీ మూర్తులందరికీ, పుట –18)**

కానీ స్త్రీ జీవితంలో ముగ్గుల వలయాలు ఉంటాయి. మసిగుడ్డ జీవితం ఉంటుంది. పిల్లలకు ముడ్లు కడగాలి. అంట్లు తోమాలి. వంటిల్లే స్వర్గంగా బతకాలి. చెప్పుకింద రాయిలా ఉండాలి. అందరూ చెప్పినట్టే ఆమె వినాలి. ఆదర్శాలు పాటించాలి. అందుకే శివారెడ్డి గారు స్త్రీలను ఉద్దేశించి ముగింపులో స్త్రీఎలా ఉండాలో చెప్పాడు. ఏమి చేయాలో చెప్పాడు.

**"హద్దుల్నీ, నిబంధనల్నీ,అదుపాజ్ఞల్ని బద్దలు కొట్టి వాళ్ళకి జై**
**సాహసంతో జీవితాన్ని తమ ఇష్టం వచ్చినట్టు మలుచుకున్న వాళ్లకి జై**
**పురూరవుల్ని నిలేసి అన్ని విలువల వలువల్ని ఆవలబెట్టి**
**పరమ దింగంబరంగా రమ్మన్న ఊర్వసులందరికీ జై**
**ప్రపంచానికి ముగుదాడేసి తమ వెంట నడిపించుకు**
**పోతున్న స్త్రీ మూర్తులందరికీ జై**(పుట – 19)

స్త్రీలు ప్రపంచానికి ముగుదాడేసి తమ వెంట తీసుకెళ్ళాలని కవి భావిస్తున్నాడు అలాంటి రోజు కోసం ఎదురుచూస్తున్నాడు. స్త్రీలు ధైర్యంగా ముందుడగేసి హద్దుల్ని, నిబంధనల్ని, ఆజ్ఞల్ని,అదుపుల్ని బద్దల కొట్టాలని చెబుతున్నాడు.స్త్రీ గొప్పశక్తిమంతురాలు ఎంత

అనారోగ్యంగా ఉన్నా ఇంటి పనులు చేస్తూనే ఉంటుంది. తాగొచ్చిన భర్తతో వేగతునే సంసారాన్ని లాకెళ్లుతుంది. స్త్రీ సమస్త శక్తి కేంద్రం. ఈ నేపథ్యంలో శివారెడ్డిగారు రాసిన కవిత "ఆమెకలదు"

**"ఏం చేస్తావు ఆమెని**
**ఎత్తుకోగలవా, చేతుల్లో పెట్టుకు లాలించగలవా**
**నీ రెండు కళ్ళను పీకి**
**ఆమె అరచేతుల్లో పెట్టగలవా**
**ఎన్నో జన్మల నుంచి నడుస్తున్న**
**ఆమె కాళ్ళకింద యింత దుమ్ము అవగలవా"**
**(ఆమెకలదు, పుట – 40)**

ఇలా సాగుతుంది కవిత : ఆమెను రహస్యకేంద్రాల సంకేతంగా చెబుతాడు. పురుషుడు తన ఆస్తిత్వాన్ని మర్చి, ఆమె అస్తిత్వాన్ని గుర్తించాలని అంటాడు.

**"ఏం చేయగలవు**
**ఏం చేయలేని వెర్రి బాగులాడా**
**వెదకటం తెలియాలిరా**
**మనుషుల్లో మనుషుల్ని వెదకడం తెలియాలిరా**
**నీలో నువ్వు కొట్టుకు పోతున్న నిన్ను**
**ఆమె రక్షించగలదు**
**ఆమె కలదు, నువ్వు లేవు" (పుట – 140)**

ఇలా సాగుతుంది కవిత : ఆమెను రహస్యకేంద్రాల సంకేతంగా చెబుతాడు. పురుషుడు తన ఆస్తిత్వాన్ని మర్చి, ఆమె అస్తిత్వాన్ని గుర్తించాలని అంటాడు.

**" ఏం చేయగలవు**
**ఏం చేయలేని వెర్రి బాగులాడా**
**వెదకటం తెలియాలిరా**
**మనుషుల్లో మనుషుల్ని వెదకటం తెలియాలిరా**
**నీలో నువ్వు కొట్టుకు పోతున్న నిన్ను**
**ఆమె రక్షించగలదు**
**ఆమె కలదు, నువ్వు లేవు"**
**(పుట – 141)**

శివారెడ్డి గారు స్త్రీ ఔనత్యాన్ని గొప్పగా ఆవిష్కరించారు. ఆమె ఉంది. పురుషుడు లేదు అని ప్రకటిస్తున్నాడు.

స్త్రీల తరుపున మాట్లాడుతూ శివారెడ్డిగారు రాసిన మరో గొప్ప కవిత "ఆమె ఎవరైతే మాత్రం" ఓ నిద్రపోతున్న స్త్రీ మూర్తిని చూసి శివారెడ్డి రాసిన కవిత ఇది.

**"ఆమె ఎవరైతే మాత్రం ఎలా కదిలిస్తాం**
**ఆమె ఎవరైతే మాత్రమేమిటి**
**నా భార్య, పక్కింటావిడో, పిల్లల తల్లి తెల్లని పిల్లో**
**ఆమె ఎవరైతే మాత్రం ఎలా కదిలిస్తాం, కనలిస్తాం**
**పెదవులు కూడా కదపకుండా అయితే మాత్రం ఎలా పిలుస్తాం...."**

ISBN No-978-93-89488-17-3 

పనిచేసి చేసి విశ్రమించిన స్త్రీ మూర్తిని ఎలా కదుపుతాం, ఎలా లేపుతాం అంటూ శివారెడ్డి కవిత్వీకరించాడు. పశులాంటి పగటి తర్వాత, స్వేచ్ఛా సమాధి నుంచి, ఆ అప్రయత్న గాఢ సౌఖ్యం నుంచి ఆమెను లేపకూడదని అంటారు. ఆమెను ప్రశాంతంగా పడుకోనివ్వాలంటారు.

**"ఆమె పడుకుంటే పడుకోనీ...**
**మనం ఆమె చుట్టూ చేరి ప్రార్థనలు చేద్దాం**
**ఏ కల్మష స్వప్నమూ ఆమెను అంటవద్దని**
**రేపటి తాలుకూ ఏ దురూహన్నా ఆమెను సోకవద్దని..**
**రేపడటి మృగాన్నెదుర్కొనేందుకు**
**సర్వశక్తి సామర్థ్యాన్ని స్వీకరిస్తున్న**
**ఆమెని కదపొద్దు, మనసులో అన్నా పిలవద్దు" (పుట – 117)**

కుటుంబంలో మూలస్తంభం లాంటిది స్త్రీ, కానీ కొన్ని సమయాల్లో స్త్రీ, స్త్రీకి శత్రువు కావడం విచారింపదగ్గ విషయం. కొంతమంది అన్యాయాలను, బాధలను ఎదిరించిన వారు ఉన్నారు. మౌనంగా భరిస్తూఉన్నవారు ఉన్నారు. అదనపు కట్నం కోసం, ఓ అనుమాన నెపంతోనే స్త్రీలను గెంటేయడం ఎప్పటి నుండో ఇలా జరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో శివారెడ్డి రాసిన కవిత 'యిప్పటికీ

**"బయటికి తోసేశారు**
**యిద్దరు పిల్లల తల్లిని**
**ఏడుస్తున్న చిన్న పిల్లాణ్ణి**
**బలవంతాన లాగేసి**
**మొగుడూ, అత్తా,మామ**
**ఆమెను బయటికి తోసేశారు**
**చూస్తువుండటం తప్ప**
**ఎవరూ ఏమీ అనలేని**
**మొగుడు పెళ్ళాల వ్యవస్థ**
**చెట్టుకింద గోడకానుకుని**
**ఇంటివైపు చూస్తూ ఆమె అలానే**
**శ్రీ రాముడి కాలం నుంచి**
**యిప్పటి దాకా ఆమె అలానే"**
**(పుట – 82)**

" రామాయణం కాలం నుండి స్త్రీ" ఇలా ఆశక్తత గా ఉంటుందోని శివా రెడ్డి ప్రత్యక్షంగా చెబుతున్నాడు. "స్త్రీ వాదం" ను బలపరుస్తూ శివారెడ్డి గారు అనేక సందర్భాల్లో ఇలాంటి కవితలు రాసియున్నారు. శివారెడ్డి గారి అమ్మ, మాలకొండమ్మ అనే పనికత్తె, శకుంతల అనే వ్యవసాయంచేసే ఆవిడ,.... ఆయన ఇద్దరు భార్యల్ని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యానం ఒకసారి పరిశీలిస్తే "నాగతం, వర్తమానం, అంతర్మథనంలో , సెల్ఫ్ డిస్కవరీ లో నేను మరువలేని వ్యక్తులు, వాళ్ళ అంత సౌందర్యంగా ఎలా ఉండేవారు? అంత నిర్మాలంగా ఎలా జీవించారు? జీవితం పట్ల అంతప్రేమ వారికెలా వచ్చిందంటే ప్రశ్నలు నన్ను ఉక్కిరి బిక్కిరిచేసేవి. వారు నాలో ఆశ్చర్యాన్ని రేకెత్తించడమే కాదు నాకు ఆదర్శంగా కూడా నిలిచారు" మరుపురాని అందమైన జ్ఞాపకాలుగా ఉండి పోయారు". ఈ విధంగా శివారెడ్డి కవిత్వంలో స్త్రీల చైతన్యం గురించి, వ్యవస్థలోని బలహీనతలను గురించి, స్త్రీని పురుషుడు చూడాల్సిన దృష్టి గురించి ఏ కవి రాయనన్ని కవితలు ఇందులో దొరకుతాయి.

**ఆధార గ్రంథాలు :** 1) ఆమె ఎవరైతే మాత్రం – సం గుడిపాటి, పెన్నా శివరామకృష్ణా
2) శివారెడ్డి సమగ్ర సాహిత్యం

# ఎండ్లూరి సుధాకర్ కవిత్వంలో 'స్త్రీ'

**ప్రవీణ్ యజ్జల.**
పరిశోధక విద్యార్థి, ఆంధ్రయూనివర్సిటి

**ఈనాటి సాహిత్య వరివస్య క్రమానుక్రమంలో ఆశావాదం కంటే అవకాశవాదపు ఛాయలు ఎక్కువగాకనిపిస్తున్నాయి. అక్షరాలకు అడుగుజాడల్లా అనిపిస్తున్నాయి. అంటే 'ఏరుదాటాక తెప్ప తగలెట్టడం' అన్న మాట. ఈ మధ్య ఒక పరిశోధక విద్యార్థిని 'మీ పర్యవేక్షకులు నెక్ట్స్ ఏ పుస్తకం రాస్తున్నారు?' అని అడిగాను. 'ఏమీ రాయడం లేదు ఆయన ఈ మధ్యనే ప్రొఫెసర్ అయ్యారు. ఇక ఆయనకు పుస్తకాలు రాయవలసిన పనేముంది?' అన్నాడు. పుస్తకాలు రాసే వాళ్ళ మనసులో ఏముందో, ఆ పుస్తకం బయటకొచ్చాక,పదోన్నతులకోసమా? పరువుప్రతిష్టలకోసమా? అనేది తెలిసిపోతుంది. ఆపుస్తకంసమాజానికి మేలుచేసేదా? లేక మేడిపండు మేధావితనాన్ని ప్రదర్శించేదా? అనేబండారం బద్దలౌతుంది.ఉన్నతులయ్యాక చల్లారిపోతే అది 'తెప్ప'గుంపు తప్పా 'గొప్ప' గుంపు ఎలా అవుతుంది.ఇలాంటి మెదడులేని 'మెడ'ఆలోచనలతో సమాజానికి ఏం 'సందేశం' ఇస్తున్నట్లు ఈ రాతగాళ్ళు? అయోమయ కూతగాళ్ళు.?ఇలాంటి కుహనా బుద్ధులు పుస్తకాలుగాఇరగకాస్తున్న వేళ, ఆసాహిత్యవనమాలిమెచ్చే కొందరు కవులలోఅగ్రపీఠాధిపతి'ఎండ్లూరి సుధాకర్'. తన జాతి స్పృహ, సామాజిక బాధ్యతనీ ఎన్ని అధికార శిఖరాలు అధిరోహించినా ఆయనలో చెక్కుచెదరలేదు.**

ప్రభుత్వ కొలువులు పనిచెయ్యడానికి కాదు, పని ఎగ్గొట్టడానికేపేరెన్నికగన్న రోజులలో తన బోధనా,తన భోజనంతో ఆగకుండా సమాజంలో జరుగుతున్న అనేక అకర్మలపట్ల స్పందిస్తూ కవిత్వాన్ని అందిస్తున్న చైతన్య సహృదయ గొంతు ఎండ్లూరిది. కొన్ని కపట గొంతులు కులుకుతాయి తప్పా పలకవు. పలికితే ఎక్కడ వాళ్ళకు రావలసిన రాజ్య ప్రసాదాలు రాకుండా పోతాయోనని జరుగుతున్న అకృత్యాల పట్ల నీళ్ళు నవులుతుంటారు.ఈ అభద్రతలోనే వాళ్ళ వ్యక్తిత్వాన్ని, జాతి ఆత్మగౌరవాన్ని రాజ్యం దగ్గర తాకట్టుపెట్టి రకరకాల భ్రమల్లో బతుకుతుంటారు. ఇలాంటి బతుకుల మధ్య జీవిస్తున్న సజీవ కవితావాక్యం ఎండ్లూరి సుధాకర్.

ఈయన కవిత్వం ఆధునిక కవిత్వానికి, మరీ ముఖ్యంగాసంఘటనాత్మకకవిత్వానికి మార్గదర్శి అంటే అతిశయోక్తి కాదనిపిస్తుంది. ఖచ్చితంగా అలానే అనాలనిపిస్తుంది. ఎందుకంటే ఈనాటి ఆధునిక కవిత్వం వచనాన్ని ముక్కలు ముక్కలుగా నరికి అర్థరహిత అంత్య ప్రాసలతో అలంకరిస్తున్న రోజుల్లో ఎండ్లూరి కవితాక్షరాలు అర్థ, శబ్దాలతో అర్థవంతంగా ప్రజామానస వేదికపై నర్తిస్తూ మధురంగా మనకు చేర్చవలసిన పౌష్టిక పట్టునూ గుట్టునూ దట్టిస్తాయి, అవసరమైతే దండిస్తాయి.

ISBN No-978-93-89488-17-3 

తెలుగు సాహిత్యంలో ఎంతోమంది కవులున్నారు. అందులో స్త్రీ స్వేచ్ఛ కోసం, ఉనికి కోసం రాసిన మగకవులు ఎంతమందున్నారని ప్రశ్నవేసుకుంటే సమాధానం చాలా చిన్నదిగా, శూన్యంలా అనిపిస్తుంది. తెలుగుసాహిత్యం క్రీ.శ. 11వ శతాబ్దిలోనే ప్రారంభమైనప్పటికి 20వ శతాబ్దిలోనే అసలైన స్త్రీ గొంతులు ప్రశ్నించడం మొదలు పెట్టాయి. తమ సమస్యల్ని, వెనుకుబాటుతనాన్ని తామే రాసుకుంటూ ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో ముందుకు దూసుకొచ్చారు. అలా రాసిన సాహిత్యాన్ని స్త్రీవాద సాహిత్యంగా పరిగణించారు. కానీ వీరి సాహిత్యానికి పురుష పుంగవుల మద్దతు అంత ఎక్కవగా దక్కలేదు. దిగంబరకవి జ్వాలాముఖి, రావిశాస్త్రి, ఎస్వీ సత్యనారాయణ, అద్దేపల్లిరామమోహనరావు, వంటి వారు స్త్రీవాద సాహిత్యానికి వ్యతిరేకిస్తూ మాట్లాడారు. చేకూరి రామారావు, వరవరరావు, సొదుం జయరాం,ఎస్.గోపి, ఎండ్లూరి సుధాకర్ స్త్రీవాదులకు మద్దతుగానిల్చి, స్త్రీవాదులతో గొంతుకలిపారు.

ముఖ్యంగా ఎండ్లూరి సుధాకర్ గురజాడ 'దిద్దుబాటు' కథతో పాటు సమానంగాబండారు అచ్చమాంబ 'ధనత్రయోదశి' కథ కూడా పాఠ్యాంశంగా ఉండాలని విద్యార్థులు చదవాలని, ఆనాటి ఉపాధ్యక్షురాలు ఆవుల మంజులతగారిని ఒప్పించి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ సిలబసులో చేర్చడంలోజరిగింది. ఇదొక విశేషం అయితే మరోవిశేషం ఎండ్లూరిపర్యవేక్షణలోనే తొలిస్త్రీవాదకవితా సంకలనం 'నీలిమేఘాలు' మీదఎం.ఎం. వినోదినీగారు ఎం.ఫిల్ పరిశోధన చేయడం జరిగింది. ప్రముఖ స్త్రీవాద రచయిత్రి పుట్ల హేమలతగారు ఎండ్లూరి జీవితభాగస్వామి. ఎండ్లూరి ఇంటా బయట స్త్రీవాదే అనడానికి ఇదొక మచ్చుతునక.ఇప్పుడు వారి పెద్ద కుమార్తె మానస ఎండ్లూరి కూడా ఆ రచనా వారసత్వాన్ని కొనసాగిస్తూ 'మిళింద' కథల సంపుటిని మే 2018లో ప్రచురించారు. ఇందులో కథా వస్తువుదళిత క్రైస్తవ మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష, స్వలింగ సంపర్కం, ట్రాన్స్ జెండర్ ఇలా ఈనాడు చర్చించవలసిన చాలా ముఖ్యమైన సమస్యల చూట్టూ అల్లుకున్న కథలున్నాయి. ఇక ఎండ్లూరి సుధాకర్ కవిత్వంలో సమాజిక స్పృహని ఒక్కసారి స్పర్శిద్దాం.! మరోసారి గట్టిగా హర్షిద్దాం.!

"మా వీధులు వేశ్యావాటికలు కావు
అప్సరసల వక్షోజాల్లా
కస్తూరితో గుబాళించవు
పేరుకు పెద్దింటి స్త్రీలేగానీ
మావి మట్టి వాసనలు
పొట్టకు కూడు లేకపోయినా
పొట్టుతిని బతికామే గానీ
మా శీలాన్నిఏ శ్రీనాథుని సంతలోకి కొలుకియ్యలేదు"[1].

[1]. ఎండ్లూరి సుధాకర్. కావ్యత్రయం. (గోసంగి, దీర్ఘకావ్యం) పుట:134

అనగారిన వర్గాల స్త్రీలకు సమాజంలో ఎలాంటి పరిస్థితులుండేవంటే ఎండ్లూరి అక్షరాలకు నీడల్లా, దయనీయ బతుకుల జాడల్లా ఉండేవంటే సరిగ్గా సరిపోతుంది. ఎందుకంటే ఈ గోసంగి పదహారవశతాబ్దం నుండి మనుగడలో ఉండి గుర్తింపు లేని దళితజాతుల ఉపకులం. అంతరించిపోతున్న ఈ కుల ప్రస్థానానికి చారిత్రక సాహిత్య అంశాల్ని ఆధారం చేసుకుని ఒక దళిత దీర్ఘకావ్యం రాశారు. కులానికీ, గుణానికీ ఉన్నతులమే.మాకీ అంటరానితనాన్ని అంటగట్టినోళ్ళింట స్త్రీల శీలాలకంటే గొప్పపవిత్రులమే. మా ఇంటి శీలాలకు ఏరసికశ్రీనాథుల్ని కాపలా పెట్టలేదనీ, పొట్టు తిన్న మనిషి మనసుపట్టి ఎండ్లూరి ఎరుపెక్కిన వాక్యాల వాతలు ఈ అడ్డగీతలు గీసినోళ్ళకుగడ్డి పెడుతున్నాయి. ఆ ఇంటి భాగవతాన్నే కాదు, ఈ భోగవతాన్ని కూడా చూడమంటూ కవి కొత్త చూపునిచ్చి, గుట్టు బద్ధలగొట్టాడు.!

''బుక్కెడు బువ్వకోసమో – దోసెడు గంజికోసమో ఆ పిల్ల
మా గుడిసెల ముందు బౌద్ధ భిక్షువయ్యేది-
పేగులు ఏడుస్తున్నాయో పెదవులు నవ్వుతున్నాయో
నాలుగు ముఖాలవాడు కూడా నుదురు చూసి చెప్పలేడు
అన్నానికి కళ్ళులేవుగానీ
ఉంటే ఎండిన మెతుకులు కూడా చెమ్మగిల్లి ఉండేవి
అంటరానితనానికి ఆకలికి మధ్య
ఆ పిల్ల చెరువెండిన చేప పిల్లలా గిల గిలా తన్నుకునేది''[2].

దళిత బాలిక ఆకలి పరిస్థితిని చిత్రించిన కవిత.'డక్కలికులం' గోసంగిలానే ఇదీ ఒక దళిత ఉపకులం. సంచార జాతులైన డక్కలి కులస్థులు స్థిర నివాసం లేనివాళ్లు. ఆ కుటుంబాల్లో ఏపూటకు ఆ పూట తిండి సంపాదించుకునేబతుకులు ఉంటాయి. పిల్లలకి చదువులేదు, మంచి జీవితం లేదు. అక్షరానికి మనసు పిండే శక్తి ఉందా అనే సందేహం మొలిచిన ఏ సహృదయమైనా ఎండ్లూరి కవితా మాత్రల్ని మింగితే కళ్ళల్లో నది పొంగాల్సిందే.'అన్నానికి కళ్ళులేవుగానీ/ఉంటే ఎండిన మెతుకులు కూడా చెమ్మగిల్లి ఉండేవి/'అంటరానితనానికి ఆకలికి మధ్య/ ఆ పిల్ల చెరువెండిన చేపపిల్లలా గిల గిలా తన్నుకునేది'. అన్న వాక్యాలు చాలు మనసున్న మనిషికీ, కవి 'మహాకవి' అవ్వడానికి.

"మోహించేవాడే తప్ప
దహించేవాడక్కరలేదు
ముఖాన్ని ముద్దులాడాలి కానీ
మొహం మీద యాసిడ్ పోసేవాడు వద్దు

[2].ఎండ్లూరి సుధాకర్. నల్లద్రాక్ష పందిరి. (డక్కలిపిల్ల)పేజి: 48

ISBN No-978-93-89488-17-3 

పంచభక్ష్యాలు పెట్టకపోయినా
కంచంలో ముద్దల్ని కలిపి పెట్టేవాడు కావాలి
కాకరకాయ కూరనైనా
కళ్లకద్దుకుని తినే తీపి మనసువాడు కావాలి"[3].

సమాజంలో ఎదురవుతున్న అప్పుడప్పుడు జరుగుతున్న యాసిడ్ దాడుల్ని వ్యతిరేకిస్తూ ఈనాటి అమ్మాయిలకు చెప్పవలసిన జాగ్రత్తలు కూతుర్ని కన్న తండ్రిలా కవి రూపం ఎత్తి, బోధించడంలో స్త్రీలపట్ల కవికున్న బాధ్యత తెలుస్తుంది.ఇది అందరు కవులు చెయ్యగలిగిన పనే అని మీకు అనిపిస్తే, తండ్రి పాత్ర చాలించి 'మా అమ్మాయి వెన్నల విరహాగ్నిని చల్లబరిచేవాడు కావాలి/మా అమ్మాయి ప్రతి సమయాన్ని రసమయం చేయాలి'.అని సృష్టి మూలసూత్రాన్ని ఒప్పుకోడంలో ఎండ్లూరి మొహం దాచలేదు. ఇది ఈనాటి కవులు, సమాజం గుర్తించవలసిన సత్య వచనాలు.దాని శక్తిని ఎంత తక్కువ అంచనా వేస్తే అన్ని ఘోరాలు, నేరాలు సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. సెక్స్ ఎవేర్నెస్ సమాజానికి చాలా అవసరమని కవి ఉద్దేశ్యం.అమ్మాయికి పెళ్ళంటే? పెళ్ళికొడిక్కి జాబుందా? కారుందా? ప్రధాన నగరంలో ఫ్లాటుందా? అని ఆరాలు తీస్తారుగానీ వాడు అసలు మగాడేనా అనిమాత్రం ఎవరూ గమనించరు. పెళ్ళిల్లలో ఆ స్పృహ కూడా కలిగి ఉండాలని కవి కోరుకుంటున్నాడు.

"వాకపల్లి ఘోరానికి సిగ్గే లేదు
దుర్మార్గుల నేరానికి ఎగ్గే లేదు
జాతికింత అవమానం జరుగుతువున్నా
జనంలో రగులుతున్న అగ్గే లేదు .
దెబ్బతినే దేశమాత దేహం చూసి
దేవుడైన ఆమె వైపు నిలబడాలి .
భయం వేస్తున్నదమ్మా బైంసా
మధ్య యుగాల నాటి మత హింస
ఆడవాళ్ళ చట్టాలను కాపాడాలి
ఇరుగు పొరుగు వారికొరకు పోరాడాలి"[4].

2009లో జరిగిన సంఘటన ఇది. ఇప్పటికీ ఈ విషయం కోర్టులో నలుగుతూనే ఉంది. న్యాయం పరుగు మాని నడుస్తూనే ఉంది.'జాతికింత అవమానం జరుగుతువున్నా/జనంలో రగులుతున్న అగ్గే లేదు./ సిగ్గే లేదు అని ఆనాడు కవన్న మాటల్లో లోతు ఈనాటికీ జరగని న్యాయానికి నిదర్శనంలా

---

[3].ఎండ్లూరి సుధాకర్. వరాన్వేషణ. ఆదివారం.ఆంధ్రజ్యోతి. అనుబంధం. 3 .10.2010

[4]. ఎండ్లూరి సుధాకర్. ఎండ్లూరి బ్లాగు కవిత. 19 జనవరి 2009.

కనిపిస్తుంది. ఆనాడు ఈ కవితా వాక్యాలు చదివితే కవి ఆవేశపడుతున్నాడు అనుకుంటారు. అదే వాక్యాలు ఈనాడు చదివితే లోతైన కవి తాలూకా అనుభవం కనిపిస్తుంది.'భయం వేస్తున్నదమ్మా బైంసా/మధ్య యుగాల నాటి మత హింస'. అని అన్నా, 'ఆడవాళ్ళ చట్టాలను కాపాడాలి' అన్నా ఒక్క ఎండ్లూరికే చెల్లుతుంది. ఆయన కవిత్వంలో అనేక సామాజిక కోణాలున్న ఈ పత్ర పరిధి రిత్యా ఆపక తప్పదు. ఎండ్లూరి సుధాకర్ దళిత బహుజనులపట్ల, స్త్రీవాదులపట్ల మమకారం చూపే మహా 'మనీషి' అనడంలో సందేహం లేదు. ఎండ్లూరి కవిత్వం పీడిత ప్రజలు ఎగరేసుకునే విజయ బావుటా.!ఎండ్లూరే వాళ్ళకు ఓ సాహిత్య ఊరట.!

**<u>ఉపయుక్త గ్రంథ సూచిక</u>**


1.కాత్యాయనీ, విద్మహే. సాహిత్యాకాశంలో సగం. వరంగల్: కాత్యాయనీ విద్మహే ప్రింట్స్.2013

**2. జయప్రకాష్, ఎస్. పరిశోధన విధానం. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 2011**

**3.సుధాకర్, ఎండ్లూరి. కావ్యత్రయం. రాజమహేంద్రవరం: మానస అండ్ మనోజ్ఞ ప్రచురణ 2016**

**4. సత్యనారాయణ, ఎస్వీ. స్త్రీవాద వివాదాలు.సం. హైదరాబాద్: నవచేతన పబ్లిషంగ్ హౌస్. 2019**

**5. సుధాకర్, ఎండ్లూరి. నల్లద్రాక్షపందిరి. బ్లాగుకవితలు. 2010, ఆంధ్రజ్యోతి పత్రికకవితలు. 2009**



**-ప్రవీణ్ యజ్జల.**పరిశోధక విద్యార్థి, ఆంధ్రయూనివర్సిటి.

# ప్రసార మాధ్యమాలలో వాణిజ్య ప్రకటనలు – మహిళా సాధికారికత

డా. అప్పారావు పంతంగి

తెలుగు అధ్యాపకులు

రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం

**ప్రకటనలు** అనేవి ఒక విధమైన సమాచారం, ఇవి విలక్షణంగా క్రియాజనకమైన వినియోగదారుడు చే ఒక కచ్చితమైన బ్రాండ్వస్తువులేదా సేవను కొనిపించడానికి లేదా వినియోగించడానికి చేసే ప్రయత్నం. ఆధునిక ప్రకటనలు 19 వ శతాబ్దపు చివరన మరియు 20వ శతాబ్దపు ఆరంభమున పెరిగిన విస్తారమైన ఉత్పత్తికి అభివృద్ధి చెందాయి. చాలా ప్రకటనలు వస్తువుల మరియు సేవల యొక్క వినియోగాన్ని పెంపొందించడానికి సృష్టించి ఇంకా పునః కల్పించిన “బ్రాండ్ ఇమేజ్” ద్వారా సాధించాలని నిర్మించినవి. ఈ ఉద్దేశ్యాల కోసం, ప్రకటనలు కొన్నిసార్లు వాటి సమ్మతింపచేయు సమాచారంతో వాస్తవ సమాచారపు పూతపూస్తాయి. ప్రతి పెద్ద వినిమయసాధనం ఈ సమాచారాలను విడుదల చేయడానికి ఉపయోగిస్తారు, వీటిలో టెలివిజన్, రేడియో, సినిమా, మేగజైన్లు, న్యూస్ పేపర్లు, వీడియో గేమ్లు మరియు ఇంటర్నెట్, క్యారియర్ బేగులు, మరియు మెయిల్ లేదా పోస్టు ఉంటాయి. ప్రకటనలను తరచుగా కంపెనీకు లేదా ఇతర సంస్థకు బదులుగా ప్రకటనల ఏజెన్సీచేస్తుంది. (వికీపీడియా నుంచి యాథాతథం)

***WETA is a non-profit organization aimed to empower women globally. We strongly believe in the saying “Woman is the perfect architect of the society”***

**విద్యాబాలన్ : ఆలోచన ఉంటే మరుగుదొడ్డి వస్తుంది. Adds V CARE PLUS :**

అందరూ అంటూ ఉంటారు ఎంతో మంది ఆడవాళ్ళు చేయని పనులను నేను చేస్తూ ఉంటానని. ఎలా అంటే వి వాష్ యాడ్. Intimate Hygiene యొక్క పాత soap ఇంకా వాటర్ రొటీన్ కన్నా ఒక మెరుగైన ప్రోగ్రెసివ్ చాయస్. కానీ ఎవరు మాట్లాడటానికే ఇష్టపడరు. ఇది Intimate area కి సంబంధించినది కదా. మన విమెన్ ఉన్నమే మన ఏ సమయంలో కూడా మన ఛాయిసెస్, డెసీషన్స్ ఇంకా మన సంతోషాలకి importance ఇవ్వాలంటే సంకోచిస్తాము. ఎవరైనా ఏదైనా అనుకుంటారేమో అన్న చింత. ఏదైనా కొత్తగా చేయాలంటే భయం. లేదా మన గురించి ఏదయినా చేయాలనుకుంటే జంకు. ఇవన్నీ ఆలోచించి మనం ఆగిపోతాము . కెరియర్ ప్రారంభంలో నన్ను నేను ఇలానే ఆపేసుకునేదాన్ని. కానీ అపుడు నాకు రియలైజ్ అయ్యింది. తెలుసు నేను ఒకరికి కూతురిని, చెల్లెలిని భార్యని, ఫ్రెండ్ ని లేదా కొలీగ్ ని కానీ ఇంకొక సంబంధం కూడా ఉంది. మనతో మనకి ఉన్న సంబంధం. అందుకే మరి నా డ్రెస్సింగ్ సెన్స్, చాయిస్ ఆఫ్ ఫిల్మ్స్ లేదా toilets పై ఆలోచన మార్చుకోవాలన్న వాటిపై సవాల్ చేసినప్పుడు నేను నా మనసు మాట విన్నాను. ఎప్పుడైతే నాకు తెలిసిందో

వి వాష్ ప్లస్ Intimate Hygiene కోసం ఒక మెరుగైన ఇంక progressive అని, అప్పుడు నేను డిసైడ్ చేసుకున్నాను దీనిని సొంతం చేసుకుంటాను ఇంకా రికమెండ్ కూడా చేస్తానని, అయితే మరి Intimate Hygiene అయినా నిజ జీవితమైనా ఇప్పుడు నెరవేర్చుకోండి మనతో మనకున్న సంబంధాన్ని

HAMAM: **నేటికీ సురక్షితం కాదు ఒక మహిళ ఒంటరిగా బయటకి వెళ్ళడం ... అని టివిలో న్యూస్ చూస్తున్న అమ్మ ... అమ్మ నాన్న ఇంకా రాలేదు ఒక్కతినే ట్యూషన్ కి వెళ్లనా అనే కూతురు ... భయంతో కూతురిని ట్యూషన్ కి వద్దని self dffence clss కి తెసుకెళుతుంది. అమ్మ ఎందుకు ఇదంతా అని పాప అడిగితే నేను నీకు అమ్మను కదా అనే సమాధానం ఆలోచింపచేస్తుంది. తరువాత నుంచి పాప ఒక్కతే ట్యూషన్ కి వెళుతుంది.**

VATIKA: Dabur Vatika naturals వారు చేసిన ప్రకటన ... క్యాన్సర్ వచ్చిన ఆడవాళ్ళు జుత్తుని కోల్పోతే అందం పోయినట్లుగా బాధపడుతూ ఇంటికి మాత్రమే పరిమితమైపోతారు. వాళ్ళకు సారైనా సహకారం లభిస్తే అనుకున్న తీరాల్ని దాటగలుగుతారు. అందం అనేది జుట్టులో ఉండదు ఆలోచన విధానంలో ఉంటుంది అని స్పూర్తి నిచ్చే విధంగా ఉంటుంది ఈ add. ఇందులో క్యాన్సర్ వచ్చిన భార్యకు భర్త తోడు ధైర్యాన్నిస్తుంది.

somepeople don’t need to hair look beautifulbrave&beautiful అనే quote తో add పూర్తవుతుంది.

Kelloggs Chocos add: బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకోణ్‌కు ఒక శుభలేఖ అందింది. ఆ పెళ్లికి హాజరు కావాలని నిశ్చయించుకున్న ఆమె అందుకోసం కొత్త బట్టలు కొనుక్కోవడానికి వెళ్లింది.

అక్కడ నచ్చిన డ్రెస్ కొనుక్కుంది కానీ, అది ఆమెకు చిన్నదైపోయింది.

అప్పుడామె ఏం చేసిందో తెలుసా..?

ఏం చేస్తుంది..? కొత్త డ్రెస్ చిన్నదైపోతే వెంటనే షాప్‌కి వెళ్లి దాన్ని ఎక్స్చేంజి చేస్తాం కదా అనుకోవద్దు. దీపికా అలా చేయలేదు. కేవలం రెండు వారాల పాటు 'కెలాగ్స్ కార్న్ ఫ్లేక్స్'తింటుంది అంతే. స్లిమ్‌గా మారిపోయి ఆ డ్రెస్ ఆమెకు సరిపోతుంది.

ఇదంతా ఎక్కడో చూసినట్లుగా ఉంది కదా. అవును, టీవీలో కనిపించే వాణిజ్య ప్రకటన ఇది.

కెలాగ్స్ కార్న్ ఫ్లేక్స్ తిని సన్నగా మారాక ఆమె నాజూకైన నడుమును కెమేరా క్లోజప్‌లో చూపిస్తుంది.. అప్పుడామె, ఇది పెళ్లిళ్ల సీజన్. తగ్గించుకోవాల్సింది మీబరువును, ఆత్మవిశ్వాసాన్ని కాదు అంటూ సందేశం కూడా ఇస్తుంది.

మహిళలు నాజూగ్గా ఉంటేనే అందంగా ఉన్నట్లని, సన్నగా లేని ఆడవాళ్లకు ఆత్మవిశ్వాసం ఉండదని ఈ ప్రకటనలో ధ్వనిస్తోంది. దశాబ్దాలుగా వాణిజ్య ప్రకటనలు మహిళలను ఇలాగే చూపిస్తున్నాయి. ఆడవాళ్లంటే

అందంగా, సన్నగా ఉండే వారుగా, ఇంటి పనులను చక్కగా చక్కబెట్టే గృహిణులుగా, ఇంట్లో ఉండే పిల్లలు, వృద్ధుల బాగోగులు చూసుకునే వారు గానే చూపిస్తున్నారు.

అయితే ఆడవాళ్ళు తలచుకుంటే ఏదైనా సాహించగలరనే కోణాన్ని కూడా మనం ఇందులో గమనించవచ్చు. కేవలం ఒక డ్రెస్ తన ఒంటికి నప్పేలా చేయడం కోసం బరువు తగ్గి శరీర ఆకృతిని మార్చుకున్న మహిళ అనుకుంటే ఏదైనా చేయగలదు అనే సత్యాన్ని పెంపొందించుకోవలసిన ఆత్మవిశ్వాసాన్ని కూడా ఆవిష్కరిస్తుంది. కానీ ఇందులో సన్నగా లేని ఆడవాళ్లకు ఆత్మవిశ్వాసం ఉండదనే భావనే ఈ ప్రకటనలో ధ్వనిస్తోంది.

CADBURY DAIRY MILK AD: అత్తాకోడళ్ళు ... పెద్దగా డైలాగ్స్ కూడా ఉండవు. ఇంటికి మాత్రమే పరిమితమైపోయిన అత్తాకోడళ్ళు. సాధారణంగాఅత్తాకోడళ్ళ మధ్య గొడవలే ఉంటాయి. కానీ ఏ ప్రకటనలో ఊరంతా పండుగ సంబరాల్లో ఉంటే బాల్కనీలో ఉండి కోడలు చూస్తూ కాడ్బరి చాక్లెట్ తింటూ బయట వస్తున్న మ్యూజిక్ కి అనుగుణంగా స్టెప్స్ వేస్తూ ఉంటుంది. అంతలో అక్కడికి వచ్చిన అత్తగారిని చూసి పైట భుజాన వెసుకుంటూ 'అత్తయ్యగారూ...' అంటూ చాక్లెట్ పేస్ చేతికి ఇస్తుంది. కట్ చేస్తే ఇద్దరూ కింద డాన్స్ చేస్తూ కనిపిస్తారు. స్నేహానికి గుర్తుగా తియ్యని వేడుక చేసుకుందాం ... అంటూ యాడ్ ముగుస్తుంది. అత్తాకోడళ్ళ మధ్య స్నేహం ఉంటుందని ఈ ప్రకటన చక్కగా తెలియపరచింది,

***XXX soap ad*: ప్రపంచాన్ని** కళ్ళతో కాదు మనసుతో చూసే వాడే మనిషి ... ఈ ప్రకటన చాలా మంది మనసుల్లో నిలిచిపోయి ఉంటుంది. బస్ స్టాప్ లో ఉన్న కాలేజీ అమ్మాయిలు. పక్కనే ఉన్న అబ్బాయిలు. అమ్మాయిలను చూస్తూ వాళ్ళలో అవరుబాగున్నారో మాట్లాడుకుంటూ ఉంటారు. అంతలోనే బస్ వస్తుంది. అందరూ వెళ్ళి బస్ ఎక్కుతుంటారు. అక్కడ ఉన్న అబ్బాయిలకు నచ్చిన అమ్మాయి blind. ఈ విషయాన్ని గ్రహించి అందరూ తను blind రా అని మాట్లాడుకుంటూ ఉంటే వాళ్ళలో ఉన్న ఒక అబ్బాయి మాత్రం వేగంగా వెళ్ళి ఆ అమ్మాయి బస్ ఎక్కడానికి తన కాలుని మెట్టు గా మారుస్తాడు. అంతకంటే ముందు ఈ ప్రకటనలో ఆ అబ్బాయి తను blindరా అన్న వ్యక్తి వైపు చూసిన చూపిన గమనిస్తే blind అయితే అంత చులకనా ?? వాళ్ళు మనుషులు కదా ?? ఇలా ఎన్నో భావాలు కనిపిస్తాయి. చేతనైతే వాళ్ళు అడుగులు ముందుకు వేయడానికి మనం నిచ్చెనగా మారాలే తప్ప ఆటంకం కాకూడదు అనే సందేశాన్ని ఈ ప్రకటన తెలియపరుస్తుంది.

HAVELLS: ఫ్యాన్లు తయారుచేసి విక్రయించే సంస్థ హావెల్స్ 'గాలి మారుతుంది' అంటూ ఇస్తున్న వాణిజ్య ప్రకటనలో ఒక యువ జంట తమ వివాహాన్ని రిజిష్టర్ చేయించడానికి వెళ్తుంది.

అక్కడ పెళ్లికొడుకు ఈ పెళ్లి తరువాత తన భార్య ఇంటిపేరేమీ మార్చాల్సిన అవసరం లేదని చెప్తాడు. అంతేకాదు, తాను తన భార్య ఇంటిపేరును స్వీకరించి తన పేరు ముందు జోడిస్తాడు.

ARIEL: ఏరియల్ డిటర్జెండ్ పౌడర్ ప్రకటన కూడా మిగతావాటికంటే భిన్నంగా ఉంటుంది. అందులో.. బాగా సాయంత్రమయ్యాక ఆఫీసు నుంచి వచ్చిన ఒక అమ్మాయి ఫోన్లో ఇంకా ఆఫీస్ వ్యవహారాలు చక్కబెడుతూనే ఇంట్లో ఒక్కో పని చేయడం మొదలుపెడుతుంది. భర్తకు టీ ఇవ్వడం, ఇంట్లో చిందరవందరగా పడిన వస్తువులు సర్దడం, మరోవైపు వంట, ఇంకోవైపు వాషింగ్ మెషీన్లో భర్త బట్టలు ఉతకడం చేస్తుంది.అక్కడే ఉన్న తండ్రి ఆ పరిస్థితిని చూసి బాధపడతాడు. తాను కానీ, తనలాంటి ఇతర తండ్రులు కానీ ఇంటి పనులు షేర్ చేసుకోవాలని కొడుకులకు చెప్తే ఆడపిల్లలకు ఇంత కష్టం ఉండదు కదా అనుకుంటాడు.అప్పుడా తండ్రి ఒక ఉత్తరం రాసి టేబుల్‌పై పెట్టి వెళ్తాడు. ఆ రోజు నుంచి తాను తన భార్యకు ఇంటి పనుల్లో సాయం చేస్తానని మాటిస్తాడు.

SCOTCH – BRITE స్కాచ్‌బ్రైట్ కంపెనీ ప్రకటనలో ఒక పురుషుడు గిన్నెలు తోముతూ కనిపిస్తాడు. ‘ఇల్లు అందరిదీ.. పనీ అందిరిదీ’ అని చెప్తాడు.

RAYMOND: రేమండ్ సంస్థ కూడా ‘ది కంప్లీట్ మేన్’ అనే తమ పాత నినాదాన్ని పునర్నిర్వచించింది. ఆ సంస్థ ప్రకటనలో భర్త ఇంట్లో ఉండి తమ చిన్నారి పాప బాగోగులు చూసుకుంటాడు. భార్యేమో కాన్పు తరువాత మళ్లీ ఆఫీసులో జాయినవుతుంది.

MICROMAX: *మొబైల్ ఫోన్ల తయారీసంస్థ మైక్రోమ్యాక్స్ మరింత ప్రత్యేకంగా తన ప్రకటనను రూపొందించింది. రాఖీ పండుగ సందర్భంగా ఆ సంస్థ ప్రసారం చేసిన ప్రకటనలో ఒక అన్న తన చెల్లెలికి రాఖీ కడుతున్నట్లుగా చూపిస్తారు అందులో. సాధారణంగా ఆడవాళ్లు తమ సోదరులకు రాఖీ కడతారు. కానీ, ఇందులో అందుకు భిన్నంగా చూపించారు. ఆడాళ్ళకు మగాళ్ళే కాదు మగాళ్లకు కూడా ఆడవాళ్ళు రక్షే కదా!! మనం నవమాసాలు ఉండేది తల్లి కడుపులోనే కదా!!!*

BIBA: దుస్తుల విక్రయ సంస్థ ‘బిబా’ అడ్వర్టయిజ్‌మెంట్‌లో పెళ్లి చూపుల సన్నివేశం ఉంటుంది. అక్కడ తండ్రి తన కుమారుడికి కట్నం వద్దని చెప్తాడు.

వాణిజ్య ప్రకటనల్లో ఇలాంటి ప్రగతిశీల మార్పులు కనిపిస్తున్నా ఇలాంటివి ఇంకా పెరగాల్సి ఉంది. ఇందుకోసం వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ అడ్వర్టయిజర్స్, ప్రకటనల సంస్థలతో కలిసి ఐరాస 2017లో ‘అన్‌స్టీరియోటైప్ అలయన్స్’గా ఏర్పడి మూసకు భిన్నమైన ప్రకటనల రూపకల్పన దిశగా కృషి చేస్తోంది.

సమానత్వ సాధన దిశగా ప్రకటనలు రూపొందించాలని.. ఇందుకోసం ప్రకటనల రంగం సమాజపు వాస్తవ రూపాన్ని ధైర్యంగా చూపించాలని వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ అడ్వర్టయిజర్స్ అధ్యక్షుడు అన్నారు.

ISBN No-978-93-89488-17-3

ఆసియా దేశాల్లోని వాణిజ్య ప్రకటనల్లో పురుషుల పాత్రలూ మూస ధోరణిలోనే ఉంటున్నాయని అంతర్జాతీయ మీడియా సలహా సంస్థ 'ఎబిక్విటీ', బహుళజాతి సంస్థ యూనిలీవర్‌లు జరిపిన తాజా అధ్యయనం వెల్లడించింది.

ఆసియా దేశాల్లో ప్రసారమయ్యే వాణిజ్య ప్రకటనల్లో కేవలం 9 శాతమే పురుషులను పిల్లల సంరక్షణ, ఇతర ఇంటిపనులు చేసేవారిగానూ చూపిస్తున్నాయట.

ఇక మగవాళ్లను మంచి నాన్నలుగా చూపించే వాణిజ్య ప్రకటనలు 3 శాతం మాత్రమేనని ఈ అధ్యయనం వెల్లడించింది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో చైనా, భారత్, ఇండోనేసియాల్లో ప్రసారమైన 500 వాణిజ్య ప్రకటనలను లోతుగా పరిశీలించి ఈ అధ్యయన నివేదిక రూపొందించారు.

కేవలం 2 శాతం ప్రకటనల్లోనే 40 ఏళ్లకు పైబడిన పురుష పాత్రలున్నాయని.. 1 శాతం ప్రకటనల్లో మాత్రమే అందంతో సంబంధం లేకుండా పురుష నటులను ఎంచుకున్నారని ఈ అధ్యయనం తెలిపింది.

కొన్ని వాణిజ్య ప్రకటనలలో ప్రగతి శీలత కనిస్తోంది. కోడలును కూతురుగా పరిగణించడం, ప్రేమ వివాహం చేసుకున్న వనిత అత్త మామల ఇష్టానిష్టాలకనుగుణంగా ఏర్పాట్లు చేయడం, మరక మంచిదే అంటూ కొన్ని మంచిఅలవాట్లను ప్రచారం చేయడం. ఉపాధ్యాయుని పాఠం విని పిల్లవాడు తన పొదుపు సొమ్ముతో "పెద్దలు" పట్టించుకోని శిధిల గాంధీ విగ్రహాన్ని మరమ్మత్తు చేయించడం వాటిలో కొన్ని.

**Reference: వాణిజ్య ప్రకటనల్లో పురుషుల ధోరణి మారుతోందా? దివ్య ఆర్యబీబీసీ ప్రతినిధి వ్యాసం**

# సమసమాజ నిర్మాణంలో స్త్రీవాద సాహిత్యం

**డా.జె.వి.చలపతిరావు, ఆంధ్రోపన్యాసకులు,**
M.A (Tel), M.A (Socio), B. Ed, NET (Tel), Ph. D
కాకరపర్తి భావ నారాయణ కళాశాల (స్వయంప్రతిపత్తి) విజయవాడ-1.

'స్వేచ్ఛ' అనేది ప్రతి ఒక్కరికీ అవసరం.కానీస్త్రీ విషయానికి వస్తే ప్రత్యక్ష్యంగా శారీరక, సాంఘిక,ఆర్థిక, నైతిక, సాంస్కృతికపరమైన హక్కుల్ని వాళ్లకు చెందకుండా చేసింది పితృస్వామ్య సమాజం.సంప్రదాయాలు,కట్టుబాట్లు,ధర్మాలు స్త్రీ స్వేచ్ఛను హరించి నిస్సహాయుల్ని చేసింది. స్త్రీలు ప్రధానంగా అణచివేత, అదుపు, వివక్ష, కుటుంబహింస, స్వేచ్ఛ సమానత్వం వంటి సమస్యల్ని ఎదుర్కొంటున్నారు.

ఆంగ్లంలో "స్త్రీ" ని 'Female' అనీ, 'స్త్రీ వాదాన్ని' 'Feminism' అని అంటున్నారు. ఇది ఫ్రెంచ్ పదమైన 'FEMINISME' నుండి వచ్చింది. సమాజంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన వాటి గురించి ఒక అవగాహన కల్పించుకొని, వాటిని రూపుమాపడానికి స్త్రీపురుషులు చేసే చైతన్యవంతమైన కార్యక్రమమే 'స్త్రీవాదం' స్వాతంత్ర్యానంతరం తెలుగు కవిత్వంలో వచ్చిన వాదాల్లో స్త్రీవాదం ముఖ్యమైంది. ఈ వాదం 1980 నాటికి బలమైన వాదంగా రూపుదిద్దుకొని సాహిత్యంలోను,సమాజంలోను తెచ్చిన మార్పుసామాన్యమైంది కాదు.

స్త్రీ,పురుషులు సమానులే అన్న భావన నుండి లిబరల్ ఫెమినిజం పుట్టింది. స్త్రీలైంగిక స్వేచ్ఛను రాడికల్ ఫెమినిజం ప్రతిపాదిస్తుంది. ఇంటిపని,వంటపని, పిల్లల పెంపకం స్త్రీకి మాత్రమే పరిమితం చేయకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలని సోషలిస్టుఫెమినిజం చెపుతుంది. స్త్రీ ఆర్థిక స్వాతంత్ర్యం గురుంచి మార్క్సిస్టూ ఫెమినిజం తెలియజేస్తే; సమాజాభివృద్ధికి స్త్రీలో ఉన్న జాలి,దయ,క్షమ,వాత్సల్యం వంటి లక్షణాలు దోహద పడతాయని సాంస్కృతిక ఫెమినిజం తెలుపుతుంది. ప్రపంచమంతటా స్త్రీలు ఏదో ఒక రకమైన అణచివేతకు గురువుతున్నారన్న అభిప్రాయానికి వచ్చిన మహిళలంతా ఒకటయ్యారు. తమ కంఠాన్ని విప్పి తమకు జరుగుతున్న అన్యాయాల్ని గొంతెత్తి చాటారు.

పురుషుని కన్నా స్త్రీఎందులోనూతీసిపోదని,వాళ్ళకు అణగిమణిగిఉండాల్సినపని లేదని ఉపన్యాసాలిచ్చారు. హక్కులు కోసం, సమానత్వం కోసం వారు చేసిన కృషి ఫలితంగా వివిధ దేశాల్లో స్త్రీవాద ఉద్యమాలు ప్రారంభించారు. ఆధునికయుగంలో స్త్రీవాదులు సాహిత్య మార్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఎందుకంటే సామాజిక సమస్యల్ని గుర్తించాలన్నా, వాటికి పరిష్కార మార్గాల్ని వెతకాలన్నా, దోపిడి , అణిచివేతల్ని గుర్తించి నిర్మూలించాలన్నా, ప్రజల్లో చైతన్యం తీసుకురావలన్నా సాహిత్య సృజన తప్పనిసరి అని గుర్తించారు. కాబట్టి,ఒక వాదం సులభంగా ప్రజల హృదయాంతరాలలోకి వెళ్లాలంటే 'సాహిత్యం' అవసరమని భావించారు .

స్త్రీవాద ఉద్యమ ప్రచారానికి సాహిత్యం మార్గదర్శకమైంది. కవిత్వం, కథలు, నవల వంటి ప్రక్రియల ద్వారా ఉద్యమ ప్రచారం ఆవశ్యకమైంది. అందువల్ల అనేకమంది సాహితీ స్రష్టలుస్త్రీవాద లక్ష్యాలకు అనుగుణమైన ఇతివృత్త పాత్ర చిత్రణలతో రచనలు చేయడం మొదలు పెట్టారు.1980 తర్వాత స్త్రీవాదం తెలుగు సాహిత్యంలో

ప్రవేశించి ఒక ప్రవాహంలా సాగింది. గత మూడు దశాబ్దాలుగా చాలామంది మహిళలు కవితారంగంలోకి అడుగుపెట్టారు. తమ ఆలోచనల్లోని మారుమూల కోణాల్నిసైతం ఆవిష్కరించుకొన్నారు. వాళ్ళ సమస్యల్ని అవగాహన చేసుకొని ఆలోచనల్ని,అనుభూతుల్ని, ఆశయాల్ని వాడిగా, వేడిగా, స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్లు వ్యక్తీకరించాడు. స్త్రీల పట్ల శృంగారపరంగా, సానుభూతిపరంగా రాసే పురుషుల రచనల్ని ప్రతిఘటించారు.

స్త్రీల పరంగా సమాజంలో చూపిస్తున్న వివక్షను, స్వేచ్ఛ లేకుండా పంజరంలో పక్షిని చేసిన కుటుంబ వ్యవస్థను నిలదీశారు. చలం స్త్రీకి స్వేచ్ఛ, లైంగిక స్వాతంత్ర్యం ఉండాలని తన రచనల ద్వారా తెలియజేశాడు. ముప్పాళ రంగనాయకమ్మ రచనల్లో స్త్రీ స్వేచ్ఛ గురించి ఆలోచనలకు బీజం పడింది. అభ్యుదయ విప్లవ కవిత్వాల్లో స్త్రీకి సముచిత స్థానంలభించింది. రచయిత్రులు కొత్త భావాలతో ముందుకు దూసుకువచ్చారు. విప్లవ పోరాటాల్లో పాల్గొన్నారు. ఐక్యరాజ్య సమితి 1975-85 కాలాన్ని మహిళా దశాబ్దంగా ప్రకటించిన తర్వాత స్త్రీల సమస్యల గురించి ఆలోచనలు ఎక్కువయ్యాయి.

స్త్రీల కష్టనష్టాల్ని బహిర్గతం చేసినరచయిత్రులలో శ్రీదేవి, లత, వాసిరెడ్డి సీతాదేవి, మాదిరెడ్డి సులోచన, యద్దనపూడి సులోచనరాణి, మాలతీచందూర్, కోడూరి కౌశల్యాదేవి,ఆనందరామం,మల్లాది సుబ్బమ్మ, కుప్పిలి పద్మ, జయప్రద,ఓల్గా మొదలైనవారు ముఖ్యులు. అయితే స్త్రీ వాద సాహిత్యంలో అన్ని ప్రక్రిల్ని చేపట్టి రచయిత్రి 'ఓల్గా'స్త్రీవ్యక్తిగత జీవితం రాజకీయమే అనే దృక్పథంతో ఓల్గా రాజకీయ కథలు వెలుగు చూశాయి. స్త్రీ సమస్యల్ని,స్త్రీవాదాన్ని,ధోరణుల్ని ఈ కథలు అనేక కోణాల్లో విశ్లేషించాయి.

**<u>ఉపయుక్తగ్రంథాలు:</u>**

1.ఓల్గారచనలు:-కన్నీటి కెరటాల వెన్నెల, ఆకాశంలో సగం.

2.రంగనాయకమ్మ:-జానకీ విముక్తి.

***@@@@***

## ఆధునిక కథలలో దివ్యాంగులైనమహిళలు – సాధికారికత

**యద్దనపూడి దీప్తి,**

**పిహెచ్ డి పరిశోధక విద్యార్థి**

**ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం,రాజమహేంద్రవరం**

ప్రతిభకు, పట్టుదలకు, సృజనాత్మకతను వైకల్యమేమీ అడ్డుకాదని నిరూపిస్తున్నారు దివ్యాంగులు. నిజానికి నూటికి నూరు పాళ్లూ ఇది నిజం. అన్ని అవయవాలూ సక్రమంగా ఉన్న కొందరు చేయలేని పనులను కూడా అవయవాలు సరిగా లేని వాళ్లు అవలీలగా చేసి చూపిస్తున్నారు. నిజానికి తాము వికలాంగులమన్న భావన తమకు ఇసుమంతైనా లేదంటున్నారు వారు. వాస్తవానికి అది వారి భావన కాదు.. ఆత్మవిశ్వాసం. నేటి సమాజంలో వికలాంగులు సాధారణ వికలాంగులేమీ కాదు.. విభిన్న ప్రతిభావంతులు కూడా. అన్నింటా తామై నిలుస్తున్నారు వారు. ప్రేమ ముందు కూడా వైకల్యం బలాదూర్ అవుతోందంటే దాని ప్రతిభ ఎంతటి అసమాన్యమైనదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదనే ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్న వారే విభిన్న ప్రతిభావంతులు. పేరుకే అంగవైకల్యం ప్రతిభ పాటవాల్లో మాత్రం ఇతరుల కంటే ఎంతో మేటి అని ఎందరో నిరూపించారు. వారిలో న్యూటన్, లూయిస్ బ్రెయిలీ, హెలెన్ కెల్లర్ వంటి మహానీయులు ఎందరో ఉన్నారు. విభిన్న ప్రతిభావంతులు పేరుకు తగినట్టుగానే ప్రతిభ మెండుగా ఉన్నవారు.

వికలాంగులకు కూడా ఒక రోజు ఉంది. అదే డిసెంబర్ 3. ప్రపంచ వికలాంగుల దినోత్సవం. 1976లో నేషనల్ జనరల్ అసెంబ్లీ.. వికలాంగుల దినోత్సవం జరుపుకునేందుకు నిర్ణయించింది. ఆనాడు ఒక వికలాంగ మిత్రుడు అందరితో సమానంగా వికలాంగులకు హక్కులు కల్పించాలని వారి దృష్టికి తేవడంతో వారు వికలాంగుల సమస్యల గుర్తించి వికలాంగుల దినోత్సవం జరిపేందుకు నిర్ణయించారు. అప్పటి నుంచి ఏటా డిసెంబర్ 3న వికలాంగుల దినోత్సవం జరుగుతోంది. వికలాంగులుగా ఉన్న వారిని దివ్యాంగులకుగా పిలవాలని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని నాడు కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది.వైకల్యం ఉన్నవారందరూ వికలాంగులు కాదు.విభిన్న ప్రతిభావంతులు. మొక్కవోని ఆత్మవిశ్వాసంతో సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు.అంతకంటే ఎక్కువే సాధిస్తున్నారు.

**అమ్మమ్మ ఆశయం(సత్యవాడ సోదరీమణులు)**

అంధుడైన మనవడి కోసం ఒక అమ్మమ్మ పడిన తపన ఈ కథ. ఈ కథలో ప్రధాన పాత్రలు 'చంద్రం', 'సరోజిని'. చంద్రం అమ్మమ్మ సరోజిని. చంద్రం తల్లిదండ్రులు దేవి, గోవిందరాజు. చంద్రం పుట్టుకతోనే అంధుడు. పెళ్ళైన ఏడాదికే చంద్రం పుట్టాడు. కానీ పుట్టుకతోనే అంధుడిగా పుట్టాడు. దేవి ఎక్కువ సమయం చంద్రం తో గడిపేది. గోవిందరాజుకు అది నచ్చేది కాదు. ఈ విషయమై ఎక్కువగా భార్యాభర్తల మధ్య వాదోపవాదాలు, గొడవలు జరుగుతూ ఉండేవి. అవి చిలికి చిలికి గాలివానగా మారి నీ గ్రుడ్డి కొడుకే నీకు లోకమయ్యాడు.

ISBN No-978-93-89488-17-3 

మొగుడ్ని పట్టించుకునే తీరిక నీకు లేదు. ఇలా అయితే మనం కలిసి ఉండటం కష్టం. నీకు నీ గ్రుడ్డి కొడుకు కావాలో నేను కావాలో తెలుసుకో వీడిని ఏదైనా అనాథ శరణాలయంలో వదిలేయ్. లేదంటే నన్ను వదిలేయ్ అని గోవిందరాజు సీరియస్ గానే చెప్పాడు. చేసేది ఏమీ లేక దేవి తల్లి సరోజిని కూతురు కాపురం బాగుండటం కోసం చంద్రాన్ని తనతో తీసుకెళ్లి పెంచింది. తల్లీతండ్రీ లోటు తెలియకుండా...!

చంద్రాన్ని బాగానే చదివించింది. ఏదైనా ఉద్యోగం సంపాదించుకొని తన కాళ్ళ మీద తాను నిలబడాలని చంద్రానికి బలమైన కోరిక. అందుకోసం ఎన్నో ఆఫీసుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా ఫలితం శూన్యం. కారణం చంద్రానికి అర్హతలు లేకనో, ప్రతిభలేకనో కాదు చంద్రం అంధుడు. ఆ కారణం వల్ల ఎక్కడికి వెళ్ళినా అవమానాలు, ఛీత్కారాలు తప్ప ప్రోత్సాహాలు ఎదురయ్యేవి కావు. వెనుక నుంచి హేళన చేసే వాళ్ళు కొందరైతే ఎదురుగా ఉండి హేళన చేసే వాళ్ళు కొందరు. అందులో ప్రధానమైన వ్యక్తి సుందరమూర్తి. సుందరం తిరిగి తిరిగి అలసిపోయాడు. ఇక తిరగలేడు,తిరిగే ఓపిక లేదు.తిరిగినా ఫలితం శూన్యం. అందుకే సుందరం పరిస్థితిని అర్థం చేసుకున్న అమ్మమ్మ సరోజిని ఉన్న పొలాన్ని అమ్మేసి అనాథ శరణాలయం కట్టించి నిర్వాహకురాలిగా మారింది. అందులో మాష్టర్ గా చంద్రం మారాడు. చంద్రం వేణు నాదం బాగా వాయిస్తాడు. అనాథ శరణాలయం ఏర్పాటు చేసి 5సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేయబోయే ఫంక్షన్ లో వేణునాదం వాయించాలని అమ్మమ్మ మాట తీసుకుంది. ఇంటర్వ్యూ కోసం ఎక్కడెక్కడికి వెళ్ళి అవమానాలు పడ్డాడో, ఎవరెవరి చేత అవమానాలు పడ్డాడో ఆరా తీసి వాళ్లందరినీ అనాథశరణాలయ ఫంక్షన్ కి ముఖ్య అతిథులుగా పిలుస్తుంది. ఫంక్షన్ కి హాజరైన తరువాత వాళ్ళకు అసలు విషయం అర్థమవుతుంది. ముఖ్య ప్రసంగం సరోజిని ఇస్తుంది. ఆ ప్రసంగంలో దివ్యాంగులను గుర్తించమని, వాళ్ళకు కూడా అవకాశాలు ఇవ్వమని ఆర్థిస్తుంది. వారు కూడా సమాజంలో భాగమని ఎవరూ కావాలని అవిటివాళ్లుగా పుట్టరని చదువు, సంస్కారం ఉన్న వాళ్ళుగా మనం వాళ్ళను అర్థం చేసుకొని వాళ్ళకు ప్రతిభకు తగినట్లుగా అవకాశాలు కల్పిస్తే వాళ్ళు కూడా అత్యున్నత స్థాయికి ఎదుగుతారని.. సందేశాన్ని ఇచ్చి చంద్రం చేత వారికి సన్మానం చేయిస్తుంది.

నీతిగా, నిజాయితీగా చంద్రాన్ని అవమానించిన ఒక స్కూల్ ప్రిన్సిపాల్ సుందరమూర్తి ముందుకు వచ్చి తను చంద్రానికి చేసిన అవమానానికి సిగ్గుపడి చేసిన తప్పుని సరిదిద్దుకోవడం కోసం అనాథ శరణాలయానికి పాతికవేల రూపాయలు విరాళంగా ఇస్తాడు. ఇకపై వికలాంగులకి నా అండ ఉంటుందని హామీ ఇస్తాడు. అనాథ శరణాలయానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను ముందు ఉండి నడిపిస్తానని ప్రకటించడంతో కథ ముగుస్తుంది.

**రేచీకటి(డి.వి. రమణారావు)** దృష్టిలోపం నేపథ్యాన్ని తీసుకొని డి.వి. రమణారావు గారు రాసిన కథ 'రేచీకటి'. ఈ కథ ఫిబ్రవరి 25, 1981లో ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో ప్రచురితమైనది. ఈ కథ రేచీకటి నేపథ్యంగా

సాగుతుంది. ఈ కథలో పాత్రలు మాణిక్యాంబ-గుర్నాథం; సావిత్రి, మాలతి, మధుమూర్తి, రాఘవరావు, రంగనాథం.

మధుమూర్తి రచయిత. ఆదర్శవంతమైన పాత్రలని తన రచనల్లో సృష్టిస్తూ ఉంటాడు. తన రచనల్లోని పాత్రల వలే తను కూడా ఆదర్శవంతంగా ఉండాలనుకుంటాడు. అందుకే పదవ సారి పెళ్లి చూపులకి వెళ్ళినా మధుమూర్తికి పెళ్లి కుదరలేదు. కారణం తనకి 'రెటీయనసి సిగ్మంటోసా' తెలుగులో చెప్పాలంటే రేచీకటి. ఇదే విషయాన్ని ఆడపిల్ల వాళ్ళకు చెప్పకుండా పెళ్లి చేయాలని తండ్రి రాఘవరావు అనుకుంటాడు. చెప్పి వాళ్ళ అంగీకారంతో చేసుకోవాలని మధుమూర్తి అనుకుంటాడు. ఆదర్శంగా ఉండాలని చెప్పడం వాళ్ళు తిరస్కరించడం ఇది పదవసారి. పదవసారి పెళ్ళిచూపులకి వెళ్ళిన సావిత్రి మొదట మధుమూర్తిని చూసి ఇష్టపడ్డా అసలు విషయం తెలిసి నిర్ణయాన్ని మార్చుకుంటుంది. సావిత్రి తండ్రి గుర్నాథం. తల్లి మాణిక్యాంబ. మాణిక్యాంబకు మొదటినుంచి అనుమానమే. భర్త గుర్నాథాన్ని సతాయిస్తుంది. అబ్బాయి అందగాడు, ఆస్తిపరుడు అయినా కట్నకానుకలు వద్దని అంటున్నారంటే అబ్బాయిలో గోప్యమైన లోపాలేమైనా ఉన్నాయేమో అని అంటున్నా గుర్నాథం పట్టించుకోడు. కానీ నిజాయితీగా మధుమూర్తి చెప్పాక వాళ్ళు తిరస్కరించడం మధుమూర్తికి పెద్దగా బాధనిపించదు.

మాలతి తండ్రి రాజారావు. మాలతి జర్నలిస్ట్. మధు రచయిత. ఇద్దరు కలిసి మాట్లాడుకుంటారు. రేచీకటి విషయం చెప్పకూడదని మధు నిర్ణయించుకుంటాడు. కానీ ఈసారి మాలతి చెబుతుంది. మానాన్న బాగా కట్నం ఇస్తాడు. చాలా ఆస్తులున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే నాకున్న సమస్య ఒక ఎత్తు. ఆవిషయాన్ని దాచి పెళ్లిచేసుకోవడం నాకు ఇస్టాం లేదు. నాకు 'నైట్ బ్లైండ్ నెస్' ఉంది. కొందరు 'కలర్ బ్లైండ్ నెస్' అనికూడా అన్నారు. రాత్రిళ్ళు కళ్ళు కనిపించవు. మాలతి చెప్పగానే మధు కూడా నిర్భయంగా నిజం చెప్తాడు. నాకూ ఓ తోడు కావాలి ఈసారి నాకున్న సమస్యని దాచి పెళ్లి చేసుకుందాం అనుకున్నాను. ఇది నా యాభయ్యవ పెళ్లిచూపులు. ఇప్పుడు చెప్పాల్సింది నేను కాదు. నువ్వు మాలతి. నీకు అంగీకారమైతే మన భవిష్యత్ బావుంటుంది అంటాడు మధు. మాలతి మధుకి సిగరెట్ అందిస్తుంది. ఇదే చివరి సిగరెట్ పెళ్లయ్యాక త్రాగితే డైవర్స్ ఇస్తాను అని మాలతి అనడంతో ఇన్నాళ్ళు చీకట్లో వెలుగు కోసం, ఒంటరి జీవితానికి తోడుకోసం సిగరెట్. ఇప్పుడు ఆ అవసరం లేదు నువ్వున్నావు నాకోసం. కథ సుఖాంతం.

**శిశిరానంతరవేళ(సాయిపద్మ)**

ఈ కథ చలన వైకల్యానికి సంబంధించినది. కథ సుందరానికి అతని స్నేహితునికి మధ్య సంభాషణలా నడుస్తుంది. కొంత స్నేహితుడు మనకు చెబుతున్నట్టుగా నడుస్తుంది. ఈ కథలో ప్రధాన పాత్ర సుందరం. సుందరం తల్లి సోమిదేవమ్మ. సుందరానికి చిన్నప్పుడే పోలియో సోకి కాలు సచ్చుబడిపోయింది. ఒక కాలు ఈడ్చుకుంటూ నడుస్తాడు. తల్లి కష్టపడి చదివించినందుకు ఫలితంగా సుందరానికి వికాలంగా కోటాలో ఉద్యోగం

వచ్చింది. సుందరానికి ఉన్న ఒకే ఒక స్నేహితుడు సత్తి. సుందరానికి ఉన్న ఒకే ఒక పాడు అలవాటు వేశ్యాగృహానికి వెళ్ళడం. వేశ్యాగృహంలో పరిచయమైన స్త్రీ కరుణ. కరుణని కలవడం సత్తికి ఇష్టం లేదు. అందుకే అనాథశరణాలయానికి వెళ్ళి ప్రసన్న ను చూసి వల్లంపాటి సోమసుందర్ కు ప్రసన్నతో వివాహం జరిపించారు.

ప్రసన్నకు సుందరాన్ని చేసుకోవడం ఇష్టం లేదు. మంచి ఉద్యోగం నెల నెలా సంపాదన పెళ్లైతే అంతా మనదే కదా అనుకుంది. కానీ సుందరం యొక్క అవిటితనాన్ని ప్రసన్న జీర్ణించుకోలేకపోయింది. ప్రసన్న అందగత్తె. తన అందానికి సుందరం ఎంతమాత్రం తగినవాడు కాదని తన అభిప్రాయం. సుందరానికి శారీరక సుఖం అంటే చాలా ఇష్టం. ప్రసన్న మీద ప్రేమ కూడా అంతే. ప్రసన్న సుందరం ఉద్యోగాన్ని, సంపాదనని పెళ్లిచేసుకుందే కానీ సుందరం అవిటితనాన్ని కాదు. అందుకే పెళ్ళైన ఆరునెలల వరకు సుందరాన్ని శారీరక సుఖానికి దూరంగా ఉంచింది. చివరకు బేరం మాట్లాడుకుని తనతో శారీరకంగా కలిసి విడాకులు తీసుకొని సుందరానికి దూరంగా వెళ్లిపోయింది. పెళ్లితరువాత 'కరుణ'ని కలవడం మానేశాడు సుందరం. 'కరుణ'కూడా అర్థం చేసుకుంది. కరుణ సుందరానికి చాలా నేర్పింది. శరీరం అంతే ఏమిటి ఎలా ప్రేమించాలి ఇలా చాలా... మొదటిసారి కరుణను కలిసినపుడు సుందరం శారీరకంగా దూరంగా ఉండి మానసికంగా కరుణకు దగ్గరయ్యాడు. తనను వేశ్యాగా కాకుండా ఆప్తురాలిగా దగ్గరకు తీసుకున్నాడు. ఎప్పుడు వేశ్యాగృహానికి వెళ్ళినా కరుణని తప్ప ఇంకెవరినీ కలిసేవాడు కాదు సుందరం. పెళ్ళయి ప్రసన్న వెళ్లిపోయాక అంటే దాదాపు సంవత్సరం తరువాత సుందరం షడన్ గా కరుణ దగ్గరికి వెళ్ళాడు. నువ్వు వేశ్యవి, నేను అవిటివాడిని మనం పెళ్లిచేసుకుందాం, నీకు ఇష్టమేనా?! అని అడిగాడు సుందరం. కరుణ నోటివెంట మాటల్లేవు. ప్రసన్నతో ఉన్నంతసేపు నాకు వ్యభిచారం చేస్తున్న భావన,నీతో ఉంటే సంసారం చేస్తున్న భావన.నన్నునన్నుగ అప్రేమించిన నువ్వు శారీరకంగానేకాదు మానసికంగా జీవితాంతంనాకు తోడుగాకావాలి. కథ సుఖాంతం.

**ఆ చల్లని నీడలో (కన్నెగంటి అనసూయ)**

ఆ చల్లని నీడలో కథలో కథకురాలు వాళ్ళ స్నేహితులతో కలిసి ఒక ప్రైమరీ స్కూల్ లో గొడుగులు పంచాలని నిర్ణయించుకుంటారు. ఆ నిమిత్తమై స్కూల్ హెడ్'మాష్టర్ ని కలిసి స్కూల్ లో ఎంతమంది పిల్లలు ఉన్నారో వివరాలు తీసుకొని బయలుదేరతారు. ఆ సమయంలో అనుకోని రీతిలో హెడ్'మాష్టర్ 'బూశమ్మ' అనే అమ్మాయిని కథకురాలికి పరిచయం చేస్తారు. బూశమ్మ చెవిటి, మూగ అమ్మాయి. అవతలి వాళ్ళ భావాలని బాగా అర్థం చేసుకోగలదు. తండ్రి తాగి వచ్చి కొట్టిన దెబ్బలకు తల్లి చనిపోయింది. తండ్రి ఉన్న లేనట్టే. అదే స్కూల్ లో చదువుతుంది. హెడ్'మాష్టర్ దయవల్ల, ఒక లేడీ ఉపాధ్యాయురాలి దయవల్ల. స్కూల్ కి రాకపోతే నాకూ స్కూల్ ఉండదు, స్కూల్ లేకపోతే నాకు తిండి ఉండదు. అందుకే వాళ్లను గొడుగులు తీసుకోమని అడుగుతున్నాను. అని సైగల ద్వారా చెప్పిన బూశమ్మను కథకురాలు దగ్గరకు తీసుకొని నీకు గొడుగెందుకు తల్లీ! నేనే నే గొడుగవుతా అని కథకురాలనడంతో కథ ముగుస్తుంది.

**ముగింపు**

అమ్మమ్మ ఆశయం కథలో అమ్మమ్మ సరోజినీ మనవడి అభివృద్ధిని కాంక్షించి మనవడు చేరాలనుకున్న లక్ష్యం దిశగా తాను అడుగులు వేస్తూ మనవడి చేత అడుగులు వేయించి అనుకున్న లక్ష్యాన్ని చేరేలా చేసింది. మనవడికి కొండంత అండగా ఉండి అవమానించబడిన వాళ్ళ చేతనే సత్కరించబడేలా తన మానవడిని తీర్చిదిద్దింది. కూతురి బాగు కోసం, అల్లుడు మనశ్శాంతి కోసం దివ్యాంగుడైన మనవడిని విభిన్న ప్రతిభావంతుడిగా సమాజానికి పరిచయం చేసింది అమ్మమ్మ సరోజిని.రేచీకటికథలో మధు మాలతి ఇద్దరూ రేచెకటి తో బాధపడుతూ ఉంటారు. యాభయ్యవ పెళ్లిచూపులు మాలతీతో 49 పెళ్లి చూపులు విఫలం కావడానికి కారణం తనకు రేచెకటి ఉంది అనే విషయాన్ని నిర్భయంగా చెప్పడమే.

తండ్రి బలవంతంతో యాభయ్యవ పెళ్ళిచూపుల్లో విషయాన్ని దాచి పెళ్లిచేసుకోవాలనుకుంటాడు. కాని మాలతిది కూడా నిజాన్ని నిర్భయంగా చెప్పే మనస్తత్వం. అందుకే తనకు రేచెకటి అనే విషయాన్ని మధు కి చెప్తుంది. మధు కూడా నిర్భయంగా చెప్పడంతో ఇద్దరూ ఒక్కటవుతారు. రేచెకటి శరీరానికి కానీ మనసుకు కాదు అనే విషయాన్ని మధు మాలతి సమాజానికి అందించారనిపిస్తుంది. శిశిరానంతరవేళ కథలో ఉద్యోగాన్ని చూసి పెళ్లిచేసుకున్న ప్రసన్నకు, మనసు కుసి పెళ్లి చేసుకున్నా వేశ్య కరుణాకు మధ్య ఉన్న వ్యత్యాసంలో సాధికారికతను మనం గమనించవచ్చు.'ఆ చల్లని నీడలో'కథలో కథకురాలు,'పడిలేచిన కెరటం' కథలో యాసిడ్ బాధితురాలు సాధికారికత దిశగా వేసిన అడుగుల గుర్తుల్ని మనం స్పష్టంగా చూడవచ్చు.

# ఓల్గా "విముక్త" కథా సంపుటి - స్త్రీ వాదం

**దారపురెడ్డి కనకమహాలక్ష్మి**
తెలుగు అధ్యాపకురాలు
శ్రీమతి వెలగపూడి దుర్గాంబ
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
నిడదవోలు.
చరవాణి : 9959327185
kanaka84maha@gmail.com

సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య సంవాదం ఆది నుంచే ఉన్నదని చెప్పవచ్చు. తెలుగు సాహిత్య చరిత్రలో 1980 నుండి "స్త్రీవాదం" అనే సాహిత్య ధోరణి ఆరంభమయినట్లుగా చెప్పుకుంటున్నప్పటికీ, స్త్రీవాద మూలాలు పూర్వపు రచనలలో ఉన్నట్లు మనం గమనించవచ్చు.

కాలానుగుణంగా ధర్మాలు, సంప్రదాయాలు, ఆచారాలు మారుతూ వుంటాయి. ఒకప్పటి ధర్మాలు ఇప్పుడు అర్ధరహితమైనవి అవుతాయని చాలామంది పురాణకథలను తిరగరాస్తున్నారు. అటువంటి వారిలో చలం ఒకరు. అగ్నిపరీక్ష కోరిన రాముడి కంటే, తన కోసం సర్వనాశనం కొని తెచ్చుకున్న రావణుడే నిజమైన ప్రేమికుడని సీత రావణుడి చితిలో దూకినట్లు రాయడం ద్వారా, ఇప్పటి నీతులపై, లోక రీతులపై సంకుచిత సరిహద్దులను దాటాలనే స్పృహ కలిగించినవారు చలం.

మన వర్తనమూ, చైతన్యమే మన గతాన్ని ఆవిష్కరిస్తుంది గనుక ఇవాళ అందరూ తమతమ చరిత్రలను నిర్మించుకుంటున్నారు. దళితులూ, స్త్రీలూ, గిరిజనులూ, ఇతర పీడితులూ, తమపై రుద్దబడిన చరిత్రను తృణీకరిస్తూ గతాన్ని తిరిగి పరిశీలిస్తున్నారు. ఆధునిక జీవనంలోని సంక్లిష్టతను అర్థం చేసుకోవడానికి పురాణపాత్రలు తోడ్పడేటట్లుగా, అందరి బాధితులలాగే ఆత్మ పరిశీలన, మానవ సంబంధాల పునర్నిర్వచనం, అన్నీ కూడా పౌరాణిక స్త్రీ పాత్రల సంఘర్షణలో మనకు స్పష్టంగా కనిపిస్తాయి.

స్త్రీవాద సాహిత్యం అనగానే మనకు మొదటగా గుర్తుకువచ్చే వ్యక్తి ఓల్గా. ఆమె సృజనాత్మకతకీ, కార్యాచరణకీ ఉన్న సరిహద్దులు చెరిపివేసినది. స్త్రీవాదం స్థిరపడటానికి కావలసిన విశ్లేషణలను ఎన్నిటినో చేసి, సృజనాత్మక సాహిత్యాన్ని సృష్టించి, ఎందరినో ప్రభావితం చేసిన వ్యక్తి, కాదు ఒక శక్తి ఓల్గా. ఈమె కథకురాలిగా, నవలా రచయిత్రిగా, విమర్శకురాలిగా, పరిశోధకురాలిగా, అనువాదకురాలిగా, రిపోర్టర్‌గా, నాటకకర్తగా, కాలమిస్ట్‌గా ఇంకా అనేక ప్రక్రియలలో రచనలు చేసారు. సంక్షోభం, సంఘర్షణ, చైతన్యం, ప్రయోగం ఇవే ఓల్గా ఆవిష్కరించిన ఇతిహాసపు వెలుతురు కోణాలు. అలా వీరు రచించిన కథా సాహిత్యంలో "విముక్త" ఒకటి.

ISBN No-978-93-89488-17-3

"సమాగమం" కథలో సీత ఒక మాతృమూర్తిగా తన కుమారుల గురించి ఎదురుచూస్తూ ఆందోళన పడుతుంది. వారు వచ్చిన తరువాత తాము చూసిన కురూపి గురించి చెప్పగా, మనుషుల ఆకారాలను చూసి వారిని అసహ్యించుకోరాదని, కురూపి అయినా ఆమె మంచి పూలతోట పెంచింది కదా అంటుంది. ఇంకా ఆమె శుర్పణఖయేమో అన్న అనుమానం వచ్చింది. ఆమె గురించి ఆలోచిస్తూ, పాపం శూర్పణఖ ప్రేమ, ప్రేమ అంటూ పలవరిస్తూ వచ్చిందని గతాన్ని తలచుకుని చింతిస్తుంది. సీతను గుర్తిస్తూ శూర్పణఖ– అంటే నువ్వు "శ్రీరామచంద్రుని ..." అంటూ వుండగా, నేను సీతను, జనకుని కుమార్తెను, జానకిని అని అభిమానంతో అంటుంది. శూర్పణఖను చూసి, నువ్వు చాలా ధైర్య సాహసాలు గలదానివి అంటుంది సీత. 10 సం॥ల కఠోరదీక్ష, శ్రమ ఫలించాక ఈ తోటను పెంచడం మొదలు పెట్టానని శూర్పణఖ చెప్పగా, పూర్వం కంటే ఇప్పుడు నువ్వెంతో అందంగా ఉన్నావనంటుంది సీత. లవకుశులకు తాము రాముని పుత్రులమని తెలిశాక, వారు రాజ్యానికి వెళితే, ఈ తోటలోనే వుందువుగాని అని శూర్పణఖ సీతను కోరగా, సీత సరే అంటుంది.

"మృణ్మయనాదం" కథలో సీతను అయోధ్యకు రమ్మని రాముడు ఆహ్వానం పంపగా, చిరునవ్వుతో తిరస్కరిస్తుంది. "నీ పిల్లలను వదిలి నువ్వుండ గలవా సీతా" అని మరో కబురు పంపినా, ఆమె ముఖంలోని ఆనందపు వెలుగు అణుమాత్రం తగ్గలేదు. నేను భూమిపుత్రిని. నన్ను నేను తెలుసుకున్నాను అని గంభీరంగా, స్థిరంగా పలుకుతుంది. బయట నుండి వచ్చే అధికారానికి లొంగని సీత, తన లోపల తనమీద తనకున్న అధికారపు శక్తిని మొదటిసారి సంపూర్ణంగా అనుభవించింది.

" సైకత కుంభం" అంటే ఇసుకతో చేసిన కుండ. రేణుక, సీతాదేవిని తన ఆశ్రమానికి రమ్మనగా, సీత తిరస్కరించగా, నీ భర్త అనుమతించడనే కదా అని రేణుక అనడం సీతను ఆశ్చర్యపరుస్తుంది. సైకత కుంభం చేయడానికి సాధన, ఏకాగ్రత, ఇసుక, దానిలో కలిసిన నీటిపాళ్ళు ఇంకా ఎన్నో కారణాలుంటాయని, కానీ తన భర్త జమదగ్ని ఇవన్నీ గ్రహించలేదని పలుకుతుంది. ఈ లోకంలో భర్త తప్ప వేరే ప్రపంచం లేదనుకుంటారు స్త్రీలు. కానీ ఏదో ఒకరోజు భర్త తన ప్రపంచంలో నీకు చోటు లేదంటాడనీ, పుత్రులు కూడా వంశాంకురాలై, మన చేయిని వదిలి తండ్రి ఆధీనంలోకి వెళ్తారనీ సీతకు ఉపదేశిస్తుంది. లవకుశులకు క్షత్రియ విద్యలను స్వయంగా సీతే నేర్పుతుంది. పిల్లలు "నువ్వు నేర్పాల్సినవి పూర్తయ్యాక, మిగిలినవి మా తండ్రిగారు నేర్పుతారా" అని అడుగగా, నేను నేర్పాల్సినదంతా నేర్పిన తర్వాత, మీ తండ్రిగారు నేర్పడానికి ఏమీ వుండదు అనడంలో తానేమీ తక్కువ సామర్థ్యం గలదాన్ని కాదనే విశ్వాసాన్ని ప్రకటించుకుంది.

ISBN No-978-93-89488-17-3

"విముక్త" కథలో ఊర్మిళ పాత్ర ఎంతో పరిణతితో కనిపిస్తుంది. లక్ష్మణుడు అన్నగారే తన సర్వస్వమని ఊర్మిళతో కనీసం ఒక్కమాట కూడా చెప్పకుండా అరణ్యాలకు వెళ్ళగానే, మొదట కోపంతోనే తాను సత్యాగ్రహం ప్రారంభించాననీ, కానీ అది క్రమంగా సత్యం కోసం నాలో నేను, నాతో నేను చేసే అన్వేషణగా మారిందని, అందుకే నేను ఒంటరితనాన్ని కాదు, ఏకాంతాన్ని కోరుకున్నానని సీతతో చెబుతుంది. 14 సం॥ల తర్వాత నేను, లక్ష్మణుడు కలుసుకోబోతున్నాం, అతనితో నా సంబంధం నా విజ్ఞతను అతనెలా అర్థం చేసుకుని గౌరవిస్తాడు అనే దానిమీద ఆధారపడి వుంటుందని సీతతో చెబుతుంది. అశ్వమేథయాగ సమయంలో తన స్థానంలో ఎవరు రాముని ప్రక్కన కూర్చుంటారో అని సీత మనసు పరిపరివిధాలా ఆలోచిస్తూండగా, ఊర్మిళ వచ్చి అనవసరమైన ప్రశ్నలతో నిన్ను నువ్వు హింసించుకోవద్దని సీతకు హితవు చెబుతుంది. నువ్వు రాముడి నుండి విముక్తం కావాలని బోధిస్తుంది. సీత కల్లోల కడలి, శాంతి సాగరమయ్యేదాకా తపస్సు చేసింది. చివరకు పిల్లల నుంచి కూడా విముక్తురాలై, తానెక్కడి నుండి వచ్చిందో అక్కడికే ప్రయాణమైంది.

మనందరికీ తెలిసిన రామాయణ ఇతిహాసంలోని సీత, ఊర్మిళ, అహల్య, శూర్పణఖ, రేణుక పాత్రల మనోభావాలను, స్త్రీవాదానికి అనుగుణంగా చిత్రించి, ఈ సమాజంలో స్త్రీలు ఎన్ని విధాలుగా నిరాదరణకు, అవమానాలకు గురి అవుతున్నారో, వాటి నుండి విముక్తం కావడానికి స్త్రీలు ఏవిధంగా తమని తాము మలచుకోవాలో ఈ కథల ద్వారా మనకు అవగతమవుతుంది.

# తెలంగాణ కథలు – దళిత స్త్రీ జీవన చిత్రణ

డా|| డి. విజయకుమారి,
అసిస్టెంట్ ప్రొఫెసర్,
హైదరాబాదు విశ్వవిద్యాలయం,
సెల్ నం. 9491877705.

**ఉపోద్ఘాతం :**

నేటి సాహిత్యంలోకంలో దళిత సాహిత్యానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ సాహిత్యం సమకాలీన సాహిత్యాన్ని శాసించే విధంగా రూపొందించబడింది. దళిత సాహిత్యాన్ని దళితులే కాకుండా దళితేతరులు కూడా రాస్తున్నారు. దళితులు రాసినా, దళితేతరులు రాసినా ఆ సాహిత్యమంతా దళితసాహిత్యం కాదు. ఆ సాహిత్యంలో దళిత జీవన స్పృహ ఉండాలి. దళితుల జీవితానికి అద్దం పట్టేదిగా ఉండాలి. దళిత సాహిత్యాన్ని గురించి 'అర్జున్ డాగ్లే' అనే మరాఠీ రచయిత ''Dalit literature is nothing, but the literature expression of the self respect'' (ఆత్మగౌరవానికి అక్షర రూపమే దళిత సాహిత్యం) అని నిర్వచించారు.

'దళితము అనే పదానికి విసిరివేయబడిన, అటు ఇటు చిమ్మివేయబడిన, ఖండింపబడిన అనే అర్థాలు చెప్పబడ్డాయి.'

దళిత స్త్రీల జీవితాలు మరింత విసిరివేయబడి, అటు ఇటు చిమ్మబడి, మరింత ఖండింప బడ్డాయని చెప్పవచ్చు. దళితులు సమాజంలో వివక్షకి గురి అయితే, దళిత స్త్రీలు సమాజంలోను, కుటుంబంలోను కూడా వివక్షకు గురయ్యారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో దళిత స్త్రీలు నిరక్షరాస్యతవల్ల, బీదరికంవల్ల ధనిక వర్గాల దోపిడీకి బలయ్యారు. కులపరంగా వివక్షకు గురయ్యారు. అటు సమాజంలో ఇటు కుటుంబంలోనూ పురుషాధిక్య భావజాలానికి బలై తమ ఉనికిని కోల్పోయారు. నివసించడానికి ఇల్లు లేక, కట్టుకోవడానికి బట్టలు లేక, తినడానికి తిండి లేక కటిక దరిద్రాన్ని అనుభవించారని 'తెలంగాణ కథల' పరిశీలన వల్ల వ్యక్తమవుతుంది.

'కాలువ మల్లయ్య', 'సదానంద్ శారద', 'చంద్ర'ల సంపాదకత్వంలో వెలువడిన 'తెలంగాణ కథలు' అనే కథా సంకలనంలోని కొన్ని కథలను పరిశీలించి ఈ వ్యాసాన్ని రాశాను.

**మావూరి ముచ్చట్లు :**

ఈ కథను 'నల్లాల లక్ష్మీరాజం' 2002లో రాశారు. ఈ కథలో శాంతమ్మ భర్త నర్సయ్య. శంకరి ఆమె కుమారుడు. నర్సయ్య ఇంట్లో లేనప్పుడు చుక్కారెడ్డి శాంతమ్మ వద్దకు వస్తు పోతు ఉంటాడు. ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకుంటాడు. ఈ కారణంగా నర్సయ్య కుటుంబాన్ని ఆ ఊరి వాళ్ళు ఊరి నుండి వెలి వేస్తారు. అప్పటి నుండి చుక్కారెడ్డి శాంతమ్మ దగ్గరకు యదేచ్ఛగా వస్తుంటాడు. ఆ ఊరికి దళిత స్త్రీని సర్పంచి ఎన్నుకోవలసి వస్తుంది. ఆ ఊరి మాలమాదిగల్లో లచ్చుమక్క అనే స్త్రీ కొంత అక్షరాస్యత కలిగినది. వారు లచ్చుమక్కను సర్పంచిగా నిలబెట్టాలనుకుంటారు. చుక్కారెడ్డి శాంతమ్మ అయితే తాను చెప్పినట్టు వింటుందని భావిస్తాడు. ఆమెను సర్పంచిని చేసి, అధికారాన్ని తన చేతిలోకి తీసుకుంటాడు. చుక్కారెడ్డి కూతురు రజిత, శాంతమ్మ కొడుకు శంకరిలు

ISBN No-978-93-89488-17-3

ప్రేమించుకుంటారు. కొంతకాలం తరువాత వారు ఊరు విడిచి వెళ్ళిపోతారు. ఆ సంగతి తెలిసిన చుక్కారెడ్డి శాంతమ్మను శారీరకంగా హింసిస్తాడు. శంకరి, రజిత చట్టబద్ధంగా వివాహం చేసుకుంటారు. (తెలంగాణ కథలు, పుట – 707)

ఈ కథలో చుక్కారెడ్డి తన కూతురు దళితుణ్ణి వివాహం చేసుకోవడంవల్ల కులం పరువు పోయిందని బాధపడతాడు. వివాహిత అయిన శాంతమ్మతో అక్రమ సంబంధం పెట్టుకున్నప్పుడు అతనికి శాంతమ్మ కుటుంబ పరువు గుర్తుకు రాలేదు. ఎందుకంటే ఆమె దళిత స్త్రీ కావడంవల్ల దళితులకు పరువు, ప్రతిష్టలు ఉండవనే భావన చుక్కారెడ్డికి కలిగి ఉండవచ్చు. శంకరి, రజితలు చట్టబద్ధంగా వివాహం చేసుకున్నప్పటికి చుక్కారెడ్డి కులం పరువు పోయినట్లుగా భావిస్తాడు. పై కథలో దళిత స్త్రీ శీలం కంటే తన కులమే గొప్పదని పురుషుడు భావిస్తాడు. రజిత, శంకరిని వివాహం చేసుకున్నదని తెలిసి శాంతమ్మను హింసిస్తాడు. తెలంగాణ ప్రాంతంలో దళిత స్త్రీలు ధనవంతుల దౌష్ట్యానికి బలవుతున్నట్లు ఈ కథ ద్వారా వ్యక్తమవుతుంది. ఈ కథలో చుక్కారెడ్డి, శాంతమ్మ శీలాన్ని దోచుకుంటాడు. ఆమె కుటుంబ పరువు ప్రతిష్టలను మంటగలుపుతాడు. ఆమెను సర్పంచిగా నియమించి, అధికారాన్ని తన చేతిలోకి తీసుకుని దళితస్త్రీ హక్కుని కాలరాస్తాడు. చివరకు అతని కూతురుని, శాంతమ్మ కొడుకును వివాహం చేసుకొన్నప్పుడు ఆమెను శారీరంకంగా హింసిస్తాడు. ఈ విధంగా సమాజంలో ధనికవర్గానికి చెందిన పురుషులు దళిత స్త్రీ మాన, ప్రాణాలను దోచుకుంటున్నారు. సమాజంలోని ధనిక పురుషాధిక్యానికి దళిత స్త్రీలు బలవుతున్నారు.

**లచ్చి:**

లచ్చి కథను 'గూడూరి సీతారాం' 1957లో రాశారు. ఈ కథలో బిక్షాటన చేస్తూ జీవించే స్త్రీ జీవితం ఏ విధంగా ఉంటుందో తెలుస్తుంది. రంగడు అనే వ్యక్తికి లచ్చి అనే స్త్రీతో వివాహమవుతుంది. పెద్దలు వారిరువురిని వేరు కాపురం పెట్టిస్తారు. ఆ రోజు నుండి వారు బిచ్చమెత్తుకుని జీవించాలి. లచ్చి, రంగడు ఎంతో అన్యోన్యంగా జీవిస్తుంటారు. అటువంటి సమయంలో పోలిసులు వచ్చి రంగణ్ణి అరెస్ట్ చేస్తారు. లచ్చి నిశ్చేష్టురాలై ఉండిపోతుంది. రాత్రింబవళ్ళు నిద్రాహారాలు మాని భర్త కోసం దుఃఖిస్తుంది. తల్లిదండ్రుల దగ్గరకు వెళదామన్న వారు ఎక్కడ ఉన్నారో తెలియక ఒంటరిగానే నిస్సహాయ స్థితిలో ఉంటుంది. రంగడు నిరపరాదని తెలిసి పోలిసులు అతణ్ణి విడిచిపెడతారు. తిరిగి వచ్చిన భర్తను చూసి లచ్చి ఎంతో సంతోషిస్తుంది. వారిరువురు ఊరు వదిలి పట్టణానికి వెళతారు. వారిరువురు బిక్షాటన చేస్తూ హాయిగా జీవిస్తుంటారు. కొంతకాలానికి రంగడు రిక్షా కొంటాడు. అతని రిక్షాకి లైటులేదని పోలీసులు అతని సంపాదనలో కొంత దోచుకుంటారు. నెమ్మదిగా రంగడు మద్యపానానికి బానిసవుతాడు. అప్పుల వాళ్ళు ఇంటికి వచ్చి లచ్చిని బెదిరిస్తుంటారు. ఒక రోజు ఒక వ్యక్తి అప్పు అడగడానికి వస్తాడు. అదే సమయానికి రంగడు ఇంటికి వస్తాడు. అప్పుడతడు తాగి ఉంటాడు. భార్యను అనుమానించి, హింసించి రిక్షా తీసుకొని ఇంటి నుండి వెళ్ళిపోతాడు. రంగడి రిక్షాను ఒక కారు గుద్దుతుంది. రంగడు ఆస్పత్రిలో ఉంటాడు. ఆ విషయం తెలిసి లచ్చి ఆస్పత్రికి వస్తుంది. రంగడు తన తప్పు తెలుసుకుంటాడు. (తెలంగాణ కథలు, పుట – 117)

పై కథలో స్త్రీ, పురుషాధిక్య భావజాలానికి గురైందని చెప్పవచ్చు. పోలీసులు సరైన అవగాహన లేక నిరపరాది అయిన తన భర్తను అరెస్టు చేసినప్పుడు ఒంటరిగా దుఃఖిస్తుంది. ఆ ఊరు వదిలి పట్టణానికి వెళ్ళి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తుంది. అక్కడ ఆమె భర్త మద్యపానానికి బానిసవుతాడు. ఆమె చేయని తప్పుకి నిందను కూడా భరిస్తుంది. భర్త తన తప్పు తెలుసుకున్న తరువాత అతనితో కలిసి జీవించడానికే పూనుకుంటుంది.

ఈ కథలో దళిత స్త్రీ సమాజంలోను, కుటుంబంలోను వివక్షకు గురైంది. అయినప్పటికి భర్తతో కలిసి ఉండాలనే నిర్ణయించుకుంటుంది. కుటుంబానికే ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చింది. భర్తతో పాటు సమానంగా బిక్షాటన

చేసి సంపాదిస్తుంది. భర్త దురలవాట్లకు బానిసైనప్పుడు ఆమె తన సంపాదతోనే భర్తను పోషిస్తుంది. అతనితో అనుమానింపబడి, అపనింద మోస్తుంది. చివరకు తన సంసారాన్ని నిలబెట్టుకుటుంది. ఆమె కోరుకుంటే ఒంటరిగా జీవించగలదు. అయినా కూడా ఆమె ఆ విధంగా చేయలేదు. ఇక్కడ స్త్రీ ఔన్నత్యం, ఆత్మస్థైర్యం వెల్లడి అవుతున్నాయి. ఎప్పటికైనా భర్త మారతాడనే నమ్మకంతో జీవించింది. ఆ నమ్మకమే ఆమె సంసారాన్ని నిలబెట్టింది. ఈ కథలో స్త్రీ ఔన్నత్యం, సహనం, సౌశీల్యం ముందు పురుషుడు తలవంచక తప్పలేదు. పురుషాధిక్య సమాజంలో స్త్రీ తన ఔన్నత్యాన్ని, సౌశీల్యాన్ని చాటుకుంది. ఒక దళిత స్త్రీ తనని తను నిరూపించుకుంది.

**గిర్నిబాయి:**

గిర్నిబాయి కథను 'పసుపులేటి మల్లిఖార్జున రావు' రాశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దళిత స్త్రీ జీవితం ఈ కథలో ప్రస్ఫుటమవుతుంది. ఆరో నిజాం నవాబు మీర్ మహబూబ్ ఆలీఖాన్ బాద్‌షా. అందువల్ల మహబూబ్ నగర్‌కి ఆ పేరు వచ్చింది. నారాయణ పేట, గద్వాల జలతారు చీరలు, మఖ్తల్, నాగర్ కర్నూలు కంబళ్ళు మొదలైన వాటికి ఎంత ప్రసిద్ధి చెందిందో, దరిద్రానికి కూడా ఈ జిల్లా అంతే పేరు సంపాదించి పెట్టుకుంది. అందుకు నిలువెత్తు నిదర్శనం అచ్చవ్వ జీవితం. యెంగొండ అనే ఊరిలో అచ్చవ్వ, ఆమె భర్త రంగు రంగుల చాపలను తయారు చేసేవారు. శివరాత్రికి ముందు వచ్చే మన్నెంకొండ, సిరంగాపురం జాతర్లలో ఈ చాపలు ప్రజలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. శ్రీశైలం, బొంబాయి, బరోడా మొదలైన ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఈ చాపలను తీసికెళతారని అచ్చవ్వ భర్త చెబుతుండెవాడు. ప్రభుత్వం డిపోలను ఏర్పాటు చేసి ప్రజలు తయారు చేసిన వస్తువులను అమ్మించే ప్రయత్నం చేసింది. కాని ఈ విధానం ద్వారా వచ్చే ఆదాయం అంతంత మాత్రమే అయ్యింది. కొంత కాలానికి అచ్చవ్వ భర్త చనిపోతాడు. ఆమెకు సంతానం లేకపోవడం వల్ల ఆమె నివసించే ఇంటిని కూడా అప్పుల వాళ్ళు ఆక్రమిస్తారు. ఆమె పొట్ట చేతబట్టుకొని పట్టణానికి వెళుతుంది. కొత్త మనిషి కావడం వల్ల పని కూడా దొరకదు. ఆకలికి పొట్ట వీపుకంటుకుంటుంది. దవడపై ఎముకకి కనుబొమ్మలకి మధ్య ఎక్కడున్నాయో తెలియని కళ్ళు. నలభై ఏళ్ళకే అరవై ఏళ్ళు పైబడిన ముదుసలిలా కనబడుతుంది. అడుక్కు తినడానికి ప్రాణం ఒప్పలేదు. కాని తప్పని పరిస్థితి ఎండిపోయిన రొట్టె ముక్కలు, పెళ్ళి ఇంటి ముందు బలవంతులు లాక్కోగా మిగిలిన ఎంగిలి మెతుకులు, పళ్ళ కొట్టు ముందు పారేసిన కుళ్ళిపోయిన అరటి పళ్ళు ఆమె ఆహారం. కడుపునిండా అన్నం తిని వారం రోజులవుతుంది. అటువంటి పరిస్థితిలో రోడ్డు పక్కన మురుక్కాలువ ఒడ్డున రెండు వేప చెట్లు కనబడతాయి. అప్పుడామె ఆ చెట్ల నీడకి చేరుతుంది. ఆ చెట్లకు ఎదురుగా కాలువ అవతల పక్కన ఒక పిండి గిర్ని కనబడుతుంది. ఆమె గిర్ని దగ్గరకు వెళ్ళి అక్కడ పని చేసే కుర్రవాణ్ణి తాగడానికి నీళ్ళివ్వమని అడుగుతుంది. ఆ కుర్రవాడు ఆమెకు నీళ్ళివ్వడానికి నిరాకరిస్తాడు. ఆమె ఆ సాయంత్రం వరకు అక్కడే ఉంటుంది. ఆ కుర్రవాడికి ఆమె మీద జాలి వేస్తుంది. గిర్ని తుడవగా వచ్చిన పిండి, మంచి నీళ్ళు, నీటితో పాటు ఒక పావలా కూడా ఆమెకు ఇస్తాడు. ఆ పావలాకు ఆమెకు ఒక అరకప్పు టీ కూడా ఇవ్వరు. చివరకు ఆమె ఆకలికి తట్టుకోలేక పిండిలో నీళ్ళు కలుపుకొని తాగుతుంది. దాని వల్ల ఆమెకు వాంతులు అవుతాయి. ఆ బాధకు తట్టుకోలేక మరణిస్తుంది. ఆమె శవాన్ని మున్సిపాలిటి బండిలో తరలిస్తారు. (తెలంగాణ కథలు, పుట - 422)

తెలంగాణ ప్రాంతంలోని మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రజల జీవన శైలి వ్యక్తమవుతుంది. దళిత స్త్రీలు ఆకలి బాధ తట్టుకోలేక ఎటువంటి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారో తెలుస్తుంది. ఈ ప్రాంతంలో ప్రజలకు చేసే పని తిండి పెట్టక, సమాజంలో ఆదరించే వాళ్ళు లేక పట్టణాలకు ఒంటరిగా వెళ్ళిన స్త్రీలు దిక్కుతోచని స్థితిలో అనాథ శవాలుగా మారుతున్నారనడానికి ఈ కథ ఒక ఉదాహరణ. సమాజంలో అనాథలైన స్త్రీలకు పట్టెడన్నం పెట్టకపోవడం గమనార్హం. తోటి మనిషిని ఆదరించక పోవడం ఈ కథ ద్వారా కనబడుతుంది.

ISBN No-978-93-89488-17-3

**ఊరుమ్మడి బతుకు:**

ఈ కథను 1996లో 'కాలువ మల్లయ్య' రాశారు. ఈ కథలో కల్లు అమ్మే స్త్రీ జీవితం చిత్రించబడింది. నర్సయ్య కుటుంబం తరతరాల నుండి కల్లు అమ్ముకుని బతుకుతుంది. నర్సయ్య కొడుకు బాలగౌడ్, కోడలు సరోజ. నర్సయ్య కల్లు అమ్ముతాడుగాని కల్లు తాగడు. ఏదో బలహీనత ఉన్నవాడే కల్లు తాగుతాడని నర్సయ్య నమ్ముతాడు. నర్సయ్య కోడలు సరోజ కల్లు అమ్ముతుంది. ఆమె కల్లు వంచే సమయంలో చీర కొంగు జారిపోతుంటుంది. కల్లు తాగడానికి వచ్చిన పురుషులు ఆమె వంక దొంగ చూపులు చూస్తారు. వారిలో ముకుందం అనే వ్యక్తి "సిలుకు చీర కట్టకుంటే నూలు చీర కట్టుకోపోయినావే పిల్ల" అంటాడు. అప్పుడు సరోజ అతని వైపు కోపంగా చూస్తుంది. 'నా చీర గురించి మీకెందుకు మీరేం పనికి వచ్చారో ఆ పని చేసుకుపొమ్మని' అంటుంది. 'పని చేసే వాళ్ళు మంచి చీరలు కట్టకూడదా' అని అతణ్ణి నిలదీస్తుంది. "పరాసికానికన్నందుకు బాగ కోపానికి రావద్దవేంది పిల్ల ?!" 'కల్లు బోసే పిల్లతోగాకుంటే ఎవ్వలతోని పరాశికమాడ్తరిగ' అంటాడు ముకుందం. 'గాపరాశికాలు నా దగ్గర నడవయ్, కుమ్మరోల్లు కుండలమ్ముకుంట బతుకుతుండ్రు, కాపోల్లు పంటమ్ముకుంట బతుకుతుండ్రు, సాలోల్లు బట్టలమ్ముకుంట బతుకుతుండ్రు మేం కల్లమ్ముకుంట బతుకుతున్నం కాని ఒళ్ళమ్ముకుంట బతుకతలే' అంది సరోజ. నర్సయ్య కోడలి వంక గర్వంగా చూస్తాడు. ముకుందం కుమ్మరి కులానికి చెందినవాడు. అతని భార్యను దొరల కుటుంబాల వాళ్ళు ఇదే విధంగా అవమాన పరచడం నర్సయ్యకు తెలుసు.

ఆడవాళ్ళను కల్లువంచే దగ్గరుంచడం చాలా కాలం నుంచి ఉందని, ఆడవాళ్ళు కల్లువంచుతుంటే తామెంత తాగుతున్నదీ పురుషులు మరిచిపోతారని రచయిత రాశారు. అంతేగాక ధనిక కుటుంబాలకు చెందిన పురుషులు కల్లువంచే స్త్రీతో పరాచికాలాడతారు. కొన్నిసార్లు కల్లువంచే స్త్రీలను దొరలు, పటేళ్ళు లొంగదీసుకొని అనుభవిస్తారని ఆ వాసన నేటికి సమాజంలో ఉందని రచయిత రాశారు.

"పేదోడికి మంచి పెళ్ళాముండద్దంటారా! మీ భార్యలతే పరాశికాలాడితే ఊరుకొంటారా" అని దొరలను నర్సయ్య ప్రశ్నిస్తాడు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఉద్యమాలు, పోరాటాల వల్ల సమాజంలో ఈ మార్పు వచ్చిందని రచయిత రాశారు.

ఈ కథలో బాలగౌడ్ చిన్నతనం నుంచి తన తాతమ్మతో దొరలు పరాశికాలాడడం అతని తల్లి కల్లు వంచుతుంటే దొరలు ప్రవర్తించిన తీరు చూశాడు. 'ఆడోల్లను కల్లువంచడానికి పెట్టకుంటేంది' అని తండ్రితో అంటాడు. అప్పుడు నర్సయ్య బట్టలుతికే చాకలి వాళ్ళని, వెట్టి చేసే హరిజన స్త్రీలతోను, కల్లు అమ్మే స్త్రీలను దొరలు పరాచికాలాడతారు. కొంత మంది స్త్రీలు వారి చేతిలో మానాలను పోగొట్టుకుంటున్నారని చెబుతాడు. మన ఆడోల్లను, దొరల పెండ్లాల నుంచినట్టు లోపలుంచితే మనకెళ్ళది అంటాడు. అంతేగాక పురుషులు కల్లుగీకటానికి, వ్యవసాయం పనులకు వెళతారు. ఆ సమయంలో స్త్రీలు కల్లు మండువా దగ్గర కొచ్చిన వారికి కల్లు వంచక తప్పదు. ఈ విధంగా చేయడం వల్ల కల్లు తాగడానికి వచ్చిన వారు ఎక్కువ తాగుతారు. వారి వ్యాపారం కూడా పెరుగుతుంది. ఈ కథలో కల్లు అమ్మే కుటుంబాల స్వార్థం కూడా ఉంది. తెలంగాణ ప్రాంతంలో ప్రజలు ఎంత ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారో ఈ కథ వల్ల తెలుస్తుంది. ఇక్కడ దళిత స్త్రీలు కుటుంబ పోషణ కోసం తమ శీలాన్ని కూడా పణంగా పెడుతున్నారని తెలుసుంది. ధనవంతులైన పురుషుల ఆధిపత్యానికి దళిత స్త్రీలు బలవుతున్నారు. ఈ కథలో స్త్రీ 'కల్లు అమ్మే స్త్రీ లుకు చీర కట్టుకోకూడదా?' అని పురుషుణ్ణి ప్రశ్నిస్తుంది. తనతో పరాచికాలాడిన పురుషుణ్ణి ఎదిరిస్తుంది. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే సహించేది లేదని చెబుతుంది. సమాజంలోని ధనికవర్గంలో పురుషాధిక్యాన్ని ప్రశ్నించి, దళిత స్త్రీలను కించపరిచి, వారి శీలాన్ని తృణప్రాయంగా భావించే పురుషులకు గొడ్డలి పెట్టుగా ఈ స్త్రీ నిలుస్తుంది. అన్యాయాన్ని ఎదిరంచి, సమాజం నుండి తనని తాను కాపాడుకోగల సామర్థ్యం ఉన్న స్త్రీ ఈ కథలో మనకు కనబడుతుంది

.

**ముగింపు:**

తెలంగాణ ప్రాంతంలో ధనికవర్గాలకు చెందిన పురుషుల చేతిలో తమ శీలాన్ని కోల్పోయిన శాంతమ్మ లాంటి దళిత స్త్రీలున్నారు. సమాజంలో దళిత స్త్రీలు ఏ విధమైన వివక్షకు గురవుతున్నారో 'మా ఊరి ముచ్చట్లు' కథ ద్వారా వెల్లడి అవుతుంది. 'లచ్చి' కథలో బిక్షాటన చేసే కుటుంబాల జీవనశైలి వ్యక్తమవుతుంది. సమాజంలో బిచ్చమెత్తుకునే దళిత స్త్రీ తన సౌశీల్యంతో తన భర్తను మార్చుకుని, సంసారాన్ని ఏ విధంగా నిలబెట్టుకుందో తెలుస్తుంది. దళిత స్త్రీ కుటుంబాన్ని పోషించడానికి పురుషుడికి ఏమాత్రం తీసిపోదని, చివరకు అతణ్ణి సన్మార్గంలో నడిపించడానికి చేసే ప్రయత్నంలో కష్టాలను, అపనిందలను కూడా సహించి నిలవగలదని ఈ కథ ద్వారా ప్రస్ఫుటమవుతుంది. 'గిర్నిబాయి' కథలో మహబూబ్ నగర్ జిల్లాలో పేదరికం ఏ విధంగా తాండవమాడుతుందో వ్యక్తమవుతుంది. ఆ జిల్లాలో స్త్రీకి ఆమె చేసే పని వల్ల జీవనోపాది కలగకపోవడం ఈ కథలో సారాంశం. చివరకు ఆమె అనాథ శవంగా మారుతుంది. మరొక కథ 'ఊరుమ్మడి బతుకు'. ఈ కథలో కల్లు అమ్మే స్త్రీ జీవితం చిత్రికరించబడింది. ఆమెతో పరాచికాలాడానికి ప్రయత్నించిన పురుషులను ఎదిరిస్తుంది. ఆమెకు తన వృత్తిపట్లగల గౌరవాన్ని వ్యక్తపరుస్తుంది. ఈ కథలో స్త్రీ తన పని తాను చేసుకుంటు, కుటుంబానికి అండగా నిలుస్తు, ఆత్మస్థైర్యంతో జీవిస్తుంది.

ఈ విధంగా తెలంగాణ ప్రాంతంలో దళిత స్త్రీలు సమాజంలో పురుషాధిక్య భావజాలంగల పురుషుల నుండి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకుంటు జీవనం సాగిస్తున్నారు.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. తెలంగాణ కథలు. సంకలనం, సంపాదకులు కాలువ మల్లయ్య, సదానంద్ శారద, చంద్ర, విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాదు, 2012.
2. తెలుగు కథ విభిన్న ధోరణులు. మల్లయ్య కాలువ, తెలుగు అకాడమి, హైదరాబాదు, 2012.
3. దళిత సాహిత్య సౌందర్య తత్త్వం. కొలకలూరి మధుజ్యోతి, తెలుగు అకాడమి, హైదరాబాదు, 2010.

# పురాణాలు, కావ్యాల కోణంలో స్త్రీవాదం

ప్రాచీన కాలంలో స్త్రీ స్వేచ్ఛగా, గౌరవంగా జీవించింది. పురుషులతో ఏమాత్రం తీసిపోకుండా అన్నిటా సమానంగా నిలిచింది. చరిత్ర ప్రకారం స్త్రీలు మాతృదేవతలుగా ఆరాదింపబడ్డారు. ఆదికాలంలో స్త్రీ పురుషుల మధ్య శారీరక నిర్మాణంలో ఉన్న బేధం తప్ప మరే విధమైన భేదమూ లేదు. మానవ సంస్కృతి అభివృద్ధి చెందడం మొదలైన తర్వాత స్త్రీ స్థానం క్రమంగా కుంచించుకుపోయింది.

ధర్మ శాస్త్రాలు :- ఒకనాడు వేలాడి జీవించిన మానవుడు, వ్యవసాయం చేయడం నేర్చుకుని, జీవితావసర వస్తువులను సమకూర్చే బాధ్యుడైనాడు. తన పశువులు, భూములు చూసుకుని, మురిసిపోయే ఐశ్వర్యవంతుడైన పురుషుడు, ముందుకు వచ్చి స్త్రీని వెనక్కి నెట్టివేశాడు. స్త్రీ కిమ్మనకుండా వూరుకుంది. ఇంట్లో తనకిచ్చిన స్థానాన్ని ఒప్పుకుని సంతృప్తి పడింది. ఉత్పత్తి రంగానికి దూరమై పురుషుడిపై ఆధారపడి జీవించడం నేర్చుకుంది. నియమాలు పురుషుడు ఏర్పాటు చేస్తే ఆ పద్ధతిలో ఇమిడిపోయి, అప్రధానురాలు అయిపోయింది. పిల్లలు తల్లిగా, గృహిణిగా స్త్రీ పరిధి పరిమితమైపోయింది.

ఆ విభజనలో స్త్రీ ఇంటిపని, వంటపనికి, బట్టలు ఉతకడానికి నియమితం చేయబడింది. పురుషుడు బయటపనులు చేయడం, సంపాదించడం మొదలైంది. ఆర్థిక సంబంధమైన లావాదేవీలు పురుషుడి చేతిలోకి వెళ్ళిపోయాయి. స్త్రీల మీద బాధ్యతలు ఆంక్షలు పెరిగాయి. ఆర్యుల రాకతో స్త్రీల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. శుద్ధ గణవ్యవస్థలో స్త్రీలుక ఆయుధాలు తీసుకొని యుద్ధం చేయగల్గేవారు. క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో మధ్య ఆసియాలో శకుల యందు ఇట్లాగే ఉండేది.

స్త్రీల విలువలను అతిగా దిగజార్చిన మొదటి గ్రంథం మనుధర్మ శాస్త్రం. ఇది క్రీ.పూ. 105వ సం॥లో పుష్యమిత్ర శంగుని కాలంలో రాయబడిందని తెలుస్తుంది. నేటి హిందూలాగా అమలవుతున్న మనుస్మృతి స్త్రీ లను చుట్టూ పురుష స్వాధ్యపు సంకెళ్లను వేసింది. స్త్రీ కి పురుషుడు తప్ప మరో ప్రపంచం లేకుండా చేసింది.

"పితా రక్షతి కౌమరే భర్తా రక్షతి యవ్వనే
రక్షంతి స్థవిరే పుత్రా నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి' (మనుస్మృతి)

"స్త్రీ బాల్యంలో తండ్రి ఆధీనంలో వుండాలి. యవ్వనంలో భర్త ఆధీనంలో వుండాలి. భర్త చనిపోయిన కతర్వాత కొడుకుల ఆధీనంలో వుండాలి. తప్ప స్త్రీ కి ఎప్పుడూ స్వేచ్ఛ కూడదు." స్త్రీ కేవలం తల్లుఉ కావటానికి సృష్టించబడ్డారు. ఎప్పుడూ ప్రసన్నురాలై వుండి, ఇంటిపనులు చేస్తూ, బతికి వున్నంత కాలం విధేయురాలై మెలగాలి. అదే స్త్రీ కి గౌరవం. అదే స్త్రీ ధర్మం అని మను ధర్మశాస్త్రం చెబుతుంది.

ధర్మశాస్త్రాలన్నీ స్త్రీ ని పురుషుడి దృష్టి కోణం లోనించేచూస్తాయి. పురుషుడి ఆనందం కోసం, సంతృప్తి కోసం, స్త్రీ చేయాల్సిన పనులను నిర్ధేశించాయి.

"కార్యేషు దాసీ కరణేసు మంత్రి
రూపేచలక్ష్మీ శయనేషు రంబా
భోజ్యేషు మాతా క్షమయాధరిత్రీ
షట్కర్మేయుక్తాం కుల ధర్మపత్నీ !

అని పురుషులకు సేవ చేయటం విధిగా ధర్మంగా ప్రబోధించాయి. స్త్రీ గొప్ప ఓర్పుగలదని, సహనమూర్తి అని చెబుతూ ఆమెను బానిసకన్నా హీనం చేసి చాకిరీ చేసే పనిమనిషిని చేశాయి. ఈ అన్నీ ధర్మాలను సమాజం క్రమం తప్పకుండా పాటించింది.

"పితృస్వామ్యం వివాహం ద్వారా పురుషుడికి భార్యపేరుతో ఒక నమ్మకమైన బానిసను సంపాదింఇ పెడితే, స్త్రీకి భర్తపేరుతో దుర్మార్గుడైన యజమానిని ప్రసాదించింది. పతియే ప్రత్యక్ష దైవమని సమాజం, స్త్రీ లు నమ్మే విధంగా సిద్ధాంతాలు, గ్రంధాలు తయారుచేయబడ్డాయి.

ISBN No-978-93-89488-17-3

"స్త్రీ లు ప్రవర్తించవలసిన విధనీయుని గురించి ప్రాచీన శాస్త్రకారులు ఇంకా ఈ విధముగా చెబుతారు. భర్త అనుమతి లేకుండా భార్య బయటకు వెళ్ళరాదు. త్వరత్వరగా నడువరాదు. వ్యాపారి, సన్యాసి, వృద్ధుడు, వైద్యుడుతో తప్ప పరాయివారితో మాట్లాడరాదు. నాభి కనిపించకుండా, పాదముల క్రిందకి వుండునట్లుగా చీర కట్టుకొనుట, వక్షస్థలమును కనిపించనీయరాదు, చేతిని గాని, పైటను గాని అడ్డు పెట్టకుండా బిగ్గరగా నవ్వరాదు. భర్తను, అతని బంధువులను అసహ్యించుకొనరాదు. నాట్యకత్తెల తోటి, జూదరులైన స్త్రీల తోటి, జారిణుల తోటి, భోదెగత్తెల తోటి, గారడీ స్త్రీల తోటి కలిసి వుండరాదు. భర్త అనుమతికి లోబడి మాత్రమే స్త్రీలు ప్రవర్తించాలి. అలా ప్రవర్తించని స్త్రీలు పతివ్రతలు కాదన్నారు.

పురాణాలు :- పురాణాలలో స్త్రీ జీవితం చూస్తే ఏ కొంచెమైనా విలువ గౌరవం మిగిలిపోయివుంటే అవి కూడా పోయి పూర్తిగా అనామకురాలయి పోయిందనిపిస్తుంది. పురాణ సాహిత్యం స్త్రీ వ్యక్తిత్వాన్ని పూర్తిగా తుడిచిపెట్టింది. స్త్రీ ని ఒక అలంకరణ వస్తువుగా, భోగవస్తువుగా, తల్లిగా, భక్తురాలిగా, భర్త అడుగుజాడల్లో, నడిచే గృహిణిగాఇ చిత్రీకరించింది. పురాణాలు భక్తిభావాన్నీ, విగ్రహారాధననూ, కర్మసిద్ధాంతాన్ని ప్రచారం చేసాయి. 'పాతివ్రత్యం' పేరుతో స్త్రీలను విధేయురాలిగా మలిచాయి. అటువంటి గ్రంధాలు పఠించడం ఆచారంగా, ముక్తిదాయకంగా ప్రచారం చేసారు.

చాలా మంది స్త్రీలు సాహిత్యంలో దేవతలుగా కీర్తించబడ్డారు. కాని అదే దేవతలను సాహిత్యం అతి జుగుప్సాకరంగా వణించింది. స్త్రీ శరీరంలో ప్రతి భాగాన్ని పోలికలతో, వర్ణనలతో, శృంగార భరిత సంభోధనలతో స్త్రీలు అస్సలు గౌరవించదగిన వ్యక్తులు కాదన్నట్లుగా ప్రవచించాయి.

"భారత రామాయణాదులు కూడా ఇందుకు తీసుపోలేదు." మహాభారతంలోని నారద పంచచౌడ సంవాదంలో (అనుశాసనికపర్వం) స్త్రీల గురించి స్త్రీ లకు మించిన పాపతమదుగు పదార్థము లేదు. దోషములకెల్ల స్త్రీలే మూలము – మిక్కిలి పరిచిగల వారైననూ, ధనవంతులైనను, తుల్యరూపులైనను, తమ్మనుసరించిన వాడైనను, భర్తలను లక్ష్యము చేయక అవకాశము కల్గినచో వారిని ప్రతీక్షించి వేరొక విధంగా ప్రవర్తింపజూతురు. స్త్రీలయగు ఆపద్ధణమిదియే. మేము లజ్జవిడిచి ఎట్టి పాపులనైనను సేవింతుము. స్త్రీలకు పొందరాని వాడు ఎవ్వడునూ లేదు. వారికి వయోనిశ్చయము అక్కర్లేదు. కురూపుడైననూ సరే, రూపవంతుడైననూ సరియే, పురుషుడైన జాలునని వాని ననుభవింపజూతురు. ఓ దేముని సత్తము ఇది మరియొక రహస్యము.

మహాభారతంలో కంటే రామాయణంలో స్త్రీలకు స్వేచ్ఛ కరువైందనే చెప్పాలి. క్షత్రియులకు గర్వకారణమైన …….. సీతా స్వయం వరం జరిగింది కాని, అప్పటికి సీత బాలిక ! జనకుడు శివుని విల్లు విరచిన వారికి, తన బిడ్డనిచ్చి వివాహం చేస్తానన్నాడు. కావున, విల్లు విరిచిన రామునికిచ్చి వివాహం చేసాడు. కాని సీత యొక్క యిష్టాయిష్టాలను బట్టికాదు.

రామాయణంలో స్త్రీ పాత్రలన్నీ అవమానానికి గురైనవే. సీత, కైకేయి, ఊర్మిళ, శూర్పణఖ లాంటి వారంతా పురుషాధిపత్యం కారణంగా మనోవ్యధకు, అణచివేతకు గురయ్యారు.

కావ్యాలు–ప్రబంధాలు :- స్త్రీని అంగాంగ వర్ణన చేయడంలో అత్యంత ఉత్సాహాన్ని ప్రదర్శించాయి. కథలో పాత్రల పట్ల ఔచిత్యం కన్నా శృంగారానికి ప్రాముఖ్యం పెరిగిపోయింది. శ్రీనాధునితోనే శ్రీనాధుని దగ్గరకు వచ్చే సరికి స్త్రీ ముగ్ధగా, బేలగా మారిపోయింది. ఆమె కార్యనిర్ణయ శక్తి లేనిదిగా, తండ్రి చాటు బిడ్డగా గుర్తింపబడింది. కావ్య యుగంలో కూడా స్త్రీకి పాతివ్రత్యాన్ని గురించి బోధన చేయబడుతునే ఉంది.

ప్రబంధకావ్యాలు పచ్చి శృంగారాన్ని ప్రదర్శించానికి కావ్యయుగం పునాది వేసింది. శ్రీనాధుని శృంగార నైషధ కావ్యం స్త్రీ శరీరాన్ని అందులో కామోద్రేకం కలిగించే భావాలను వర్ణించడానికే రచించబడింది. కావ్యాల్లో

పాత్రలు దేవతులైనా, మానవకాంతలైనా వారి వర్ణన మాత్రం ఒకే విధంగా సాగింది. వారు దేవతలుగానో, మనుషులుగానో  కాక కేవలం వొంపు సొంపుల శరీరంగల స్త్రీలుగానే వర్ణించబడ్డారు.

మహాభక్తుడైన పోతన రాసిన భాగవతంలో దేవతల శృంగార వర్ణనలు విశేషంగా వున్నాయి. "భాగవత శృంగారము భగవన్నిష్టియగు ప్రేమ శృంగారము భక్తిచే కలుగు దివ్యానందమూ" ప్రియుని కౌగిలింతలో ఆత్మార్పణము చేసుకొను ప్రేయసివలె భగవదైక్యోము నాందగలగడమే భక్తి భావమని భాగవతం చెబుతుంది.

"ఒక్క లతాంగి మాధవుని యుజ్జ్వల రూపము జూడ్కి
జక్కగ బట్టి హృద్గతము చేసి వెతల జనకుండ  నేత్రముల్
గ్రక్కున మూసియేన బులకంబులు గ్రమ్మగ గౌగిలించుచు
జొక్కములైన లోచవుల జొక్కచు నుండెను యోగికైవడిన్"

(భాగవతం దశమస్కందం 1065)

నన్నెచోడుని కుమార సంభభవకావ్యం అసందర్భంగా స్త్రీల శరీరాన్ని వర్ణించింది. కావ్యంలో కవి పార్వతిని దేవతగా ఆరాదిస్తూనే ఆమె శరీరాన్ని అతి జుగుప్సాకరంగా వర్ణించాడు.

"జరుకుచాగ్రంబు లొండొంటి గొత్తుదేగ
నెదురుకౌగిలింపగ ననులెట్టు గాక
కెలని కొటిగుచు, గుచటులబలివరి నొత్త
నందికేలెట కేనియునందికొనిరి"

(కుమార సంభవము, 9వ ఆశ్వాసం 173)

ఈ పద్యం పార్వతిని ఒక దేవతగా కాక సాధారణ స్త్రీగా వర్ణించినట్లు కనబడుతుంది. ఈ వర్ణన కారణంగా స్త్రీ లకు శారీరక ప్రాముఖ్యత తప్ప మరే విధమైన ప్రాముఖ్యత లేనట్లుగా కనిపిస్తోంది.  ప్రబంధ యుగానికి వచ్చే సరికి ఈ కవులంతా స్త్రీని వర్ణించవలసి వచ్చినప్పుడు ఆమె దేవతా స్వరూపిణి అయినా, రాజకాంత అయినా, కాపుపడతి అయినా, వేశ్య అయినా ఆమె అంగాగవర్ణన చేయటయే మాత్రం బేధము లేదు.

స్త్రీలపై సమాజానికి ఏ గౌరవము లేకుండా చేయడానికి ప్రబంధాలు సాధ్యమైనంత కృషి చేసాయి. ప్రంబంధ రచియితల్లో ఉన్నతుడు అల్లసాని పెద్దన, మన చరిత్రలో వరూధిని పాత్ర ద్వారా స్త్రీని శృంగార భరితంగా, అనేక భంగిమల ద్వారా వర్ణించాడు. వీటివల్ల స్త్రీల గౌరవం పడిపోయింది. స్త్రీకి శరీరం తప్ప మరొకటి లేదని వర్ణించాయి.

స్త్రీకి వర్ణించే విషయంలో ఆమె శరీర అవయవాలకి ప్రాధాన్యతనిచ్చే పదాలు, పురుషున్ని వర్ణించే సందర్భంలో అతని పరాక్రమానికి ప్రాధాన్యత నిచ్చే పదాలని కవులు ఎక్కువగా వాడటం గమనించవచ్చు. ప్రబంధాలలో నాయికలు, ఇతర స్త్రీ పాత్రలు పతివ్రతలే అయితే కొన్ని చోట్ల స్త్రీలు పతివ్రతలుగా కూడా కాకుండా కేవలం ఒక బానిసలాగా ప్రవర్తించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అంటే కేవలం స్త్రీని స్వతంత్రురాలిగా కూడా కాకుండా బానిసగా వర్ణించింది.

**ఐ.ఎల్. నాగమణి,**
లెక్చరర్, సంస్కృతం
పి.ఆర్. ప్రభుత్వ అటానమస్ కళాశాల,
కాకినాడ.
సెల్ : 9440839789

# సామాజిక మాధ్యమాలు - మహిళా సాధికారత


**షేక్ జరీనా బేగం**

**తెలుగు అధ్యాపకురాలు**

**శ్రీ దాసరి నారాయణరావు ప్రభుత్వ**

**మహిళా డిగ్రీ కళాశాల-పాలకొల్లు,**

**చరవాణి 73864 26385**

jareena2012@gmail.com


"ఒక దేశం యొక్క అభివృద్ధి ఆ దేశ మహిళలను చూసి చెప్పవచ్చు"

– జవహర్‌లాల్ నెహ్రూ

ఒక దేశం యొక్క ప్రగతిపథంలో స్త్రీలు ఎంతగా భాగస్వామ్యులవుతారో అంతగా ఆ దేశం అభివృద్ధి చెందినట్లు భావించవచ్చు. భారతదేశ జనాభాలో దాదాపు 50% మంది మహిళలు వున్నారు. ఈ ఆధునిక సమాజంలో స్త్రీలు అన్ని ఉన్నత స్థానాలను అధిరోహించారు. రాష్ట్రపతిగా, ప్రధానిగా, క్రీడాకారిణిగా, ఐ.టి. దిగ్గజంలా, అంతరిక్ష వ్యోమగామిగా ఇలా ఒకటేమిటి అవని నుంచి ఆకాశం దాకా ప్రతిరంగంలోనూ మగవారితో సమానంగా రాణిస్తున్నారు. స్త్రీలు ఈ సాధికారతను సాధించడంలో సామాజిక మాధ్యమాల పాత్ర గణనీయంగా వుంది.

రేడియో, వార్తాపత్రికలు, టెలివిజన్, వారసంచికలు, ఇంటర్నెట్ సంబంధిత వెబ్‌సైట్లు ఇవన్నీ ప్రసారమాధ్యమాల క్రిందకు వస్తాయి. సమాజాన్ని ప్రభావితం చేయడంలో ఈ ప్రసార మాధ్యమాల పాత్ర రోజురోజుకీ మారుతూ వుంది. ఒకప్పుడు రేడియో, న్యూస్‌పేపర్, ఆ తరువాతి కాలంలో టెలివిజన్, ప్రస్తుత కాలంలో సామాజి మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ మొదలగునవి సమాజాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి.

నేటి సమాజంలో స్త్రీలు వారి దైనందిన జీవితంలో సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగిస్తున్నారు. స్త్రీలు వారి సమస్యలను, ఫిర్యాదులను బహిర్గత పరచడానికీ, సమాజ మద్దతు పొందడానికీ వేదికగా వీటిని భావిస్తున్నారు. వారి సమస్య ఏదో ఒకమూల చిన్న గ్రామానికి చెందినదే అయినా దానిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన వెంటనే దేశం నలుమూలల నుంచే కాక ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు ప్రతిస్పందిస్తున్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ వారి ప్రక్కన నిలుస్తున్నారు. ఒక వ్యక్తి తనకు న్యాయస్థానంలో కాని, పోలీసుస్టేషన్‌లో కాని న్యాయం జరగలేదంటే వెంటనే సామాజిక మాధ్యమాలను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు, చట్టాలు, న్యాయస్థానాల తీర్పులు ఇలా అంశం ఏదైనా సరే సామాజిక మాధ్యమాలు చర్చావేదికలుగా నిలుస్తున్నాయి.

ఒకప్పుడు వార్త తెలియాలంటే తరువాత రోజు వార్తాపత్రిక వచ్చేంతవరకూ వేచి వుండాలి. అంతేకాక కొన్ని గ్రామాలకు వార్తాపత్రికలు వచ్చే రవాణాసౌకర్యం కూడా వుండేదికాదు. అలాంటి గ్రామాల ప్రజలు దేశ అభివృద్ధిలో సమ్మిళితం కాకుండా జీవనం సాగించేవారు. అటువంటి సమాజం నుంచి నేటి సమాజం ఎంతగా పరిణతి చెందిందో గమనిస్తే చాలా ఆశ్చర్యంగా వుంటుంది. నేడు ఏ సమాచారమైనా క్షణాల్లో ప్రపంచమంతా వ్యాపిస్తుంది.

ఈ సామాజిక మాధ్యమాలు స్త్రీలపై జరిగే అన్యాయాలను ప్రశ్నించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. దేశంలో ఏ మూలన అన్యాయం జరిగినా అది తమ ఇంట్లో తమవారికే జరిగినంతగా ప్రతిస్పందిస్తున్నారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన మైనర్ బాలిక హత్యాచారఘటన ఒక్కసారిగా దేశాన్ని కలిచివేసింది. దేశం అంతా "No means No, Men should know" "రేప్ సే ఆజాదీ" అంటూ ఏక కంఠంగా నినదించింది. ఇంతకు ముందు మహిళల సమస్యలు మహిళా సంఘాలకో లేదా మానవహక్కుల కమీషన్‌కో మాత్రమే పరిమితమై వుండేవి. కాని ఇప్పుడు ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాల ద్వారా గళం విప్పుతున్నారు, పోరాడుతున్నారు. ఢిల్లీ, నిర్భయ సామూహిక హత్యాచార ఘటనలో దేశంలోనే కాక ప్రపంచ నలుమూలల నుంచి ఆందోళనలు చెలరేగాయి. వాట్సప్, యూట్యూబ్, ట్విట్టర్‌లలో గ్రూపులుగా ఏర్పడి మహిళలపై జరిగే హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. ప్రజలలో కలిగిన ఈ సామాజిక చైతన్యం చివరకు భారత శిక్షాస్మృతిలో నిర్భయచట్టం అనే నూతన చట్టాన్ని తీసుకురాగలిగాయి.

2017 లో సామాజిక మాధ్యమాలలో "మీటూ" అనే అంశం ఎంతగా ప్రచారం పొందిందో మనందరికీ తెలుసు. లైంగిక వేధింపులకు గురికాబడిన వారు వాటిని ఎదుర్కొన్న పరిస్థితులను, అనుభవాలను పంచుకునే వేదికగా ఇది మారింది. ఈ ఉద్యమం ప్రారంభమైన వారం రోజులలోనే ఎన్నో వేలమంది స్పందించారు. కొంతమంది వారు లైంగిక వేధింపులకు గురయ్యామని చెప్పడమే కాక దానికి కారణమైన వారెందరినో కూడా బహిర్గతం చేశారు. చాలామంది ప్రముఖ సినీ నటీమణులు కూడా ఇందులో భాగస్వాములై నిర్భయంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ విధంగా ఇంట్లో తల్లిదండ్రులకు సైతం చెప్పడానికి సంకోచించే అంశాలను నేడు స్త్రీ సామాజిక మాధ్యమాలలో వుంచి సమాజానికి తన బాధను పంచుకోగలుగుతుందంటే అవి ఆమెకు ఎంతగా ధైర్యాన్ని కల్పించాయో చెప్పవచ్చు. ఇవి కేవలం ధైర్యం కల్పించడమే కాక సమాజంలో ఇంకొకరు స్త్రీలను వేధించడానికి భయపడేలా చేశాయి. ఇటీవల తెలంగాణాలో జరిగిన యువతి హత్యాచారకేసు కేవలం పది రోజుల్లోనే పరిష్కారమయ్యిందంటే సామాజిక మాధ్యమాల పాత్ర ఇందులో ఎంత వుందో గమనించవచ్చు.

స్త్రీలు విద్యాపరంగా, ఆర్థికపరంగా పురోగతి సాధించడానికి కూడా సామాజిక మాధ్యమాలు సహకరిస్తున్నాయి. యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సప్‌లలో ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా ఎంతోమంది మహిళలు స్వయం ఉపాధిని పొందుతున్నారు. అంతేకాక ఉపాధి అవకాశాల సమాచారాన్ని కూడా ఎంతో సులభంగా తెలుసుకోగలుగుతున్నారు. మహిళలు వారి వారి నేపథ్యాలను బట్టి సామాజిక మాధ్యమాలలో సముదాయాలుగా ఏర్పడి పరస్పరం సమాచారాన్ని బదిలీ చేసుకుంటున్నారు. కొంతమంది మహిళలు స్వయంగా యూట్యూబ్ ఛానళ్ళను ఏర్పాటు చేసుకొని వారి నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఉపాధిని పొందుతున్నారు.

స్త్రీల భద్రత విషయంలోను సామాజిక మాధ్యమాలు ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. మహిళలు బయటకు వెళ్ళినపుడు వారు వెళ్ళే ప్రదేశాన్ని తమవారికి వాట్సప్ ద్వారా షేర్ చేయడం మరియు ఆ ప్రదేశాన్ని G.P.R.S. ట్రాకింగ్ కు అనుసంధానం చేయడం ద్వారా ధైర్యంగా వుండగలుగుతున్నారు. ప్రస్తుత రోజులలో రక్షకదళం వారు కూడా స్త్రీల కోసం ప్రత్యేక యాప్‌లు తయారు చేయడం మరియు వాటిని సామాజిక మాధ్యమాలకు అనుసంధానం చేయడం గమనిస్తున్నాం. ఈ విధంగా స్త్రీలపై జరిగే హత్యాచారాలను అరికట్టడానికీ, ముందస్తు చర్యలు తీసుకోవడానికీ ఇవి ఎంతో సహకరిస్తున్నాయి.

ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే రెండోవైపు సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలకు ఎంత లాభం చేకూరుతుందో అంత నష్టం కూడా వాటిల్లుతుంది. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో పోస్ట్ చేసే ఫోటోలు వైరల్‌గా మారుతున్నాయి. కొంతమంది ఈ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు. వ్యక్తిగతంగా షేర్ చేసిన వీడియోలను కొంతమంది హ్యాకింగ్ ద్వారా పొంది వాటిని సామాజిక మాధ్యమాలలో పెడతామంటూ అనేకమంది మహిళలను బెదిరిస్తున్నారు. ఆ బెదిరింపులకు గురైనవారు ఎవరితో చెప్పుకోలేక చివరకు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. మనం షేర్ చేసే సమాచారం కేవలం షేర్ చేసిన వారికే వెళుతందనే భ్రమలో ఎంతోమంది ఈ హ్యాకింగ్ బారిన పడుతున్నారు. ఆన్‌లైన్ షాపింగ్, ఈ-బిజినెస్, ఆన్‌లైన్ పేమెంట్, బ్యాంకింగ్ యాప్‌లు మొదలగు వాటి వలన బ్యాంకు ఖాతా నంబర్లు కూడా హ్యాకింగ్‌కు గురై డబ్బును కోల్పోతున్నారు.

ప్రస్తుత రోజులలో బాగా ప్రచారం పొందిన టిక్-టాక్ వీడియోలు, చాటింగ్ గ్రూప్‌లు మొదలగు వాటివలన ఎంతోమంది వివాహేతర సంబంధాలకు, మోసాలకు, ఆత్మహత్యలకు గురవుతున్న ఉదంతాలనెన్నింటినో మనం చూస్తున్నాం. కాబట్టి సామాజిక మాధ్యమాలను పరిమితులు దాటి వినియోగించకూడదు.

సైబర్ నేరాల మీద ఇప్పుడు ప్రత్యేకంగా పోలీసుస్టేషన్‌లు, న్యాయ విచారణలు జరుగుతున్నందున కొంతవరకు ప్రమాదాలను అరికడుతున్నపటికీ పూర్తిగా నియంత్రించలేక

పోతున్నాం. అంతర్జాలమాయతో ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చిన యుగం మనది. కాబట్టి సామాజిక మాధ్యమాలలో మనం మన సమాచారాన్ని పంచుకునేటప్పుడు తస్మాత్ జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎందుకంటే చిన్న చిన్న తప్పిదాలకు జీవితాన్ని మూల్యంగా చెల్లించాల్సిరావచ్చు.

సాంకేతికతతో కూడిన ఏ అంశంలోనయినా మంచి, చెడు రెండూ వుంటాయి. కాని, వాటి వినియోగం తద్వారా పొందే ఫలితం మాత్రం మన నైతికతపైనే ఆధారపడి వుంటుంది.

స్త్రీ సాధికారత విషయంలో సామాజిక మాధ్యమాలు చెడుకంటే ఎక్కువగా మంచి ఫలితాలనే ఇచ్చాయి. స్త్రీలు ఈనాడు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులవడానికి ఇవి ఎంతగానో సహకరిస్తున్నాయి. ఈ సామాజిక మాధ్యమాలు మరింత భద్రతతో కూడి ముమ్ముందు ఇంకా ఎన్నో సత్ఫలితాలివ్వాలని ఆశిద్దాం.

# తెలుగునాట స్త్రీవాద కవిత్వం

డా,, జూరెడ్డి నిర్మల
తెలుగు అధ్యాపకురాలు
సెయింట్ జోసఫ్ మహిళా కళాశాల విశాఖపట్నం
చరవాణి – 7095072353

ఖడ్గ తిక్కన మనుమసిద్ధి పక్షాన నిలిచి కాటమరాజును ఎదిరించిన మహావీరుడు . ఇతడు రణరంగంలో కొంత సేపు భీకరంగా పోరాడి , తన సేనలు చెల్లాచెదురై పారిపోగా, పోరునువిరివించుకొని ఇంటి ముఖం పట్టాడు . ఇంట్లో భార్య నులక మంచం అడ్డుగా నిలిపి , దాని మీద పసుపు ముద్ద ఉంచి , ప్రక్కన నీళ్ల చెంబు పెట్టిందట . ఇదేమిటని ఖడ్గ తిక్కన అడుగగా

" పగరకు వెన్నిచ్చినచో
నగరే నిను మగతనంపు నాయకులెందున్
ముగు రాడువార మైతిమి
వగ పేటికి జలకమాడి వచ్చిన చోటన్ " అని ధైర్యాన్నీ , పౌరుషాన్నీ పసుపు పూసి చెప్పిన అతని భార్య చానమ్మ మొట్టమొదటి ఆంధ్ర కవయిత్రిగా చరిత్ర చెప్పిన సత్యం .

తాళ్ళపాక అన్నమాచార్యుల భార్యలలో ఒకరైన తాళ్ళపాక తిమ్మక్క ప్రథమాంధ్ర కవయిత్రిగా పేర్కొనదగిన నారీమణి . తరువాత శతాబ్దాలలో ఆతుకూరి మొల్ల నుండి నేటి వరకూ అనేక మంది స్త్రీలు వివిధ ప్రక్రియల్లో రచనలు చేస్తూనే ఉన్నారు .

" ముదితల్ నేర్వగరాని విద్య కలదే ముద్దార నేర్పించినన్ " అనేది ఆనాటి మాట .

" ముదితల్ సాధించగరాని కార్యం కలదే ప్రయత్నించినన్ " అనేది ఈనాటి మాట .

స్త్రీవాద కవిత్వం ;– ఆధునిక యుగంలో స్త్రీవాద కవిత్వంలో ఓణీలూ , పైటా , వంటిల్లూ , గిన్నెలూ మొదలైనవి కవాతా వస్తువులుగా కనిపిస్తున్నాయి . రేవతీదేవి,ఈశ్వరి, సావిత్రి , ఓల్గా, జయప్రభ, కాత్యాయిని విద్మహే , కొండేపూడి నిర్మల , పాటిబండ్ల రజని,మొక్కపాటి సమతి, హైమావతి , అబ్బూరి ఛాయాదేవి , హేమలత స్త్రీవాద కవయిత్రులు స్త్రీల సమస్యలపై మంచి కవితల్ని రాశారు .వీరు తమ కవితల ద్వారా సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేశారు .

స్త్రీవాద కవితలు ;– నక్సల్ బరీ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన పంచాది నిర్మలని స్ఫూర్తిగా తీసుకొని ఓల్గా గారు 1972 లో " నీలిమేఘాలు " అనే కవితలో ' అందమైన దోపిడీకి పవిత్రమైన హింసకూ . న్యాయమైన దాస్యానికీ బలై పోయిన నేను భారత స్త్రీని ' అంటూ ప్రారంభమైన ఈ కవితని ,,,,

" కానీ రేపు
నేను పవిత్రతా తల్లిని కాను

ప్రబంధ కన్యకను గాను ,

పంచదార చిలుకను గాను ,

ఫ్యాషన్ పెరేడ్ బొమ్మను కాను

పసిపాపల చంపే పాపిని కాను

పంచాది నిర్మల వారసురాలిని " అని ముగించటంలో విప్లవం , తిరుగుబాటు స్ఫురిస్తుంది .

1984 లో ' ఆంధ్రజ్యోతి ' వారపత్రికలో ' బందిపోట్లు' అనే కవిత రాసి సంచలనం కలిగించిన కవయిత్రి ' సావిత్రి ' . ఈమె రాసిన కవిత గొప్ప స్త్రీవాద కవితగా పేర్కొనదగినది .

' పాఠం ఒప్ప చెప్పకపోతే పెళ్ళి చేస్తా'నని పంతులుగారన్నప్పుడే భయమేసింది.

' ఆఫీసులో నా మొగుడున్నాడు! అవసరమొచ్చినా సెలవివ్వడ'ని అన్నయ్య అన్నప్పుడే అనుమానమేసింది.

' వాడికేం? మగమహారాజని ఆడా మగా వాగినప్పుడే అర్థమైపోయింది.

' పెళ్ళంటే పెద్దశిక్షని ' అని మొగుడంటే ' స్వేచ్ఛా భక్షకుడ'ని

మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే

మమ్మల్ని విభజించి పాలిస్తుందనీ " ఇందులో అల్పాక్షరాల్లో అనల్పార్ధ రచన ఉంది . పురుషాధిపత్యాన్ని శక్తివంతంగా ప్రదర్శిస్తూనే విశ్వాసఘాతుకులన్న భావం దాగి ఉండేలా వర్ణించారు . 1, మాతృత్వంపై మమకారం ;- మాతృత్వాన్ని కూడా రాజకీయ, ఆర్థిక అంశంగా స్త్రీవాదులు గుర్తించారు. పిల్లల పెంపకంలో సమాన భాగస్వామ్యం స్త్రీలకు ఉండాలని, పిల్లల విషయంలో నిర్ణయం తీసుకొనే హక్కు స్త్రీకే ఉండాలని చెబుతారు స్త్రీవాద కవయిత్రులు .

" ఆడతనంతో అచంచల విశ్వాసంతో " అనే కవితలో జయప్రభ గారు మాతృత్వ భావనను ఉన్నతంగా చెప్పారు .

" నా పురిటి నొప్పులు కదా

క్రొత్త సృష్టికి కారణం

నా ఆడతనమే

నాకీ రూపాన్నిచ్చింది

రక్త స్రావాన్నిచ్చింది

నన్ను తల్లిని చేసింది

గర్వంతో తలెత్తుకునేలా చేసింది "

" లేబర్ రూమ్ " కవితలో కొండేపూడి నిర్మల గారు స్త్రీ ప్రసవ సమయంలో పడే బాధను ఈ విధంగా చిత్రించారు .

" రైలు పట్టా మీద నాణెం విస్తరించిన బాధ

కలపను చెక్కుతున్న రంపం కింద

పొట్టులా ఉండ చుట్టుకున్న బాధ "

" ముల్లుకు గుచ్చి నిప్పులో కాలుస్తున్న చేప

యిలాగే ఏడుస్తుందా

మూగ జంతువువిలాగే రోధిస్తుందా " అని స్త్రీని అనాదిగా ఈ బాధను అనుభవిస్తుందని దీనికి నివారణోపాయం లేదని అంటారు .

పాటిబండ్ల రజని గారు రాసిన " అబార్షన్ స్టేట్‌మెంట్ " అనే కవితలో స్త్రీ తన సంసారాన్ని తానే చంపుకోవలసిన స్థితి రావడం దుర్భరకరమైనదని .........

" అయ్యో ! పాలింకి పోవడానికున్నట్లు మనసింకి పోవడానికి

మాత్రలుంటే ఎంత బాగుండు .. నని అంటుంది . స్త్రీలు విధి లేక భ్రూణ హత్యలను చేయించుకుంటున్నారని , వారి బాధ వర్ణాతీతమని , అటువంటి పరిస్థితి శత్రువు కూడా రాకూడదని స్త్రీల బాధను ఈ కవితలో చెప్పారు .

స్త్రీని పునరుత్పత్తి పరికరంగా భావించడాన్ని నిరసిస్తూ స్త్రీవాద కవయిత్రి విమల గారు తమ కవిత ద్వారా ప్రశ్నించారు .

" ఓ పునరుత్పత్తి పరికరమా
యుగ యుగాలుగా
నీమేథో ప్రపంచ విస్ఫోటనాన్ని
కలలు జారిపడిన చప్పుడును
ఎవరైనా విన్నారా "

2. ఇంటి పనంటే ఇంతులదే కాదు ;- ఇంటి పనికి సరైన గుర్తింపు , విలువ ఉండాలంటారు స్త్రీవాదులు. స్త్రీని వంటింటికే పరిమితం చెయ్యటం వల్ల వ్యక్తిత్వ వికాసం జరగడం లేదని గుర్తించారు . ఆర్ధికమైన స్వేచ్ఛ లేదని తెలుసుకున్నారు . తమ శ్రమకు విలువ ఉండాలని తమ శ్రమటో పురుషునికి భాగస్వామ్యం ఉండాలని స్త్రీవాదులు ధైర్యంగా అడుగుతున్నారు .

వంటింటి చాకిరితోనే తెల్లవారి పోయిన అమ్మను తలచుకొని స్త్రీవాద కవయిత్రి విమల గారు ఇలా అంటున్నారు .

" అసలు మా అమేమ నడుస్తున్న వంట గదిలా వుంటుందా
ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి
అయినా , చివరకు వంటింటి గిన్నెలన్నిటి పైనా
మా నాన్న పేరే ! " .....

ఇక్కడ వంటింటి సంస్కృతి మీద ఒంటి కాలి మీద లేచి కస్సుమన్నది స్త్రీవాదం . వంటిల్లు అన్నది ఇక్కడ ఒక సంకేతం .

" రాకాసి గద్ద ఈ వంటిల్లు
వంటింటి సంస్కృతి ; వంటింటి ముచ్చట్లు
వంటలక్కలమైన మనం
మనం ఏమైనా మన అంతిమ కర్తవ్యం
' గరిట తిప్పటం ' గా చేసిన ఈ వంటిళ్లను

ధ్వంసం చేద్దాం రండి "     .......

" రాకాసి గద్ద ఈ వంటిల్లు " అన్నప్పుడు కనిపించేది నిస్సహాయత . దాన్ని ధ్వంసం చేద్దాం అన్నప్పుడు గుర్తిచవలసింది స్త్రీలలో పేరుకు పోయిన అసంతృప్తి భారం .

పాటిబండ్ల రజని " ఉద్యోగిని ఆదివారం " అనే కవతలో ..

" అని బాధ్యతల్నీ సమానంగా పంచుకునే మనం
మన బరువు దించ్దేఉకు చేయందించరేమని నిలదీయాలి !
మన పిల్లల నుంచేనా
ఇంటి పనంటే ఇంతులది కాదని నేర్పాలి
అమ్మాయిలతో పాటు అబ్బాయికీ
అంట్లు తోమటం అలవాలు చేయాలి "

3. శారీరక స్పృహ ;– ప్రాచీనులు స్త్రీలను భోగ వస్తువుగా ఉపయోగించుకోగా , ఆధునికులు వ్యాపార వస్తువులుగా చేసి ఎలా లాభాలను మూటగట్టుకుంటున్నారో ప్రముఖ స్త్రీవాద కవయిత్రి విమల గారు " సౌందర్యాత్మక హింస " అనే కవితలో .........

" అందం పోటీయైన చోట
అందం సరుకైన చోట
అందాల వ్యాపారాన్ని ద్వేషిద్దాం
మన మనుగడను అందం అనివార్యమైన చోట
ఈ జీవితాన్ని ద్వేషిద్దాం
శ్రమ సౌందర్యాన్ని , మానవ విలువల్ని ప్రేమిద్దాం
సహజ సౌందర్యభరిత ప్రపంచాన్ని సృష్టిద్దాం " అందాల పోటీలు వ్యాపారవేత్తలకు దుర్మార్గమైన లాభసాటి మార్గమని వాటిలో పాల్గొన కూడదని పిలుపు నిచ్చారు .

4. లైంగిక వివక్ష ;– రజియా బేగం స్త్రీ విభిన్న దశలలో అనుభవించే బధలకు అద్దం పడుతూ రాసిన కవిత ఇది .

" బాల్యంలో
చిన్నపిల్లవి నీకేం తెల్సు కూర్చో అన్నారు
యవ్వనంలో
ఉడుకు రక్తం మంచీ చెడు తెలీదు కూర్చో అన్నారు
వృద్ధాప్యంలో
ముసల్దానివి ఇంకేం చేస్తావు కూర్చో అన్నారు
అవకాశం రానందుకు కోపంగా లేదు నాకు
కూర్చొని కూర్చొని బద్దకం వచ్చినందుకు బాధగా ఉంది " అని లింగ వివక్షతను తెల్పు ఈ కవితలో ఆయా దశలలో స్త్రీ స్వేచ్ఛ లేకుండా అణచి వేసినట్లు స్పష్టంగా తెలుస్తుంది . అంతే కాకుండా స్త్రీ పుట్టుక నుంచి వృద్ధాప్యం వరకు పడే బాధలను కవయిత్రి ఉన్నవి ఉన్నట్లుగా వర్ణించారు.

5. లైంగిక స్వేచ్ఛ ;– స్త్రీ మీద లైంగిక హింస నిరంతరం జరుగుతూనే ఉంది . దీన్ని సామాజిక సమస్యగా స్త్రీ వ్యక్తిత్వం మీద జరిగే దాడిగా పరిగణించారు . స్త్రీ శరీరం మీద స్త్రీకే అధికారం ఉందని స్త్రీవాదులు ప్రతిపాదించారు . వసంతకన్న భిరాన్ ' శరీరం ' అనే కవితలో లైంగిక హింస వికృత రూపాన్ని ఈ విధంగా కనిపిస్తుదని చెప్పారు .

" ఇక ఈగర్భకుహరమా
దాని సంగతే నేను మరిచాను
అదొకటుందని కూడ గుర్తు లేదు
నీ అసహజ హింసా లోభ వాంఛలకు
ఆధారాలుగా ఆహ్వానాలుగా
నీవు మలుచుకున్న ఈ పాలిండ్లు
వాటి అర్థాన్నే కోల్పోయి శూన్యమయ్యాయి "

6. లైంగిక దోపిడీ ;– లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా జయప్రభ, రజని , శ్రీమతి రజియా బేగం వంటి కవయిత్రులు పోరాడారు .

కాలు కదిపి ఇంటి బయటకు వెళ్ళిన స్త్రీలు అపరిచితులైన పురుషుల చూపులతో నిత్యం యుద్ధం చేయవలసిన పరిస్థితిని జయప్రభ గారు ' పైటను తగలెయ్యాలి ' అనే కవితలో ఇలా చెప్పారు .

" చూపులు సూదుల్లా వచ్చి
మాంసపు ముద్దలపై
విచ్చల విడిగా తిరుగుతూ వుంటాయి
ఆ చూపుల్లో ఎప్పుడూ
చొంగ కార్చే కుక్క లాంటి కుక్క ఆకలంటుంది " అని చీత్కరించి , వాటిని ఎదుర్కోవడానికి ముళ్ళు లాంటి తీక్షణతని కళ్ళకు నేర్పుతుంది . అదే విధంగా

" నన్ను అబలని చేసిన
పితృస్వామ్యపు అదృశ్యహస్తం పైట
దోపిడీ సంస్కృతి
నా వ్యక్తిత్వాన్ని శవంగా చేసి
దానిపైన కప్పిన తెల్ల దుప్పటి పైట
నేను నడిచే శవాన్ని కాకుండా ఉండాలంటే
ముందు పైటని తగలైయ్యాలి " అని స్త్రీలు సిగ్గు , బిడియం ముసుగులో పడి బానిసలుగా మారొద్దని , పురుషాధిక్య సమాజాన్ని సవాలు చేశారు .

ఈ విధంగా తెలుగు నాట స్త్రీవాద కవిత్వం ఒక ఉద్యమంలా పురుషాధిక్య వ్యవస్థపై తిరుగుబాటు చేస్తూ ప్రకటనగా వస్తున్నది .

--------

ISBN No-978-93-89488-17-3

# జయరాజు పాటలు – స్త్రీ జీవిత చిత్రీకరణ

ఎలకంటి. రవీందర్

పి. హెచ్ డి. పరిశోధక విద్యార్థి

హైదరాబాదు విశ్వవిద్యాలయం

చరవాణి: 9492044410

ravinderalakanti@gmail.com

## 1. ఉపోద్ఘాతం:

ప్రాచీన పుస్తకాలు ఈ ప్రపంచానికి పవిత్ర గ్రంథాలైతే ఆధునిక పుస్తకాలు నేటి స్త్రీ ప్రపంచానికి మార్గదర్శకాలై అద్దం పడుతున్నాయి. ఆధునిక సమాజం, ఆధునిక సాహిత్య చరిత్ర స్త్రీని సహేతుకంగా ఆలోచింపచేసి, విజ్ఞానం వైపు, సాంకేతిక, వైజ్ఞానిక రంగంవైపు నడిపిస్తున్నాయి. ఇప్పుడు స్త్రీ ఆధునిక సాహిత్యంపై అవగాహన పెంచుకుంటే అంతరిక్ష ప్రయోగశాలవైపు నడిచి, శాస్త్రవేత్త అవుతుంది. ఆధునిక తెలుగు సాహిత్యం స్త్రీ స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని తెలియజేస్తుంది. ఈ క్రమంలో **"పాట"** స్త్రీని పసిపాప నుండి జీవితం చివరి వరకు ఆమె ఎలా బతకాలో, ఎలా జీవించాలో చెబుతుంది. ఎలా బతకకూడదో కూడా చెబుతుంది. సమాన హోదా, అస్థిత్వం హక్కులు దక్కాలని, కల్పించాలని నేటి ఆధునిక సమాజం, సాహిత్యం, చరిత్ర, పాట తెలియజేస్తున్నాయి. పాట స్త్రీ సంస్కృతిని, అస్థిత్వ మూలాలను, స్త్రీ ప్రాధాన్యతను, సాధికారతను తెలియజేస్తూ ముందుకు సాగుతుంది.

## 2. రచయిత పరిచయం :

గొడిశాల జయరాజు గారిది తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ ప్రాంతానికి చెందిన మానుకోట (కొత్త జిల్లా మహబూబాబాద్ )సొంత ఊరు. తల్లి: చెన్నమ్మ తండ్రి: కిష్టయ్య జయరాజు గారి భార్య మంగమ్మ. జయరాజు గారికి ఇద్దరుకుమారులు: సాధన్, నిశాంత్. కవిగా, పాటల రచయితగా, ప్రజా వాగ్గేయకారుడూగా పేరు పొందారు. జయరాజు గారు తనదైన శైలిలో ప్రకృతి పాటల రచయితగా, దళిత సామాజిక గేయాల రూపకర్తగా, సినీగేయ రచయితగా, స్త్రీల ఆత్మగౌరవ, అస్థిత్వ పాటల రచయితగా ప్రఖ్యాతిగాంచారు. ప్రజాకవి జయరాజు గారు వృత్తి రిత్యా ప్రస్తుతం హైదరాబాదులోని సింగరేణి కాలరీస్ భవన్ లో ల్యాబ్

టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తూ, ప్రవృత్తి అయిన ప్రకృతి పాటలు, ప్రజా ఉద్యమ పాటల రచన అభిలాషను కొనసాగిస్తున్నారు.

## 3. జయరాజు రచనలు :

(A). వందనాలమ్మ ...జయరాజు పాటలు. (రచనా కాలం: 1999)

(B). జయరాజు పాటలు. (రచనా కాలం: 2005)

(C). వసంతగీతం...జయరాజు పాటలు. (రచనా కాలం: 2011)

(D). జ్ఞాపకాలు. వ్యాస సంపుటి: (రచనా కాలం: 2016)

(E). అవని Philosophy of Nature. (రచనా కాలం: 2018)

## 4. పత్ర ఉద్దేశ్యం:

ప్రజాకవి, ప్రకృతి పాటల తత్వవేత్త జయరాజు గారు ప్రకృతిపైన, ప్రకృతి వనరులపైన పాటలను రాశారు. అదేవిధంగా వివిధ రకాల సామాజిక సిద్ధాంతాలకు, వాదాలకు సంబంధించిన పాటలను సాంఘీక, ఆర్థిక, రాజకీయ, చరిత్ర, సాహిత్య, సాంస్కృతిక కోణంలో విశ్లేషణ చేశారు. ఆయా అంశాల గురించి రచించిన పాటల విశ్లేషణలోకవి స్త్రీకి సంబంధించిన అనేక పాటలను రాశారు. పత్ర నిడివి దృష్ట్యా అనేక స్త్రీల పాటలలో కొన్నింటిని మాత్రమే ఇక్కడ తీసుకుని అందులో స్త్రీ జీవన విధానాన్ని, వారి బతుకు చిత్రాలను జయరాజు గారు తన పాటలలో ఏవిధంగా చిత్రీకరించారో తెలియజేయడమే ఈ పత్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## 5. పత్ర సంక్షిప్తి :

ఆధునిక సాహిత్యం, పాట మార్పును కోరుకుంటున్నాయి. మార్పు కోరని బతుకు ఆదిమానవుని జీవన విధానం వంటిదని ఆధునిక సాహిత్య విమర్శకుల అభిప్రాయం. ఆధునిక సాహిత్యం, బతుకు జీవన చిత్రణ రెండూ సమాజం నుండి పుట్టాయి ప్రాచీన సాహిత్యంలో, సమాజంలో స్త్రీ అన్నిచోట్లా భావవ్యక్తీకరణ స్వాతంత్ర్యంను స్వేచ్ఛను, అస్థిత్వాన్ని కోల్పోయింది. ఆధునిక సాహిత్యంలో, సమాజంలో స్త్రీ వాటిని అన్ని రంగాల్లో సమూలంగా పొందాలని కోరుకుంటుంది. కాబట్టినేటి ఆధునిక కాల పరిస్థితుల దృష్ట్యాస్త్రీ అన్ని రంగాల్లోప్రవేశించాలని కోరుతూ, దానికి పితృస్వామ్య వ్యవస్థసహకారం ఉండాలని మరియు నైతిక బాధ్యత వహించాలని చెప్తూ స్త్రీకి జయరాజు గారి పాటలు పునర్బలనాన్నిస్తూ, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్యాన్ని కలుగజేస్తున్నాయి.

ISBN No-978-93-89488-17-3

## 6. జయరాజు పాటలు – స్త్రీ సామాజిక జీవణ చిత్రీకరణ :

జయరాజు గారి పాటల రచనలలో స్త్రీ యొక్క వాత్సల్యాన్ని తెలియజేస్తూ రాసిన పాటలలో గొప్ప విశిష్టతను సంతరించుకున్న పాట " **చెల్లెలా" అనే పాట.** ఈ పాట స్త్రీ శ్రమకు, ఆత్మగౌరవానికి, అస్థిత్వానికి విలువ కడుతుంది. దీనిలో స్త్రీకి ఉండే ఓపికను, శక్తిని, సామర్థ్యాలను గురించి మన కళ్ళకు కట్టినట్లుగా చిత్రీకరించారు. ఆధునిక స్త్రీ ఎదిగిన విధానాన్ని, ఇంకా స్త్రీ జాతి ఎదగ వలసిన అవసరాన్ని గురించి తెలియజేస్తున్నారు. చెల్లెలా నువ్వు చెయ్యలేని పనంటు లేదమ్మ తల్లిరో నువ్వు సేవ తీర్చనిదే మానవాళికి నీడేదమ్మ నింగికన్నా గొప్పది నీ మది నేలకన్న ఓపిక నీది పురిటి నొప్పుల గురుతువు నీవు పుడమికి ఆనవాలు నీవు ప్రేమకె పుట్టి నిల్లువు నీవు త్యాగాలకు తల్లిని నీవుమలినమంతా కడిగింది నీవు మల్లెపువ్వుగ చేసిందినీవు బండబారిన మనిషినైన వెన్నపూసగ మలిచింది నీవు నాగేటి చాల్లల్లో నీవు చేనేత బట్టల్లో నీవు ప్రాజెక్టులు కట్టింది నీవు పొదుపును కనిపెట్టింది నీవు తెల్లకోటు డాక్టరువు నీవు నల్లకోటు లాయరువు నీవు లాలించే తల్లివి నీవు పాలించే నేతేవు నీవు సముద్రాన నావవు నీవు అంతరిక్ష నౌకవు నీవు బార్డర్ లో సైన్యం నీవు దళములో దళపతి నీవు అంటూ స్త్రీ దేశాన్ని కాపాడేందుకు నేడు దేశ సరిహద్దుల్లో దేశ రక్షణకై కాపలా ఉంటూ, ప్రపంచ దేశాల శత్రు సైన్యంతో పోరాడే వీర నారివి నువ్వు అంటూ స్త్రీ యొక్క స్త్రీ శక్తిని చాటుతూ ఇలాంటి అనేక పాటలతో మానవ సమాజానికి చైతన్యాన్ని కల్పించారు జయరాజు గారు.

## 6.1 ఆర్థికంగావెనకబడిన స్త్రీ జాతుల వెతలను తెలియజేస్తున్న జయరాజు పాట:

ఇల్లిల్లుతిరిగేటి పనిపిల్లలం ఇల్లువాకిల్లులేని కూలి పిల్లలం.. అయ్య... పల్లెంలో గంటెలం పాసిపోయిన బువ్వలం పనంత తీరినంక మూలనుండె చీపురులం చీకట్లో వెలుగుతున్న దీపమౌతము ... అయ్య ... పొద్దున్నె వాకిట్లో ముగ్గులౌతము ఎర్రెర్ర బుగ్గలాకు నిగ్గులౌతము ఏడిస్తే పిల్లగాండ్లతల్లులౌతము పట్టుపరుపుల్లో చలె మల్లెలౌతము ... అయ్య ...పుడుకుంటె కాళ్ళకాడి దిండులౌతము ఇల్లంత శుద్ధిచేసే మస్సిగుడ్డలం ఇల్లాలుబైటుంటె ముట్టుగుడ ఎర్రంగ బుర్రంగుంటె ఏడిపిస్తరు ... అయ్య ... ఏదేదో ఇంగిలీసు మాటలంటరు ఆడోళ్ళు ఊరుకెల్తే పాణగండము మొగోళ్ళ చేతులల్లో నలిగి పోతము. అంటూ పేద, మధ్య తరగతి స్త్రీల బతుకు చిత్రాలను ఆవిష్కరిస్తున్న పాట.

**ఆర్థికంగాఉన్నత వర్గానికిచెందిన స్త్రీల మనస్తత్వాలను ఆవిష్కరిస్తున్న సందర్భం.**

మా ఇంటి దొరసాణి చాల మంచిది ... అయ్య ... నోరు తెరిసిందంటె మున్సిపాలిటి తెల్లాని పాత బట్ట దానమివ్వదు నల్లాని కాకికైన చెయ్యి దులపదు దొరవారి బిడ్డ మస్తు క్లాసు గుంటది ... అయ్య ... టీనేజి పొల్లగాండ్ల వెంటపడతది చెప్పింది చెయ్యకుంటె గోసపెడతది నక్లెసు పోయెనాని కేసు పెడతది మైకుల్లో పెద్ద పెద్ద లెక్చరిస్తరు ... అయ్య ... వాటంగ పొద్దుమాపు సావగొడతరు తినంగ మిగిలిందన్న తిననివ్వరు తొడగంగ చినిగిందన్న తొడగనివ్వరు పాలల్లో నీళ్ళలాగ కలిసిపోతము ... అయ్య ... పాడైన బతుకు నుండి బైట పడతము పంజెసెటోళ్ళమంత ఏకమౌతము కూకుండి తినేటోల్ల కూలగొడతము. అంటూ స్త్రీ శ్రమ శక్తి పై పెత్తనం చేసే పితృస్వామ్య వ్యవస్థను, రాజకీయంగా దళిత కులాలకు చెందిన స్త్రీల, అగ్రవర్ణ పేదల, అణచివేయబడ్డ స్త్రీ జాతుల యొక్క ఆత్మగౌరవ నినాదాన్ని పై పాట ద్వారా కవి వ్యక్తపరిచారు.

## 7. ముగింపు :

ఈ విధంగా స్త్రీ అస్థిత్వం గురించి, వారి హక్కుల సాధికారత గురించి, వారి పోరాట విముక్తి గురించి జయరాజు గారు అనేక పాటలు రాశారు. స్త్రీ విద్యా చైతన్యం పొందాలని, ఉద్యోగ అవకాశాల్లో, శాస్త్రీయ పరిశోధనల్లో స్త్రీలు ముందుకు రావాలని స్త్రీ అభ్యుదయం వైపు నడవాలని అనేక పాటలు రాశారు. ప్రజావాగ్గేయకారుడుగా తన కలాన్ని, గళాన్ని విప్లవ ఉద్యమాలలో భాగస్వామ్యం చేస్తూ తన పాటల రచనలతో ముందుకెల్తున్నారు. సమాజంలో సగభాగమైన స్త్రీ అస్థిత్వాన్ని, వారి మూలాలను కాపాడే ఉద్యమ కర్తగా, స్త్రీ సాహిత్య, సామాజిక చరిత్రను సమాజానికి అందించే సాహితీ వేత్తగా, కవిగా జయరాజుగారు ప్రజా ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ తన ఆట, పాటలతో స్త్రీ సమాజాన్ని, ఎప్పటికప్పుడు జాగృతం చేస్తున్నారు. సమాజంలో అన్ని రంగాల్లో స్త్రీకి సమానత్వం రావాలని తన రచనల ద్వారా స్త్రీ అస్థిత్వాన్ని తెలిజేస్తున్నారు. మానవునిలో సమతా భావం పెంచి ఈ చరిత్రలో, సమాజంలో, సాహిత్యంలో స్త్రీ జాతికి సముచిత స్థానం కల్పించాలని జయరాజు గారు తన పాటల ద్వారా తెలియజేస్తున్నారు.

# స్త్రీవాద కవిత్వం - సాంఘిక వివక్షత

**పోతుల శివాజీ**
**పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ**
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**
**రాజమహేంద్రవరం- 533 296**
**తూ॥గో॥జిల్లా, ఆంధ్ర ప్రదేశ్**
**చరవాణి : 77299 03035**

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః"

ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో, గౌరవింపబడతారో అక్కడ దేవతలుసంచరిస్తారని పెద్దలు ఆదిమ కాలం నుండి చెబుతున్నా, అవి పురాణాలలో, వేదాలలో, కావ్యాలలో మాత్రమే జరుగుతున్నాయి కానీ, నిజజీవితంలో అందుకు పూర్తి విరుద్ధంగా పురుషాహంకార చక్రంలో పడి నలిగిపోతూ, అణచివేతకు గురవుతూ అల్లాడిపోయింది ఈ స్త్రీజాతి. ఈ సృష్టిలో జీవరాశులన్నిటి కంటే మనుష్యుడే మేధావి. తన చుట్టూ ఉన్న ప్రకృతిలోని వనరులను స్వార్థపూరితంగా ఉపయోగించుకుంటున్నట్టుగానే మానవజాతిలో, సమానఅధికారం కలిగిన స్త్రీని, కూడా తన స్వార్థానికి ఉపయోగించుకుంటున్నాడు. అనాది కాలం నుండి స్త్రీ పురుషుల పై ఆధారపడి జీవించేలా, అబలగా, ఆటబొమ్మగా, శృంగారకాంక్ష తీర్చుకొనే వస్తువుగా, పనిచేసే యంత్రంలా, కట్టడిచేసి తనచెప్పుచేతల్లో పెట్టుకోవడం లాంటి దుస్థితి కలిగింది.

ఈ సమాజంలో స్త్రీని, పురుషుడు స్వేచ్ఛగా బ్రతకనివ్వడం లేదు. తన స్వార్థానికి బలిచేస్తూనే ఉన్నాడు. ఒకస్త్రీ, పురుషుడి దగ్గర ఏ సమయంలో ఎలా ఉండాలో కూడా నిర్ణయించేవాడు అంటే అతిశయోక్తి కాదు. 'కార్యేషు దాసి' తనకు సేవ చేసేటప్పుడు దాసి లాగా అంటే బానిసగా ఉండాలని, 'కరణేషుమంత్రి' రాజ్యాధికారం పురుషుడిదేనని, స్త్రీ కేవలం మంత్రి లాగా సలహాలు సూచనలు ఇవ్వడానికి మాత్రమేనని, అది కూడా తనకు నచ్చితేనే స్వీకరించేలా ప్రవర్తించేవాడు. 'భోజ్యేషుమాతా' భోజనం చేసేటప్పుడు తల్లిలాగా ఉండాలంటాడు. ఇక్కడ తల్లి అంటే అది పెద్ద పాత్రని కాదు, తినే విషయంలో తల్లి తన పిల్లలకు ముందు పెట్టి మిగిలినది తింటుంది. ఆ విధంగా పురుషుడికి ముందు పెట్టి మిగిలితే తాను తినాలి అనే కఠిన నిర్ణయమది. 'శయనేషురంభ' పురుషుడు ముఖ్యంగా స్త్రీని శృంగార కాంక్ష తీర్చుకునే వస్తువుగా మాత్రమే పరిగణించాడు. ఈ శృంగార విషయంలో స్త్రీకి కించిత్తయిన స్వేచ్ఛ నీయలేదు. పడక గదిలో వేశ్యలా తన తుచ్ఛమైన కోరికలు తీర్చుకునే విధంగా స్త్రీకి కొన్ని కట్టుబాట్లు, నియమాలు పెట్టాడు. ఈ విధంగా ఆనాటి కాలం నుండి అనేక పాత్రలు నిర్వహిస్తూ, అనేక విధాల పీడింపబడినది.

నేటి కాలంలో స్త్రీ విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం మొదలైన అన్ని రంగాలలో కూడా తన ఉనికిని చాటుకుంటున్నప్పటికీ, పురుషులతో సమానంగా స్వేచ్ఛగా జీవించలేక పోయిందనేది జగమెరిగిన సత్యం. 20వ శతాబ్దంలో, ఆధునిక యుగంలో కూడా స్త్రీ లింగ వివక్షకు గురికావడం, లైంగికంగా వేధించడం, అణచివేత ధోరణిలో పీడించబడటం వంటి సమస్యలపై ప్రశ్నించడం ప్రారంభించింది. తన అస్తిత్వాన్నినిలబెట్టుకోవడంకోసం పూర్తిస్థాయి గొంతుకతో పోరాటాలు చేసింది. తమ హక్కుల కోసం సమాజాన్ని నిలదీసింది. తమకు జరుగుతున్న అన్యాయాలపై ప్రపంచమంతా వినిపించేలా గళం విప్పారు, కలం పట్టి ముందుకు సాగారు.

**స్త్రీవాద చారిత్రక నేపథ్యం:** 1789లో ఫ్రెంచ్ విప్లవం ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం అనే నినాదాలు ప్రచారంలోకి వచ్చాయి.ఆనాటికే ఫ్రాన్స్‌లోని మహిళలు తమ హక్కుల పోరాటం ప్రారంభించారు.

- 1870లో రష్యన్ విప్లవం వ్యక్తి స్వాతంత్ర్యాన్ని చర్చిస్తున్నప్పుడు స్త్రీ విముక్తికి ప్రాధాన్యం ఇచ్చింది.
- 1889లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో స్త్రీ పురుషుల సమాన హక్కుల ప్రస్తావన జరిగింది.

- 1911 నాటి చైనా విప్లవంలో స్త్రీలు కార్మిక పోరాటాల్లో పాల్గొన్నారు.
- అమెరికాలో 1841 లోనే ఫ్యాక్టరీలో పనిచేసే స్త్రీలు, తాము సామూహికంగా కార్యక్రమాలు చేపట్టాలని గుర్తించారు. 1966 వరకు అక్కడ స్త్రీజాతి సంస్థ ఏర్పడలేదు. 1966 తర్వాత స్త్రీల విముక్తి బృందాలు ఏర్పడ్డాయి. ఇంటి చాకిరీకి జీతం ఉండాలనే నినాదం కూడా 1970 తర్వాత అమెరికాలో ఉద్యమ రూపం దాల్చింది.

ఓటు హక్కు, విద్యా హక్కు, ఎన్నికల్లో పోటీ చేసే హక్కు, వీటన్నింటినీ ప్రపంచ స్త్రీలు పోరాటాల ద్వారానే సాధించారు. ఈ విధంగా స్త్రీవాద ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల పోరాటంగా ప్రారంభమైనప్పటికీ, సాహిత్యంలో విశిష్టంగా ప్రతిధ్వనించింది. తెలుగులో స్త్రీవాద సాహిత్య ఉద్యమం 1970 లో ప్రారంభమై ఒక బలమైన ధోరణి గా వేళ్ళూనుకుంది.

**స్త్రీవాద నిర్వచనం:** "సమాజంలోనూ, కుటుంబంలోనూ, పనిలోనూ స్త్రీలు గురవుతున్న అణచివేత, దోపిడీకి సంబంధించిన అవగాహన కలిగి ఉండి ఈ పరిస్థితులు మార్చడానికి స్త్రీలు పురుషులు చేపట్టే చైతన్యవంతమైన కార్యక్రమం" అంటూ, స్త్రీ వాదాన్ని 'ఫెమినిస్టు స్టడీ సర్కిల్' వారు నిర్వచించడం జరిగింది.

"ఫెమినిజం స్త్రీ పురుష సమానత్వాన్ని కాంక్షిస్తున్నదే గాని స్త్రీలని, పురుషులని విడదీయదు. ఇవాళ అన్ని రంగాల్లోనూ స్త్రీ, పురుషుల మధ్య ఉన్నవి ప్రధానంగా అధికారి బానిసల సంబంధాలే. ఈ తత్వాన్ని ఫెమినిజం ప్రశ్నిస్తుంది. సరిచేస్తుంది. సామాజికంగా, ఆర్థికంగా, లైంగికంగా స్త్రీలను దోపిడీ నుండి విముక్తి చేసే రాజకీయ సిద్ధాంతమే ఫెమినిజం అని జయప్రభ గారు చెప్పుకొచ్చారు.

"ఇది పురుష పీడన సమాజం. ఆధిక్యతను కొంతకాలం పాటు భరించవచ్చు కానీ పీడనను ఎన్నాళ్లని భరిస్తారు. తమకు జరిగే అన్యాయాలకు, అక్రమాలకు, పీడనకు వ్యతిరేకంగా ఆధునిక స్త్రీ తిరుగుబాటు చేస్తుంది. ఆ తిరుగుబాటులో భాగంగానే నేటి స్త్రీవాద కవిత్వాన్ని పరిగణించాలని సోదుం జయరాంగారు హితవు పలికారు.

"ఫెమినిస్టు స్టడీ సర్కిల్" వారు చెప్పినట్టు స్త్రీల కోసం స్త్రీ, పురుషులు చేపట్టే చైతన్యవంతమైన కార్యక్రమం స్త్రీవాదం అనుటలో ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. ఎందుకంటే స్త్రీలు అణచివేతకు, దోపిడీకి కారణం పురుషులే కదా మరి, అలాంటి వారు స్త్రీల అభ్యున్నతి కోసం పాటుపడతారా అనే ప్రశ్న లేవనెత్తినప్పుడు, అవుననే చెప్పవచ్చు. కానీ "స్త్రీల సమస్యలను పురుషులు ముందుకు తీసుకొచ్చినప్పుడు అది మార్గం మాత్రమే అవుతుంది. అదే స్త్రీలే స్వేచ్ఛ కోసం స్వయంగా పోరాడితే గమ్యం అవుతుంది".

తెలుగు సాహిత్యంలో స్త్రీ జనోద్ధరణకు మొట్టమొదట దీక్షా కంకణం కట్టుకున్న మహోన్నత మూర్తి కందుకూరి వీరేశలింగం. వీరు స్త్రీ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేకంగా స్త్రీల కోసం పత్రికలు స్థాపించారు. వీరు రాసిన 'సత్యవతి చరిత్ర' నవలలో స్త్రీ విద్య ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. వితంతు పునర్వివాహం, స్త్రీ విద్య, బాల్యవివాహాలు మొదలైన అనేక విషయాలపై ధ్వజమెత్తారు. స్త్రీల కోసం వీరు చేసిన సేవ అనితర సాధ్యమైనది. "స్త్రీలను పురుషులతో సమానంగా గౌరవించునంత కాలమును మన దేశమెంతోయున్నత స్థితి యందే యుండునది. అట్లు గౌరవించుటమాని, విద్య చెప్పించుటవదిలి వారిని దాసీజనులవలెజూడ మొదలుపెట్టిన తరువాతనే మన దేశమునకిట్టి దౌర్భాగ్యమైన దశ ఆరంభమైనది"అని కందుకూరివారు వాపోయారు.

కందుకూరి వారి తర్వాత గురజాడ, కట్టమంచి, నారాయణ మూర్తి, అబ్బూరి, శ్రీశ్రీ, చలం, నారాయణబాబు, తిలక్, దాశరధి, పట్టాభి, పుట్టపర్తి, కె.వి.రమణారెడ్డి, మొదలైన కవులందరూ తమ రచనల్లో స్త్రీల సమస్యలకు, వారికి జరుగుతున్న అన్యాయాలను నిరసించినప్పటికీ, స్త్రీలకు కావాల్సిన స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం మాత్రం కలుగలేదు. స్త్రీలే స్వయంగా వారి సమస్యల గాఢతను, వివక్షతను, జరిగిన అన్యాయంను, జరగాల్సిన న్యాయం గురించి ప్రపంచమంతా తెలిసేలా వారి ఉనికిని స్థిరపరచుకునేందుకు కవిత్వం రాసారు. తెలుగులో శ్రీమతి కొండేపూడి నిర్మల, రేవతీదేవి, పాటిబండ్ల రజని, విమల, సావిత్రి,

ISBN No-978-93-89488-17-3

మందరపు హైమావతి, జయప్రభ, వోల్గా మొదలైన స్త్రీవాద రచయిత్రులందరూ స్త్రీలకి జరిగిన అన్యాయాలను, ఎదురైన సమస్యలను కళ్లకు కట్టినట్లు రచనలు చేశారు.

"నొసళ్ళ మీద – పురుష చేతిరాతల గుర్తులు
ఏ ఎరైజర్లు, రిమూవర్లు తుడవలేని
తరతరాల శాసనాలు
ఒక నువ్వేన ఇంకెవ్వరూ తుడవలేరు
మళ్ళ మనమే
మన చరిత్రను తిరగరాద్దాం" – అంటూ శిలాలోలితగారు, గురజాడ పలికిన "ఆధునిక మహిళలు భారతదేశ చరిత్రను తిరగరాస్తారు." అన్నమాటలు ఈనాడు నిజం చేస్తున్నారు.

"నేనమ్మలో ఉన్నప్పుడు
నేను కావాలని అమ్మ కోరుకుంటున్నట్లు
నాన్నకు తెలియగానే
ఈడ్చి చెంప పగలగొట్టిననాన్నదెబ్బకి
నేనెవరో నాకు తెలిసింది.
నేనొక స్త్రీని,
నేనొక నిషిద్ధ జీవిని,
మొన్నటిదాకా నా నవ్వు నిషిద్ధం
నిన్న నా చదువు నిషిద్ధం
నేడు నా బ్రతుకు కూడా నిషిద్ధమే". – అంటూ శ్రీమతి గారు, స్త్రీగా పుట్టడమే శాపమని భావించేలా ఈ పితృస్వామ్య వ్యవస్థ చేస్తుంది కనుక తమ ఉనికే నిషిద్ధమని, స్త్రీ వివక్షతకు గురవుతుందని తెలియజేశారు.

"లేబర్ రూమ్‌లో అడుగుపెడితే చాలు,
మీరంతా చెబుతున్న తెల్లచీర మల్లెపూలు పాల గ్లాసు వరసల్లో
పరాధీనత బానిస కన్నీరు ద్వీపాంతర వాసం
కాళ్లనలా ఎడం చేసి దీనంగా హీనంగా నీచాతి నీచంగా
ఒక హింసాతల పరాకాష్ట కోసం ఎదురుచూడ్డమంటే
రైలు పట్టాల మీద నాణెం విస్తరించిన బాధ." – అంటూ కొండేపూడి నిర్మల మాతృత్వ భావన గురించి, పితృస్వామ్య వ్యవస్థ కల్పించిన అలౌకిక భావనను ఆదర్శీకరణను ఖండించారు. మాతృత్వంలోని ఆనందాన్ని అంగీకరిస్తూనే, దాని వెనుక ఇమిడి ఉన్న శరీర హింసను, స్త్రీల నిర్ణయాలతో, అభిప్రాయాలతో ప్రమేయం లేని మాతృత్వ స్థితిని అద్భుతంగా వర్ణించారు.

పాఠం ఒప్పుచెప్పకపోతే పెళ్లి చేస్తానని
పంతులుగారన్నప్పుడే భయం వేసింది
ఆఫీసులో నా మొగుడున్నాడు
అవసరమొచ్చిన సెలవివ్వడని
అన్నయ్య అన్నప్పుడే అనుమానం వేసింది
'వాడికేం మగ మహారాజని'

ఆడా మగా వాగినప్పుడే అర్థమైపోయింది

'పెళ్లంటే పెద్ద శిక్ష'అని

మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని

మనం పాలిచ్చి పెంచిన జనంలో సగమే

మమ్మల్ని విభజించి పాలిస్తోందని" – అంటూ సావిత్రి గారు "బందిపోట్లు" కవితలో పితృస్వామ్య వ్యవస్థలోని అణచివేత విశ్వరూపం దాల్చిందని, వివాహ వ్యవస్థలోనే "పెళ్లి" అనే రెండక్షరాల మాట "శిక్ష" లాగా ఎలా పరిణమిస్తోందో చాలా ఆవేదనతో వివరించారు.

మా అమ్మ మా అమ్మమ్మ
ఇంట్లో అమ్మలంతా ఇక్కడ స్త్రీలయ్యారట .....
భయం, భయంగా, నిశ్శబ్దంగా, నిరాశగా
మా అమ్మొక ప్రేతంలా తేలుతూ ఉంటుందిక్కడ
అసలు మా అమ్మే నడుస్తున్న వంటగదిలా ఉంటుంది ......
ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి
అయినా, చివరకు వంటింటి గిన్నెలన్నిటిపైనా
మా నాన్న పేరే" – అంటూ విమల "వంటిల్లు" అనే కవితలో స్త్రీ కుటుంబ వ్యవస్థలో కనీకనిపించని అణచివేత, దౌర్జన్యం, స్త్రీ అస్తిత్వాన్ని నిర్మూలించే వైనం, ఇంటి చాకిరీతో ఎలా జీవనం సాగిస్తున్నదో, పురుష అధికారంలో వంటింటి బానిసగా ఎలా పరిమితం అయిందో స్పష్టంగా తెలియజేశారు.

**ముగింపు :** అనేకమంది రచయిత్రులు ఈసమాజంలో స్త్రీ ఎన్ని రకాల వివక్షతలకు గురవుతుందో, ఎలా పీడింప బడుతూందో, ఆయా రచనల్లో కోకొల్లలుగా వివరించినప్పటికి స్త్రీకి పూర్తిస్వేచ్ఛ, సమానత్వం, అధికారం, గౌరవం రాలేదని మనం గమనించవచ్చు. ఇక్కడ పురుషులందరూ ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏదేమైనా స్త్రీకి స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం, ప పూర్తిస్థాయిలో రావాలంటే "పురుషుల్లో మార్పు రావాలి, స్త్రీలలో పూర్తి చైతన్యం రావాలి".

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగులో కవిత్వ ఉద్యమాలు – తెలుగు అకాడమి.
2. సమగ్రాంధ్ర సాహిత్యం – ఆరుద్ర.
3. సాహిత్య విమర్శ సిద్ధాంతాలు – వెలమల సిమ్మన్న.

# తెలుగు ప్రసారమాధ్యమాలలో మహిళాసాధికారిత మందగమనం

పూషడపు.సుబ్బారావు తెలుగు అధ్యాపకుడు,
ప్రభుత్వ జూనియర్ కళాశాల,అవనిగడ్డ,కృష్ణాజిల్లా
సెల్ : 8106262243
E-Mail: balasubbarao81@gmail.com

ఆకాశంలో సగం వారేనని, భూమి అంటే స్త్రీ స్వరూపమేనని ఊదరగొట్టే మనం అధికార బదలాయింపుల్లో మాత్రం ఆడవారికి అడ్డాకు, మగవారికి మొగలిరేకు చందాన ప్రవర్తిస్తున్నాం. ఈ దేశంలో శృతి ఆర్తిగా పాడుతున్న రోజుల్లోనే ఋషిగణంతోపాటు బ్రహ్మవాదినులూ గొంతు కలిపారు. ప్రతి తరంలోనూ అడపా, దడపా మహిళల రాతపోతలు, అధికార భాగస్వామ్యాలు కనిపిస్తున్నా, స్థూలంగా పురుషాధిక్య సమాజంగా ఇక్కడి వ్యవస్థ పోతబొయ్యబడిపోయింది. మనస్సు పెట్టి చదవాలేగానీ మన పూర్వకవయిత్రుల రచనలన్నింటిలోనూ స్త్రీవాదం, అస్తిత్వాన్ని కాపాడుకోవాలన్న తపన కనిపిస్తాయి.

తెలుగునాట నవయుగ వైతాళికులు అవతరించిన తరువాత మహిళా చేతన క్రొత్తపుంతలు తొక్కింది. మహిళల కోసమే ప్రత్యేకంగా సాహిత్యం పుట్టింది. పురషపుంగవులతోనే అలంకరించబడుతున్న సాహితీగద్దెలపై మెల్లగా విదుషీమణులు తళుకులీనడం ప్రారంభమైంది. ముద్రణ ఊపందుకున్నాక, పత్రికలు పురుడుపోసుకున్నాక రచయిత్రులకూ కొన్ని పుటలు కేటాయించవలసిన అగత్యం, అవసరం ఏర్పడింది. ఇలా చాలా ఏండ్లు గడిచాయి. కాలానుగుణంగా వస్తున్న మార్పులతో మహిళలకు సౌకర్యాలతోపాటు సమస్యలూ ఎక్కువయ్యాయి. భారత రాజ్యాంగం వెన్నుదన్నుగా ప్రగతిశీల భావాలు గల నారీమణులంతా తమ, తమ సామర్థ్యాలను అన్ని రంగాలలోనూ కనబరిచే అవకాశాలు పుష్కలమయ్యాయి. ఇది సహజంగానే సంప్రదాయ సమాజాన్ని కుదుపులకు గురిచేసింది. సహృదయులను ఆలోచింపచేసే రీతిగా, నూతన ప్రపంచాన్ని నిర్మించేదిశగా మహిళాశక్తిని పూర్తిగా వినియోగించుకోవాలని నచ్చచెప్పే నూతనపంథా ఒకటి బయలుదేరింది. దానికి ప్రసారమాధ్యమాలు వేదికలయ్యాయి.

చెవికన్నా కన్ను శక్తివంతమైంది. అందునా చదవడం కన్నా దృశ్యం మరింత ప్రతిభాశీలమైనది. ఆకాశవాణితో ప్రారంభమై ప్రస్తుత ప్రసార మాధ్యమాలన్నీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అర్ధమాత్రకాలంలో 6, 7 లోకాలను చుట్టి వస్తున్నాయి. పత్రికావిభాగం ఎంతో విస్తృతమైంది.

ISBN No-978-93-89488-17-3 

**దినపత్రికలు:** ప్రస్తుతం ప్రతి తెలుగు దినపత్రిక స్త్రీ చైతన్యం కోసం, అభ్యుదయం కోసం ఒక శీర్షికను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. ఆంధ్రప్రభ - "ప్రమదావనం" పేరుతో శ్రీమతి మాలతీచందూర్ గారితో నిర్వహించిన శీర్షిక గిన్నీస్ రికార్డును సొంతం చేసుకున్నది. నేడు "మహిళ" పేరుతో ఆ పత్రిక శీర్షిక నిర్వహిస్తున్నది. ఆంధ్రభూమి - స్త్రీదర్శిని/వార్త-చెలి/ఆంధ్రజ్యోతి మునుపు "ఇల్లాలి ముచ్చట్లు, నేడు నవ్య"/ఈనాడు-వసుంధర/సాక్షి-ఫ్యామిలీ పేరుతో మహిళల కోసమే విషయాలు ప్రచురిస్తున్నాయి. శ్రవణ మాధ్యమమైన ఆకాశవాణి ప్రతిరోజూ మహిళాభ్యుదయం కోసం ఆరోగ్య పరిరక్షణా కార్యక్రమాలు, ఉపాధిని కలిగించే కార్యక్రమాలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలు, న్యాయసలహాలు ప్రసారం చేస్తూ ప్రజల మన్నన పొందుతున్నది.

శక్తివంతమైన ప్రసారమాధ్యమమైన టెలివిజన్ ఈనాడు "వెయ్యి ఊడల మర్రిచెట్టు"లా విస్తరించింది. వీటిల్లో వార్తలు చదవడం మొదలు, కాలాన్ని కరిగించే విన్యాసాల వరకు ప్రపంచవ్యాప్తంగా ఒకే మూసవిధానం అమలౌతున్నది. వినోదం, సంచలనాత్మక విషయాల ప్రకటన, తీగపాకం కార్యక్రమాల రూపకల్పనల్లో ఇవన్నీ మునిగితేలుతున్నాయి. నారీ-భేరి/సఖి/చేతన, బ్రతుకు జట్కాబండి, వంటలు-వార్పులులాంటి కొన్ని కార్యక్రమాలున్నా అవి "చంద్రునికో నూలిపోగు" లాంటివే. ప్రత్యేకంగా "వనిత" టి.వి. రావడం ఇటీవలి పరిణామాల్లో చాలా మెచ్చుకోదగినది. "దూరదర్శన్" ప్రజలందరికీ దగ్గరిగా ఉన్నప్పుడు నారీజనాభ్యుదయ కార్యక్రమాలు చాలా ప్రసారమయ్యేవి. నేడు ప్రసారమాధ్యమాల సంకుల సమరంలో ఆ "సర్కారువారి బొమ్మల చానల్" చిక్కిపోయింది. భక్తి, ఆధ్యాత్మిక విషయ ప్రచారం కోసమే ఉన్న దృశ్యమాధ్యమాలు పదుల సంఖ్యలోనే ఉన్నా అవన్నీ సంప్రదాయ చట్రాలలో బిగించబడి ఉంటాయని వేరే చెప్పనవసరంలేదు. విదేశీ ధనంతో నడిచే కొన్ని దృశ్యమాధ్యమాలైతే మధ్యయుగాలనాటి మూర్ఖత్వాన్ని ప్రసారం చేస్తూ తిరోగమన విధానాలకు ద్వారాలు తెరుస్తున్నాయి. అన్ని ప్రముఖ దృశ్యమాధ్యమాలలోనూ నిండా మహిళలే కనిపిస్తున్నా అవన్నీ వారి అభ్యున్నతిని మెరుగుపరిచే దిశగా రూపొందించినవి కాదన్నది జగమెరిగిన సత్యం. చలనచిత్రరంగంలో మహిళా సాధికారిత ఎంతో దయనీయంగా మారింది. కథానాయిక కేవలం అందాల ప్రదర్శనా వస్తువు. కథంతా నాయకుని చుట్టూ తిరుగుతూ అతడికి జేజేలు పలకడంతో ముగుస్తుంది. కొన్ని చిత్రాలలో మహిళలు పూర్తిగా ఆత్మాభిమానంలేని పాత్రలుగా చూపించబడుతూ ఉండడం వలన యువత పెడత్రోవలో పడుతున్నది. పురుషుణ్ణి ప్రేమించడానికి మాత్రమే స్త్రీలు సృష్టించబడ్డారన్న భావం నేడు సర్వత్రా వ్యాపించడానికి సినిమారంగం ప్రత్యక్షంగా కారణమౌతున్నది.

రచనారంగంలో నేడు స్త్రీలు ఎంతోమంది రాణిస్తున్నారు. చల్లపల్లి స్వరూపారాణి, ఇంద్రగంటి జానకీబాల, ప్రభల జానకి, తెన్నేటి సుధ, రాయసం లక్ష్మి, మల్లాది పద్మజ, కుప్పిలి పద్మ, కోడూరి కౌసల్యాదేవి, సర్వమంగళగౌరి, మంగళగిరి ప్రమీల, పాటిబండ్ల రజని, మందరపు హైమవతి, ఓల్గా

లాంటి ఎందరో పదునెక్కిన కవితలతో మహిళాసాధికారిత కోసం కదం తొక్కుతున్నారు. పింగళి చైతన్య చిట్టగాంగ్ విప్లవవీరుల గురించి వ్రాస్తే, పల్లవి ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మిగారి జీవితాన్ని పరిచయం చేస్తూ శతాబ్దాలుగా చీకటిలో నలిగిపోయిన దేవదాసీ వెలుగు దివ్వెలను లోకానికి పరిచయం చేశారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, త్రోవగుంట సుబ్రహ్మణ్యం భిన్న పార్శ్వాల్లో ద్రౌపదిపాత్రను నవలా రూపంలో ఆవిష్కరించారు. ఇన్ఫోసిస్ సుధానారాయణమూర్తి వ్రాసిన నీతికథలన్నీ జ్ఞానం-పరిజ్ఞానం పేరుతో వెలువడ్డాయి. పురుషాధిపత్య ఝంఝా మారుతంలో చతుర, విపుల ఇంకా రెక్కలార్చి ఎగురుతూనే ఉన్నాయి.

**<u>ముగింపు :</u>** స్త్రీని భోగవస్తువుగా చూపించే వ్యవస్థ రాను రాను బలపడుతున్న తరుణంలో మహిళాసాధికారిత ప్రశ్నార్థకమౌతుంది. మహిళల మేథస్సు, నాయకత్వం, ప్రజ్ఞలను ప్రపంచం వినియోగించుకోలేకపోతున్నది. ఒక ప్రక్క నారీజనం నింగిలో విహరిస్తున్నారు. మరోప్రక్క అందరి మధ్యే అన్యాయమై పోతున్నారు. నేడు స్త్రీలు ఉనికి కోసం పోరాడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మహిళల్ని మానసికంగా ధృఢంగా చెయ్యగల అన్ని మార్గాలనూ ప్రసారమాధ్యమాలన్నీ తలకెత్తుకున్ననాడు తెలుగురాష్ట్రాలలోనే కాదు తెల్ల రాజ్యాలలోనూ మహిళలు విజయబావుటా ఎగురవేస్తారు.

**<u>ఉపయుక్త గ్రంథ సూచి:</u>**

1. త్రోవగుంట సుబ్రహ్మణ్యం - యాజ్ఞసేని
2. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాదు - ద్రౌపది
3. పల్లవి - సుస్వరాలలక్ష్మి సుబ్బులక్ష్మి
4. నా స్వీయపరిశీలనలు

ISBN No-978-93-89488-17-3 

# స్త్రీవాద కవిత్వం - సామాజిక వివక్షత

తోట రామకృష్ణ
పరిశోధక విద్యార్థి
తెలుగుశాఖ
ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం,
రాజమహేంద్రవరం
చరవాణి : 7995504687

తెలుగు సాహిత్యంలో వచ్చిన ఆధునిక కవితా ధోరణులలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నది స్త్రీ వాదం. వంద సంవత్సరాల కింద గురజాడ పలికిన " ఆధునిక మహిళలు భారత దేశ చరిత్రను తిరగరాస్తారు" అన్నమాటలు ఈనాడు స్త్రీవాద రచయిత్రులు నిజం చేస్తున్నారు. 19 శతాబ్దానికి ముందే పశ్చిమ ఐరోపా దేశాలలో ప్రారంభమైనప్పటికి 1980 ప్రాంతంలో తెలుగు సాహిత్యంలో స్త్రీ వాద రచన ప్రారంభమైనది.

తెలుగు కవిత్వంలో పూర్వం రాముడో శ్రీ కృష్ణుడో, శివుడో లేదా మరో పురాణ పురుషుడో కవితా వస్తువులు అయ్యారు. ఆధునిక యుగంలో శ్రీశ్రీ చెప్పినట్లు అగ్గిపుల్ల, సబ్బు బిళ్ళ, కుక్క పిల్లా కవితా వస్తువులయ్యాయి. స్త్రీవాద కవిత్వంలో ఓణీలూ, పైట, పురిటిల్లు, వంటిళ్ళూ పోయ్యిలూ, గిన్నెలూ, గరిటెలు కవితావస్తువులయ్యాయి. రేవతి దేవి, జయప్రభ కొండేపూడి నిర్మల, ఈశ్వరి, విమల శ్రీమతి, విమల గార్లు స్త్రీవాద కవిత్వాన్ని బలంగా రాశారు.

ఈ సమాజంలో పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీగా పుట్టడమే పెద్దపాపంలా, శాపంలా భావించింది. శ్రీమతిగారు అంచేత ఆమె ఉనికే నిబద్ధం అని ఈ విధంగా చెబుతుంది.

" నే నమ్మలో వున్నప్పుడు
నేను కావాలని అమ్మకోరుకుంటున్నట్లు
నాన్నకు తెలియగానే
ఈడ్చి చెంప పగలగొట్టిన నాన్న దెబ్బకి
నేనెవరో నాకు తెలిసింది
నేనొక స్త్రీని
నేనకొ నిషిద్ధ జీవిని
మొన్నటిదాకా నా నవ్వు నిషిద్ధం
నిన్న నా చదువు నిషిద్దం
నేను నా బ్రతుకు కూడా నిషిద్ధమే"

స్త్రీ ఏం మాటలాడాలో, ఏది మాటలాడ కూడదో అంతా పురుషుడే నియంత్రించే సంస్కృతిని గూర్చి రేవతీ దేవి గారు ఇలా వివరించారు.

" ఇన్నాళ్ళు గలగలా మాట్లాడితే
నే చెప్పాల్సిందేమీ లేనందున
నేనేం చెప్పినా విన్నారు.
ఇప్పుడేమో నాకూ చెప్పాల్సిందేదో వుండి
మాట్లాడబోతే
ఎవరు వినిపించుకోరు
అందుకో మరేందుకో
ఈ గొంతు మూగవోయింది.

వివాహం దాంపత్యం అనే పదాలకున్న ఊహాజనితమైన, ఆదర్శప్రాయమైన అర్థాలు దాని చుట్టు అల్లుకున్న మిధ్యా వరణం వాస్తవిక జీవితంలో ఎక్కడా సరిపోలదని స్త్రీవాద కవిత్వం స్పష్టం చేసింది. వివాహం అసమ సంబంధాలపై విరుచుకుపడుతూ సుధ " లొంగుబాటు సంగీతాన్ని నేను" లో ఇలా ఉంటుంది.

లోంగుబాటు సంగీతాన్ని వినిపించినన్నాళ్ళు
నేను నీ సహచరిని
తిరుగుబాటు సంగీతాన్నాయినాడు
నీకంట్లో నలుసుని
ఈ చరిత్ర చౌరస్తాలో
నువ్వు తెలుసు కోవలసిన నిజం
నేను సంగీతాన్నే - లొంగనని

ISBN No-978-93-89488-17-3

నేను సంగీతాన్నే నిశబ్ధంగా ఉండనని ”

వివాహానంతరం స్త్రీఎన్ని రకాల అవతారాలు ఎత్తవలసి వస్తుందో చెబుతుంది మందవరపు హైమావతి.

“కుక్కర్ విజిల్స్‌లోనే
మనోజ్ఞ సంగీతం వింటాను
పతి దేవుని టేబిల్ పై
కాఫీ కప్పుగా, మీల్స్ కారియర్‌గా
పిల్లల లంచ్ బాక్స్‌లూగా
బహు పాత్రాభినయ పోటీలో
నా చేతులకెప్పుడూ ఫస్ట్ ప్రైజే....”

వివాహం తరువాత స్త్రీ తన ఉనికిని కోల్పోయి కుటుంబ విధులలో తన అస్తిత్వాన్ని మరుగు పరచడాన్ని ఈ కవితలు వ్యాఖ్యానించాయి.

అనుభూతి అనుభవాలతో స్త్రీ ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండా ఏర్పాటు చేసే దాంపత్యాల గురించి కె. వరలక్ష్మి అవ్యక్తివేదనా రాగాం రాసింది

“ హృదంతరాళపు రెటీనా మీద
నా బొమ్మ పుర్తిగా ముద్రపడక ముందే
నన్నక పొట్లంలో బంధించిన పువ్వును చేసి
నీ చేతి కందించారు.
నువ్వు..
రాళ్ళలో మెలిచిన రక్కెస చెట్టువు
రాళ్ళ కాఠిన్యం తప్ప
పూల పరిమళం తెలియదు నీకు.. ”

“ ఒక నిష్ఫల జీవితవిషాదాన్ని
నిలువెల్లా నింపుకొని
నా దేహాన్నే ఒక వధ్యశిలగా మార్చుకొని
అవ్యక్తి వేదనా రాగాన్నే
అనంత వాయువులో పయనిస్తాను”

ఇష్టంలేని వైవాహిక జీవితంలో స్త్రీ పొందే మానసిక హింసను ఈ కవిత సాక్షాత్కరిస్తుంది. సావిత్రి గారి, బందిపోట్లు అనే కవిత భారతదేశంలోని వివాహ వ్యవస్థను చీల్చి చెండాడింది.

“ పాఠం ఒప్పచెప్పకపోతే పెళ్ళి చేస్తానని
పంతులు గార్నాప్పుడే భయం వేసింది
ఆఫీసులో నా మొగుడున్నాడు
అవసరమొచ్చినా సెలవివ్వడని
అన్నయ్య అన్నప్పుడే అనుమానం వేసింది
వాడికేం మగమహారాజని
ఆడామగా వాగినప్పుడే అర్ధమైపోయింది.
పెళ్ళంటే పెద్దశిక్ష అని
మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని
మనం పాలిచ్చి పెంచిన జనంలో సగమే
మమ్మల్ని విభజించి పాలిస్తోందని”

పురుషులు తరతరాలుగా తమ సాహిత్యంలో చేసే స్త్రీ శరీర వర్ణనికీ, స్త్రీలు చేసే వర్ణనికీ చాలా వ్యత్యాసం స్త్రీ శరీర సౌందర్యం వెనుక ఉన్న హింసను శరీరం వల్ల స్త్రీ పొందే బాధలను స్త్రీ వాదులు చిత్రించారు. శరీరానికి సంబందించిన కవితలలో రజస్వల కావడం, అబార్షన్ చేయించుకోవడం, భోగ్య వస్తువుగా భావింపబడడం, సంభోగశృంగారంలో ఆనందం పొందడం అనే అంశాలు ప్రధానంగా కనిపిస్తాయి. కె.గీత “ నేను రుతువైన వేళ” రజస్వల అయినప్పటి ఆడపిల్ల మనః స్థితిని చిత్రించినది ఈ కవిత.

నాలో నేనే
ఘనం ద్రవమయ్యీ
మళ్ళీ గట్టిపడీ
ముక్కలయ్యీ

నెలకొకసారి చచ్చినట్లు నన్ను నెప్పిగా మార్చుకోవాల్సొచ్చీ...
అని అప్పటి బాధను వర్ణిస్తుంది.

స్త్రీ శరీర హింసకు, మనస్సుకు ఉన్న సన్నిహితమైన సంబంధాన్నే అబార్షన్ స్త్రీలో కలిగించే అవ్యక్తి వేదనను అద్భుతంగా చిత్రించిన కవిత పాటిబండ్ల రజిని రాసిన అబార్షన్ స్టేట్మెంట్"

" నాలోని అమ్మను పాతిపెట్టుకుని
చెఱకు పిప్పినై పారిపోతూ
కంసుడి కత్తిలాంటి ప్లాస్టిక్ బకెట్ మింగిన
ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ముద్దలాంటి నిన్ను చూసి
మళ్ళీ నీ పొత్తిళ్ళల్లో పొదువుకోవాలని... అంటే..
అయ్యో !
పొలింకి పోవడానికికున్నట్లు
మనసింకి పోవడానికి
మాత్రలుంటే ఎంత బావుండు...

" సౌందర్యాత్మక హింస" అనేక కవితలో విమల స్త్రీల శరీరాన్ని బోగ వస్తువుగా తీర్చిదిద్దడం వెనుక పితృస్వామ్యంలోకి వ్యాపార దృక్పధాన్ని విడమరిచి చెప్పారు.

" మనమంటే 34.24.35 కొలతలమైనచోట
మొటిమలు మొలవడం, జుట్టు రాలడం
నడుం సన్నగా లేకపోవడమే
మన నిరంతరాందోళనలైనచోట
అందం పోటీయైనచోట
అందం సరుకైన చోట
అందాల వ్యాపారాన్నే ద్వేషిద్దాం"

స్త్రీ పుట్టుక నుండి వృద్ధాప్యం వరకు పడే బాధలువున్నవి" వున్నట్లు వర్ణించారు రజియా బేగం గారు

" బాల్యంలో
చిన్న పిల్లవి నీకేం తెల్సుకూర్చో అన్నారు.
యవ్వనంలో
ఉడుకు రక్తం మంచీ చెడూ తెలీదు కూర్చో అన్నారు
వృద్ధాప్యంలో
ముసల్దానివి ఇంకేం చేస్తావ్ కూర్చో అన్నారు.
అవకాశం రానందుకు కోపంగా లేదు నాకు
కూర్చొని, కూర్చొని బద్ధకం వచ్చినందుకు బాధగా వుంది.

స్త్రీవాద కవయిత్రులు మాతృత్వంపై మంచి కవితలు రాశారు. పితృస్వామ్య వ్యవస్థను తీవ్రంగా ఖండించారు స్త్రీవాదులు..

" లేబర్ రూమ్" కవితలో కొండేపూడి నిర్మలగారు సంతానాన్ని కనే యంత్రంగా చూడడాన్ని నిరసించారు.

" లేబర్ రూంలో అడుగు పెడితే చాలు
మీరంతా చెబుతున్న తెల్లచీర, మల్లెపూలు, పాలగ్లాసు, వూసుల్లో
పరాధీనతా బానిస కన్నీరు ద్వీపాంతర వాసం
కాళ్ళనలా ఎడం చేసి దీనంగా హీనంగా నీచాతి నీచంగా
ఒక హింసాతల పరాకాష్ట కోసం ఎదురు చూడ్డమంటే
రైలు పట్టా మీద నాణెం విస్తరించిన బాధ "

ఈ కవితలో ప్రసవ సమయంలో స్త్రీపడే వేదన ఎంత తీవ్రంగా భరించరానిదిగా ఉంటుందో నిర్మల తెలిపారు. భారతీయ కుటుంబ వ్యవస్థలో స్త్రీ పడిన బాధలమీద అణచివేద మీద అనేక కుటుంబ సమస్యలపై కవితలొచ్చాయి. విమలగారు రాసిన "వంటిల్లు" దీనికి మంచి ఉదాహరణగా చెప్పవచ్చును.

" మా అమ్మ మా అమ్మమ్మ
ఇంట్లో అమ్మలంతా ఇక్కడ స్త్రీలయ్యారట
భయం భయంగా నిశ్శబ్ధంగా, నిరాశగా
మా అమ్మొక ప్రేతంలా తేలుతూ వుంటుందిక్కడ
ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి
అయినా చివరకు వంటింటి గిన్నెలన్నింటిపైనా
మా నాన్న పేరే".

స్త్రీవాద కవయిత్రులు పురుషాధిక్య వ్యవస్థపై తిరుగుబాటు చేశారు. జయ ప్రభగారి "పైటను తగలెయ్యాలి" అనే కవిత తిరుగుబాటుకు మంచి శక్తి నిచ్చింది.

నన్ను అబలని చేసిన
పితృస్వామ్యపు అదృశ్యహస్తం పైట
దోపిడీ సంస్కృతి
నా వ్యక్తిత్వాన్ని శవంగా చేసి
దానిపైన కప్పిన తెల్లదుప్పటి పైట
నేను నడిచే శవాన్ని కాకుండా వుండాలంటే
ముందుగా పైటని ఆగలెయ్యాలి

ఇంటి నుండి బయటకు వచ్చిన స్త్రీ ఎదుర్కొనే సమస్యలు పురుషాధిక్య సమాజం వారిని కించపరచి అవమానించి అణచివేసే విధానాలు కవితా వస్తువులయ్యాయి. జయప్రభ " తన చూపులు" అనే కవితలో ఇలా ఉంటుంది.

ఆ చూపులో ఎప్పుడూ
ఒక్కటే సంకేతం ఉంటుంది.
చొంగకార్చే కుక్కలాంటి ఆకలుంటుంది.
వికృతమైన భల్లూకపు పట్టులాంటిదేదో
విడువక కలల్లో సైతం వెంటాడుతుంది.
చిక్కని ఈ అడవిలో.. అంటూ సాగి,
అప్పుడనుకుంటాను
కళ్ళకే కాదు
ఈ దేశంలో ఆడదానికి
వళ్ళంతా ముళ్ళుండే రోజు
ఎప్పుడొస్తుందా అని...

ఇంతవరకు " స్త్రీవాద కవిత్వం– సామాజిక వివక్షత"లో భాగంగా పురుషాధిక్యత గల సమాజంలో తరతరాలుగా స్త్రీలు ఎదుర్కొంటున్న బాధలను మనో వేదనలను సామాజిక కట్టుబాట్ల పేరుతో స్త్రీలు ఎదుక్కొంటున్న గృహ హింసలను అణచివేసే విధానాలను, తెలుపుటకు ప్రయత్నించితిని.

ఆధార గ్రంధాలు
1. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు – వెలమల సిమ్మన్న
2. తెలుగు సాహిత్య చరిత్ర – డాక్టర్ ద్వా.నా. శాస్త్రి
3. తెలుగు అకాడమి – తెలుగులో కవితోద్యమాలు

# స్త్రీ - నాటి నుండి నేటి వరకు ఒక అవలోకనం

- సోనబోయిన సతీష్
M.A. తెలుగు, సంస్కృతం, హిస్టరీ, T.P.T., B.Li.Sc.
శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ పి.జి. కళాశాల, వరంగల్.
తెలుగు అధ్యాపకులు
ఫోన్ : 9949707743

తల్లి మనిషికి మొదటి దైవం ఈ లోకంలోకి దారి చూపిన దివ్య ద్వారం. క్షమాగుణానికి, ఓరిమికి మారుపేరు తల్లి. వాత్సల్యానికి చివరి హద్దు మాతృమూర్తి. తన దేహంతో నవమాసాలు మోసి, మన శరీరంలోని ప్రతి అణువునూ రూపుదిద్దేది తల్లి. మన ఆకారానికి, మనలో ఉండే వివిధ శక్తులకు, మన తెలివికి, మనం సాగించే ఆలోచనలకు కూడా మూలం అమ్మే. ఆమె తన ప్రాణాన్ని పణంగా పెట్టి, తన శరీరాన్ని పంచి మనలను తయారు చేసింది.

అమ్మ దయలేనిదే నిజానికి మనం లేనే లేము. పుట్టి స్వతంత్రంగా పెరుగుతూ సొంత ఆలోచనలతో రకరకాల పోకడలకు పోయే ప్రయత్నం చేస్తున్న మనలను ఎత్తుకొని లాలించి, పాలించి, బుజ్జగించి, నచ్చజెప్పి మంచి సంస్కారాలను మనలో నింపేది అమ్మే. ఉగ్గుపాలతో తారంగం తారంగం అంటూ గుడ్మడమ్మా గుమ్మడి అంటూ రకరకాల పద్ధతులతో మనకు ఆట, మాట నేర్పి పడుతూ లేస్తూ ఉండే వయస్సులో చక్కటి నడకతో పాటు ఉత్తమ సంస్కారాలను మనలో నింపేది అమ్మ.

చందమామను పిలిచి, కాకమ్మను చూపి, పక్షులను, ప్రకృతిని మనకు చూపిస్తూ పరవశులను చేసి వెండి గిన్నెలో చారు, బువ్వ గోరుముద్దులుగా తినిపించి, తియ్యటి ప్రేమతో పెంచి పెద్దచేసేది అమ్మ.

దైవం తెలియని జీవులు ఉండవచ్చేమో కానీ అమ్మనెరుగని ప్రాణి ఉండదు. మనుష్యులలోనే కాదు ఏ ప్రాణిని చూసినా ప్రాణం పోసి జీవాన్నిచ్చిన తల్లులకుండే ప్రేమకు ఆకాశమే హద్దు అనిపిస్తుంది. కొందరు తెలివిలేని పిల్లలు ఏమిచ్చింది నాకు మా అమ్మ, ఈ ప్రపంచంలో కని పారవేయడం తప్ప! అంటూ అర్ధరహితంగా మాట్లాడుతారు. ప్రపంచంలో చేసే ఉపకారాలన్నింటి కంటే 'జన్మను ఇవ్వడం' అనే ఉపకారం మరి దేనికీ సరిపోదు. అది గుర్తించడం చేతగాని బ్రతుకులు వ్యర్థమే. అటువంటి వారిని భూమి మోయడం శుద్ధ దండగ, తల్లి చేసిన ఉపకారానికి ప్రత్యుపకారమే లేదు. ఏమి చేసినా అది తీరేది కాదు. అందుకే వేదం కూడా 'మాతృదేవోభవ' అంటూ దైవం కంటే, 'అగ్రపూజ మాతృమూర్తి'కే నిర్ణయించి తల్లిని మించిన దైవమే లేదని చెప్పింది.

లేవగానే మాతృవందం చేసుకొని, ఆ తల్లి అనుగ్రహంతో తన దైనందిన కార్యక్రమంలోకి ఉపక్రమించే వ్యక్తికి అపజయం ఉండదు. ఈ ప్రపంచంలో తల్లి ఆశీస్సులకు మించిన శక్తి మరొకటి లేనేలేదు.

తల్లి ఒడిలోని వెచ్చదనానికి మించిన రక్షణ ఇంకేముంది? పిల్లవాడు క్రింద పడి, గాయమైనపుడు లేచిన వెంటనే తల్లి దగ్గరకు పరుగెత్తి ఆమె ఎదలో తల దాచుకుంటాడు. తల్లి ఎదలో మాత్రమే సురక్షిత స్థలమని అతనికి అనాలోచితంగానే తెలుస్తుంది. అక్కడ మాత్రమే ఓదార్పు లభిస్తుందని పిల్లవాడు భావిస్తాడు.

అతనికే కాదు, ఎవరికైనా జీవితంలో బాధ, దుఃఖం ఎదురైనపుడు తల్లి వైపుకే తిరుగుతాం. దానికి కారనం గర్భంలో ఉన్న తొమ్మిది నెలలూ, పాలు త్రాగేటప్పుడూ ఆమెతో కలిసి ఆమె ప్రార్థనలు, కలలు, ఆలోచనలు, ఉద్వేగాలు, ప్రేమ అన్నింటినీ పంచుకోవటం, అందుకే తల్లి రక్షణ స్థావరంలా కనిపిస్తుంది బిడ్డకు.

మగమనిషికి ఆరేళ్ల వాడైనా, అరవైయేళ్ల వాడైనా చిన్న బిడ్డే. అతనికి స్త్రీ యొక్క మార్గనిర్దేశకత్వం అవసరం.

తల్లి గర్భం ధరించినప్పుడు, బిడ్డను సాకుతున్నప్పుడు, వాళ్ళు పెళ్లి చేసుకొని వెళ్ళిపోయేటంత వరకూ మాత్రమే తల్లి అని మనుష్యులు భావిస్తారు. కానీ ఆమె మరణించే వరకూ, బిడ్డ మరణించేవరకు తల్లి తల్లే.

ప్రపంచంలో స్త్రీ శక్తి గొప్పది. మానవసృష్టి ప్రారంభం నుండి ఇప్పటి వరకు సమాజ వికాసానికి తన క్రియా కలాపాన్ని కొనసాగిస్తున్నది. ఈ సృష్టిలోని ప్రతి అణువు చుట్టూ పరిభ్రమిస్తున్నది. అందుకే ఈ జగత్తుకు మూలకారకురాలిగా ముగ్గురమ్మల మూలపుటమ్మగా ఆదిశక్తిగా కొలవబడింది స్త్రీ శక్తి.

మన భారతీయ సంస్కృతికి మూలకందాలు తొలి విజ్ఞాన భాండాగారాలైన వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, శాస్త్రాలు, సమస్త కావ్య ప్రపంచం స్త్రీ మూర్తిని అత్యున్నత స్థాయిలో అభివర్ణించడం మనం గమనించవలసింది.

ఆదిమ కాలంలోనే వేదాలలో పేర్కొన్నట్లు కాత్యాయనీ, గార్గి, ఇంద్రాణికి అపాల, లోపాముద్ర, అనసూయ, అరుంధతి వంటి సాధ్వీమణులు, రాణీ రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, పల్నాటి నాగమ్మ వీరవనితలను కన్న దేశం మనది. ఈ స్ఫూర్తి, ఈ చైతన్యం ఈనాడు సమాజంలోని స్త్రీ పురుషులందరికి ఎంతో అవసరం.

స్త్రీ ప్రేమ స్వరూపిణి. సమస్త ప్రపంచాన్ని తన ఒడిలో పెట్టుకొని సంరక్షించగల మహాసాధ్వి ఆమె. అందుకే మానవ ప్రపంచం ఆమెను తల్లిగా, ధాత్రిగా, దేవతలుగా, తల్లిగా భావించి ఆరాధించింది. కానీ స్త్రీ యొక్క కథ ఒకటి చాలు. ఆమె తన కంటి చూపుతో త్రిమూర్తులను కూడా చంటి పాపలుగా చేసి ఓలలాడించిన ఘటన మరువలేనిది.

తన అనురాగంతో, వాత్సల్యంతో, స్నేహంతో పురుషున్ని దివ్య లోకాలకు తీసుకుపోయి పునీతుడిని చేయగల మాతృమూర్తి ఆమె. తాను సృష్టించిన పురుషునికి నాలుగు దిక్కులై తల్లిగా, భార్యగా, చెల్లెలుగా, కూతురిగా నిత్యం పరిరక్షించే త్యాగమూర్తి ఆమె.

పురుషుడు తల్లిలో మాతృభావాన్ని, భార్యలో దాంపత్య భావాన్ని తన తోడబుట్టిన చెల్లిలో స్నేహభావాన్ని, కూతురిలో వాత్సల్య భావాన్ని కలిగి ఉంటాడు.

జన్మనిచ్చిన తల్లికి, పుట్టిన దేశానికి నమస్కరించడం మన సంస్కారానికి నిదర్శనం. అందుకే జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ అన్న వాల్మీకి రామాయణ వాక్కు మానవ కోటికి శిరోధార్యమైంది.

## మాతృస్వామ్యం - స్త్రీ స్వామ్యం

క్రీ.పూ. 600 సం॥ కాలాన్ని ఆదిమ దశగా పేర్కొనవచ్చు. ఈ కాలంలో ఇంతకు ముందు కూడా మాతృస్వామ్యం అమలులో ఉండేది. అంటే ప్రస్తుత కాలంలోని పురుషాధిక్యత సమాజాన్ని వ్యతిరేకంగా మాతృమూర్తికి ఆధిక్యం ఉండేది. స్త్రీ కుటుంబ పెద్దగా, గుంపు సమూహాలకు నాయకురాలిగా ఉండేది. తల్లి నాయకత్వంలోనే ఆహార వేట ఉండేది. గుంపుల మధ్య యుద్ధాలు జరిగేవి. మహిళ నాయకత్వంలో ఒక గుంపు వేటాడి ఆహారం సంపాదించుకొనేది. తెచ్చిన ఆహారం నాయకురాలు అందరికీ సమానంగా పంచి ఇచ్చేది. మాతృస్వామ్య కుటుంబాలలో రక్త సంబంధీకులైన స్త్రీ పురుషులతో స్వేచ్ఛాయుత సంబంధాలు ఉండేవి. స్త్రీ, పురుషులు తాత్కాలికంగా జంట సంబంధాలు ఏర్పడడం జరిగింది. పశుసంపద కాలక్రమేనా పెరుగుతున్న కొద్ది స్థిరత్వం కోసం జంటలుగా నివసించడం ఆరంభం అయింది. స్త్రీ పురుషుడు, పశు సంపద వారి సంతానంతో కూడిన కుటుంబం అప్పటికి రూపం దాల్చింది. కుటుంబ వ్యవస్థ ఏర్పడింది.

పశువుల సంపద పెరుగుతుండగా గుంపులో ఆదివాసి తెగలలో దాడులు జరుగుతుండేవి. వారిలో గుపులో మగవారిని చంపడం ఆనాటి ధర్మం. ఓడిపోయిన గుంపు స్త్రీలు గెలిచిన గుంపులో బానిసలుగా వుండేవారు.

ISBN No-978-93-89488-17-3

కొంత మందిని మాత్రం భార్యలుగా స్వీకరించడం జరిగింది.

స్త్రీ పురుషుల బాధ్యతలో మార్పులు జరిగి పురుషుడి ఆధిపత్యం మొదలై "మాతృస్వామ్యం" నుంచి క్రమేణ "పితృస్వామ్యం" ఆరంభమైంది. కుటుంబంలో స్త్రీ ఇంటి బాధ్యతలను తల్లి నిర్వహించేది. తండ్రి వ్యవసాయ పనులు నిర్వహించడం జరిగేది.

ఎక్కడ స్త్రీ పూజించబడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని మన ధర్మశాస్త్రంలో చెప్పబడింది.

బాల్యంలో తల్లి కట్టుబాట్లలో ఉండి, తండ్రి రోనలో ఉండాలి. యవ్వనంలో భర్త చెప్పినట్లు వింటూ భర్త రక్షణలో ఉండాలి. వృద్ధాప్యంలో కుమారుని సంరక్షణలో ఉండాలి స్త్రీ.

**పునర్వివాహం లేని వితంతువు**

త్రేతాయుగం, ద్వాపరయుగంలో కూడా స్త్రీని పురుషుడి సొంత ఆస్తిగా భావించారు. సమాజం కల్పించిన సంప్రదాయాలను పాటిస్తూ, కట్టుబాట్లకు లోనై ధర్మాలు పాటిస్తూ స్త్రీలు వ్యక్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని కోల్పోయి తమ ఉనికినే మరిచిపోయేలా చెయ్యడం జరిగిందనే చెప్పవచ్చు. భారతీయ సంప్రదాయ ఆచార వ్యవహారాలు కొనసాగించడానికి స్త్రీలే కారణం. అలాంటి స్త్రీకి మగ బిడ్డను కన్న స్త్రీలను గౌరవంగా చూడడం, ఆడపిల్లలను కన్న స్త్రీలను చులనకగా చూడటం, పిల్లలు లేని స్త్రీని గొడ్రాలని కుక్కకంటే హీనంగా చూస్తున్నారు ఇప్పుడు.

భర్త చనిపోయినప్పుడు బ్రతికున్న భార్యను మానసికంగా చంపివేసే ప్రక్రియలు ఎన్నో జరుగుతున్నాయి. ఈ కాలంలో భార్య భర్తకు చెందింది. వితంతువులు బయటికి వెళ్లితే ఎందుకు వెళ్ళావు అని హీనంగా స్త్రీ అంటుంది. ఆఖరికి వారికి ఇష్టమైన తిండి కూడా పెట్టడం లేదు. తిననీయడం లేదు. ఇష్టపడే బట్టలు వేసుకోనీయకుండా తెల్లబట్టలు ధరింపచేస్తున్నారు. ఆమెను బ్రతికి వుండగానే శవంలా భావించే విధంగా చేస్తున్నారు. ఆమెలో ఏ మాత్రం ఆత్మవిశ్వాసం లేకుండా చేయడానికి ఆమె ఎదురువస్తే అమంగళం అని వితంతువు ముఖం చూస్తే దరిద్రం అని భావించేవారు. ఆమె ఇంటి వెనుక పనిచేసుకోవాల్సిందే. వితంతువు అందరికీ జీతం లేని బానిస. అందరూ తినగా మిగిలిందే తినాలి.

స్త్రీగా పుట్టడమే శాపమా? వితంతువుల జీవితం ఎంత దుర్భరమో వారికి తెలుసు. కనుక భర్త కోసం ఆయుష్షు కోసం అనేకమైన పూజలు, కఠినమైన వ్రతాలు చెయ్యాలి. కాని వారిని స్త్రీని స్త్రీలాగా చూస్తున్నామా చెప్పండి.

స్త్రీ రోగిష్టి అయిన భర్తను వదిలిపెట్టదు. కాని పురుషుడు స్త్రీ రోగిష్టి అయితే పురుషుడు వేరే వివాహం చేసుకుంటాడు. కానీ స్త్రీ చేసుకోదు. స్త్రీ జాతికి ఒక నీతి, పురుషుడికి ఒక నీతి. ఒకే మానవ జాతికి చెందిన స్త్రీ పురుషుల్లో ఇంత వ్యత్యాసమా? స్త్రీ బ్రతుకు ఇంత దుర్భరమా?

జీవిత భాగస్వామిని పోగొట్టుకున్న ఆమె ఎంతో బాధలో వుంటే ఈ సమాజం అవమానించడం, నీ భర్త చనిపోయాడు గనుక నీవు బ్రతికినా చచ్చినట్లే అని ఆమెకు చెప్పడం జరుగుతుంది. ఆమెకు ధైర్యం చెప్పాల్సింది పోయి ఆమెను ఇంకా బెదిరిస్తున్నాము. ఇది సమాజమా?

ఇవన్ని వితంతువుకు జరుపకుంటే కుటుంబంలోని సభ్యులకు కీడు జరుగుతుందని చెప్పి ఆమె ఇవన్నీ తనంతట తానే ప్రతిఘటించకుండా చేయించుకునేలా చేస్తున్నారు.

ఇలాంటివి ఆడవాళ్లు ఆడవాళ్ళ చేతనే అమలు చేస్తున్నారు. ఇవన్నీ స్త్రీలకు జ్ఞానం లేకుండానే జరుగుతున్నాయి. అసలు ఈ ఆచారం ఎందుకు పుట్టింది. స్త్రీలకు జ్ఞానం లేనందువల్ల కదా. స్త్రీలను మూర్ఖంగా

ఇవన్నీ చూపిస్తున్నారు. సకేశి వండిన వంట మేం తినం అంటారు. సకేశి తల మీద వెంట్రుకలున్న వితంతువు అని అర్థం.

ఈ కాలంలో వీరేశలింగం పంతులు, రాజారామ్ మోహన్ రాయ్ లాంటి సంఘ సంస్కర్తలు రావాల్సిందే.

నీ భర్త పోయాడు. కనుక నీవు పెట్టుకున్న బొట్టు అలంకారాలు తీసివేయమనడం, ఆమెను ఎందుకు విధవరాలిగా రెండవ జాతి మనిషికి చూడడం ఆమెను ఎంతో బాధ పెడుతున్నారో సమాజం ఆలోచించాలి. తోటి స్త్రీలు ఆమె ఆత్మగౌరవం కాపాడాలి. ఎందుకంటే స్త్రీ పుట్టిన తరువాత పెళ్ళి, సంసారం తరువాత భర్త పోతే వైధవ్యం. పుట్టుకతోనే ఆమెకు అలంకారాలు ఉన్నాయి. భర్త చనిపోయిన అంత మాత్రాన ఆమె మనిషి కాకుండా పోతుందా? వీటి అన్నింటి కోసం పసుపు కుంకుమ సృష్టించారా? పసుపు కుంకుమలు స్త్రీల జీవితంలోకి భర్తతో వచ్చినవా?

స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం చెయ్యాల్సింది స్త్రీలే కనుక స్త్రీలు విజ్ఞానం సంపాదించాలంటే చదువుకోవాల్సిందే.

## అబల కాదు స్త్రీ సబల

స్త్రీ సహజంగా సహనశీలతను కలిగి ఉంటుంది. ప్రతి స్త్రీలో మాతృమూర్తి ఉంటుంది. చిన్నప్పటి నుంచే అమ్మాయిలో అమ్మ లక్షణాలు కనిపిస్తాయి. చిన్నప్పటి నుంచే తమ్ముళ్ల పట్ల, చెల్లెల్ల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తుంది. స్త్రీ హృదయం లొంగిపోయేది ప్రేమకే. తమ కుటుంబంలోని వ్యక్తుల కోసం తన ఇష్టాఇష్టాలనుకు తావివ్వకుండా తల్లిదండ్రుల ఇష్టప్రకారం నడుచుకొంటుంది. స్త్రీ అంటేనే తాగ్యం. తన సంతోషాన్ని ఇతరుల సంతోషానికి సంతోషంగా ధారపోస్తుంది. స్త్రీ ఇంట్లో వారినందరినీ ప్రేమిస్తూ అందరికీ ప్రేమ పంచుతూ వారి స్థానాలను గౌరవిస్తూ కుటుంబంలో అందర్ని ఒకరిగా అందరూ ప్రేమతో ఉండేటట్లు చేస్తుంది స్త్రీ.

స్త్రీ బాధను అనుభవించే శక్తి నొప్పి భరించే శక్తి శరీరానికి వుంది. కాని పురుషుడికి లేదు. ఎందుకనగా మానవశాస్త్ర పరిజ్ఞానం చెబుతుంది. పురుషునికి 7 డాల్స్ మాత్రమే ఉంటుంది. కానీ స్త్రీకి మాత్రం 10 డాల్స్ వరకు భరించే శక్తి ఉంటుంది.

స్త్రీ యొక్క మానసిక శక్తికీ ఓర్పుకూ కొలబద్ద లేదు. ఆ శక్తినికి నిర్ణీతంగా కొలవడానికి ప్రపంచంలో ఏ కొలబద్ద లేదు. సరిపోదు కూడా. అత్యవసర పరిస్థితులలో పురుషుని కంటే స్త్రీ ఎక్కువ గుండె నిబ్బరం వుంటుంది.

స్త్రీలకు ఇచ్చిన డబ్బును మాత్రం వారు ఒక్క పైస మాత్రం వృథా చేయరు.

స్త్రీ పురుషులు ఇద్దరూ ప్రకృతిలో భాగమే. స్త్రీ లేకపోతే పురుషుడు లేదు. పురుషుడు లేకపోతే స్త్రీ లేదు. ఇద్దరిలో ఏ ఒక్కరు లేకున్ననూ సృష్టి లేదు. పురుషుని జీవితం అంతా స్త్రీ కోసమే తపిస్తుంటుంది. ఎంతటి మహా పురుషుడయినా చక్రవర్తి అయినా ఇంద్రుడైనా, స్త్రీకి జన్మించిన వాడే.

పురుషునికి ప్రప్రథమ గురువు స్త్రీ మూర్తి. పసివాడై, పెద్దవాడై, కార్యసాధకుడై, కార్యశీలుడైనను తల్లి అయిన స్త్రీ మూర్తిని ప్రేమిస్తాడు, గౌరవిస్తాడు. స్త్రీ లేనిచో పురుషుడు జీవించలేదు.

ప్రపంచంలో అన్ని ఉన్నా స్త్రీ లేకపోతే పురుషుడికి అంతా శూన్యమే. ఏం చేసినా ఏ వృత్తిలో ఉన్నా తన భార్యను, భార్య ద్వారా కల్గిన సంతానాన్ని పోషించడానికి కదా! సుఖపడేది స్త్రీ తోనే, సేద తీరేది స్త్రీ చెంతనే, స్త్రీ లేకపోతే ఎవరిని చూసి సంతోషిస్తాడు. ఎవరికోసం కష్టపడతాడు. ఎలా సుఖపడతాడు, ఎవరికి రక్షిస్తాడు. ఎవరిని సంరక్షిస్తాడు, పురుషుడి జీవితం అంతా స్త్రీతోనే ముడిపెట్టుకొని ఉంటుంది.

ISBN No-978-93-89488-17-3 

**పి.ఆర్ కళాశాల కాకినాడ**

డా॥ ఎన్. సుజాత

తెలుగు అధ్యాపకురాలు

సెల్ : 7989237214

## స్త్రీ ఔన్నత్యం

**"యత్ర నార్యంతు పూజ్యంతే**
**రమంతే తత్ర దేవతా"**

అని ప్రపంచానికి చాటిన సంస్కృతి మనది. సభ్యమానవ సమాజంలో నారీలోకానికి అంతటి ప్రాధాన్యతనిచ్చిన సంప్రదాయం మనది. పుట్టిన దేశాన్ని, పుట్టుకతో వచ్చిన భాషను స్త్రీమూర్తిగా గౌరవించి అవి స్వర్గం కన్నా, మిన్నవైనవిగా భావించే నాగరికత మనది. అట్టి మహోన్నతమైన భారతీయ సంస్కృతి, సంప్రదాయ, నాగరికతలను ప్రతిబింబింపచేస్తూ మహిళాభ్యుదయానికి నీరాజనాలుగా భాసిల్లిన పాటలునేకం. వాటిలో పరిశీలించి చూస్తే కొన్ని స్త్రీజన్మ సాఫల్యతను ప్రస్తుతించేవి అయితే స్త్రీ స్వాతంత్ర్యం కోసమై పరితపించేవి మరికొన్ని ఆయా గీతాలలో సాహిత్యం ద్వారా వెలువడిన సందేశాలకు ఈ ఉదాహరణలే సాక్ష్యాలు.

ఉర్విపై ఉదయించిన మానవుని ఊహలకు రెక్కలొచ్చిన క్షణంలోనే ఉద్భవించింది పాట. ప్రాక్తన మానవుడు సుఖ దుఃఖాది అనుభూతులను పొందినపుడు తదనుగుణంగా చేసిన ఆలాపనలు, ఆక్రందనలే పాటకు తొలిబీజాలు అని పరిశోధకుల నిర్ధారణ.

ప్రపంచములో ఏ భాషలోనైనా మొట్టమొదట పుట్టింది పాటే. పాట – ఆటవికం, జానపదం దశల నుండి నాగరికతనకు చేరుకొంది.

తెలుగు కవిత్వానికి కర్పూర సౌరభాన్ని, తెలుగు గీతానికి సన్నజాజుల పరీమళాన్ని అనశ్వర వరాలుగా ప్రసాదించిన విశ్వంభరకవి సి.నా.రె ఈ విషయమై తమ అభిప్రాయాన్ని ఇలా ప్రకటించారు.

"ఈ నాటి నాగరిక మానవుడు, వేదకాలంనాటి వైదిక మానవుడు. అంతకుముందు ఆటవిక మానవుడే కాబట్టి పాట కూడా ఆటవిక దశ నుంచి జానపద దశకొచ్చింది. అడవుల్లోంచి జనపదాల్లో కొచ్చింది. జనపదాల్లోంచి పట్టణాల్లోకొచ్చింది. పట్టణాల్లోంచి నగరాల్లోకొచ్చింది. అంటే ఆటవిక దశ నుంచి నాగరికత దశవరకు – సాగిన లయ ప్రస్థానంలో చిందుతోపాటు, ఆటతోపాటు పుట్టింది పాటే" కావుననే మౌఖిక సాహిత్యం లో ప్రధానమైంది. పాట అన్న విషయాన్ని పండితులందరూ అంగీకరించారు.

ఎందుకొరకు 'పాట' ఏర్పడిందీ అన్న అంశానికొస్తే "మానవ చిత్త ప్రవృత్తి ప్రకటనకు మరియు భౌతికమైన శ్రమను, మానసిక ఆవేదనను మరపించి ఆహ్లాదాన్ని కలిగించడం కోసమై ఏర్పడిన కళారూపమే పాట. సమస్త సాహిత్య ప్రక్రియల్లో పాట చాలా పదునైన ఆయుధం. మనిషిని సొంతం

చేసుకోగల లక్షణం ఒక్క పాటకు తప్ప మరే ఇతర సాహిత్య ప్రక్రియకూ లేదు" అన్న ప్రజా గాయకుడు గద్దర్ పలుకులు సమాధానంగా చెప్పవచ్చు.

శ్రావ్యం, సంగీతంలో కూడకున్న పాట మనిషిలోని స్పందనకు కారణమౌతుంది. ప్రజల భావాలకు, అనుభవాలకు, ఆశలకు, ఆదర్శాలకు ప్రాణమై నిలుస్తుంది. మానవజీవితాన్ని మరింత సజీవంగా చిత్రించే ప్రజల పాట వారి కష్టాలకు కారణాలు చెబుతుంది. కన్నీళ్ళకు కర్తవ్యం – బోధిస్తుంది. అన్నీ కొల్పోయామని నిస్సత్తువతో ఉన్న జనాన్ని ఉత్తేజపరుస్తుంది. వారినీ ఉద్యమోన్ముఖుల్ని చేస్తుంది. అందుకే పాటకు అంత ప్రాముఖ్యం వచ్చింది.

ప్రయోజనరీత్యా చూస్తే పాటకు ఉన్న సామాజిక ప్రయోజనాలు అనేకం. ఏడ్చే పసిబిడ్డకు 'చందమామ రావే – జాబిల్లి రావే" అని పాటపాడి వినిపిస్తే హాయిగా ఆడుకుంటుంది. అంటే పాటలోని రాగం ఆ బిడ్డకు అనురాగమై అలకరించిందన్నమాట. పాట ఇక్కడ తక్షణ ప్రయోజనాన్ని నెరవేరుస్తుంది. అలాగే నాట్లేసేటప్పుడు, ఇతర సందర్భాల్లో శ్రమజీవులైన కార్మిక కర్షకులు పాడుకునే పాటల ప్రయోజనం వారు చేస్తున్న పనివేగాన్ని పెంచడం. అంతేగాక సమస్యల అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న జనపధాన్ని వెలుగులోకి తీసుకొచ్చి ప్రగతి పథంలో నడపించడమే పాట పరమ ప్రయోజనంగా చెప్పుకోవచ్చు.

"అలలు కదిలినా పాటే – ఆకు మెదిలినాపాటే కలలు చెదిరినా పాటే – కలత చెందినా పాటే" అన్నట్లు మానవ జీవనంలోని ప్రతి మలుపులోనూ పాట చోటు చేసుకుంది. ఇందుకు సాక్ష్యం జానపద సాహిత్యమే సామాన్యమానవుని ఆనందపరచినవి. ఆలోచింపజేసి ఓదార్చినవి జానపద గీతాలే. సహజమూ, స్వాభావికమూ, నీసర్గ మనోజ్ఞమూ అయిన ఈ జానపద కవితను పూర్వీకులు లిఖితరూపం కల్పించి కాపాడలేకపోయినా దాని సజీవ లక్షణమే ప్రజా నాల్కలపై నర్తిస్తూ శాశ్వత గేయకళా ప్రక్రియగా వర్ధిల్లేలా చేసింది. అంతేగాక అనంతర కాలంలో వెలువడి ప్రజల నాడిని ప్రతిధ్వనింపజేసిన "ద్విపద కవిత"కు ఆలంబనమైంది.

"ద్విపద కవితకు ఆద్యుడు పాల్కువారికి సోమనాధుడు. ఈతడు రచించిన ద్విపద కవిత్వానికి జానపదుల వ్యాప్తిలోనున్న ఏలలు, జోలలు మొదలైన రూపాలే ఆధారం". సోమనాధుని కృషి ఫలితంగా ద్విపద కవితా ప్రక్రియకు కావ్య భాషా ప్రతిపత్తి, పండిత జనామోదం లభించాయి. అటు పిమ్మట తెలుగు సాహిత్యంలో ద్విపదకు ఒక విశిష్టమైన పదకవితా శాఖగా సుస్థిరస్థానం సిద్ధించింది.

"పసుపు కుంకుమ – నీకు – బాలా
జన్మహక్కుగాదా – బాలా జన్మహక్కు గాదా
దేవుండైన కాదనగలడా – పసుపు కుంకుమా నీకు
అది నీ జన్మహక్కు గాదా
శాస్త్రము – మతము – సంఘా చారము

ISBN No-978-93-89488-17-3 

స్వార్థ మానవుల కల్పనలే

సంఘము చేతి కీలు బొమ్మవై

ఎన్ని రోజులీ బానిస బ్రతుకు

పురుషుని వలె – స్త్రీ పుట్టుట లేదా?

అందరు దేవుని సంతతిగాదా ? భయము వీడుము బాలా

ధర్మము గెల్చి తీరీవేళ"

శతాధిక గ్రంథకర్తగా, ఆధునికాంధ్ర సాహిత్య యుగకర్తగా నారీజనోద్ధరణ కోసం నడుంకట్టి సామాజిక దురాచారాలపై ధ్వజమెత్తిన కందుకూరి వీరేశలింగం పంతులు గారి ఆదర్శాలక ు ప్రతిరూపంగా నిర్మించబడిన చిత్రంలోనిది ఈ గీతం. పురుషాధిక్యత నెలకొన్న వ్యవస్థలో బాలవితంతువులుగా బ్రతుకులీడ్చుతూ – ఏ ఆధారం లేక అంతులేని శోకాంధకారంలో కొట్టు మిట్టాడుతున్న అభాగినులందరికీ ధైర్యాన్ని, ఓదార్పును ఇవ్వడమేగాక – తగిన స్వేచ్ఛ ను, సమాన అవకాశములనిచ్చి స్త్రీలను గౌరవించడమే సామాజిక ప్రగతికి నిదర్శనం అని లోకానికి చాటిన ఈ

గీతం నేటికి శిరోధార్యమే కదా.

పురుషునితో సమానంగా స్త్రీ అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లోనూ తన శక్తి సామర్థ్యాలను గణనీయంగా నిరూపించుకుంటుంది. మానవజాతి మనుగడకే ప్రాణం పోస్తుంది. స్త్రీ ఔన్నత్యాన్ని, ఔదార్యాన్ని అపురూపంగా వివరించిన గీతాలలో పేర్కొనతగినది.

"మానవజాతి మనుగడకే

ప్రాణం పోసింది 'మగువ'

త్యాగంలో – అనురాగంలో

తరగని పెన్నిధి మగువ

సీతగా – ధరణి జాతగా – సహన

శీలం చాటినది

రాధగా – మధుర బాధగా – ప్రణయ

గాధల మీటినది

మొల్లగా – కవితలల్లగా – తేనె

జల్లు కురిసింది

లక్ష్మిగా – ఝాన్సీలక్ష్మిగా – సమర రంగాన దూకినది

తరుణి పెదవిపై చిరునగ వొలికిన
మెరయును ముత్యాల సరులు
కలకంఠి కంట కన్నీరొలికిన
తొలగిపోవురా సిరులు"

అట్టి సహనమూర్తిని కనీసం మనిషిగా కూడా గుర్తించక పశుప్రవృత్తితో చిత్రహింసలకు గురిచేసి – వారి జీవితాలతో ఆటలాడుకునే నరరూప రాక్షసులకు కనువిప్పు కలిగించే వెన్నుచరువు.

" ఏతమేసి తోడినా ఏరు ఎండదు
పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు
పలుగుతాడు మెడకేస్తే ఆడదాయెరా
కుడితి నీళ్ళు పోసినా – అది పాలు కడుపుతాది
కడుపుకోత కోసినా – ఇది మడిసికి జనమనిత్తాది
బొడ్డు పేగు తెగిపడ్డ రోజు తలుసుకో
గొడ్డుకాదు ఆడదనే నిజం తెలుసుకో"

జానపద శైలిలో సూటిగా – ఘాటుగా గుండెకు నాటుకునేలా చెప్పిన ఈ గీతమందలి – భావానికి స్పందన పొందని, స్త్రీపట్ల సానుభూతితో బరువెక్కని హృదయముంటుందా.

# స్త్రీలసమస్యలు - స్త్రీల కథలు కలిగించిన చైతన్యం

*తంత్రవహి శ్రీరామమూర్తి,*
*తెలుగు అధ్యాపకులు,*
*పి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,*
*కాకినాడ. ఫోన్ :9966580746*

" ఆధునిక మహిళలు మానవచరిత్రను తిరిగి రచిస్తారు. సృష్టిలోకెల్ల విలువైన వస్తువు విద్యనేర్చిన స్త్రీరత్నమే" అన్నారు గురజాడ. దానిని నిజం చేస్తూ అన్ని రంగాలలో స్త్రీలు ప్రగతి సాధించారు కానీ ఇది సాధించడానికి అనేక ఉద్యమాలు తమ వంతు పాత్రను పోషించాయి. ప్రత్యేకంగా జాతీయోద్యమం, సంఘసంస్కరణోద్యమం గ్రంధాలయోద్యమం ఆంధ్రోద్యమం స్మరించదగినవి. ఆంగ్ల విద్యావిధానం, విదేశీసంస్కృతి మనదేశంలోని దురాచారాలను ఎత్తిచూపి స్త్రీలయొక్క దుస్థితిని బొమ్మకట్టి చూపాయి. ఇవి నెమ్మదిగా స్త్రీవాదం వైపు దారితీసింది. ఇవన్నీ స్త్రీల జీవితంలో మార్పు రావటానికి కారణమయ్యాయి. పురుషులు రాసిన రచనలే కాక స్రీలు రచించిన రచనలు దీనిలో భాగస్వామ్యం వహించాయి. డా. కె లక్ష్మీనారాయణ గారి సంపాదకత్వంలో స్త్రీల కథలు మూడవసంపుటంలో 1901 నుండి 1980 వరకు వచ్చిన స్త్రీలు రచించిన 25 కథలున్నాయి. భండారు అచ్చమాంబగారు రచించిన తొలి తెలుగు కథ మొదలు అనేక కథలు ఇందులో కనిపిస్తాయి. ఈ కథలు స్త్రీలు పొందిన సమస్యలు, పడిన బాధలు, వాటిని పరిష్కరించుకున్న విధానం, పరిష్కరించు కోలేక తనువు చాలించిన విధానం, సర్దుకుపోయిన విధానం ఇలా అనేక విధములైన పద్ధతులు కనిపిస్తాయి. కథా రచన వస్తువులోను, కథనంలోను, పరిష్కరించిన విధానంలోను కూడా ఒక పరిణామం కనిపించి సమాజం మారటం, ఆ మార్పు వెనుక ప్రజల ఆలోచనలలో వచ్చేమార్పులు కనిపిస్తాయి.

స్రీల సమస్యలను డా. జె. అనూరాధ తన పరిశోధనా గ్రంథం" రచయిత్రుల కథానికలు - స్త్రీల సమస్యల చిత్రణ"లో ఐదు విధాలుగా విభజించారు.అవి. 1. వైయుక్తిక సమస్యలు 2.సామాజిక పరమైన సమస్యలు 3. లైంగిక పరమైన సమస్యలు 4. కుటుంబ పరమైన సమస్యలు 5. ఇతర సమస్యలు. ప్రస్తుత పుస్తకం స్త్రీలకథలు-3 లో ఉన్న సమస్యలను ఈ విధంగా వర్గీకరించి చూపటమే ఈ వ్యాసం ఉద్దేశం.

***1.వైయుక్తిక సమస్యలు:-*** స్త్రీల సమస్యలలలో అధికభాగం వైయుక్తికమైనవే. స్త్రీ మనస్సును బంధించి, అభివృద్ధిని నిరోధించే ప్రయత్నంలో పురుషాధిక్య సమాజం కల్పించిన కల్పించిన కట్టుబాట్ల వలన స్త్రీకి వైయుక్తికంగా అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఆలోచనా జ్ఞానం ఉన్న స్త్రీ వ్యక్తిగతంగా తన సమస్యలని విశ్లేషించుకొగలుగుతున్నది. కానీ మన సమాజంలో అంతటి శక్తి ఉన్న స్త్రీ ల సంఖ్య తక్కువ. సాధారణ మహిళలు కుటుంబ సమస్యలను తప్ప ఇతరమైన వాటిని తమకు సంబంధించిన సమస్యలుగా భావించరు. ప్రస్తుత సమాజంలో స్త్రీ విద్య పెరిగినందున మానసిక విశ్లేషణాస్థాయి కూడా పెరిగింది. ఆమె మనిషిగా తమ పరిధిలో స్వేచ్ఛను, వ్యక్తిత్వాన్ని కాపాడుకొనే ప్రయత్నంలో ఉంది. ఇందులో ప్రేమరాహిత్యం, శ్రమదోపిడి, స్వేచ్ఛాలేమి అనే విభాగాలుగా విభజించవచ్చు.

ఇ. సరస్వతిగారు రాసిన ' కాగితపు పూలు ' కథలో " శాంతా! మన ఇద్దరి ప్రేమ శాశ్వతంగా ఉండేటందుకు కొడుకు పుట్టితే నా ధనమూ, నా కోరికలూ, నా ప్రేమా చరితార్థమవుతాయి. నా యిష్టదేవతలు నాకు ఒక కొడుకును ప్రసాదించితే నా పితృదేవతలంతా ధన్యులవుతారు" అంటాడు రామమోహనుడు. కొడుకు పుట్టకపోతే తన భర్త తనకు దూరమవుతాడనే భయంతో అచ్చమ్మ కొడుకును నర్సుల సహాయంతో దొంగిలించి, ఆమె తన పిల్లవానికి దాదిగా వస్తే నిజం చెప్పి, ఆమె గొడవ చేయటంతో పిచ్చిదానిగా ముద్రవేసి పిచ్చాసుపత్రిలో చేర్చి తాను అపరాథభావంతో దు:ఖపడే పాత్రగా చిత్రించారు. ఇది భర్త ప్రేమరాహిత్యం కలుగకుండా చేసే శాంత వైయుక్తిక సమస్యే.

జయంతి గారు రాసిన 'అఘ్రాతపుష్పం' కథలో సరోజ భానుమూర్తి ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ స్థితిమంతుడైన రాజారావుతో సరోజ పెళ్లి అవుతుంది. రాజారావు విలాసపురుషుడు. రెండేళ్ళయ్యేసరికి వ్యామోహం తగ్గి ఇతర స్త్రీలతో తిరుగుతుంటాడు. మందలించాలని ప్రయత్నించబోతే ఇంటినుండి వెళ్లగొడతాడు. సరోజ యం.బి.బి.యస్ పూర్తి చేసినా ఒంటరిగానే జీవిస్తుంది. 'అఘ్రాతపుష్పములు దేవతార్చనకు అర్హులుకావు' అనుకుంటూ కృంగిపోయే పాత్రగా సరోజను చిత్రించారు. ఈ విధంగా తన వైయుక్తిక సమస్యను పరిష్కరించుకున్నా సామాజిక సమస్యవలన పీడింపబడే పాత్ర సరోజ.

వడ్లమాని లలితగారు రాసిన 'నిస్పృహ' కథలో కృష్ణమూర్తి సావిత్రి భార్యాభర్తలు. ఎనిమిదేళ్ల కాపుర ఫలితంగా నలుగురు పిల్లలు. చాలీచాలని జీతం, కడుపు నిండా తినకపోవడం వలన ఎముకలు అంటుకుంటున్నాయని భర్త అసంతృప్తి. ఆత్మహత్య చేసే ప్రయత్నంలో పక్కింటమ్మాయి ఉరేసుకొని చనిపోవడంతో అదిచూసి తెలివితప్పి పడిపోయిన సావిత్రిని అనురాగంతో భర్త చేరదీయడంతో కథ సుఖాంతమవుతుంది. పిరికితనంతో తన సమస్యకు చావే పరిష్కారమనుకున్న పాత్రకు ఒక సంఘటన వలన వారి ప్రేమ చిగురించినదనే మంచి ముగింపునిచ్చారు రచయిత్రి.

స్వేచ్ఛాలేమి వలన బాధపడిన రెండు కథలు ఉన్నాయి ఈ సంపుటిలో. శారదా అశోకవర్ధన్ గారు రాసిన 'ఇదో జానకి కథ' లో జానకి తెలిసీ తెలియని వయసులోనే భర్తచనిపోతాడు. ముగ్గురు చెల్లెళ్ళు అలంకరించుకొని తిరుగుతుంటే తానలా చేయడానికి అన్న అంగీకరించడు. మెరిట్‌లో స్కాలర్‌షిప్‌తో చదువుకోవడం వలన అన్న అభ్యంతరం పెట్టకపోవడం వలన డిగ్రీ వరకు చదువుతుంది. స్నేహితురాలు అరుంధతి తండ్రి గోపాలరావు ఆమెకు మళ్లీ పెళ్లి చేయమని చెబితే ఆమెకోసం తానూ బ్రహ్మచారిగా ఉంటానన్న అన్నరంగారావు మాటలు నిజమనుకుంటుంది. పెళ్లయి వెళ్లిపోయిన చెల్లెళ్ళు, ఇల్లరికం అల్లుడుగా దూరమయిన అన్న, ముసలితల్లికి తను తోడుగా మిగలడంతో జానకి ఆలోచనలో పడుతుంది. గోపాలరావు గారి సహాయంతో పెళ్ళయి, పిల్లలున్న జార్జిని వివాహం చేసుకొన్న పాత్రగా జానకి సమస్యకు పరిష్కారం చూపారు రచయిత్రి.

ఓగేటి ఇందిరాదేవిగారు రాసిన ' ఫేర్ వెల్ టు మై హజ్బెండ్ ' కథలో సుబ్బలక్ష్మికి శ్రీరామాంజనేయులు పెళ్లయి ఆరునెలలయింది. కేకలు వేసి, తిట్టి , ప్రతీదానికీ సాధించి ఆనందించే పాత్ర రామాంజనేయులు. ప్రతివారితోను అక్రమ సంబంధాలు అంటకట్టి మరీ తిడుతుంటాడు. ఆరునెలలూ మారతాడని ఎదురుచూసిన సుబ్బలక్ష్మికి నిరాశే ఎదురవుతుంది.అంతే కాక అతని చెడు తిరుగుళ్లవలన తనకూ సుఖవ్యాధులు కలిగి ఆరోగ్యవంతమైన సంతానం కలిగే అవకాశంలేదని డాక్టరు వలన తెలుస్తుంది. భర్త మారితేనే కానీ వ్యాధులు పోవు, భర్తమారడు అని తెలిసి తన చదువుతో ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయురాలిగా చేరుతున్నానని తన వేదనను ఉత్తరంగా రాసి పెట్టి భర్తనుండి దూరంగా పోతుంది. ఈ విధంగా తన సమస్యకు తానేపరిష్కారం కనుగొన్న పాత్రగా సుబ్బలక్ష్మిని చిత్రించారు రచయిత్రి.

***<u>2)సామాజిక పరమైన సమస్యలు:-</u>*** రచయిత్రులు కథలలో సామాజిక సమస్యల చిత్రణ ప్రతిభావంతంగా సాగింది. సమాజంలో పేరుకున్న కట్టుబాట్లు, నియమాలు మహిళ పట్ల ఎలాంటి వివక్షను చూపి సమస్యలకు గురిచేస్తున్నాయో ఈ కథలు మనకు ఆవిష్కరిస్తాయి. ఈ కట్టుబాట్ల వెనుక ఉన్న మూఢాచారాలను వాటివల్ల సమాజంలో స్త్రీ పొందిన వెనుకబాటును ఈ కథలు ఎత్తి చూపాయి. పరిష్కార మార్గాలుగా కొన్ని కథల్లో స్త్రీ చైతన్యం సృష్టించబడినా ఎక్కువ కథలలో వారు బలైపోవటమే కనిపిస్తుంది. వీటిని వివాహపరమైన సమస్యలు, సంఘపరమైన నియమాలు, ఆచారాలు అని వర్గీకరించారు డా. జె. అనూరాధగారు.

ఆ.భాస్కరమ్మగారు రాసిన కథ ప్రభావతి. కాకినాడలో ప్రభావతి అనే బాలికకు శివరావనే ధనవంతుడైన అబ్బాయికిచ్చి వివాహం చేస్తారు. ప్రభావతికి పదేండ్లు నిండక ముందే భర్త మరణించడంతో ఆమె బాలవితంతువు అవుతుంది. ఆమె దు:ఖానికి అంతులేదు. చివరిసారిగా ఆమె అనుకొన్న మాటలు ' రామమోహన రాయలు సహగమనమును మాన్పించెను గానీ నాకుజూడ చావకుండా బ్రతుకకుండ జీవితకాలమంతయు నీయవమానములనెల్ల భరించుచు జీవించి యుండుటకంటే యొక్క క్షణములో ప్రాణముదీయు నా సహగమనమే బాగున్నది.' అనడం వలన బాలవితంతువుల జీవనము ఎంత నికృష్టమో తెలుస్తున్నది. విషం త్రాగి ప్రభావతి మరణించినదని చెప్పి పాత్ర పట్ల సానుభూతి కలిగించటమే కాక సంఘమునకు వెరచి తండ్రి తమ ముద్దుల పుత్రిం గోల్పోయిరి అని ముగింపులో చెప్పడం మరెవరూ ఇటువంటిపని చేయరాదనే సందేశాన్ని అందించారు.

సువర్ల లక్ష్మీనరసమాంబ గారు రాసిన కథ ' రాజాపెళ్లి '. ఇందులో ఆరవ సంతానంగా పుట్టిన రాజరాజేశ్వరి ముద్దు పేరు రాజా. పదునాలుగేడులు నిండకుండా వితంతువైంది. మళ్లీ పెళ్లి చేసి తీరతానన్న తండ్రి మరణించాడు. కొందరు ఒప్పుకోకపోయినా రాజాతల్లి మంచి సంబంధం చూసింది మగపెళ్లి వారే ఎదురువచ్చి, కట్నాలు కన్యాశుల్కాలు లేకుండా పెళ్లిచేసారు. ఇష్టంలేని వాళ్ల మాటలను పట్టించుకోలేదు వీరు. రాజా పుట్టింటిలో వ్రతం చేసి భోజనాలకు పిలిచారు. ఇష్టమైన వారందరూ, కాని కారూ కూడా భోజనాలకు వచ్చారు. లోకం మనల్ని చూసి వెరవాలి కానీ మనం లోకానికి వెరవనక్కరలేదనే విషయాన్ని రచయిత్రి ఎంతో హాస్యభరిత వాతావరణాన్ని సృష్టించి చెప్పారు.

ISBN No-978-93-89488-17-3 

సమయమంత్రి వందేమాతరంగారు రాసిన కథ ' లీలావతి. ' ఇందులో సదాశివరావు కమలాంబల కూతురు హేమ. కూతురు హేమకు బాల్యవివాహం చేసినా శివరావుగారు న్యాయవాది కావడం వలన కూతురు చదువుకు ప్రాధాన్యం ఇస్తాడు. చదువు ఆపి రాకపోతే కుదరదని ఇంకో పెళ్లి చేస్తారు హేమభర్తకు అత్తింటివారు. హేమ విశాఖపట్నం వెళ్లి మెడిసన్ చదువుతుంది. హేమభర్త ప్రసాదు రెండవ భార్య లీలావతి. ఆమెయే హేమను దూరంచేసి ప్రసాదును పెళ్లిచేసుకొంది. ఇపుడు తీవ్ర అనారోగ్యం తో బాధపడుతోంది. వైద్యం చేయడానికి వెళ్లిన హేమను చూసి పశ్చాత్తాపం పొందుతుంది. తన బిడ్డ అయిన రామును ఆమె చేతులలో పెట్టి కన్నుమూస్తుంది. రామును ఆదరంతో పెంచడమే కాక తనకు పుట్టిన పాపాయికి లీలావతి పేరు పెడుతుంది హేమ. ఈ విధంగా వివాహపరంగా వచ్చిన సమస్యను తన చదువుతో, సహనంతో, ప్రేమతో పరిష్కరించుకున్న పాత్రగా హేమ ను చిత్రించారు రచయిత్రి.

' కట్నం కొద్దీ వరుడు ' కథలో ఎం. ఫీరోజమా సమాజంలో పెళ్లికై జరిగే కట్నాల బేరాలను, దానికి ఆడపెళ్లి వారు, మగపెళ్లివారు తమకు ఎలా అనుకూలంగా మలచుకోవాలనుకుంటారో చెబుతూనే దీనికి సరైన పరిష్కారాన్ని కూడా చూపించారు. ఆచారి, కాంతమ్మల కూతురు సరళ. హైస్కూలు వరకే చదివించి కాలేజి చదువులకు పంపలేదు ఆచారి. సంగీతం మాత్రం నేర్చుకొంటోంది సరళ. పదివేలు కట్నం ఇచ్చి పెద్ద సంబంధం చేద్దామనుకుంటాడు ఆచారి. కానీ తన వద్ద అంత డబ్బులేదు. తన షాపు అమ్మేసైనా పెళ్ళి చేద్దామనుకుని షాపు అమ్మేస్తాడు ఆచారి. చిన్న సంబంధం వాళ్లు తక్కువ కట్నానికి చేసుకుంటా మంటే వరహీన మంటుంది కాంతమ్మ. ముందు కుదిర్చిన సంబంధం వరుడు ఉద్యోగంలో జీతం తగ్గిందని సంబంధాన్ని వదులుకుంటారు. వరహీనమనుకున్న వరుడు జీతం పెరిగిందని సంబంధం కలుపుకుందామని వెళితే పద్నాలుగు వేలు కట్నమడు గుతారు. తన దగ్గర ఉన్న పదివేలకు తోడు అప్పుచేద్దామని మిత్రుని రామయ్యకోసం మద్రాసు వెళతాడు ఆచారి. మిత్రుడు చేసిన హితబోధ వలన ఆచారి ' సరళకు పెళ్లి చేస్తే దాని అంతస్తు అంతగా పెరుగుతుందని, అంతగా సుఖిస్తుందని తలుస్తూ వచ్చాను. కాని సరళ వ్యక్తిత్వస్థాయిని అభివృద్ధిపరచేందుకు ప్రయత్నించలేదు.' అన్న వివేకం కలిగిన పాత్రగా ఆచారిని మలచారు రచయిత్రి. సరళ సంగీతంతో సినిమా పాటల గాయకురాలౌతుంది. వదిలేసుకున్న పెళ్లివారే చేసుకుంటామంటూ వెంటబడినా వారిని తిరస్కరించే వ్యక్తిత్వం గలిగిన పాత్రగా రచయిత్రి సరళను చిత్రించారు. ఈ విధంగా సమాజంలోని మార్పు స్త్రీలజీవితాలను ప్రభావితం చేస్తాయని నిరూపించారు.

***<u>3)లైంగికపరమైన సమస్యలు:-</u>*** సమాజంలో స్త్రీ అత్యధికంగా ఎదుర్కొనేది లైంగికపరమైన సమస్యలనే, ప్రకృతిపరంగా పురుషుడికి లభించిన శారీరక ఆధిపత్యానికి ఆమె బలైపోతుంటుంది. అందుకే లైంగిక పరమైన వేధింపులకు గురౌతుంటుంది. పెంపకం మొదలు వృత్తి వరకు ఆమె లైంగికంగా వివక్షకు గురౌతూనే ఉంది. శీలం శారీరకంగా నిర్ధారించబడి స్త్రీకి అది సాంఘికంగా గౌరవంగా ఆపాదించబడింది. అందువల్ల సామాజికంగా మహిళ చాలా సార్లు అవమానం పొంది, వ్యక్తిత్వాన్ని కోల్పోవలసి వస్తుంది. ఈ సమస్యలన్నింటిని రచయిత్రులు సమర్థవంతంగా తమ కథల్లో చిత్రించారు. రచయిత్రులందరూ లింగ వివక్షను నిరసించిన వారే. లైంగికపరమైన సమస్యల్ని స్త్రీలపై అత్యాచారాలు, పెంపకంలో వివక్ష, ఇతరాలు అని వర్గీకరించవచ్చు.

ఉమాదేవి రాసిన కథ ' ఎంతమందీ యిలాంటివాళ్లు. ' ఇందులో సుందరరాజు అనేవాడు తన మేనమామ కూతురు ఇంటికి సాయంకాలం వెళ్లితే బంధువనే అభిమానంతో రాత్రికి ఉండమంటుంది మరదలు. చక్కగా వంటచేసి కొసరి కొసరి వడ్డించి పక్కలు వేస్తుంది. దానిని అలుసుగా తీసుకొని ఆమెపై అత్యాచారానికి ఒడిగడతాడు. అతన్ని బలంతో విడిపించుకుని ఆ గదికి గొళ్లెం పెట్టి తప్పించుకొంటుంది. అంతటితో వదిలేయక అతనికి నాలుగు చీవాట్లు పెడుతూ రాసిన ఉత్తరమే ఈ కథ. సుందరరాజు నలుగురు పిల్లలు, చక్కనిభార్య కలిగి ఉన్నా పరాయి వారి భార్యలపై, ఇతర స్త్రీలపై తగని వ్యామోహం ఉండటాన్ని నిరసిస్తుంది. పురుషుడిగా అతను చూపే ఆధిపత్యమును ప్రశ్నించడమే కాదు, పెంపకంలో పెద్దలు చేసే తప్పును ఎత్తిచూపిస్తుంది. ' మరదలనగానే భార్యతో సమానమయినట్లు అనుకొంటారు కొందరు. అది మిమ్మల్నననలసిన పనిలేదు. చిన్నప్పటినుంచే మనపెద్దలే మొగుడూ - పెళ్లాం అని పేర్లు పెట్టి పిలుస్తూ అలవాటు చేస్తారు. ఈదౌర్భాగ్యపు అలవాట్లు పోయిందాకా మనజాతికి పురోగమనం అంటూ లేదు.....నీ భార్యనే ఇలా వాళ్ళ బావగారలెవరైన చేయబోతే అది తెలిస్తే నీకెలా ఉంటుంది? ' అని ప్రశ్నిస్తుంది.

పెళ్లి కానంత మాత్రాన ఆమె శీలం అంగడిలో సరుకని, ఆమె వ్యక్తిత్వం బలహీనమయినదని భావించవద్దని తనను ప్రేమించే రజని ఎపుడూ ఇలా చేయలేదని చెబుతుంది. డాక్టరుగా ఎన్ని శవాలను కోసినా నీ మనసుకు వైరాగ్యం కలుగకపోవడం విచిత్రమే అని ఛీత్కరిస్తుంది. ఈ విధంగా అత్యాచారాన్ని తప్పించుకొన్న మహిళ అంతరంగాన్ని, దానిలో భావాలను పొరలుపొరలుగా చూపించారు రచయిత్రి.

రచయిత్రి కృష్ణవేణి రాసిన ' ఒక అమ్మాయి కథ ' లో మానవత కొరతగా ఉన్న మనుషుల మధ్యలో నలిగిపోయిన ఒక మధ్య తరగతి ఆడపిల్ల కథ ఇది. ఉన్నపాటి కొద్దిడబ్బు కట్నంగా ఇచ్చి పెద్దమ్మాయి పెళ్లి చేసారు. చిన్నమ్మాయి చేసే ఉద్యోగంతో ఇల్లు గడపటంతో బాటు తమ్ముళ్ళ చదువు సాగుతూ ఉంటుంది. ఆడ మగ పిల్లలను పెంచటంలో చూపే వివక్షను కూడా రచయిత్రి ఇందులో చూపారు. " పురుషులతో సమమవుతాం అని ఊరికే హైరానా పడితేమాత్రం అవుతారా? ఉదాహరణకు అబ్బాయికి పెట్టిన ప్రతిపైసా విలవ లేనిదిగా పోదు. రెట్టింపో, మరెన్నో రెట్లో ఖచ్చితంగా వచ్చితీరుతుంది, పెళ్ళిసమయాన. మరిఅమ్మాయికీ? గోవిందా! అని గంగలో విడవటంగానే భావించాలి. ఆపైన వేలు వీపుకు కడితే కాని ఇంటినుంచి సాగనంపటం కుదరదు. ఏదో ఉద్యోగం చేసి నాలుగు పైసలు సంపాదిస్తే సంపాదించవచ్చు. అది వేరే విషయం. " అన్న పెద్ద తమ్ముని మాటలు ఈ వివక్షకు నిదర్శనాలు. వరకట్న దురాచార ఫలితాలు. ఆఫీసులో మగవారి మాటలు, చూపులు, చేతలు స్త్రీలను ఎలా బాధిస్తాయో రచయిత్రి చూపిస్తారు. సంధ్యను ఆఫీసులో సాయంత్రం పని ఉందని చెప్పి ఉంచేస్తాడు ఆఫీసరు. అందరూ వెళ్లిపో యాక మంచిమాటలతో తనదారిలో తెచ్చుకోవాలనుకుంటాడు. తప్పించుకుని సంధ్య ఇంటికి వచ్చినా ఆలస్యమయిందని నిందిస్తారు తప్ప కారణం తెలుసుకోరు. ఆఫీసరు చెప్పినట్లు వింటేనే ఉద్యోగమని చెప్పిన మాటను తమ్ముడు మోసుకొస్తాడు. దానితో బ్రతుకుమీద ఆశలేక మరణానికి దగ్గరవుతున్న పాత్రగా సంధ్యను చిత్రించారు రచయిత్రి. తల్లిదండ్రులు, తోబుట్టువులు, సహచరులు, స్నేహితులు ఎవరో ఒకరు ఆలంబనగా నిలబడనప్పుడు స్త్రీ జీవితానికి మరణమే ముగింపు అవుతుందని రచయిత్రి భావించారు.

***<u>4)కుటుంబపరమైన సమస్యలు:-</u>*** స్త్రీకి కుటుంబంలో నిరంతరం సమస్యల సుడిగుండాలు ఎదురవుతూనే ఉంటాయి. కుటుంబంలో స్త్రీ ఎప్పుడూ ద్వితీయశ్రేణి సభ్యురాలే. తల్లిగా, కుమార్తెగా, కోడలిగా అన్ని సందర్భాలలోనూ ఆమె మరొకరి నీడగానే మిగిలిపోతుంది. విద్యాధికురాలైన ఉద్యోగినైనా చాలాసార్లు ఈ పరిస్థితిలోను మార్పు ఉండదు అయితే కొన్ని సందర్భాలలో ధైర్యంగా ఇంటి యజమానిగా నిలబడి సమస్యల్ని పరిష్కరించుకున్న స్త్రీలు లేకపోలేదు కానీ కథల్లో వారి సంఖ్యచాలా తక్కువ ఎక్కువ భాగం స్త్రీలు అమాయకంగా సమస్యలవలయంలో కూరుకుపోతున్నారు. వీటిని రచయిత్రులు తమకథలలో ప్రతిఫలింప చేయగలిగారు. కుటుంబపరమైన సమస్యలను సంసారంలో ఇబ్బందులను, నిరాదరణ, ఇతరాలు అని విభజించవచ్చు.

సంసారంలో కలిగిన ఇబ్బందులకు బలియైపోయిన 'కోడలు' కథ పులిపాక బాలాత్రిపుర సుందరమ్మ రచించారు. సూరమ్మ, పానకాలు భార్యాభర్తలు. వారి కుమారుడు రాఘవరావు. చదువుకుంటున్న పిల్లవాడికి పదేండ్ల రాజేశ్వరిని ఇచ్చి పెండ్లి చేసారు. పెళ్ళయిన నాటినుండి కోడలును సాధించడమే పనిగాపెట్టుకుంది సూరమ్మ. భర్త ఎంతచెప్పినా లెక్కచేయదు. అనారోగ్యంతో పానకాలు మరణించాడు. అన్నిపనులూ చేస్తున్నా కోడల్ని వంకపెట్టి తిట్టడమే దినచర్య అయిన సూరమ్మకు తోడు కూతురు కూడా చేరింది. గర్భవతి అయినా రాజేశ్వరికి తిండిలేని పరిస్థితి. ఆడపిల్లను ప్రసవించి నరములు, గుండె బలహీనమై చనిపోతుంది. పెళ్ళితరువాత తల్లిముఖం తెలియని రాజేశ్వరి భర్తకు, అత్తగారికి చివరిసారి దండాలు పెడుతుంది. తన పాపను తమ్ముడికిచ్చి పెండ్లి చేయమని చివరికోరిక కోరుతుంది. మంచితనం, సహనం కోడలి మరణానికే కారణమయ్యింది. కాబట్టి కోడలు పాత్రపై సానుభూతి మాత్రమే చూపడం కాకుండా సంసారంలో వచ్చేసమస్యలు, కుటుంబసభ్యులు ప్రవర్తించవలసిన, కూడని విధానాన్ని రచయిత్రి ఈకథలో చెప్పకనే చెప్పారు.

సంసారంలో కలిగే మరొక ఇబ్బందిని 'ఇల్లూ - ఇల్లాలు' కథలో పి.సరళాదేవి చూపించారు. శకుంతల, రాజారావు భార్యాభర్తలు. బదిలీపై వచ్చిన ఊరిలో పెద్దమేడ అద్దెకు తీసుకుంటాడు రాజారావు. అద్దె ఎక్కువ, అంతేకాక లంకంత కొంపలో పగలంతా తాను ఒక్కతే ఉండాలని పోరు పెడుతుంది శకుంతల. కరెంటు, కొళాయి కూడా లేని ఆ ఇంటిలో ఉండలేనంటే ఊరుమారేంత వరకూ పుట్టింటిలో ఉండమని బెదిరిస్తాడు. భర్త చిత్తూరు వెళితే దొంగపడిన అలికిడికి భయపడిపోతుంది. రాజారావు లేకపోతే వంటింటిలోకి కూడా వెళ్ళదు. మళ్లీ చిత్తూరు వెళితే రాజారావుతో శకుంతల కూడా వెళ్ళటంవలన అయిన హొటలు బిల్లుకు జడిసి ఇల్లు మారాడు రాజారావు. తాను ఉండబోయే ఇంటిని ఇల్లాలికి చూపించకపోవడం రాజారావు చేసినతప్పు.

దానివల్ల ఎక్కువ డబ్బుఅద్దెకు పోవడమే కాక భయంపట్టుకొని బాధపడిన పాత్రగా శకుంతలను చిత్రించారు రచయిత్రి. భయం ఆమెకు మాత్రమే అనుభవంలో ఉండి ఇతరులకు అర్ధంకాని విషయం. దానిని రచయిత్రి ఎంతో ప్రభావవంతంగా చిత్రించగలిగారు.

సంసారంలో కలిగిన ఇబ్బంది వలన బాధపడిన మహిళ కథ 'ముసురు' సి.ఆనందరామం రచించారు. సరోజినీ ప్రసాదును ఇష్టపడుతుంది. ప్రమాదంలో కన్నుకు గాయమై సరోజినిని దూరం చేసుకోవాలని అనుకున్నా సరోజిని అతని లోపాన్ని పట్టించుకోకుండా పెళ్ళిచేసుకుంటుంది. కోపము, సంతోషము, ఉత్సాహము ఏమీలేని నిర్వికారునిగా ఉన్న భర్తను సూటీ పోటీ మాటలతో మనస్సును గాయపరచడం నేర్చుకుంటుంది. ఒకరి పై ఒకరికి ప్రేమ స్థానంలో ద్వేషము చేరేటప్పటికి ప్రసాదును విడిచి సరోజిని దూరంగా వెళ్ళిపోతుంది. ప్రాణాలకు తెగించి కంటి ఆపరేషనుకు సిద్ధపడ్డ ప్రసాదు వార్త తెలిసి ఆసుపత్రికి చేరి సపర్యలు చేస్తుంది. ఆవిషయం తెలియని ప్రసాదు తెలివివచ్చాక నిందాపూర్వకంగానే మాట్లాడతాడు. తనకు సేవలుచేసిందని నర్సుచెబితే ప్రేమపొంగుతుంది అంతేకాక ఆమె తల్లికాబోతోందని తెలిసి ఉల్లాసంకలిగింది. ఒకరికొకరు తమ తప్పు తెలుసుకోవడమే కాక మునుపటి ప్రేమ గుర్తుకుతెచ్చుకొని ఒకటవడంతో కథముగుస్తుంది. ప్రమాదం వలన కలిగిన మానసిక దౌర్బల్యము సంసారంలో ఎలాంటి ఇబ్బందులు కలిగిస్తాయో వివరించారు రచయిత్రి ఈ కథలో. కాని ప్రేమ మనస్సులో ఉంటే పరిస్థితులు ఒక ముసురు మాత్రమేనని మరలా తొలగి వెలుగు వస్తుందనే విషయాన్ని శీర్షికలోనే సూచించారు రచయిత్రి.

ఈవిధంగా ఈకథాసంపుటిలో స్త్రీల సమస్యలను అనేక కోణాలతో రచయిత్రులు చిత్రించారు. వారు చూపిన పరిష్కార మార్గాలు అప్పటికి రచయిత్రుల మానసిక పరిణితికి సంబధించినవి మాత్రమే. అదే సమస్యను ఒక దశాబ్దం తరువాత ఆ రచయిత్రి దానికంటే మెరుగైన పరిష్కారమార్గాన్ని చూపించిన కథలు మనకు పరిశీలిస్తే కనిపిస్తాయి. మొత్తానికి స్త్రీల సమస్యలను చిత్రించడంలోనూ, స్త్రీలలోగాని, వారి చుట్టూ ఆ సమస్యలకు కారణమైన సమాజంపై గాని ప్రభావవంతమైన చైతన్యాన్ని కలుగజేయడంలో వీరు సఫలీకృతులయ్యారు అని ఒప్పుకోవాలి. స్త్రీ చైతన్యానికి పత్రికలు, కవితలు ఎంత ఉపయోగపడ్డాయో దానికి రెట్టింపు కృషి కథలు చేసాయని గుర్తించాలి. 1980 తరువాత ఈ ధోరణి మారి స్త్రీవాదం ప్రధాన సిద్ధాంతంగా బలపడి స్త్రీల సమస్యలను ఒక ప్రత్యేక కోణంతో చూడడం, దానికి అనుగుణంగా కథా సృష్టి జరిగింది. దీనికి కారణమయిన వారందరూ అభినందనీయులే.

ఆధార గ్రంధాలు:-

1) రచయిత్రుల కథానికలు - స్త్రీల సమస్యల చిత్రణ- డా. జె. అనురాధ-2011.

2) రసరేఖ - ద్వైమాసిక పత్రిక(మార్చి-ఏప్రియల్ 2012).

3) స్త్రీల కథలు -3 (1901-1980) డా. కె. లక్ష్మీనారాయణ-2006.

# కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై పద్యకావ్యాలు – స్త్రీ చైతన్య వాహికలు

తంగి ఓగేశ్వరరావు
పరిశోధక విద్యార్థి,
తెలుగు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
Ph: 9959753838
Email: t.ogeswararao@gmail.com

కరణం బాసుబ్రహ్మణ్యం పిళ్ళైగారు ఫిబ్రవరి 1, 1936 న చిత్తూరు జిల్లా తలుపుల పల్లెలో జన్మించారు. ఇతని తల్లిదండ్రులు కృష్ణమ్మ, కుమారస్వామి పిళ్ళై. ఉన్నత పాఠశాల విద్య మదనపల్లి, పలమనేరుల్లోనూ, పి.యూ.సి. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి, భాషా ప్రవీణ ఆంధ్రవిశ్వవిద్యాలయం నుండి పొందారు. చిత్తూరు జిల్లాలోని అనేక ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేసి 1994లో కలిచెర్ల ఉన్నత పాఠశాలలో పదవీవిరమణ చేశారు.

## కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై – రచనలు

**సంస్కృత రచనలు** :–
1. కలిచెర్ల శ్రీ పట్టాభిరామ సుప్రభాతం
2. యక్ష ప్రశ్నోపాఖ్యానం
3. ఘోషయాత్ర.

**తెలుగు రచన**:–

**నవలలు**
1. చండాలుడు
2. మర్రిమాను సాక్షిగా
3. బోయ కొట్టములు పండ్రెండు

**పద్యకావ్యాలు**
1. విషాద మాధవి
2. చరిత్రకెక్కని మారణహోమం
3. ఒక రాఘవరెడ్డి కథ
4. వీరగల్లు – ఓరుగల్లు

**నాటకాలు**
1. దివిలో కవి సమ్మేళనం
2. అన్వేషణ
3. అంభి

ISBN No-978-93-89488-17-3 

**కథలు**

1. ఆ నవ్వే
2. గుండె ఊగిసలాడింది
3. జింగపిల్ల

## కరణం బాల సుబ్రహ్మణ్యం పిళ్ళై పద్యకావ్యాలు– ఇతివృత్తాలు:–

"ఇతివృత్తంతు కావ్యస్య శరీరం పరికీర్తితం" అని నాట్యశాస్త్రంలో భారతముని పేర్కొన్నారు. ఏ రచనకైన ఇతివృత్తం ప్రాణం వంటిది. పిళ్ళైగారి నాటకాల్లో ఇతివృత్తాలు ప్రజలను ఆలోచింపజేసే విధంగా ఉంటాయి.

**విషాద మాధవి:–** మహా భారతంలోని ఉద్యోగపర్వం తృతీయాశ్వాసం నందు మాధవి, గాలవుల వృత్తాంతం ప్రస్తావించబడింది. శ్రీకృష్ణరాయబారం సందర్భంలో శ్రీకృష్ణుడు కురువంశ క్షేమంగా కలకారం ఉండాలంటే పాండవుల రాజ్యభాగం వారికిమ్మని చెబుతాడు. అతని మాటలను దుర్యోధనుడు వినిపించికోడు. అప్పుడు నారద మహర్షి

"ఇదియకాని చేయ నెద్ది యే ననుచు
నిర్బంధ వృత్తి ( దల ( పు వట్టికొనిన
నట్టి వాని కెందు నలజడి వాటిల్లు
గాలవుండు గుఱియ కా ( డె మనకు ?" అని దుర్యోధనునికి గాలవుని వృత్తాంతాన్ని వివరిస్తాడు.

పురుషాహంకారం వెర్రితలలు వేసిన ఈ కథను బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై గారు ఛందోబద్ధమైన కావ్యంగా మలిచారు. ఈ కావ్యంలో మాధవి తన దయనీయ గాథను తానే చెబుతుంది. మహారాజులు, మహర్షులు తన శరీరం మీద, మనసు మీద చేసిన గాయాలను తానే చూపుతుంది.

"మగలు వంచింప విలపించు మగువులలో" తానొక్కదాననని మాధవి తన స్వీకథను ప్రారంభిస్తుంది. తన వారూను ఇతరులు అనే తేడా లేకుండా అందరూ తనను ఒక వస్తుగా భావించి, తన జీవితాన్ని నాశనం చేశారని మాధవి బాధ పడుతుంది. ద్రౌపది, సీత, చంద్రమతి వంటి పతివ్రతా శిరోమణులు పడ్డ కష్టాలను కొండలంతగా వర్ణించిన పూర్వ సత్కవులు "జీవనమెల్ల కొల్లలిడి చెడ్డది చేటుగ పురుషాధికారావిల జీవనైన నను నర్హవిధిం గణియింప నెవ్వరున్" అని తన దుస్థితిని చూసి దు:ఖిస్తుంది.

"నా కథ నాద్యంతము విని
మీ కనులు చెమర్పకున్న మీరున్ మగవా
రే కఱకు గుండె కలవా
రే కలకంఠులను నేడిపించెడి వారే" అని పురుషహంకారానికి బలైన తన జీవిత గాథను వివరిస్తుంది.

గాలవుడనే ఒక ముని కుమారుడు కౌశికుని(విశ్వామిత్రుడు) వద్ద విద్యను అభ్యసిస్తాడు. ప్రతిఫలంగా గురుదక్షిణ ఇవ్వదలచి, తన గురువుకు గురుదక్షిణ కోరమని అడుగుతాడు. 'నీ వినయ విధేయతలు నాకు నచ్చాయి. నీవు గురుదక్షిణగా ఏమి ఇవ్వవలసిన అవసరం లేదు' అని విశ్వామిత్రడు గాలవునితో చెబుతాడు. కాని గాలవుడు గురువు మాటలు పని

ISBN No-978-93-89488-17-3 

వినకుండా గురు దక్షిణ కోరమని ఒత్తిడి చేస్తాడు. "వలదనిన పట్టు విడువవో పంతగాడ" అని కోపించిన విశ్వామిత్రుడు శరీరం మొత్తం తెల్లగా ఉండి, ఒక చెవి మాత్రం నల్లగా ఉన్న ఎనిమిది వందల గుర్రాల్ని గురుదక్షణగా ఇవ్వమని ఆదేశిస్తాడు. గురువు కోరిక విని గాలవుడు మొదట భయపడతాడు. కాని "నరేంద్రులు మునీంద్రులు కోరిన కోర్కులన్నియున్ తేకువ తోడ నీయదగు నే యుచితానుచితత్వ మూఘులై" అని భావించి, ఎదైన రాజును పట్టుకొని అతని ద్వారా తన నెరవేర్చుకోవాలని గాలవుడు భావిస్తాడు. అందుకు మాధవి తండ్రి సరైనవాడని భావించి అతని వద్దకు వస్తాడు. శరీరం అంత తెల్లగా ఉండి, ఒక చెవి నల్లగా ఉన్న ఎనిమిది వందల గుర్రాలు ఇమ్మని అడుగుతాడు. 'అటువంటి గుర్రాలు నా వద్ద లేవు. కాని నీకు నా కూతుర్ని ఇస్తాను. ఆమెను ఎవరైనా మహారాజుకిచ్చి మీరు కోరిన గుర్రాల్ని సంపాదించుకొండి' అని మాధవి తండ్రి మాధవిని గాలవునికి ఇచ్చివేస్తాడు. దీనితో ఆశ్చర్యపోయిన మాధవి "బిడ్డలను ధార వోసెదు గొడ్డుంబోతునకు నేను కూతురనైతిన్" అని చింతిస్తుంది. రాచకన్యను, కన్యారత్నమును, పుట్టినింటి సిరిని ఈ విధంగా పంపడం మంచిది కాదని అక్కడ ఉన్న గురువులు, పౌరులు, అమాత్యులుఎవ్వరూ మాధవి తండ్రి నిర్ణయానికి అడ్డుచెప్పలేదు. చివరికి మాధవి తల్లి కూడా ఏమి మాట్లాడ కుండా నిలబడిపోతుంది. గాలవుడు సైతం 'ఇలా రాచకన్యను పంపడం ధర్మంకాదు. నేను మరోక రాజు వద్దకు వెళ్తాను' అని చెప్పలేదు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో మాధవి కన్నీరు పెట్టుకుంటూ, గాలవుని వెంట వెలుతుంది.

గాలవుడు గుర్రాలకోసం అనేక మంది రాజుల వద్దకు వెళ్తాడు. కాని ఫలితం ఉండదు. చివరకి అయోధ్యరాజు ఇక్ష్వాకుడి వద్దకు వెళ్తాడు. శరీరమంతా తెల్లగా ఉండి ఒక చెవి మాత్రం నల్లగా ఉన్న ఎనిమిది వందల గుర్రాలు కావాలని గాలవుడు ఇక్ష్వాకు మహారాజును అడుగుతాడు "మీరు కోరిన యట్టి విన్నూరు కలవు పుత్రుడుదయించు దనుక యీ పొలతి నేను భార్యగా నాదరింతు నాపైన విడుతు గుఱ్ఱముల నిత్తు నవల మీ కోర్కెదీఱ" అని ఇక్ష్వాకుడు గాలవునితో చెబుతాడు. అతని మాటలకు గాలవుడు ఎంతో సంతోషించి, మాధవిని ఇక్ష్వాకు మహారాజుకిచ్చి వివాహం చేస్తాడు. దీనిని చూసిన మాధవి "నరపతితో తపస్విలల నామణి నూనము నశ్వజాతితో సరిగొని బేరమాడుటది శాస్త్రనియుక్తమె? సంప్రదాయమే" అని పురుషాభి పత్య సమాజాన్ని ప్రశ్నిస్తుంది. ఇక్ష్వాకు మహారాజు మాధవి ద్వారా వసుమనసుడు పుత్రుని పొందుతాడు. ఆ పుత్రుని తన వద్ద ఉంచుకొని మాధవినీ, గుర్రాలనూ గాలవునికిచ్చి వేస్తాడు.

పుత్రులను కన్నప్పటికి తన కన్యత్వము పోకుండా ఒక వరముందని మాధవి గాలవునితో చెబుతుంది. దీనినే అవకాశంగా తీసుకొని గాలవుడు తనను అత్యంత హేయమైన విషవలయంలోనికి దించినట్లు మాధవి చెబుతుంది. కాని "మాగవాడు కూడి విడిచిన మగువకు కన్యత్వమెట్లు మాయక యుండున్" అని రచయిత ఆశ్చర్యం వ్యక్తం చేస్తారు. ఇదేవిధంగా కాశీరాజు దివోదాసు ప్రతర్దనుడనే కుమారుడిని, భోజనాథుడు ఔశీనరుడు శిబి అనే కుమారుడిని మాధవి వలన పొంది, గాలవునికి ఒక్కొక్కరు రెండు వందల గుర్రాలు ఇస్తారు.

ఈ విధంగా గాలవునికి ఆరువందల గుర్రాలు, మాధవి మిగుల్తాయి. ఏ రాజును శాశ్వతంగా భర్తగా పొందకపోవడం, ప్రేగుతెంచుకొని పుట్టిన పుత్రులు దూరం కావడంతో మాధవి మనస్సు వైరాగ్యంతో నిండిపోతుంది.

"పతులందునొ విటులందునొ
పతి ధర్మంబుని సుతుల బడసిరి వారల్
ప్రతిగా నశ్వము లిచ్చియు
సతికిన్ వెలకట్టి విటుల సములైరిటులన్"

అని తనను వివాహమాడి పుత్రులను పొందిన ముగ్గురు రాజులను మాధవి అసహ్యించుకుంటుంది గాలవుడు ఇంకా తనకు కావలసిన రెండు వందల గుర్రాలను వెదకడానికి బయల్దేరగా, వైనతేయుడు (గరుత్మంతుడు) వచ్చి "గురుడు వింతగా పేర్కొన్న గురుతులున్న యశ్వములు గల విలలోన నారు నూర్లె" అని గాలవునితో చెబుతాడు. 'విశ్వామిత్రుని వద్దకు వెళ్ళి ఈ ఆరువందల గుర్రాలను, మాధవిని ఇచ్చి, మిగిలిన రెండు వందల గుర్రాలకు బదులుగా అతనిని కూడా మాధవి వలన ఒక పుత్రున్ని పొందమని వేడుకో' అని గరుత్మంతుడు, గాలవునితో చెబుతాడు. గాలవుడు, గరుత్మంతుడు చెప్పిన విధంగానే విశ్వామిత్రుడుతో చెబుతాడు. విశ్వామిత్రుడు సంతోషించి మాధవిని భార్యగా స్వీకరిస్తాడు. ఆమె వలన అష్టకుడనే పుత్రుడిని పొందుతాడు. మాధవిని తిరిగి గాలవునికిచ్చివేస్తాడు. దీనితో మాధవికి ధర్మశాస్త్రాలపై నమ్మకం పోతుంది. "చిక్కిన చాలు నొక్క సర సీరుహలోచన సర్వధర్మముల్ గ్రక్కున ద్రోచి యెమ్ములకు గ్రమ్మెడు కుక్కలుగారె యెల్లరున్" అని పురుషులని ద్వేషిస్తుంది.

"ఇష్టము తోడనే పశువు
    లీనును దూడల, నైజ కామనా
భీష్టము లేనిచో దరియ
    నీయదు పోతును పెంటి, కాని నా
కిష్టము కష్టమో యడుగ
    డెవ్వడు, నల్వురతో పరుండి 'పా
పిష్ట' జనంబు గంటి పశు
    లే నయమౌనను పోల్చి చూచినన్"

అని మాధవి తన జీవతం పవువుకంటే హీనంగా మారినందుకు దు:ఖిస్తుంది.

'నలుగురు కుమారులని కన్నాను ఏ కుమారుడు కూడా నాన్న నా కన్న తల్లి ఎక్కడ ఉంది? ఎందుకు రాదు? మీరైన తీసుకురండి అని తండ్రులనడగరు. ఏ కుమారుడైన నా వద్దకు ఎందుకు వస్తాడు? వాడు కూడా మగాడే కదా' అని మాధవి తన పుత్రశోకం వ్యక్తం చేస్తుంది. గొడ్డుగోదలకు, కొంపగోడుకు, వస్తువాహనములకు, వస్త్ర భూషణములకు ఈ లోకంలో విలువ ఉంది కాని ఒక స్త్రీ మాన ప్రాణములకు విలువ లేదని మాధవి పురుషాధిపత్య సమాజంలో స్త్రీ స్థానాన్ని వెల్లడిస్తుంది. పూర్వం పురుషాదిపత్యం వలన  కష్టాలు పడ్డ సీత, ద్రౌపది, చంద్రమతి మొదలైన వారిని తలచుకొని,'

ఈ యనాదరణంబులు నిట్టి కంట
గింపు లిట్టి బలాత్కృతులిట్టి హింస
లెంత కాల మెన్నియుగంబు లెన్ని కల్ప
ములు భరించుచు పడియుండ వలయు స్త్రీలు" అని మాధవి నిస్సహాయంగా నిట్టూరుస్తుంది.

**చరిత్రకెక్కని మారణహోమం:–** ఆంధ్రమహాభారతంలోని ఆశ్రమవాస పర్వం ద్వితీయాశ్వాసంలో ప్రస్తావించిన విధవలు గంగానదిలో మునిగిపోయే వృత్తాంతం ఆధారంగా పిళ్ళైగారు రచించిన పౌరాణిక పద్యకావ్యం 'చరిత్రకెక్కని మారణహోమం'

ISBN No-978-93-89488-17-3

భారతయుద్ధం ముగిసిన తర్వాత ధర్మరాజు హస్తినాపుర సింహాసనాన్ని అధిరోహించి కురు రాజ్యాన్ని పాలిస్తాడు. అశ్వమేధయాగం చేస్తాడు. రాజ్యం మొత్తం ప్రశాంతంగా ఉంటుంది. ధృతరాష్ట్రుడు, గాంధారీ, కుంతి, విధురుడు గంగాతీరంలో ఆశ్రమం నిర్మించుకొని " భారత ఘోర రణంబునందు చచ్చిన తమ పుత్ర పౌత్రహిత శిష్ట జనంబుల సంస్మరించుచున్ పనవచు, నూఅడిల్లు చొక భంగిగకాలము పుత్తు రచ్చుటన్"

ధృతరాష్ట్రుడు ' పాండవుల సామర్థ్యం తెలియక వారితో వైరం పెంచుకోవడం నా కుమారుల స్వయం కృతాపరాధం. నూరుగురు కుమారులను కన్నాను. కడవరకు ఒక్క కుమారుడు కూడా లేడు. పాండవులు, కౌరవుల మధ్య ఘర్షణ పెరగడంలో నా పాత్ర కూడా ఉంది. శ్రీకృష్ణుడు, కురువృద్ధుల మాటలు విని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు' అని దు:ఖిస్తాడు. విదురుడు నిద్రాహారాలు మాని, కఠినమైన తపస్సు చేస్తాడు. కుంతి, గాంధారి ధృతరాష్ట్రునికి సపర్యలు చేసుకుంటూ, మునులు చెప్పే ఇతిహాస వేదాంతాలు వింటూ కాలం వెళ్ళదీస్తారు.

ధర్మనందనుడు కురురాజ్యాన్ని ధర్మబద్ధంగా పాలిస్తాడు. సకల సంపదలతో కురురాజ్యం తులతూగుతుంది. కాని ధర్మరాజు హృదయం మాత్రం కనిపించని వేదనతో నిండిపోతుంది. రాజ్యంలో ఎక్కడ చూసినా వికలాంగులు, విధవలు, వృద్ధులు, బాలలు మాత్రమే కనిపిస్తారు. యుద్ధం చేయగల సామర్థ్యం ఉన్న వ్యక్తి ఒక్కడు కనిపించడు. ఆయుధరథాది వస్తునిర్మాణ శిల్పులు పనిలేక ఇతర వృత్తులు చేబడతారు. భారత యుద్ధంలో గొప్ప పరాక్రమం చూపిన వీరుల గృహాలు నిర్వేదనతో నిండిపోతాయి. భర్తలు చనిపోయిన దు:ఖంతో వారి భార్యలు రోధిస్తారు. వారిని చూసి ఇంటిలోని వృద్ధులు విచారిస్తారు. ఈవిధంగా రాజ్యంలోని ప్రజలకు సుఖశాంతులు కరువవుతాయి.

'మట్టి బొమ్మలు నీట కరుగునట్లు కాలమున కరిగిపోవు శోకంబులెల్ల' అన్నట్లు కాలం గడిచిన కొద్ది ఆ విధవలు గతం మరిచి, క్రొత్త జీవితం ప్రారంభిస్తారు. వంట పని, ఇంటి పని, దైనందిన జీవనానికి అవసరమైన ఇతర పనులు చేయడం మరలా ప్రారంభిస్తారు. ఇంటిలో మగవారు లేకపోవడంతో పనివారికి చెప్పి చేయించుకోవలసిన బాధ్యత విధవలపై పడుతుంది. తప్పని పరిస్థితుల్లో ఆ విధవలు అన్యపురుషులతో మాట్లాడవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. క్రమంగా వారి మధ్య సాన్యహిత్యం పెరిగి " గతులు దప్పి స్త్రీ పుం సమాగమమున జరగవలసిన దంతయు జరిగిపోయె". దీనితో కురువంశంలో కల్లోలం ఏర్పడుతుంది. ఈ విషయం ధర్మరాజుకు తెలుస్తుంది. తమ్ములని పిలిపించి వారితో కలిసి ఈ సమస్యకు పరిష్కార మార్గం గురించి విచారిస్తాడు. కాని వారికి పరిష్కారమార్గం బోధపడదు. చివరికి ఈ సమస్యను పరాశర మహర్షి (వ్యాసమహర్షి) పరిష్కరించగలడని ధర్మరాజు భావిస్తాడు. అతనిని తన మనస్సులో తలచుకుంటాడు. వెంటనే వ్యాసమహర్షి ధర్మరాజు ముందు ప్రత్యక్షమవుతాడు. ధర్మరాజు తన తాతైన వ్యాసమహర్షిని నమస్కరిస్తాడు. తన విచారానికి గల కారణాన్ని వివరిస్తాడు. ఈ సమస్య నుండి బయటపడే మార్గం చెప్పమని వేడుకుంటాడు. అప్పుడు వ్యాసమహర్షి ' వనవాస దీక్ష చేస్తున్న మీ పెదతండ్రి ధృతరాష్ట్రుని వద్దకు మీరు బంధు హిత మిత్ర స్త్రీ సమేతంగా బయలుదేరండి. అక్కడ కొన్ని రోజులు ఉండడానికి అవసరమైన నిత్యావసర వస్తువులను తీసుకెళ్ళండి. మీతోపాటు చతురంగ బలాలను కూడా వెంటతీసుకెళ్ళండి. నేను అక్కడికి వచ్చి ఈ సమస్యను పరిష్కరిస్తాను' అని ధర్మరాజుతో చెప్పి, వెళ్ళిపోతాడు.

ధర్మనందనుడు తరువాత రోజు తన తమ్ములను పిలిపిస్తాడు. 'ఆశ్రమవాసం చేస్తున్న ధృతరాష్ట్ర గాంధారీలనూ, మన తల్లైన కుంతిని చూడాలనిపిస్తుంది. మనతో పాటు హస్తినాపురంలోని ప్రజలందరిని గంగా తీరంలోని ఆశ్రమానికి ప్రయాణం కమ్మని చెప్పండి. ప్రయాణానికి అవసరమైన వాహనాలు, ఆహారం, ఇతర సామాగ్రిని సిద్ధం చేయండి.

నగర రక్షణాబాధ్యతను ఆర్య ధౌమ్య యుయుత్స కృపాచార్యులకు అప్పగించి, వారిక సహాయంగా కొంత సైన్యాన్ని నగరంలో ఉంచండి. మిగిలిన చతురంగ బలాలను కూడా మన వెంట ఆశ్రమానికి బయల్దేరమని చెప్పండి' అని ధర్మరాజు తన తమ్ములని ఆదేశిస్తాడు. వెంటనే వారు ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. హస్తినాపురం ప్రజలందరూ ఎంతో సంబరంతో ధృతరాష్ట్ర ఆశ్రమానికి బయలుదేరుతారు. కొన్ని రోజుల ప్రయాణం తర్వాత వారు ధృతరాష్ట్రాశ్రమాన్ని చేరుకుంటారు.

పాండవులు ధృతరాష్ట్రుని పాదాలపై పడి నమస్కరిస్తారు. ధృతరాష్ట్రుడు వారిని కౌగిలించుకొని దీవిస్తాడు. తమ తల్లులను చూసి పాండవులు దు:ఖిస్తారు. ఆశ్రమజీవితం వదిలి తమ వెంట హస్తినాపురానికి రమ్మని వేడుకుంటారు. "నీతిమాలి మెము వనవాసంబు దోలినట్టి దురితమునకు బ్రాయశ్చిత్త మరయ నిదియె తప్పదీ విధి" అని గాంధారీ వారితో చెబుతుంది. ధృతరాష్ట్రుడు, కుంతి పాండవులను ఓదార్చుతారు. కౌరవుల భార్యలు తమ అత్తమామలను నమస్కరిస్తారు. వారిని చూసి" యుద్ధ పర్యావసాన దుర్యోగ మింత ఘోరమా!" అని ఆ వృద్ధ దంపతులు విచారిస్తారు.

హస్తినాపురం నుండి వచ్చిన జనులు వెంటనే ఆశ్రమానికి కొంచెం దూరంలో గుడారాలు వేస్తారు. సైనికులు అడవిలోకి వెళ్ళి పండ్లు, దుంపలు, పువ్వులను సేకరిస్తారు. కొన్ని జంతువులను వేటాడుతారు. వీటితో అక్కడికి వచ్చిన జనాలకు ఆహారం సిద్ధం చేస్తారు. ప్రజలు నృత్య, వాద్య, నాటక, కావ్యగానాలతో ఆ ఆశ్రమ ప్రాంతం ఆహ్లాదంగా మారుతుంది. ఈ విధంగా కొన్ని వారాలు గడుస్తాయి. ప్రజలు తాము గతంలో అనుభవించని కష్టాలను మరచిపోయి, సంతోషంగా గడుపుతారు.కొన్ని రోజుల తర్వాత ఒక రోజు వ్యాసమహర్షి ఆ ధృతరాష్ట్రాశ్రమానికి హఠాత్తుగా వస్తాడు. అతనిని ధృతరాష్ట్రుడు, ధర్మరాజు నమస్కరించి, ఆశ్రమంలోపలికి తీసుకెళ్తారు. వ్యాసమహర్షి వారికి కుశలమడుగుతాడు. కష్టసుఖాలు విచారిస్తాడు. అప్పుడు ధర్మనందనుడు "యుద్ధహత వీరవర్యుల యువిదలెల్ల పాడిదొరగి విశృంఖ లాత్వము వహించి కురుకులంబున కపకీర్తి కూర్చినారు" అని వ్యాసమహర్షితో చెబుతాడు. 'కులనాశనానికి కారకుడైయ్యాను' అనే అపకీర్తి నుండి తనను కాపడమని వ్యాసమహర్షిని వేడుకుంటాడు. ఈ సమస్యకు పరిష్కారం కోసం ఏకాంతంలో ముగ్గురు కలసి ఆలోచిస్తారు. పరిష్కారం కనుగొని దాన్ని రహస్యంగా ఉంచుతారు.మరునాడు ఉదయం వ్యాసమహర్షిని చూడడానికి సమీప ఆశ్రమాల నుండి మునులు, ఇతర ప్రజలు ధృతరాష్ట్రాశ్రమానికి వస్తారు. అందరూ ఒక చోట సమావేశమవుతారు. వ్యాసమహర్షి దు:ఖాన్ని గమనించి 'నీవు పుత్రశోకాన్ని విడువుము. చనిపోయినవారు తిరిగిరారు. నీకుమారులు స్వర్గంలో సంతోషంగా ఉన్నారు' అని అతనితో చెబుతాడు. అతని మాటలకు ' ఎంతో పరాక్రమవంతులైన నూరుగురు కుమారులను కన్నాను. వారూ, వారి భార్యలతో నా గృహం కళకళలాడేది. నేడు నా గృహం మరణ భూమిలా మారింది. దీనిని చూసి శోకించకుండా ఎలా ఉండాలి" అని ధృతరాష్ట్రుడు చెబుతాడు. ధృతరాష్ట్రుని దు:ఖాన్ని చూసి చలించిన వ్యాసమహర్షి 'నీకు ఏమి కావాలో కోరికో. తప్పకుండా ప్రసాదిస్తాను' అని ధృతరాష్ట్రునికి వరం ప్రసాదిస్తాడు. అప్పుడు ధృతరాష్ట్రుడు మరణించిన తన కుమారులను మరలా ఒక్కసారి సజీవంగా చూపించమని అడుగుతాడు. అతని మాటలు విన్న గాంధారి, ఇతర స్త్రీలు కూడా తమ తమ వారిని చూపించమని వ్యాసమహర్షిని వేడుకుంటారు. అప్పుడు వ్యాసమహర్షి " గంగాతీర పులినకమనీయ వేదికా స్థలులు జేరరండు సత్వరముగ మీరు చూడగోరు మీ బంధువుల నెల్ల నచట చూపువాడన్" అని

తర్వాత రోజు సూర్యోదయం తర్వాత వ్యాసమహర్షి గంగానదిలోనికి దిగి భారత యుద్ధంలో మరణించిన వీరులందరూ గంగానది ముఖంగా వెలుపలకు రండని ప్రార్థించగానే మరణించిన వీరులందరూ నదీ ముఖంగా బయటికి వస్తారు. వారిని చూసి అక్కడ ఉన్నవారందరూ ఆశ్చర్యపోతారు. వచ్చిన వీరులతో వారి భార్యలు, కుంటుంబ సభ్యులు ఆరోజు ఆనందంగా గడుపుతారు. తర్వాత రోజు ఉదయం మరలా వేదవ్యాసుడు గంగా నదిలో దిగి " నా ఘన మహిమాను భావమున గంగా ముఖంబున నుద్గమించి వచ్చిన మృత వీరు లెల్ల దివి జేరగబొందు నదీ ముఖంబునన్" అని పలకగానే వచ్చిన మృత వీరులందరూ గంగానదిలో దిగి అదృశ్యమైపోతారు. అప్పుడు వ్యాసుడు అక్కడ ఉన్న విధవలతో 'మీరు మీ భర్తలతో శాశ్వత సుఖాలు అనుభవించాలంటే మీరు కూడా గంగానదిలో మునగండి' అని చెబుతాడు. అతని మాటలను బలపరుస్తూ ధర్మరాజు, ధృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి కూడా వారిని తొందరగా గంగా నదిలో మునగమని చెబుతారు. భర్తల వియోగ భారంతో ఉన్న విధవలు వారి మాటలు నమ్మి గంగానదిలో మునిగి అదృశ్యమైపోతారు. అదిగో మరణించిన విధవలు వారి భర్తలతో పాటు అంతరిక్షంలోనికి వెళ్తున్నారని వ్యాసుడు ఆకాశం వైపు చూపిస్తాడు. అక్కడున్న ప్రజలకు మేఘాలు తప్ప మనుష్యులెవరూ కనిపించరు.

**ఒక రాఘవరెడ్డి కథ** :–పోలీసులు, నక్సలైట్ల ఆధిపత్య పోరులో నలిగిపోతున్న అటవీ సమీప గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న వెతలు ఎలాంటివి? ప్రజాసేవ కోసం పనిచేస్తున్నామంటునే ఇరు వర్గాలు గ్రామీణుల సున్నితమైన భావాలను, మానవీయ విలువలను ఎలా గొంతు నులుమేస్తున్నారనే విషయాన్ని అత్యంత ఆర్ద్రంగా చిత్రించిన కావ్యం ఈ రాఘవరెడ్డి కథ. "వర్గవైషమ్యం శాశ్వతమైనది. సర్వకాలాలలోనూ, సర్వదేశాలలోనూ ఏదో ఒక రూపంలో ఎప్పుడూ ఉన్నదే, ఉండేదే. ఇది చరిత్ర ఋజువు చేసిన సత్యం. కాబట్టి ఈ ఇతివృత్తాన్ని పద్యకావ్యంగా వ్రాయవచ్చునని నాకు తోచింది" అని పిళ్ళెగారు ఈ ఇతివృత్తం ఎంపిక చేయ్యడానికి గల కారణాన్ని పేర్కొన్నారు.

శేషాచలం కొండల పాదాల చెంత అది ఒక చిన్న పల్లె. ఆ పల్లెలో రెండు మిద్దెలు, దాదాపు పదిహేను పాకలు ఉన్నాయి.

"ఊరనున్నంతలో కొంత పెరుగన్న
పెద్దిరెడ్డిది మొగదుల పెద్దమిద్దె
బండి, యెద్లును, నాగళ్ళు, పసులపాక
ఎపుడు నారని పొయ్యి – ఆ యింటి కలిమి "

ఆ పల్లెకు వచ్చె ఏ కళాకారుడైన, అధికారైన పెద్దిరెడ్డి ఇంటి వద్దే భోజనం, విడిది చేస్తారు. అతడే ఆ గ్రామంలో పెద్దరైతు. అతడితోపాటు ఆ ఇంటిలో అతని భార్య, కూతురు ఉంటారు. కూతురు పేరు సీత. ఒక రోజు మిట్టమధ్యాహ్నం ఎండలో చాలా దూరం నుండి నదుచుకుంటు ఒక వ్యక్తి ఆ పల్లెకు వస్తాడు. అప్పటికే చాలా దూరం నడవడం వలన అతడు అలసిపోతాడు. అతడు పెద్దిరెడ్డి ఇంటి అరుగుపై కూర్చొనీ, సీతకు త్రాగడానికి మంచినీళ్ళు ఇమ్మంటాడు. సీత ఇచ్చిన నీళ్ళు తాగి, కొంతసేపు విశ్రాంతి తీపుకుంటాడు. అంతలో పెద్దిరెడ్డి మోటబాన ఎత్తుకొని పొలం నుండి వస్తాడు. అతనిని చూసిన ఆ కొత్త వ్యక్తి వెంటనే లేచి ఆ బానను పెద్దిరెడ్డి నుండి తీసుకొని, పాకలో కొంకానికి పెడతాడు.

పెద్దిరెడ్డి ఆ కొత్తవ్యక్తిని 'ఎవరు నువ్వు? ఎక్కడ నుండి వచ్చావు?' అని అడుగుతాడు. అప్పుడు ఆ కొత్తవ్యక్తి

ISBN No-978-93-89488-17-3

"మాది పీలేరు దాపున మద్దిలేరు

రెడ్లమే, నన్ను రాఘవరెడ్డి యంద్రు

అప్పులకు భూమి పరులకు నప్పగించి

తండ్రియు దల్లి వెనువెంట తరలి చనిరి"

అని చెప్పాడు. ఇంకా 'మా అమ్మానాన్న చనిపోవడంతో నా చదువు ఆగిపోయింది. ఉన్న ఊరిలో కూలినాలి చేసుకొని బ్రతికాను. అంతలో పెద్దఅగ్ని ప్రమాదం జరిగి మా గ్రామం మొత్తం కాలిపోయింది. ఉన్న ఊరిలో నిలువనీడలేక, జీవనోపదిలేక కొత్త ప్రాంతాన్ని వెదుకుతూ చాలా దూరం ప్రయాణం చేశాను. చివరకి ఈ పల్లెకు చేరుకున్నాను. మీరైన నా పనితనం చూసి, నచ్చితే మీ వద్ద జీతగానిగా పెట్టుకోమని' రాఘవరెడ్డి, పెద్దిరెడ్డిని అడుగుతాడు. పెద్దిరెడ్డి కొన్ని రోజులు రాఘవరెడ్డి పనితనాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తాడు. అతని పనితనం, వినయవిధేయతలు నచ్చడంతో పెద్దిరెడ్డి అతనిని జీతగానిగా పెట్టుకుంటాడు.

రాఘవరెడ్డి రోజు పెద్దిరెడ్డి వ్యవసాయాన్ని జాగ్రత్తగా చూసుకోవడం, ఎద్దుల్ని మేపడం, పండిన కూరగాయలు, తమలపాకులు, చింతపండు మొదలైన వాటిని నెరబైలు సంతలో అమ్మడం మొదలైన పనులు చేసేవాడు. అతడు పొలంలో పని చేస్తున్నప్పుడు సీతగాని, వాళ్ళ అమ్మగాని అతనికి భోజనం తీసుకొచ్చేవారు. ఈ విధంగా ఆ కుటుంబ ఆదరాభిమానాలనూ రాఘవరెడ్డి సంపాదిస్తాడు.

"కులమునను సాటివాడు, తక్కువగ జూచు

టెట్లు – పాలేరెయగుగాక – హీన కులము

కాదుగా – యని తగిన మర్యాద తోడ

మెలుగుదురువారు – హద్దులు మీరడతడు"

ఈ విధంగా ఆ కుటుంబ సభ్యులు రాఘవరెడ్డిని ఒక జీతగానిగా కాక సొంత మనిషిగా భావిస్తారు. రాఘవరెడ్డి ఆ పల్లె ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ వారి ఆదరాభిమానాలను పొందుతాడు.

ఒకే ఇంటిలో ఉండటం, మాట్లాడుకోవడం వల్ల ఏర్పడిన సాన్నిహిత్యం వలన సీత, రాఘవరెడ్డిని ప్రేమిస్తుంది.

"మనమున నొక నిర్ణయమున్

మొనకొనిరె నింక స్త్రీలు ముందు వెనుకలున్

గనరు,జగంబునె లెక్కకు

గొనరు, నడెచదరు తమంత కోరికలబడిన్ "

సీత తనను ఇష్టపడుతున్న విషయం రాఘవరెడ్డి గమనించినప్పటికి తన జాగ్రత్తలో తాను ఉంటాడు. ఒకసారి నెరబైలు నుండి సీతకు ఒక పెళ్లి సంబంధం వస్తుంది. సీత తల్లిదండ్రులకు ఆ సంబంధం నచ్చినప్పటికి, సీత "మీకు తనభారమై యుంటిగాక, నన్ను బావిలో పారద్రొబ్బుడు బరువుతీరు" అని తన అయిష్టతను వెల్లడిస్తుంది.

ఒక రోజు ఆ పల్లెకు పోలీసులు వస్తారు. 'పీలేరులో ఫ్యాక్టరీని నక్సలైట్లు తగలబెట్టారు. వారు ఇప్పుడు మీ

ISBN No-978-93-89488-17-3

కనబడలేదని గ్రామస్తులు పోలీసులతో చెబుతారు. ఆ గ్రామానికి రాఘవరెడ్డి కొత్తగా వచ్చాడనీ, పైగా పీలేరు వాడనీ పోలీసులు తెలుసుకొనీ, అతనిని అనుమానిస్తారు. కానీ ఆ పల్లె జనులందరూ "గంగమ్మయె లేనిచోట బలికై యొక పోతును ద్రెళ్ళ వైతురే? నమ్మడటంచు నందరు ఘనంబున బల్కిరి వాని వైపునన్." పల్లె జనులందరూ రాఘవరెడ్డి వైపు మాట్లాడటంతో పోలీసులు అతనిని విడిచిపెట్టి వెళ్ళిపోతారు.

పోలీసులు రాఘవరెడ్డి చొక్కా పట్టుకొని కొట్టడానికి సిద్ధమవ్వడం కళ్ళార చూసిన సీత భయపడుతుంది. తర్వాత రోజు ఆమె పొలం దున్నుతున్న రాఘవరెడ్డికి అన్నం తీసుకెళ్తుంది. నిన్న జరిగిన సంఘటన గుర్తుకు తెచ్చుకొని ఏడుస్తుంది. రాఘవరెడ్డి ఆమెను వాదార్చుతాడు. అప్పుడు సీత 'మంచో చెడ్డో నిన్ను ప్రేమించాను. నీవే నా తోడని నిర్ణయించుకున్నాను. చావైన బ్రతుకైన నీతోనే' అని రాఘవరెడ్డితో చెబుతుంది. అమె మాటలకు రాఘవరెడ్డి "పరువు ప్రాభవముంగల మీరలేడ? నా జీవనయాచనన్ పరుల జేరిన నా బ్రతుకేడ? నీకు నే నే విధి జూచినన్ తగుదునే! తలవంపులుకాదె రెడ్డికిన్" అని సమాధానం చెబుతాడు. కాని సీత రాఘవరెడ్డితో 'నా నిర్ణయం మారదు. కాదంటే నాకు మరణమే శరణ్యం' అని తన నిశ్చితాభిప్రాయాన్ని వెల్లడిస్తుంది.

ఒక రోజు రాత్రి ఆ పల్లెకు కొందరు నక్సలైట్లు వస్తారు. 'మేము పేదప్రజల పక్షాన భూస్వాములతో, పెట్టుబడిదారులతో పోరాడుతున్నాం. పోలీసులు మాకోసం గాలిస్తున్నారు. మేము మీ పల్లె చుట్టుప్రక్కల ఉన్న అడవిలో ఉంటున్నాం. మీరెవరూ మా గురించిన సమాచారాన్ని పోలీసులకు చెప్పకూడదు. మాకు కావలసిన నిత్యావసర సరుకుల్ని మీరు అందించాలి' అని నక్సలైట్లు, పల్లె జనుల్ని హెచ్చరిస్తారు. అప్పుడు ఆ పల్లె జనులు 'మీకు సహాయం చేసేటంత శక్తి మాకు లేదు. మేము పేదవారం. మీ గురించిన సమాచారం మేము ఎవరికి చెప్పం' అని నక్సలైటల్లను వేడుకుంటారు. పల్లె ప్రజలు అప్పటికప్పుడు కొన్ని నిత్యావసర సరుకుల్ని పోగుజేసి ఆ నక్సలైట్లకు ఇస్తారు. వాటిని తీసుకొని వారు అడవిలోకి వెళ్ళిపోతారు.

సీత రాఘవరెడ్డితో 'మొన్న నన్ను చూసి వెళ్ళిన నెరబైలు పెండ్లి కొడుకు తరుపువారు మా అమ్మానాన్నపై ఒత్తిడి తెస్తున్నారు.'

"ఒంటి కూతురి యాస్తిపై నొక్కకన్ను
వైచి తొందర పడుచున్నవారు వారు.
పట్టణమున నుద్యోగజీవన సుఖమ్ము
కోరి తొందర పడుచున్నవారు వీరు."

కాబట్టి వెంటనే ' నీవు నీ స్నేహితుల ద్వారా మా నాన్నకి నన్ను నీకిచ్చి పెండ్లి చెయ్యమని అడుగు' అని సీతరాఘవరెడ్డితో చెబుతుంది. కాని రాఘవరెడ్డి "తినినయింటి వాసములు లెక్కపెట్టెడి వరుసకాదె! దయతలచి కూడుపెట్టిన ధర్మపరుని కొంచెపఱచి సవాల్ చేసి కూతునడుగ" అని అమె మాటల్ని తిరస్కరిస్తాడు.

ఒక రోజు పెద్దిరెడ్డి బంధువు భాస్కరరెడ్డి, పెద్దిరెడ్డి ఇంటికి వస్తాడు. అతడు 'మీకు ఒక్కర్తే కూతురు.ఆమెకు పెండ్లి చేసి అత్తవారింటికి పంపిస్తే, తర్వాత మీ గతి ఏమవుతుంది. మీ ముసలితనంలో మిమ్మల్ని ఎవరు చూసుకుంటారు. వచ్చిన అల్లుడు మీ తదానంతరం ఉన్న ఆస్తి మొత్తం అమ్ముకొని పోతాడు. కాబట్టి ఇల్లరికం వచ్చే వ్యక్తితో సీతకు వివాహం చేస్తే బాగుంటుంది. రాఘవరెడ్డిని మారు కొన్ని నెలలుగా చూస్తున్నారు. అతడు మంచి పనోడు.

ISBN No-978-93-89488-17-3

అతనికి సీతనిచ్చి పెండ్లి చేస్తే ఎలా ఉంటుందో ఒక సారి ఆలోచించండి' అని పెద్దిరెడ్డి దంపతులతో చెబుతాడు. భాస్కరరెడ్డి మాటలు పెద్దిరెడ్డికి బాగా నచ్చినప్పటికి, అతని భార్య కొంత కంగారు పడుతుంది. అప్పుడు పెద్దిరెడ్డి ఆమెతో "మనయింట మనబిడ్డ చేతిమీద బ్రతుకు కడతేర్చుకొని వెళ్ళవచ్చు మనము. పెద్దిరెడ్డి యిల్లను పేరు వెలిసిపోక నిలుచు నొకయింటి పేరుగా నేటినుండి" అని చెప్పి, ఒప్పిస్తాడు. చివరికి సీతని రాఘవరెడ్డికిచ్చి పెండ్లి చేయాలని వారు నిర్ణయించుకుంటారు. తర్వాత రోజు రాఘవరెడ్డి పుట్టుపూర్వోత్తరాలు విచారించడానికి పెద్దిరెడ్డి, భాస్కరరెడ్డి మద్దిలేరు వెళ్తారు. ఈ విషయం తెలిసిన సీత, రాఘవరెడ్డి చాలా సంతోషిస్తారు.

కొన్ని రోజుల తర్వాత మరలా పోలీసులు ఆ పల్లెకు వస్తారు. తాము హెచ్చరించి నప్పటికి నక్సలైట్లకు సహాయం చేసి నందుకు పల్లెజనాన్ని తిడతారు. ఈవిధంగా మరొకసారి జరిగితే తగిన శాస్తి చేస్తామని హెచ్చరిస్తారు. 'మేము నక్సలైట్ల స్థావరాలు కనిపెట్టడానికి అడవిలోకి వెలుతున్నాం. మాకు దారి చూపించడానికి మీలో కొందరు మా వెంట రావాలి' అని పోలీసులు రాఘవరెడ్డితో పాటు మరో ముగ్గుర్ని అడవిలోకి తీసుకు వెళ్తారు. అడవిలో వారికి నక్సలైట్లు కనబడలేదు. కాని వారి స్థావరాలు కొన్ని కనబడతాయి. పోలీసులు వాటిని ధ్వంసం చేస్తారు.

పోలీసులు వెళ్ళిన తర్వాత రోజు రాత్రి నక్సలైట్లు ఆ పల్లెపై పడతారు. ' మా స్థావరాలు పోలీసుల కంటపడటానికి కారణం మీ పల్లెవారే. మీకు ముందే హెచ్చరించాం. కాని మీరు మా మాటలు లెక్కచేయలేదు. ఇప్పుడు మిమ్మల్ని కాల్చిపారేస్తే ఏ పోలీసోళ్ళు వచ్చికాపాడుతారో చూస్తాం' అని నక్సలైట్లు పల్లె జనాల వైపు తుపాకుల్ని ఎక్కుపెడతారు. అప్పుడు ఆ ప్రజలు ' మీరు వెళ్ళిన తర్వాత పోలీసులు వచ్చి మా పల్లెపై పడ్డారు. మీకు సహాయం చేసినందుకు మమ్మల్ని తిట్టారు. అడవిలో దారి చూపించడానికి మా వారిని బలవంతంగా తీసుకుపోయారు. అప్పటికి మా వారు మీరున్న ప్రాంతాలు పోలీసులకు కనిపించకుండా వారిని దారితప్పించారు' అని నక్సలైట్లను వేడుకుంటారు. వారి మాటలకు శాంతించిన నక్సలైట్లు భవిష్యత్తులో మరలా ఇలా జరగ కూడదని హెచ్చరించి, అడవిలోకి వెళ్ళిపోతారు.

సీత, రాఘవరెడ్డిల వివాహానికి ముహూర్తం నిర్ణయిస్తారు. పెండ్లి పనులు వేగంగా జరగడం చూసి రాఘవరెడ్డి ఊహల్లో విహరిస్తాడు.

"ఇల్లున్ వాకిలిలేని నాకు నొక యి
లీరీతి ప్రాప్తించునే
యిల్లంట్రంబగుగాక నా మనికికిన్
హీనంబుగా దోచ దీ
యిల్లాలుం, బయి పిల్లలుంగలుగ నే
నిచ్చోట క్రొంబుట్టువున్
వెళ్ళంబుచ్చెద, నిల్చెదన్ మనిషిగా
పేరొందెదన్ రైతుగా"

ఈవిధంగా రాఘవరెడ్డి తన అందమైన భవిష్యత్తును గురించి ఆలోచిస్తూ పెండ్లి పనుల్లో చురుకుగా పాల్గొంటాడు.

తాను కోరుకున్న వ్యక్తి తనకు భర్తగా రావడంతో సీత ఆనందానికి హద్దులు లేవు.

"పున్నెముకొద్ది యబ్బునట
పూరుషు, డబ్బెను నాకు శీల సం

పన్నుడు, రాఘవుండు గుణ

వంతుడు, నీతిపరుండు, సేద్యమం

దెన్నడు ప్రాలుమాల, డొక

యింత ప్రలోభము పాలుకాడు, నా

కన్నులు, బుద్ధియున్, మనసు

కాయము సర్వము నాక్రమించుచున్" అని సీత మనస్సులో సంబరపడసాగింది.

రాఘవరెడ్డి వరి పంట కోసి కుప్పవేయిస్తాడు. ఆ రోజు రాత్రి ఆ కుప్పకి కాపలాకు వెళ్తాడు. అర్ధరాత్రి కొందరు నక్సలైట్లు రాఘవరెడ్డిని చుట్టిముట్టి "ఏరా! పోలీసులకున్ మా రాకలు,పోక, లునికి, వ్యూహంబుల్ చేరుచున్నవి ముందుగ. కారణ మీవనుచు డెలిసె కనుగొని చూడన్" అని రాఘవరెడ్డిని కత్తులతో పొడుస్తారు. అంతలో పోలీసులు రావడంతో నక్సలైట్లు అడవిలోకి పారిపోతారు. కొన ఊపిరితో ఉన్న రాఘవరెడ్డి పోలీసులైన తనను కాపాడుతారని వారివైపు తిరిగి కేకలు వేస్తాడు. కాని పోలీసులు రాఘవరెడ్డికి నక్సలైట్లతో సంబంధాలున్నాయని ఊహించి అతనిని తుపాకితో కాల్చిచంపుతారు. ఈ విధంగా పోలీసులు, నక్సలైట్ల అనుమానపు జ్వాలల్లో రాఘవరెడ్డి జీవితం కాలిపోతుంది. పల్లె ప్రజలందరూ విషాదంలో మునిగిపోతారు. తాను నిర్మించుకున్న ఆశల పల్లకి కూలిపోవడంతో సీత, రాఘవరెడ్డిని కలవరిస్తూ మరణిస్తుంది.

**ఓరుగల్లు – వీరగల్లు** :– యాదవుల రాజధాని నగరం దేవగిరి వర్ణనతో ఈ పద్యకావ్యం ప్రారంభమవుతుంది. ఈ యాదవ రాజ్యానికి రాజు మహాదేవుడు. ఉత్తరాది ప్రాంత పాలకులు ఈ యాదవ రాజ్యాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తారు. కాని యాదవ సైన్య పారాక్రమానికి లొంగి, వెనుదిరుగుతారు. అటువంటి యాదవ రాజ్య పాలకుడైన మహాదేవుడు తమ రాజ్యానికి దక్షణంగా ఉన్న తెలుగు రాజ్యమైన కాకతీయ రాజ్యాన్ని ఆక్రమించుకోవాలని అనుకుంటాడు. కాని తెలుగు వీరుల బల పరాక్రమాలకు భయపడి ఆ సాహసం చేయలేకపోతాడు. ఆ సమయంలో కాకతీయ రాజ్యాన్ని గణపతి దేవుని కుమార్తె రుద్రమదేవి పరిపాలిస్తుంది. తన అసమర్థతను కుప్పిపుచ్చుకోవడానికి మహాదేవరాజు" వినుడీ కయ్యము నెయ్యమున్ సమబలాభివ్యక్తులం జెల్లుగాక నరేంద్రుల్ వనితా విరోధమును వీకన్ జేకొనన్ శౌర్యమే" అని వ్యర్ధ ప్రగాల్భాలు పలుకుతాడు.

' కాకతీయ రాజ్యాన్ని ఒక ఆడది పాలిస్తుంది. ఆ కాకతీయ వంశంలో రాజ్యాన్ని పాలించగలిగిన సమర్ధులైన మగవారు లేరా? కాకతీయ సైన్యంలో వీరులకు ఒక ఆడదాని పాలనను అంగీకరించడానికి సిగ్గు లేదా? అని మహాదేవుడు తెలుగు వీరులను నానారకాలుగా నిందిస్తాడు. కాని ఆ యాదవరాజుపైకి ఈవిధంగా బీరాలు పలికినా, అతనికి "కాకతీశ్వరిని రుద్రమ నాత్మదలచినంతనే వేపథువున్, వివర్ణతయు, వెక్కసపాటును, ఘర్మవారియన్ దోపగ, గుండె ఝల్లుమను. తూలును మాటయు, పాయు ధైర్యమున్".

యాదవరాజు మహాదేవుని మాటలను నమ్మి కొందరు కాకతీయ సామంతులు 'గణపతిదేవుడు సమర్ధుడు. అతనిని ఎదిరించలేకపోయాం. కాని ఇప్పుడు అతని కుమార్తె రుద్రమదేవి కాకతీయ రాజ్యాన్ని పాలిస్తుంది. ఒక ఆడదానిని ఓడించి రాజ్యాన్ని ఆక్రమించడం కష్టం కాదు' అని భావిస్తారు. యాదవరాజు అండతో కాకతీయుల రాజధాని నగరం ఓరుగల్లును ముట్టడిస్తారు. అప్పుడు కాకతీయ రాణి రుద్రమాంబ తనకు ఆప్తులు, మిత్రులైన వారితో కలసి

ISBN No-978-93-89488-17-3 

శత్రుసైన్యాలను ఎదుర్కొంటుంది. ఈ పోరాటంలో కాకతీయ సైన్య పరాక్రమానికి, రుద్రమాంబ సాహసానికి యాదవ సైన్యం కకావికలై వెన్నుచూపుతుంది. యాదవరాజు మహాదేవుడు రుద్రమాంబకు బంధీగా చిక్కుతాడు.

బంధీగా చిక్కిన మహాదేవరాజును కాకతీయ సైన్యం రుద్రమదేవి ముందు నిలబెడతారు. ' నీకు ఎటువంటి ప్రాణహాని తలపెట్టను. అవిధేయులైన మా సామంతుల మాటలు విని, కొంచెం కూడా ఆలోచించకుండా మందబుద్ధితో మాపై దాడి చేశావు. నీవు గొప్ప పరాక్రమవంతుడైన రాజువు. నీది సిరి సంపదలతో తులతూగే రాజ్యం. అటువంటి నీకు పొరుగు రాజ్యాలని ఆక్రమించాలన్న ద్రోహబుద్ధి మంచిది కాదు. నా తండ్రి గణపతి దేవుని దిగ్విజయ యాత్రలను గురించి తెలిసి కూడా మా రాజ్యంపై దండెత్తడానికి, నీకు ధైర్యం ఎలా వచ్చింది? వాటిని మరచిపోయావా?' అని రుద్రమాంబ, మహాదేవునితో పలుకుతుంది. ఇంకా

" అతివయొ, బాలుడో, గత వ
యస్కుడొ, యేలిక యెవ్వరైన నే
మి? తెలిసి కొమ్ము, పౌరుషము
మిన్నులు మట్టిన తెల్గుజాతి కా
కతి రణవారు జాతి, కడి
కండలు చీల్చెడి జాతి దానియు
ద్ధృతి గడపంగ నోపుదువెద
రిత్త ప్రగల్భము లాడి గెల్తువే?"

అని తెలుగుజాతి పరాక్రమాన్ని వివరిస్తుంది. యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాలకు కోటి, యుద్ధానికైన వ్యయానికి కోటి మొత్తం రెండు కోట్ల విలువగల కానుకలను చెల్లించమని యాదవరాజును రుద్రమాంబ ఆదేశిస్తుంది. వెంటనే యాదవరాజు మంత్రులు దేవగిరి నుండి రెండు కోట్లు విలువగల కానుకలు తెచ్చి రుద్రమాంబకు చెల్లిస్తారు. రుద్రమాంబ మహాదేవరాజుకు ప్రాణభిక్ష ప్రసాదిస్తుంది.

రుద్రమదేవి దయతో ప్రాణాలు దక్కించుకున్న ఆ యాదవరాజు అవమాన భారంతో దేవగిరికి వెళ్తాడు. ' ఏ రాజ్యాన్ని ఎవరు పాలిస్తే నా కెందుకూ. ఆ కాకతీయ రాణి రుద్రమాంబను తూలనాడడం ఏలా, ఆ క్షుద్ర వీద్రోహులైన సామంత తెలుగు దొరలు నన్ను సహాయంగా రుద్రమాంబతో యుద్ధానికి రమ్మని కోరటమేలా, సాధ్యాసాధ్యాలు ఆలోచించకుండా యుద్ధానికి వెళ్ళడం ఏలా. చేతులార నేనే ఈ చేటును తెచ్చుకున్నాను' అని మహాదేవరాజు చింతిస్తాడు. రాణివాసం వారికి గానీ, మంత్రులకు గానీ, ప్రజలకు గానీ తన ముఖం చూపించకుండ కాలం గడుపుతాడు.

ఈ విధంగా అవమాన భారంతో కాలం వెళ్ళదీస్తున్న యాదవరాజును ' గెలుపోటములు సహజం. కొందరు మూర్ఖులైన తెలుగు దొరల మాటలు విని సరైన వ్యూహం లేకుండా వెళ్ళడం వలనే ఓడిపోయాం. నీవు ఢిల్లీ, గుజరాత్, విదర్భ ప్రాంతాలను జయించిన ప్రతాపవంతుడవు. ఇప్పుడు ఈ చిన్న పరాజయానికే చింతించడం తగదు. మనం మంచి సమయం చూసి, సరైన సన్నాహాలతో యుద్ధానికి పోతే విజయం తప్పకుండా వరిస్తుంది' అని అతని మంత్రులు ఓదార్చుతారు. కాని రుద్రమాంబ చేతిలో పొందిన అవమానపుటగ్నిలో దహించుకుపోతున్న యాదవ రాజుకు ఆ మంత్రుల మాటలు ఏమాత్రం సాంత్వన కలిగించలేదు.

దేవగిరి నగరంలోని యువకులు విలాసాల జీవులు. జీవనోపది మార్గాలు చాలా ఉండటంతో పనిపాటు లేక "అచ్చుబోసిన యాబోతులనగవారు, తిరుగుదరు బాధ్యతలు మాని పురము నందు." యాదవరాజు కాకతీయుల చేతిలో ఓడినప్పటి నుండి దేవగిరి యువకులందరూ విషాదంలో మునికిపోతారు. నగరమంతా కళావిహీనంగా మారిపోతుంది. కాకతీయులను, వారి రాణి రుద్రమదేవిని ఏమి చేయలేక " ఓరుగల్లుకు ప్రతిరూప మొకటి చేసి, కొదరి కసిదీర దానిని గ్రొచ్చి కూర్చి మట్టగింతము జనులు సమ్మతిని జూడ, నదియె నేటికి కర్తవ్యం' అని దేవగిరి యువకలు నిర్ణయించుకుంటారు. ఈ విధంగా తమకు తరిగిన అవమానం నుండి కొంత సాంత్వన పొందవచ్చుననుకొంటారు.

నిర్ణయించిందే తడవుగా దేవగిరి యువకులు ఒక మూరెడెత్తు మట్టికోటను నిర్మిస్తారు. ఓరుగల్లు కోటలోని మైలసంత, మడిసంత, వేయిస్తంభాల గుడి, సానివీధి విపణివీధి, రాచవీధి, రాజభవనము మొదలైన వాటికి చిహ్నంగా ఆ మట్టికోటలో కొన్ని గుర్తులు ఉంచుతారు.

" ఇదె యోరుగలు కోట, యిది(గ్రొచ్చి యీ యగ
డ్తను బూడ్చివైతము తరలి రండు
ఇదె కంపకోట, యియ్యెడ నిప్పుబెట్టి కా
ల్చెదము బూడిదగాగ కదిలిరండు
ఇదె సాని వీధి, యింటింటను దూరి తొ
య్యలుల బట్టుదముగా కరుగు దెండు
ఇదె వీటి విపణి, సంపదల కాణాచి ని
శ్శంక కొల్లలు గొట్ట సాగిరండు"

అని ఆ దేవగిరి యువకులు మిక్కిలి ఆనందంతో కేరింతలు కొడతారు. రేపు ఉదయం వచ్చి ఆ మట్టి కోటను నాశనం చేయాలని నిర్ణయించుకుంటారు.

దేవగిరికి వెలుపల చిన్నపాక నిర్మించుకొని బాచన అనే వ్యక్తి నివశించేవాడు. అతడు జీవనోపది నిమిత్తం ఓరుగల్లు నుండి దేవగిరికి వచ్చిన తెలుగువాడు. సైనికులకు అవసరమైన విల్లమ్ములు చేయడం అతని పని. దేవగిరి యువకులు ఓరుగల్లు ప్రతిమ చేసిరనీ, దానిని రేపు నాశనం చేస్తారని బాచనకు తెలుస్తుంది. అతనిలో మాతృభూమిపై గౌరవవాభిమానాలు పెల్లుబుకుతాయి. "యీ తెల్గువాడొక్కడు ద్దామ స్ఫూర్తి జరింపగా రిపుల దోర్దొష్ట్యంబులుం జెల్లునే" అని ఆ దేవగిరి యువకులకు తెలుగు వీరుల సామార్థ్యాన్ని చూపించాలని నిర్ణయించుకుంటాడు. వారితో పోరాటానికి అవసరమైన బాణాలు, తైలము, కప్పురము, దూది, ద్రావకం, గుగ్గిలం, లక్క సమకూర్చుకుంటాడు. బాణాల మొనలకు వాటిని అమర్చి, రెండు బలమైన ధనస్సులను సిద్ధం చేసుకుంటాడు ఈ విధంగా దేవగిరి యువకులతో పోరాటానికి బాచన సిద్ధమవుతాడు.

తర్వాత రోజు సూర్యోదయ సమయానికి దేవగిరి యువకులు ఓరుగల్లు ప్రతిమ వద్ద గుముకూడుతారు. దానిని నాశనం చేయడానికి సిద్ధపడతారు. అంతలో బాచన అక్కడికి వచ్చి ' మీ ప్రయత్నము మానండి. మిమ్మల్ని చిన్నాభిన్నం చేయడానికి ఇక్కడ ఒక తెలుగువీరుడు ఉన్నాడు. ఓరుగల్లు నిజమైనదైన, ప్రతిమైన మాతృభూమికి అవ

ISBN No-978-93-89488-17-3

పుట్టిన ఊరిలో దిక్కులేక ఇక్కడికి వచ్చావు. ఇక్కడ బాగా బలిసి మాపైనే తిరగబడతావా. మాకు అడ్డు తప్పుకో. లేకపోతే నిన్ను కూడా ఈ ప్రతిమతో పాటు తగలబెడతాం' అని బాచనతో అంటారు. దీనితో బాచన తన వద్ద ఉన్న అగ్నిబాణాలని వారిపై ప్రయోగిస్తాడు. దేవగిరి యువకులు ఈ అగ్నిబాణాల దాటికి చెల్లాచెదురైపోతారు. ఈ మంటలు నగరమంతటా వ్యాపిస్తాయి. ఆ మంటల్ని చూసి రజభటులు అక్కడికి వస్తారు.

దేవగిరి యువకుల ద్వారా జరిగిన విషయం తెలుసుకున్న రాజభటులు 'ఏరా! తిన్నది అరగడం లేదా. మా ఊరి అన్నం తిని, మా ఊరి నీళ్ళు త్రాగి మాకే ద్రోహం చేస్తావా! విల్లమ్ములు చేయడంలో మంచి నైపుణ్యం గలవాడవని నిన్ను చేరదీస్తే ఇలా చేయవచ్చా' అని బాచనతో పలుకుతారు. వారి మాటలకు బాచన

" నా పురంబును జెరుప మీ రోపినపుడు
మీ పురంబును జరుపనే నోపనేమి?
ఒక్కరుడనైన నేమి? నా యూపిరున్న
దాక పోరాడి చచ్చెదగాక యిచట" అని సమాధానం చెబుతాడు. రాజభటులపైకి అగ్నిబాణాలు ప్రయోగిస్తాడు. దేవగిరి నగరం మొత్తం కకావికలమవుతుంది.

బాచనను నిలువరించడానికి దేవగిరి సైనికులు వ్యూహరచన చేస్తారు. వందల బాణాలు ఒకేసారి బాచనపై ప్రయోగిస్తారు. ఈ బాణాలు తగిలి బాచన నేలకొరుగుతాడు. ఈ విధంగా బాచన తెలుగు నేల, తెలుగు జాతి గౌరవ ప్రతిష్ఠలు పరదేశంలో నిల్పే ప్రయత్నంలో మరణిస్తాడు.

వేగుల ద్వారా రుద్రమదేవికి బాచన పరాక్రమం, దేశభక్తి తెలుస్తుంది. 'బాచన మన సైనికుడు కాదు. ఏనాడు మనపై ఆధారపడలేదు. కాని మాతృభూమిపై ప్రేమతో తన ప్రాణాలు అర్పించాడు. దేశభక్తులలో అతనికి సరితూగేవారు లేరు' అని రుద్రమాంబ తన కొలువులో అతని త్యాగాన్ని కొనియాడుతుంది. బాచన త్యాగం ఓరుగల్లు ఉన్నంతవరకు చిరస్థాయిగా ఉండేలా అతని పేర ఒక వీరగల్లును ఓరుగల్లు కోటలో ప్రతిష్ఠిస్తుంది.

" తెలుగు తేజంబునకు వింత దీప్తి గూర్చి
తనువు రాల్చిన బాచన ఘన చరిత్ర
తలచుకొందురు తరతరంబులకు నిట్లు
వీర బాచన పేరదీ వీరగల్లు "

ఈ వీరగల్లు వరంగల్లు కోటలోపల పడమటి ప్రవేశ ద్వారం కుడివైపున వెలసి నేటికీ పూజలందుకొంటుంది.

## కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై పద్యకావ్యాలు – స్త్రీ చైతన్య వాహికలు:–

కరణం బాల సుబ్రహ్మణ్యం పిళ్ళైగారు తన పద్యకావ్యాలలో ప్రాచీన కాలం నుండి నేటి వరకు స్త్రీలు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. అదే సమయంలో అవకాశం లభిస్తే స్త్రీలు పురుషులతో సమానంగా రాజా ్యలు పాలించగలరనీ, యుద్ధాలలో గొప్ప పరాక్రమం చూపగరనీ తన కావ్యాల్లో చూపించారు. ప్రస్తుత సమాజం న ందలి వివాహ వ్యవస్థలోని లోపాలను తన కావ్యాలతో ఎత్తి చూపారు. స్త్రీ మనస్సునూ, అందలి రాగద్వేషాలనూ తన కావ్యాలలో అద్భుతంగా చిత్రించిన ఘనుడు పిళ్ళైగారు.

పిళ్ళైగారి పౌరాణిక పద్యకావ్యం విషాదమాధవి స్త్రీ అంటే అనాదర, ఉదాసీన భావాలు ఈనాటివి కావని స్పష్టం

ISBN No-978-93-89488-17-3

కథ సూచిస్తుంది. మాధవికి దారుణమైన అన్యాయం చేసినవారు సామన్యులూ, అనామకులూ కారు – తండ్రి యయాతి, అయోధ్యరాజు ఇక్ష్వాకుడు, కాశీరాజు దివోదాసు, భోజరాజు ఉశీనరుడు. వారికంటే ముఖ్యంగా మహర్షి విశ్వామిత్రుడు, అతని శిష్యుడు గాలవుడు. తండ్రి ఆమెను దానం చేస్తే, గాలవుడు ఆమెను తార్చాడు. తక్కిన నలుగురూ ఆమెను లైంగికంగా హింసించి, పిల్లల్ని (కొడుకుల్ని మాత్రమే) కనిపించి, వాళ్ళను తాము ఉంచుకొని ఆమెను గెంటివేస్తారు.

" ఎక్కడ భూతలేశ్వరులు
నెక్కడ మౌని శిఖావతంసు లిం
కెక్కడి ధర్మశాస్త్రములు
నెక్కడి సజ్జన సంప్రదాయముల్
చిక్కిన చాలు నొక్కసర
సీరుహలోచన, సర్వధర్మముల్
గ్రక్కున ద్రోచి యెమ్ములకు
గ్రమ్మెడు కుక్కలు గారె యెల్లరున్"

అని పిళ్ళైగారు స్త్రీల పట్ల పురుషుల దృష్టి కోణాన్ని మన ముందుంచారు. కవి చెప్పిన ఈ మాటలు సర్వకాలికం. ప్రస్తుత సమాజంలో కూడా ఎన్ని చట్టాలు తీసుకు వచ్చిన స్త్రీలపై హింస తగ్గకపోవడం మనం గమనించవచ్చు.

ఈ కథలో మాధవికి జరిగిన అన్యాయాలలో చాలా ప్రమాదకరమైనది ఏమిటంటే– " ఒక్క మహానుభావు నతుల వరమునన్ తనయవతి నయ్యునే కన్యగ యగుదుంగాక నిమ్మునన్నితనికిన్" అని మాధవి నోట పలికించడం. ఇంత కంటే స్త్రీకి పురుషుడు చేయగల వంచన, కీడు మరొకటుండదు. ఈ దుర్మార్గాన్ని పిళ్ళైగారు " మొగమున నుమిసిన యుమ్మియె వగవక వస్త్రమున దుడిచివైచిన పోవన్ మగవాడు కూడి విడిచిన మగువకు కన్యాత్వమెట్లు మాయక యుండున్" అని ప్రశ్నించారు. కన్యాత్వం పేరుతో స్త్రీలపై జరిగిన మరోక దాడిగా పిళ్ళైగారు దీనిని చిత్రించారు.

మాధవి జీవితాన్ని ఆధారం చేసుకొని పిళ్ళైగారు సమాజంలో స్త్రీ మీద జరుగుతున్న నిశ్శబ్ద హింసను గొప్పగా చిత్రించారు.

" ఈ యనాదరణంబులు నిట్టి కంట
గింపులిట్టి బలాత్కృతు లిట్టి హింస
లెంతకాల మెన్ని యుగంబు లెన్ని కల్ప
ములు భరించుచు పడి యుండవలయు స్త్రీలు?

అని మాధవి ముఖంగా ప్రశ్నించగల ఆధునిక సంస్కారం బాలసుబ్రహ్మణ్యం గారికుంది.

ఓరుగల్లు – వీరగల్లు పద్యకావ్యం ద్వారా పిళ్ళైగారు ఒక స్త్రీ పురుషులతో సమానంగా రాజ్యపాలన నిర్వహించగలదనీ, యుద్ధాలలో గొప్ప పరాక్రమాన్ని చూపగలదనీ రుద్రమాంబ పాత్ర ద్వారా నిరూపించారు.

" ఒక కంట సౌమ్యమును వే రొకకంటను రౌద్రభావ మొక్కట నెలవై
ప్రకట శరత్ గ్రీష్మర్తూ
త్సుకతను కాకతి యశస్వి శోభిల్లెసభన్"

ISBN No-978-93-89488-17-3 

అని అన్న పిళ్ళైగారి మాటలు రుద్రమాంబ రాజసానికి నిదర్శనం.

కాకతీయ – యాదవ యుద్ధంలో రుద్రమదేవి గొప్ప పరాక్రమం చూపి, విజయం సాధిస్తుంది.

" డాలున్ ఖడ్గము బూని విస్ఫుర దవ
ష్టంభంబునన్ రాజ్ఞి క
ల్లోలాభీల రణాంగణంబున దురా
లోక ప్రతాపంబు ని
ర్వేలంబై యెటు జూడ తానె యయి ని
ర్ణిద్రంబుగా స్వీయ సై
న్యాళిం దా పురికొల్పుచున్ దిరిగె ను
ద్యత్పౌరుషావేశయై "

అన్ని పిళ్ళైగారు అన్న మాటలు రుద్రమాంబ పరాక్రమానికి నిదర్శనం.

పిళ్ళైగారు ఒక రాఘవరెడ్డి కథ పద్యకావ్యంలో సీత, రాఘవరెడ్డిని ప్రేమిస్తుంది. తన మనస్సులోని ప్రేమను రాఘవరెడ్డితో చెబుతుంది. కాని రాఘవరెడ్డి తన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆమె ప్రేమను తిరస్కరిస్తాడు. కానీ సీత చావైన బ్రతుకైన తనతోనేనని రాఘవరెడ్డితో చెబుతుంది. ఆ సమయంలో " మనమున నొక నిర్ణయమున్ మొనకొనిరే నింక స్త్రీలు ముందు వెనుకలున్ గనరు, జగంబునె లెక్కకు గొనరు, నడచెదరు తమంత కోరికలబడిన్" అని అన్న పిళ్ళైగారి మాటలు స్త్రీల మనస్సునూ, వారి దృఢ నిశ్చయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

పిళ్ళైగారు ప్రస్తు సమాజంలోని వివామ వ్యవస్థను నిశితంగా విమర్శించారు. ఆడపిల్ల ఇష్టాయిష్టాలతో సంబంధంలేకుండా ఎవరో ఒక అపరిచితుని తీసుకువచ్చి ఇడే నీ భర్త అని చెప్పే ప్రస్తుత వివాహా వ్యవస్థ స్త్రీల పరిస్థితిని మరింతగా దిగజార్చే విధంగా ఉందని పిళ్ళైగారు ఒక రాఘవరెడ్డి కథ పద్య కావ్యంలోని సీత పాత్రద్వారా వ్యక్తంజేశారు.

" ముక్కు మొగంబెరుంగని ప్ర
బుధుని నొక్కని దెచ్చి, పీటపై
ప్రక్కన కూలవైచి, యొక
పగ్గము నా మెడగట్టనిచ్చి, 'నీ
దిక్కిక వీడెపో' యనిన
దేబె మొగంబున పోయి వానికిన్
ప్రక్కన జేరి జీవితము
పంచుట కంటెను ఘోరమున్నదా"

అని సీత ముఖంగా పిళ్ళైగారు అన్న మాటలు ప్రస్తుత వివాహ వ్యవస్థలోని లోపాలను తెలియజేస్తున్నాయి.

చరిత్రకెక్కని మారణహోమం పద్యకావ్యంలో పురుషాదిపత్య సమాజంలో స్త్రీలు ఏవిదంగా నలిగిపోయారో, పాతివ్రత్యం, ధర్మం పేరుతో పురుషులు స్త్రీల మానప్రాణాలను హరించారో రచయిత పాఠకుల ముందుంచారు.

ఆనాడు యుద్ధంలో మరణించిన భర్తలను చూసినప్పుడు మరణించని వారూ, ఇన్ని రోజులు భర్తలు లేకుండా జీవించిన వారూ ముని చెప్పినంతనే ఆ నీళ్ళలో మునిగి మరణించడం ఏమిటని రచయిత ప్రశ్నిస్తారు. కర్ణుడు మరణించిన బాధలో ఉన్న కుంతి గానీ, నూరుగురు కుమారులని పోగొట్టుకున్న ధృతరాష్ట్ర గాంధారీలు గానీ గంగా నదిలో మునిగి తమ కుమారుల వద్దకి ఎందుకెళ్ళలేదని రచయిత నిగూడంగా ధర్మరాజు, వ్యాసమహర్షి, ధృతరాష్ట్రుల పన్నాగాన్ని మనుముందుంచారు. " పురుషులు యుద్ధంలో మరణించిన తర్వాత చాలా కాలానికి విధవలందరూ సంఘాత బలవన్మరణం పాలుకావడం ఇక్కడే కనబడుతూ ఉంది. భారతదేశంలో తరువాత అనేక శతాబ్దాలు కొనసాగిన బలవంతపు సహగమనాలకు నాంది యిదియేనేమో" అని పిళ్ళెగారు ఆనాటి సంఘటన ప్రభావం తర్వాత తరాలపై ఏ విధంగా ఉందో వివరించారు. భారతంలోని ఈ సంఘటనను ముప్పాళ్ళ రంగనాయకమ్మగారు ' పుణ్య సహగమనంగా' వర్ణించారు.

# స్త్రీవాద కవిత్వం-పరిశీలనం

**ఆచార్య.జి.బి.ఆనంద కుమార్**

**శాఖాధిపతి**

**తెలుగు శాఖ**

**నోబుల్ కళాశాల(స్వ)**

**మచిలీపట్టణం,**

**గెస్ట్ ఫ్యాకల్టీ,తెలుగు శాఖ,**

**కృష్ణా విశ్వవిద్యాలయం,మచిలీపట్టణం .**

gogulamudibak@gmail.com
9440423540

**I.ఉపోద్ఘాతము:**

నాటి నుండి నేటి వరకూ స్త్రీ అనేక విధాలుగా గౌరవింపబడుతూనే ఉంది.సమాజలో, కుటుంబంలో స్త్రీ పాత్రఅనిర్వచనీయం .

**'యత్ర నార్యస్తు పూజ్యతే**
**తత్ర రమన్తి దేవాః'**

ఎక్కడ స్త్రీ గౌరవింపబడుతుందో అక్కడ దేవతలు సంచరిస్తా రనేది పెద్దోక్తి. కుటుంబంలోఎక్కడ స్త్రీ సంతోషంగా ఉంటుందో అక్కడ అన్ని సమృద్ధిగా ఉంటాయి. ఎక్కడ స్త్రీ దుఃఖిస్తూ, కన్నీరు కారుస్తు ందో అక్కడ స్మశాన వాతావరణం నెలకొంటుందనేది పెద్దల ఉవాచ.

**'గృహిణీ యదిగేహేన స్యాత్**
**అవిద్యమానం న తత్ర కంచిదపి**
**యది సైషా యది చోగ్రా**
**తద్గే హమ్వ్యాగ్మయుజ్ఞ్ మహాగుల్మమ్'**

ఇల్లా లు ఇంట్లో ఉంటేలేనిదంటూ ఏమి ఉండదు. ఒకవేళ ఆమె ఇంట్లోలేకపో యినా, కోపంగా ఉన్నా ఆ గృహం పులితో కూడిన పొ దలాంటిది,
ఇదిస్త్రీ పారమార్థిక తత్త్వం.

పూర్వకాలంనుండిస్త్రీ మాతృమూర్తిగా, ఇంటికి దీపంగా,త్యాగశీలిగాఒక ప్రక్కనుండి చూస్తూ నే, మరొకప్రక్క ఆమెను బానిసగా, వ్యక్తిత్వంలేనిదానిగా, పరాధీనగాచూసారు.

**II. ప్రాక్తన కాలం నుండినే టివరకూ – స్త్రీప్ర స్థానం.**

ISBN No-978-93-89488-17-3 

ఒకానొకప్పటి బాల్యవివాహాల బంధిఖానాల నుండి కందుకూరి స్త్రీ స్వేచ్ఛకు, విముక్తికి మార్గం వేశాడు. ఆ తరువాత గుడిపాటి వెంకటాచలం స్త్రీకి లైంగిక స్వాతంత్ర్యం, వివాహం చేసుకోవడానికి స్వేచ్ఛ ఉండాలని చాటుతూ రచనలు చేశారు. ముప్పాళ్ళ రంగనాయకమ్మ రచనల ద్వారా స్త్రీ స్వేచ్ఛకు, దీనికి సంబంధించిన ఆలోచనకు గట్టి పునాది పడింది. అభ్యుదయ కవిత్వంలోను, విప్లవ కవిత్వంలోనూ స్త్రీకి సముచిత స్థానం లభించింది కవయిత్రులు, రచయిత్రులు, కుడా క్రొత్త క్రొత్త భావాలతో ముందుకు వచ్చి స్త్రీకి సముచిత స్థానం కల్పిస్తూ రచనలు చేసారు. విప్లవ పోరాటాల్లో స్త్రీలు కుడా స్వయంగా పాల్గొన్నారు. తెన్నేటి లత, రంగనాయకమ్మ, వాసిరెడ్డి సీతాదేవి, మల్లాది సుబ్బమ్మ మొదలైనవారు రచనలద్వారా కొత్తభావాల్ని ఆలోచనల్ని రేకిత్తించారు.1975-85 మధ్య కాలాన్ని ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ మహిళాదశాబ్దంగా ప్రకటించింది. యిన్ని కారణాలవలన పాశ్చాత్య దేశాల్లోని 'ఫెమినిజం' తెలుగులో స్త్రీవాదంగా మారింది

**III. స్త్రీవాదం-అంశములు:**

1. పితృ స్వామ్య సమాజంలో స్త్రీ అణచివేతకు గురవుతుంది
2. పురుషాధిక్యత నశించాలి.
3. లైంగికత్వం, సంతోనోత్పత్తి,ఇంటి చాకిరి సామాజిక సమస్యలుగా గుర్తించడం.
4. అన్ని రంగాల్లో స్త్రీ సమాన హక్కును, స్వేచ్చను కోరుతుంది
5. నైతిక ధర్మాల, మతాచారాల మత్తులో పడిపో కూడదు.
6. శారీరిక ఇబ్బందులకు, ఆర్ధిక ఇబ్బందులకు వివాహ బంధాలు, సమాజం కారణం.
7. స్త్రీ శరీరం,శరీర ధర్మాలు విశృంఖలత్వం కాదు.

**IV.స్త్రీవాద కవితలు:**

**1-విమల.నీలి మేఘాలు**

1972లోనే ఓల్గా 'ప్రతిస్త్రీ ఒక నిర్మల కావాలి' అనేస్త్రీ వాద కవిత రాయడం గమన్హారం. అప్పటికే యింత తీవ్రంగా రాయడం వల్లబహుశా మొదటిస్త్రీ వాద కవితగా దీనినే పేర్కొనవలసి వుంటుంది.

**అందమైనదోపిడీకి**
**పవిత్రమైన హింసకూ**
**న్యాయమైనదాస్యానికీ**
**బలైపోయిననేను**
**భారత స్త్రీని**

అంటూ కవిత ఆరంభించింది. దీనిలో ఓ రకంగా దోపిడీకి, హింసకు, దాస్యానికి బలైపో యానంటూ నినదించి, కవితను ఇలా ముగిస్తు ంది

కానీ రేపు

**నేను ప్రతివ్రతామ తల్లిని కాను**

**ప్రబంధ కన్యను కాను**

**పంచదార చిలకను కాను**

**ఫ్యాషన్ పరేడ్ బొ మ్మను కాను**

**పసిపాపల చంపే పాపిని కాను**

**పంచాది నిర్మల వారసురాలిని**

అని అనటంలో సామాజిక విప్లవం, తిరుగుబాటు కనిపిస్తు ంది. యిన్నాళ్ళు జిగినవన్నీ ఒకటని, ముందుంది ముసళ్ళపండగ అంటూ మీరే చూస్తా రని చూడబో యే విశ్వరూపాన్ని చెప్పకనే చెప్పింది రచయిత్రి.

**2.సావిత్రి-బందిపోట్లు :**

ఆయా వారపత్రికలలో ఈ స్త్రీ వాద రచయిత్రి చాలా కవితలు రాసారు. వ్రా యటంలో టెక్నిక్ ఈమెకు తెలుసు. ఈ బదిపో ట్లు కవిత 1984 ఆంధ్ర జ్యోతి వారపత్రికలో వచ్చింది. అల్పాక్షరాల్లో అనల్పార్థ రచనగా చెప్పబడిన కవితని దీనినిఅనొచ్చేమో!

**పాఠం ఒప్పచెప్పకపోతేపెళ్లి చేస్తా నని**

**పంతులు గారన్నప్పుడే భయమేసింది**

**ఆఫీసులో నా మొగుడున్నాడు**

**అవసరమొచ్చి నా సెలవివ్వండని**

**అన్నయ అన్నప్పుడే అనుమానమేసింది**

**వాడికేం మగమహారాజని**

**ఆడా మగా వాగినప్పుడే అర్థమైపో యింది**

**పెళ్ళంటే పెద్దశిక్ష అని**

**మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని**

మగవాని ఆధిపత్యాన్ని, అధికార దర్పాన్ని నిరసిస్తూ దగాపడుతున్న స్త్రీ అమాయకత్వాన్ని, మొహమాటపు తనాన్ని వ్యంగ్యంగా నిరసించింది కవయిత్రి ఈ కవితలో.

**3.కొండేపూడి నిర్మలలేబర్ రూమ్:**

ఉన్నది ఉన్నట్టు గా నిర్మొహమాటంగా చెప్పే కవయిత్రి. భావాన్ని కరవాలంగా చేసిసామాజిక సమస్యలపెముఖ్యంగా స్త్రీ సమస్యలపెఎక్కుపెట్టే కవయిత్రిఈమెఅమ్మ బిడ్డకు జన్మనిచ్చే సమయాన్ని, సందర్భాన్ని, పరిసరాల్ని వర్ణించే తీరు ఇది-

ISBN No-978-93-89488-17-3

కాళ్ళనలా ఎడంచేసి
దీనాతి దీనంగా
నీచాతి నీచంగా
ఒక హింసాతల పరాకాష్టోసం
ఎదురు చుడ్డమంటే
రైలు పట్టా మీద నాణెం విస్తరించినంత బాధ
కళను చెక్కుతున్న రంపం కిందపో ట్టు లా
ఉండ చుట్టు కున్న బాధ
అప్పుడే ఏమైంది ఉదృతి కొద్దీ విముక్తి
ముల్లు కు గుచ్చి నిప్పులో కాలుస్తు న్న చేప
యిలాగేఏడుస్తు ందా?

**4.పాటిబండ్ల రజనిఅబార్షన్ స్టేట్మెంట్**

ఈమె కలం నుండి చాలా కవితలు జాలువారాయి.ఈ కవిత అప్పటి కాలం లో ఒక సంచలనం. ఈ కవితలో చివరి ప్రస్తా నం గుండెల్ని పిండ్తా యి

అయ్యో! పాలింకి పో వడానికి
మనసింకి పో వడానికి
మాత్రలుంటే ఎంత బావుండు

చాలా సుదీర్ఘంగా ఆలోచింపచేయదగిన కవితలు ఈమెరాసారు. స్త్రీ వాద కవితల్లో అమ్మ గొప్పదనం గురించిఅమ్మ పడే అవస్తలు గురించిశక్తివంతంగా వ్రా యడమే కాక పురుషులలో పరివర్తన కలిగేలా చేసేన కవితలున్నాయి.

**5.జయప్రభవామనుడి మూడో పాదం :**

స్త్రీ వాద కవయిత్ర ల్లో ప్రసిద్ధ రాలు జయప్రభ. పలు స్త్రీ వాద కవితా సంపుటాలు వెలువరించారు. కవిత్వంలో గొప్పతనమేమిటోఈమె కవితల్ని పరిశీలిస్తే యిట్టే తెలిసిపో తుంది

రెండు కళ్ళ నుంచిచూపులు
సూదుల్లావచ్చి మాంసపు ముద్దలపై
విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటాయి

అని పురుషుని వెగటుచూపుల్ని, పైశాచికత్వాన్ని, సంస్కారహీనతను చాల స్పష్టంగా వ్యక్తం చేసింది.

పైట కొంగును చూస్తే
నాకెందుకో
పాతివ్రత్యం గుర్తొ స్తుంది

భుజాల నించి కిందికి వేలాడే

గుదిబండలా

అదెప్పుడూ నా స్వేచ్ఛని హరిస్తూ నే ఉంటుంది

నన్ను నిటారుగా నిలవనియ్యక

పైగా నా గుండెలపై తన అంచుల చేతులాన్చి

నన్ను వంగ దీయాలని చూస్తు ంది

నాకు అలవాటులేని సిగ్గు ను కప్పుతుంది

అందుకని-పైటను తగలెయ్యాలి

అనే కవిత కుడా పెను సంచలనంగా చెప్పవచ్చు. యిది అప్పట్లో చాలా వివాదాస్పదమైంది.

**6.విమల-వంటిల్లు :**

ఈమె ప్రతిశీల స్త్రీ భావాలను పుణికిపుచ్చుకుంది విద్యార్ధి దశ నుండే ఈమె కవితలు రాసింది. వంటిల్లుమాయాబజారు వంటిదని, బాల్యం దాటే సమయంలో అక్కడ తానూ స్త్రీగా తీర్చి దిద్దటం మొదలయ్యింది అంటుంది కవయిత్రి. ఆమె అమ్మ, అమ్మమ్మ కూడా ఆ వంటింటిలోనే స్త్రీలు అయ్యారని అంటుంది.

ఈ వంటిల్లొక వదలని మోహమై

నా బాల్యాన్నంతా చుట్టేసుకుంది

ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి

యింకా గిన్నెలపై పేర్లు మాత్రం నా భర్తవే

చివరకు నా కలలలోను వంటిల్లే

మల్లె పువ్వులొనూ పోపువాసనలే

అని అంటూ జీవితమంతా వంటింట్లో మమేకమైపోతుందని నిరాశాభావాన్ని వ్యక్తం చేసింది. చివరకు కడుపు రగిలి పోయిఈ వంటిల్లను ధ్వంసయేద్దాం రండిఅని స్త్రీ సమాజానికిపిలుపునిచ్చింది,కాదు ఎలుగెత్తింది

**ముగింపు :**

స్త్రీ వాద కవిత్వంలో ప్రధాన వస్తు వు శారీరిక స్పృహగా,మాతృత్వంగా, వివాహ వ్యవస్తగా, రచయిత్రిగా, లైంగిక వివక్షగా, సామాజిక జీవనంగా, కుటుంబాల్లో హింసగాతిరుగుబాటు చైతన్యంగా, ప్రపంచీకరణగా పలురూపాల్లోఈ కవిత్వం విరాజిల్లింది స్త్రీవాద సాహిత్యంలో స్త్రీవాద కవిత్వాన్ని స్త్రీలు మాత్రమే కాకుండా పురుషులు కుడా రాసారు. ఆచార్య ఎన్.గోపి, ఆచార్య ఎండ్లూరి సుధాకర్, భగవాన్ మొ|| కవులు కూడా స్త్రీ వాద కవిత్వం వ్రాసారు. స్త్రీ జనోద్ధరణధ్యేయంగా అందరూ నేడు పాటు పడాల్సిన అవసరముంది.

ఎందుకంటే –స్త్రీ ఒక వ్యక్తికాదు.ఒక శక్తి

ISBN No-978-93-89488-17-3 

స్త్రీ మాతృమూర్తే కాదు,మానవతామూర్తి కూడా .

**<u>ఆధార గ్రంథాలు:</u>**


1. ఆధునిక తెలుగు సామాజిక కవితా ఉద్యమాలు – ఆచార్య కెరామకోటిశాస్త్రి
2. కవితాతత్త్వవిచారము -సి.ఆర్.రెడ్డి
3. తెలుగులో స్త్రీల సాహిత్యం -ఆచార్య కాత్యాయినీ విద్మహే
4. భావకవిత్వంలో స్త్రీ -డా|| జయప్రభ
5. తెలుగు సాహిత్య విమర్శ –సిద్ధా ంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
6. తెలుగు సాహిత్య చరిత్ర -డా||ద్వా.నా.శాస్త్రి


ISBN No-978-93-89488-17-3

# అత్యాచారాలపై అక్షరపోరాటం నవల - సమాలోచన

పత్రసమర్పణ: డా. ఉడుము ఝాన్సీ, తెలుగు అధ్యాపకులు, రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, నూజివీడు ప్రాంగణం,

కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. చరవాణి 8096405070.

నవల తెలుగు లో తొలి పరిశోధనాత్మక నవల. ఈ నవల రచయిత మొండెపు ప్రసాద్. ఈయన వృత్తిరీత్యా ఇండియన్ రెవిన్యూ సర్వీస్‌కి చెందిన ఉన్నత ఉద్యోగం చేస్తున్నప్పటికీ... ప్రవృత్తి రీత్యా మంచి రచయిత. ఈ నవల స్వాతి, విశాలభారతి మాసపత్రికలలో సీరియల్‌గా ప్రచురించబడింది. ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారు ఈ నవలను ధారావాహికంగా ప్రసారం చేశారు.

కొంతమంది పురుషులు స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు చేస్తారు? వారు అలాచేయడానికి ప్రేరేపించే పరిస్థితులు ఏమిటి? వాళ్ల ఆలోచనలు ఎందుకలా వుంటాయి? వాళ్లు కొన్ని పరిస్థితుల్లో అలా చేస్తారా? లేకా పదేపదే అత్యాచారాలు చేస్తుంటారా? అనే విషయాల గురించి ఇద్దరు పరిశోధక విద్యార్థుల పరిశోధనే ఈ అత్యాచారాలపై అక్షరపోరాటం నవల.

ఈ నవలలో మొత్తం 18 అధ్యాయాలున్నాయి. ఒక్కొక్క అధ్యాయంలో ఒక్కొక్క రకమైన అత్యాచారం గురించి వివరించడం జరిగింది. అధ్యాయం 1 ఫ అనిత, భరత్. ఆంధ్రా యూనివర్సిటీలో సోషియాలజీలో రీసర్చ్ చేస్తుంటారు. వీరు మంచి స్నేహితులు. వైజాగ్ వుమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీవారు స్త్రీలపై జరిగే అత్యాచారలను ఎదుర్కోవడం ఎలా అనే విషయం మీద సమావేశం ఏర్పాటు చేస్తారు. అనిత ఆ సమావేశానికి హాజరై తనకున్న సందేహాలను నివృత్తి చేసుకొని, అక్కడున్న మహిళలనుద్దేశించి మాట్లాడుతుంది. స్త్రీల సమస్యల గురించి స్త్రీలొక్కరే మాట్లాడటం వల్ల కలిగే ప్రయోజనం కంటే, ఆ చర్చల్లో పురుషులను కూడా చేరిస్తే మరింత ప్రయోజనం వుంటుందని వివరిస్తుంది. ఆ మాటకందరూ అంగీకారం తెలుపుతారు. ఆ సమావేశం ముగింపులో అనిత స్త్రీలపై జరిగే అత్యాచారాలపై పరిశోధన చేయాలని నిర్ణయించుకుంటుంది. ఆ అంశానికి సంబంధించిన డేటాను సమకూర్చుకొని, దానిలో భాగంగానే అత్యాచారానికి గురైన స్త్రీలు మరియు అత్యాచారం చేసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరిస్తుంది. అలా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా వ్యక్తులతో ఇంటర్‌వ్యూ తీసుకోవడానికి సన్నద్ధం అవుతుంది. ఇది మొదటి అధ్యాయంలోని ప్రధానాంశం.

రెండో అధ్యాయం- ఇన్‌సిస్ట్: ఇన్‌సిస్ట్ అంటే వివాహం సంబంధం చేసుకో తగని వారి మధ్య, రక్తసంబంధీకుల మధ్య జరిగే సెక్స్‌ని ఇన్‌సిస్ట్ అంటారు. మన దేశంలో ఇలాంటి అత్యాచారాలే ఎక్కువ. అయితే వీటిలో ఐదు శాతం మాత్రమే రికార్డులకెక్కుతున్నాయి.

భరత్, అనితలు తమ కేస్ స్టడీస్‌లో భాగంగా కోడల్ని అత్యాచారం చేసిన మామ దగ్గరికి వెళతారు. ఆ మామ పేరు నారాయణ. అతనిని అనిత ఇలా ప్రశ్నిస్తుంది. కూతురిలా చూసుకోవలసిన కోడల్ని రేప్ చేయడానికి ప్రేరేపించిన విషయాలేమిటి? అత్యాచారం చేశాక మీలో ఏమైనా అపరాధాభావం కలిగిందా... మొదలైన ప్రశ్నలడుగుతుంది. దానికతను ఆసక్తి కలిగించే విషయాలు తెలియచేస్తాడు. ఆ విషయాలు నేటితరం తెలుసుకోవలసిన అవసరం ఎంతైనావుంది. ఈ సంఘటనలో నిందితుడైన నారాయణరావుకి సహజంగానే శరీరకోరికలెక్కువ. కానీ అతని భార్య భక్తి పేరుతో అతడిని దూరంగా వుంచుతుంది. పిల్లవాడు పుట్టాక, పిల్లవాడి ఆలనాపాలనలో భర్తను మరింత దూరం పెడుతుంది. ఈ కారణాల వల్ల అతని వయసు పై బడినా, అతనిలోని కోరికలు మాత్రం అలానే వుండిపోతాయి. అవి అతడిని

కోడలిపై అత్యాచారం చేసేదాక తీసుకెళతాయి. నారాయణరావు దోషిగా మారడానికి పరోక్షంగా అతని భార్య అని చెపుతాడు. రెండవ కారణం అతని కోడలు.

అతను మొదటిసారి అత్యాచారం చేసినప్పుడు ఆమె ఎవ్వరికీ చెప్పకుండా వుండటం వల్ల, అతను అదే అవకాశంగా తీసుకొని, అనేక సార్లు అత్యాచారం చేస్తాడు. కొంతకాలానికి ఆమె ఇంట్లో చెబితే, నారాయణరావు విషయాన్ని వక్రీకరించి... 'కోడలు వేరే కాపురం పెట్టించడానికే ఇదంతా చేస్తుందని అందరినీ నమ్మిస్తాడు. అయినప్పటికీ కోడలు సరిత అతనిపై కేసు పెడుతుంది. ఆధారాలు లేకపోవడం వల్ల కోర్టు కేసు కొట్టేస్తుంది. దాంతో ఆమెను అత్తవారు పుట్టింటికి తరిమేస్తారు. ఈ కేస్ స్టడీ ద్వారా మనం రెండు విషయాలు గ్రహించవచ్చు. ఏ స్త్రీ కూడా తన భర్తను నిర్లక్ష్యం చేయకూడదు. అనితలాగా అత్యాచారం జరిగినప్పుడు మౌనంగా భరించకూడదు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.

మూడో అధ్యాయం: కామాంధుడైన గురువు: గురువు... విద్యార్థినిని ఎలా వంచించాడో తెలిపే అధ్యాయం ఇది. పదో తరగతి చదివే జ్యోతిని మాయమాటలతో లోబరచుకుంటాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే... పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనీయకుండా చేస్తానని బెదిరిస్తాడు. మూడు నెలల తరువాత ఆ అమ్మాయి గర్భవతి అయిందని తెలుసుకున్న తల్లదండ్రులు మాష్టారుని నిలదీస్తారు. అప్పుడతడు వారితో 'మీరు నామీద పోలీస్ కంప్లయింట్ ఇవ్వడం వల్ల మీకొచ్చే లాభం ఏమీ వుండదు. నన్ను జైల్లో పెట్టడం వల్ల కూడా మీ కూతురు బతుకు కూడా బాగుపడదు. మీరు ఈ విషయాన్ని ఇంతటితో వదిలేస్తే పాతిక వేలు ఇస్తాను. మీ అమ్మాయికి అబార్షన్ చేయించండి. నేనిచ్చే డబ్బులతో మీ అమ్మాయిని బాగా చదివించండి' అని చెబుతాడు. ఆ అమ్మాయి తల్లిదండ్రులు దానికి అంగీకరిస్తారు.

ఈ కేస్ స్టడీ చేసినప్పుడు ఆ మాష్టారు చాలా ఆసక్తికరమైన విషయాలు వెల్లడించాడు. ఒక్కమాటలో చెప్పాలంటే... సినిమాల ప్రభావం వల్లే తను అలా చేశానని, సినిమాల్లో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చెడ్డగా చూపించకూడదని, ఒంటరిగావున్న ఉపాధ్యాయుడి దగ్గరికి విదార్థినులు ఒంటరిగా వెళ్లకూడదని సూచించాడు.

ఈ కేస్ స్టడీ చేసే క్రమంలో అనిత ఒక స్కూల్ హెడ్ మాస్టార్ గారి దగ్గరికు వెళ్తారు. ఆయన తన అనుభవంతో చాలా ఆసక్తికరమైన విషయాలు తెలియచేస్తారు. 'నేను ఏ విద్యార్థులైతే బాగా చదవరని, ఎవరికైతే మంచి సంస్కారం, క్రమశిక్షణ, జీవితంలో ఉన్నత శిఖరాలకి చేరాలనే పట్టుదల లేవని భావించానో... వాళ్లే టీచర్లు అయ్యారు. అవి వున్నవాళ్లు ఇంటర్మీడియట్ తరువాత ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకొని డాక్టర్లు, ఇంజినీర్లు అవుతున్నారు. మిగిలిన వాళ్లు గ్రూప్ ఒన్, బి.ఎస్.ఆర్.బి వంటి కాంపిటీటివ్ పరీక్షలలో విజయాలు సాధించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. అవేవీ సాధించలేని వాళ్లు, నేర్చుకోవడానికి ఆసక్తిలేని వాళ్లు... నేర్పడాన్ని వృత్తిగా తీసుకుంటున్నారు. అటువంటి టీచర్లు ఇంతకంటే గొప్పగా ప్రవర్తిస్తారని ఎలా ఆశించగలం? అని హెడ్ మాస్టారు వివరిస్తారు.

నాలుగో అధ్యాయం: రేపిస్టు బాస్: అఫీసుల్లో వుండే ఒక బాస్, తన ఆఫీసులో వుండే అందమైన స్త్రీలను తన సెక్రటరీగా నియమించుకొని, వాళ్లను లైంగికంగా వేధిస్తూవుంటారు. ఈ అధ్యాయంలో అదే విషయాన్ని వివరించారు రచయిత.

ఒక ఆఫీసుకి బాస్ అయిన సురేష్, తన సెక్రటరీ అయిన హేమను లైంగికంగా వేదిస్తాడు. అది భరించలేక పోలీస్ కంప్లయింట్ ఇస్తుంది. కాని, ఆధారాలు లేకపోవడం, తోటి ఉద్యోగులెవ్వరూ ధైర్యం చేసి సాక్ష్యం చెప్పకపోవడంతో... కేసు కొట్టివేస్తారు. తర్వాత రోజు హేమ ఉద్యోగం పోతుంది.

ఈ కేసు స్టడీలో భాగంగా సురేష్‌ని ఇంటర్వ్యూ చేస్తే... సమాధానంగా అతను “రోజుకి పన్నెండు గంటలపైనే ఆఫీసులో పనిచేస్తుంటాను. ఆదివారాలు కూడా చేస్తాను. ఎంతో బిజీగా, ఎన్నో రకాల టార్గెట్లు, ఒత్తిడుల మధ్య పనిచేసే నాకు కూడా రిక్రియేషన్ కావాలి. అందుకే తరచుగా నా సెక్రటరీలను మారుస్తానని’ చెప్తాడు.

ఇక గణాంకాలను బట్టి చూస్తే... ప్రభుత్వ ఉద్యోగాలలో కంటే... ప్రైవేట్ కంపెనీలలో పనిచేసే స్త్రీలు ఎక్కువగా లైంగిక వేధింపులకు గురౌతున్నారని తెలుస్తోంది.

ఐదో అధ్యాయం: ఫీడోఫిల్: యుక్తవయస్సు రాని పిల్లపిల్లలతో సెక్స్‌లో పాల్గొని, తృప్తిపడే పెద్దవాళ్లని ఫీడోఫిల్ అని, ఆ రకమైన జబ్బుని ఫీడోఫీలియా అని అంటారు. ఈ కేస్ స్టడీలో ప్రకాష్ అనే అబ్బాయి తన పక్కింట్లో వుండే చిన్నారిని రేప్ చేస్తాడు. అలా అతను తరచూ చిన్న పిల్లలతో లైంగిక సంబంధం కలిగివుండేవాడు. ఆ సంఘటనలు వెలుగులోకి వచ్చిన ప్రతిసారీ... ‘తాగిన మైకంలో అలా చేశానని, ఇంకెప్పుడూ అలా చెయ్యనని, అందరికాళ్లూ పట్టుకొని, విషయం పోలీస్ కేస్ వరకు వెళ్లకుండా... ఏదోలా తప్పించుకునే వాడు’. ఈ విషయాన్ని పరిశోధించిన అనిత, భరత్‌లు ప్రకాష్ తల్లిదండ్రులకి అతనికున్న జబ్బుని వివరించడం జరుగుతుంది.

ఆరో అధ్యాయం: రేపిస్ట్ యజమాని: ఇళ్లల్లో పనిచేసే పనిమనుషులపై ఆ ఇంట్లో వుండే మగవాళ్లు ఏ విధంగా అత్యాచారం చేస్తారో వివరించబడింది. సుబద్ర ఇంట్లో పనిచేసే పనిమనిషిపై సుబద్ర భర్త అత్యాచారం చేస్తాడు. ఈ కేస్ స్టడీ చేసినప్పుడు అతడు తెలియచేసిన విషయాల్లో ముఖ్యమైనవి, పనిచేసే వారు సాధారణంగా పేదవారై వుంటారు కాబట్టి, వాళ్లు ఏదైనా గొడవచేస్తే... డబ్బులిచ్చి వాళ్లను కొనవచ్చనే అభిప్రాయం వుండటం వల్ల, తాను అత్యాచారం చేసేటప్పుడు భయపడలేదని నిర్భయంగా చెప్తాడు.

7వ అధ్యాయం: పోర్న్ సైట్ల ప్రభావంతో రేప్: చాలా మంది విద్యార్థులు పోర్న్ చూడటం వల్ల కలిగే దుష్ఫలితాలను ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. ఈ విషయంలో పిల్లల ఎడల తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రచయిత తెలియచేశారు.

8వ అధ్యాయం: నైట్ షిఫ్ట్: కాల్ సెంటర్లో నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసి, కంపెనీ బస్‌లో ఇంటికి వెళుతున్న లేడీ కొలీగ్‌ని బస్ డ్రైవర్‌కి లంచం ఇచ్చి, అతని సహకారంతో రేప్ చేసిన కామాంధుడి గురించి ఈ అధ్యాయంలో వివరించారు. ఈ కేస్ స్టడీలో నిందితుడు కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించాడు. ఒక పాపులర్ టీవీ చానల్ కాల్ సెంటర్ గురించి ప్రసారం చేసిన ప్రోగ్రాంలో... కాల్ సెంటర్లో పనిచేసే ప్రతి ఐదుగురి ఉద్యోగుల్లో ముగ్గురికి వాళ్ల కొలీగ్స్‌తో వివాహేతర సంబంధాలున్నాయని చూపించారు. ఒక ప్రముఖ వార పత్రిక ప్రచురించిన ‘రొమాన్స్ ఇన్ ఆఫీస్’ అనే ఆర్టికల్ కూడా అదే అభిప్రాయాన్ని తెలియచేసింది. ఈ ఆర్టికల్ కాల్ సెంటర్లలో మరియు మల్టీ నేషనల్ కంపెనీలలో పనిచేసే స్త్రీలు తమ భర్తల నుండి పొందలేకపోతున్న నిజమైన ప్రేమను తమ జెంట్ కొలీగ్స్ దగ్గర పొందుతున్నారని, అందువల్ల ఉద్యోగాలు చేస్తున కొందరు స్త్రీలు ఇంటువంటి వాటి పట్ల ఆసక్తి చూపిస్తున్నారని రాశారు. ఆ ఆర్టికల్ చదివిన తరువాత కూడా నాకు కూడా అలాంటి భావనే కలిగిందనే నిజాన్ని ఒప్పుకున్నాడు.

ఈ అంశాన్ని పరిశీలిస్తే... పత్రికలు ఎంత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలనే విషయం తెలుస్తోంది. అంతేకాక వాటి ప్రభావం సమాజంపై ఎంతగా మరొకసారి తేటతెల్లం అవుతోంది.

9వ అధ్యాయం: ట్రాఫికింగ్: ఒంటరిగా ప్రయాణం చేస్తున్న అమ్మాయిలను, పేద కుటుంబాలలోని అమ్మాయిలను బలవంతంగా కానీ, ఉద్యోగం, సినిమా చాన్స్, డబ్బు వంటి ఆశలు చూపిగాని... ముంబై, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకు తరలించి అక్కడ వేశ్యా గృహాలకి అమ్మేయడాన్ని ట్రాఫికింగ్ అంటారు. ఈ అధ్యాయంలో అలాంటి అమ్మాయిల గురించి వివరించారు. ఆటో డ్రైవర్ చేతిలో మోసపోయి, నలుగురి చేత అత్యాచారానికి గురైన అమ్మాయి పోలీస్ కంప్లయింట్ ఇచ్చినప్పటికీ... ఆమె ఎక్కిన ఆటో నంబర్ వివరాలు కానీ మరి ఇతర వివరాలు కానీ చెప్పలేకపోవడం వల్ల పోలీసులు నిందితులను పట్టుకోలేకపోతారు. ఈ కేస్ స్టడీ కోసం ఒక ఎస్సైని కలుస్తారు.

ఆయన అమ్మాయిలకు కొన్ని సూచనలిస్తారు. వాటిలో ప్రధానంగా... ఒంటరిగా ఆటోలో వెళ్లవలసి వస్తే ఆ ఆటో నంబర్ గుర్తుపెట్టుకోవాలి. ఆ పట్టణంలోని పోలీస్ హెల్ప్ లైన్ నంబర్లు సెల్‌ఫోన్‌లో స్టోర్ చేసుకోవాలి. స్త్రీలు మార్షల్ ఆర్ట్స్ వంటి స్వయం రక్షణ పద్ధతులు నేర్చుకోవాలి... ఇవన్నీ నేటి స్త్రీలందరూ తప్పక పాటించాల్సిన సూచనలు.

10వ అధ్యాయం: డ్రగ్ రేప్: కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి కానీ మరొక విధంగా కానీ... స్త్రీకి మత్తుమందిచ్చి, ఆమె మత్తులో వుండగానే ఆమెను రేప్ చేయడాన్ని డ్రగ్ రేప్ అంటారు. నేటి యువతరం ఈ డ్రగ్ రేప్ విషయంలో జాగ్రత్తగా వుండాలని రచయిత వివరించారు.

11వ అధ్యాయం: స్టేట్ రేప్: ప్రభుత్వం శత్రువులని, లేదా ఉద్యమకారులని మానసికంగా దెబ్బతీయడానికి ఒక పథకం ప్రకారం, పోలీసులు లేదా సైన్యం ద్వారా శత్రువులు లేదా ఉద్యమకారులకు చెందిన లేక, ఆయా ప్రాంతాల్లో నివశించే స్త్రీలని రేప్ చేయడాన్ని స్టేట్ రేప్ అంటారు. ఈ విషయాన్ని ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది.

12వ అధ్యాయం: గ్యాంగ్ రేప్: కొంతమంది పురుషులు ఒక స్త్రీని రేప్ చేయడమే గ్యాంగ్ రేప్ అంటారు. ఈ అధ్యాయంలో ఒక స్త్రీని ఆరుగురు మగవాళ్లు కలిసి గ్యాంగ్ రేప్ చేయడం, ఈ కేస్ స్టడీ అధ్యయనం చేయడం జరిగింది. నిందితులు బ్లూ ఫిల్మ్‌లు చూడటం ద్వారా మాలో ఇలాంటి ఆలోచన కలిగిందని తెలియచేస్తారు.

13వ అధ్యాయం: రేపిస్ట్ బాబా: నేటి కాలంలో బాబాల ముసుగులో జరుగుతున్న అత్యాచారాలను ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. ఎవరైనా బాబాలను నమ్మేటప్పుడు కాస్తంతా విజ్ఞతతో ఆలోచించాలని రచయిత వివరించారు.

14వ అధ్యాయం: మారిటల్ రేప్: భార్య వద్దని వారిస్తున్నా... ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా భర్త బలవంతంగా ఆమెతో సెక్స్ జరపడాన్ని మారిటల్ రేప్ అంటారు. స్త్రీలమీద జరిగే రేప్‌లలో అత్యధికం ఇవే.

15వ అధ్యాయం: అబిసీన్ కాల్స్ : ముక్కూ ముఖం తెలియని వ్యక్తులు అమ్మాయిలకు ఫోన్ చేసి, ఏవో మాయమాటలు చెప్పి, వారి వ్యక్తిగత సమాచారాన్ని రాబట్టి, తరువాత అదే సమాచారం ఉపయోగించుకొని, వారిని లైంగికంగా వేధించడాన్ని అబిసీన్ కాల్స్ అంటారు.

16వ అధ్యాయం: కాల్ గాల్‌ని రేప్ చేసిన కామాంధుడు: వ్యభిచార వృత్తిలో వున్న స్త్రీలకు కూడా ఆత్మాభిమానం వుంటుందని వివరించిన అధ్యాయం ఇది.

17వ అధ్యాయం: ప్రేమించలేదని రేప్: ప్రేమించలేదని ఒక అమ్మాయిని రేప్ చేసిన విషయాలను వివరించే అధ్యాయం ఇది.

18వ అధ్యాయం: అనిత, భరత్ ఢిల్లీ వెళ్లి... రేప్ క్రైసిస్ హెల్ప్ సెంటర్‌కి వెళ్లి, ఈ సెంటర్‌ను నడుపుతున్న వనజను కలిసి, తాము చేపట్టిన ప్రాజెక్టు గురించి వివరించి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. అంతేకాక రేప్‌కి గురైన స్త్రీలకు వనజ కొన్ని సలహాలను చెబుతారు. వాటిలో ప్రధానంగా... రేప్‌కి గురైనందుకు ఏ స్త్రీ కూడా తనను తాను నిందించుకోకూడదు. మీపై రేప్ జరగడం మీ తప్పు కాదని తెలుసుకోవాలి. అలా జరగడంలో మీ తప్పు ఎంతమాత్రమూ లేదని మీ మనసుకి పదేపదే చెప్పాలి. అలా చేయడం వల్ల మీరు మానసికంగా కృంగిపోకుండా వుంటారు.

ముగింపు: మొండెపు ప్రసాద్ గారు రాసిన ఈ నవల, ఈ అంశాలపై పరిశోధన చేసే వారికి బాటలు వేసిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 'స్త్రీలపై అత్యాచారం' అనే విషయం చాలా సున్నితమైనది అయినప్పటికీ ఈ అంశాన్ని చాలా బలంగా వ్యక్తీకరించడం జరిగింది. మన తెలుగు సాహిత్యంలో ఈ తరహా రచనలు ఏవైనా వెలువడ్డాయా? వెలువడితే... ఏ రకమైన సాహిత్యం వెలువడింది?

అనే కోణంలో అధ్యయనం చేసి, క్షేత్ర స్థాయిలో పరిశోధన చేయడానికి విద్యార్థులను పురికొల్పే విధంగా ఈ నవల వుంది.

ఈ నవలను బాధ్యత కలిగిన భావిభారత పౌరులందరూ చదవదగిన నవలగా చెప్పవచ్చు. ఎందుకంటే... నేటి సమాజంలో జరుగుతున్న అకృత్యాలను, అఘాయిత్యాలను ఈ నవల కళ్లకు కట్టినట్టు చూపించడమే కాక, ప్రజలను చైతన్య పరిచేదిగా వుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రతి స్త్రీ ఈ నవల చదవడం ద్వారా మరింత జాగరూకతతో మెలగడానికి తోడ్పడుతుంది.

# భారతంలో స్త్రీ పర్వం - గాంధారి ఫెమినిజమ్

*("మాతృత్వం కన్నా మానవత్వమే మిన్న" అని చాటిచెప్పిన స్త్రీ పర్వంలోని గాంధారి వ్యక్తిత్వం)*

**డా॥ గుంటుపల్లి గౌరి**
**తెలుగు లెక్చరర్,**
**ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల,**
**గుంటూరు**

*సర్వేత్ర సుఖినః సన్తు సర్వేసన్తు నిరామయాః*
*సర్వే భద్రాణి పశ్యన్తు మాకశ్చిద్దుఃఖమాప్నుయాత్*

అందరూ సుఖంగా ఉండాలి, అందరూ ఆరోగ్యంగా ఉండాలి అందరూ శుభానిన చూడాలి. ఏ ఒక్కనికీ దుఃఖం కలుగ కూడదు అనేది భారతీయుల భావన. ఈ భావాన్ని ప్రచారం చేయటానికే భారతీయ వేద, పురాణ, ఇతిహాస కావ్యాలు విశేషంగా కృషిచేశాయి. ఇతిహాసంగా ప్రసిద్ధిగన్న మహా గ్రంథం మహా భారతం. ఆసక్తికరమైన విషయం ఏమంటే మహాభారతం ప్రపంచంలోని గ్రంథాలన్నింటిలోకి గొప్పది. ఉదాహరణకు "ఇలియడ్," "ఒడెస్సీ," – అనేవి గ్రీకుల ప్రాచీన ప్రసిద్ధ వీరకావ్యాలు. మహాభారతం ఆరెండింటి కన్నా అనేక రెట్లు పెద్దది. ఈ పెద్దతనం ఒక్క పరిమాణంలోనేగాక, పాత్రచిత్రణ, భావాల వైవిధ్యంవంటి అంశాల్లో స్పష్టంగా తెలుస్తుంది.

ఉగ్రశ్రవసుడు (సూతుడు) శౌనకాది మహామునులకు భారత కథనంతా చెప్పి చివర ఇలా అంటాడు– "యది హస్తి తదన్యత్ర, యన్నే హాస్తినతత్ క్వచిత్" ఇందులో ఉన్నవే అన్నిచోట్లా ఉన్నాయి. ఇందులో లేనిది వేరే ఎచ్చటా లేదు అని ప్రచారం పొందిన మహాభారతానికి విశ్వ సాహిత్యంలోనే ప్రత్యేక స్థానం వుంది. లక్ష శ్లోకాలకు పైగా ఉన్న మహాకావ్యం మహాభారతానికి సమానమైన గ్రంథం ప్రపంచం మొత్తంమీద వేరే ఏ భాషలోనూ లేదు. ఇంత లౌకికమైన కథ, మానవ జీవితంతో పెనవేసుకుపోయిన పాత్ర చిత్రణ కూడా ఇంకే గ్రంథంలోను లేదు.

మహాభారతాన్ని వేదవ్యాస మహాముని రచించాడు. సంస్కృతంలో వేదవ్యాసుని కాలాన్ని గురించి ఎన్నో సందేహాలున్నా క్రీస్తుకు పూర్వం 1000, 1500 సంవత్సరాలకు ముందుగా రచింపబడిన గ్రంథమని పండితులు చెప్తుంటారు. మహాభారతానికి 4 వేదాల తరువాత అంతటి పవిత్రత, ప్రాముఖ్యతగల గ్రంథం అనే ప్రఖ్యాతి ఉన్నది. అందుకే దీనిని పంచమవేదం అన్నారు. మహాభారతంలో మొత్తం 18 పర్వాలున్నాయి. పండితులు దీనిని వేదాంతమని, కావ్యమని, ఇతిహాసమని, నీతిశాస్త్రమని ఎన్నో విధాలుగా ప్రశంసిస్తున్నారు. కాబట్టే వేదాల తరువాత స్థానాన్ని ఆక్రమించి పంచమవేదంగా ప్రసిద్ధి చెందింది.

మహాభారతాన్ని ఎందరో కవులు ఎన్నో భాషలలోనికి అనువాదం చేసారు. మనకు తెలుగులో ముఖ్యమైన అనువాదం నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడ అనే కవిత్రయం వారు చేసిన అనువాదం. ఇది అతి శ్రేష్టమైనది. భారతానికి భారతదేశీయ భాషలలో వచ్చిన ప్రాచీన అనువాదాలలో నన్నయ అనువాదం విశిష్టత గలది. మహాభారత కథ ప్రపంచంలోని అన్ని భాషలలోనికి అనువదించబడింది. మహాభారతం ధర్మప్రబోధితం

చేసినట్లు భారతీయులకు మరే గ్రంథం చేయలేకపోయింది. అందుకే భారతదేశంలోని ప్రతి స్థలానికి ఏదో ఒక విధంగా భారత కథతో అవినాభావ సంబంధం కలుపబడింది. ప్రపంచాన్ని ధర్మోద్దీపితం చేసి వెలుగు దివ్వెగా వెలుగుతున్న మహా భారతం, భారతీయులకే కాదు మొత్తం ప్రపంచ ప్రజలకు ధర్మ ప్రేరకమే.

పగ, ద్వేషం, ప్రతీకారం, ఈర్ష్యకు లోనైన కౌరవులు పోరుకు సిద్ధపడటం, తద్వారా కలిగిన పరిణామాలకు ఫలితంగా స్త్రీ పర్వంలో గాంధారి, కుంతి మొదలగు స్త్రీల మనఃప్రవృత్తుల చిత్రీకరణలో శోకరసం పెల్లుబికింది.

ఆంధ్ర మహాభారతం 'స్త్రీ పర్వం'లో ప్రధాన పాత్ర వహించిన గాంధారి నేటి అత్యుత్తమ న్యాయ దేవతకు ప్రతీక. భారత యుద్ధానంతరం యుద్ధ భూమిలో పడిఉన్న మానవ శరీరాలను చూసినపుడు కలిగే మనోవేదనను గురించి, ప్రతి వ్యక్తియొక్క చావుకు మూల కారణాన్ని విశ్లేషిస్తూ, కళ్ళకు కట్టినట్లు కవి 'స్త్రీ పర్వం'లో పేర్కొనటం ఒక భౌతిక వాస్తవికత. దైవం దృష్టిలో జీవులందరూ ఒకటి అని, వారు చేసిన చెడ్డపనులను బట్టి చెడు ఫలితాలను పొందక తప్పదని భావిస్తుంది గాంధారి. కురుక్షేత్ర యుద్ధానికి కారణం రాజ్యకాంక్ష అని దానికోసం కౌరవ పాండవులు కొట్టుకు చచ్చారని భారతరణాన్ని గురించిన అభిప్రాయం. కాని ఆ యుద్ధాన్ని స్త్రీల దృక్కోణం నుంచి చూసినపుడు దుర్యోధనుని 'దుర్మదం' కారణంగా యుద్ధం జరిగిందని, అన్నదమ్ముల మధ్య వారసత్వపు పోటీలో విజయం సాధించలేక వారి భార్యలపై లైంగిక హక్కును కలిగి ఉండాలను కోవడంగా భారత కథ అర్థమౌతుంది. దాని పట్ల ద్రౌపది నిరసన చూపించటమే కురుక్షేత్ర యుద్ధానికి కారణం అయింది.

కుటుంబానికే పరిమితమయినా స్త్రీలది కూడా స్పందించే హృదయం, సహజ జ్ఞానము కల మెదడు గల శరీర నిర్మాణము కలది మానవ జన్మయే కాబట్టి స్త్రీ, పురుష సంబంధాలలోని సంక్లిష్టతలకు స్త్రీలు సంఘర్షిస్తూ తమ స్పందనలను మౌనంగానూ, మాటల రూపంలోనూ, చేష్టల రూపంలోనూ వ్యక్తం చేస్తారని ఈ స్త్రీ పర్వంలోని గాంధారి కుంతి మొదలగు పాత్రల ద్వారా తెలుస్తుంది. స్త్రీకి ఎంతటి సహన శక్తి ఉన్నా పైకి ఉబికి వచ్చే మాతృత్వ మమకారాలు బాధకు గురిచేస్తాయి. అయితే ఈ స్వార్థాన్ని అధిగమించి సాటి స్త్రీల బాధలను అవగాహన చేసుకొని మాతృత్వం కంటే మహిళా న్యాయమే గొప్పదని ఋజువు చేసింది గాంధారి పాత్ర. ఇది స్త్రీ పర్వంలోని భారత రహస్యాల నగిషీ కాంతులను దర్శించి, మహిళా జనజీవన అధ్యయన దృక్పథంతో చూడగలిగినపుడే అర్థమౌతుంది.

స్త్రీ పర్వంలో పుత్ర, పౌత్ర, భాతృ, భర్తల శవాలపై పడి శోకసంద్రంలో మునిగిన స్త్రీల గుండెలలోని బాధ గాంధారి పాత్ర ముఖంగా బయటపడింది. గాంధారి ఏకకాలంలోనే దుర్యోదనుని తల్లిగా, తోటి స్త్రీల పాలిట న్యాయదేవతగా రాణించగలిగింది. స్త్రీలు న్యాయమూర్తులైతే న్యాయమైన తీర్పు ఇవ్వటానికి క్రొత్త ఒరవడిని చూపించిన పాత్ర గాంధారి.

రాజసూయ యాగానంతరం పాండవులపై అధికృతను సాధించలేని దుర్యోధనుడు ప్రతీకారంతో వారి భార్యయైన ద్రౌపది యొక్క 'లైంగికత'పై అధికారాన్ని పొందాలనుకుంటాడు. అందుకనే సభలోనికి ద్రౌపదిని తెప్పించి ఆమె భర్తల ఎదుటనే ఆమెను తన తొడపై కూర్చోమని చెపుతాడు. కులగురువులు, వృద్ధులు ఉన్న

ఆ సభలో నిర్భయంగా ఆమె లైంగికతపై వేధింపు రూపమున అధికారాన్ని, ఆధిపత్యాన్ని దుర్యోధనుడు కోరుకోవటమే కారణంగా కురుక్షేత్ర యుద్ధం జరిగిందంటే ఆశ్చర్యం కాదు.

కురుక్షేత్ర యుద్ధం పైపైకి రాజ్యకాంక్షకు సంబంధించినదిగా కనపడుతుంది. ప్రజలేకాక పెద్దలైన వ్యాసుడు, సంజయుడు, దృతరాష్ట్రుడు కూడా పాండవులకు వారి రాజ్యాన్ని దుర్యోధనుడు ఇచ్చి ఉంటే యుద్ధం జరిగేది కాదని భావిస్తారు. దృతరాష్ట్రుడు కొడుకును అలా ఒప్పించగలిగితే కౌరవనాశనం తప్పేదని భావించడం పైకి కనపడే పితృస్వామ్య రాజకీయ విషయం. స్త్రీ దృక్కోణం నుంచి చూస్తే దుర్యోధనుని 'దుర్మదం' కారణంగా యుద్ధం జరిగిందని అర్థమవుతుంది. ఇటువంటి స్వభావం గలిగిన దుర్యోధనుణ్ణి అసూయలేని మనస్సుతో చూడగలిగింది గాంధారి. అందుకే కొడుకు యుద్ధానికి వెళుతూ వినయ విధేయతలు చూపించి దీవించమని వచ్చినపుడు 'ధర్మం ఏ తలనుండు అచ్చట జయం కలుగుతుందని' చెప్పిన ధర్మమూర్తి. మాతృభావనను అధిగమించి – దుష్టాత్ముడైన దుర్యోధనుడు చచ్చిపోవడం బాధగా అనిపించలేదని, పాండవులు కౌరవులను చంపినందుకు కూడా బాధపడటం లేదని భీముడు దుర్యోధనుని నాభిక్రింద కొట్టి చంపటం, క్రూరాత్ముడైన దుశ్శాసనుని పచ్చి నెత్తురు త్రాగడం, యుద్ధ నీతికి విరుద్ధంగా చంపినందుకు సమర్థించుకొనే ప్రయత్నంలో మహిళా న్యాయంకంటే కూడా పితృస్వామ్యానికే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చిన విషయాన్ని గుర్తించక తప్పదు.

నూరుగురు కొడుకులు ఒక్కసారిగా మరణించినందుకు తల్లిగా తన మనస్సు తల్లిడిల్లుతున్న గాంధారికి భీముని మాటలలో స్ఫురించిన ద్రౌపది అవమానం గుర్తుకు రాగానే మాతృత్వం మాయమయి ధర్మదృష్టితో మహిళా న్యాయాన్ని ఆలోచింపచేసి ఆచావు 'సావదగునన్నీచునకు' అని దుర్యోధనుణ్ణి గురించి గాంధారి భావించేటట్టు చేసింది.

దుశ్శాసనుడు భీముని చేతిలో మరణించినపుడు కూడా గాంధారి తన రక్తం పంచుకు పుట్టిన కొడుకు చావుకోసం మాతృవేదన పడ్డ దానికంటే కూడా ద్రౌపది వస్త్రాపహరణ గుర్తుకు వచ్చి మహిళకు జరిగిన మానహాని ముందు మాతృభావన మటుమాయమవుతుంది. అందుకే సాటి స్త్రీకి చిన్న దుఃఖం వచ్చినా దానినుండి వారిని బయట పడవేయగల శక్తి స్త్రీలకే ఉంటుందని చెప్పవచ్చు. పుత్రుల్ని కోల్పోయిన దుఃఖంలో ఉన్న ద్రౌపదితోనూ, మనవళ్ళన కోల్పోయిన కుంతి దుఃఖంలోను గాంధారి పాలుపంచుకొని మాతృవేదనను అనుభవించిన దానికన్నా మహిళా న్యాయానికే ప్రాధాన్యత నిచ్చి, మానవత్వానికి విలువనిచ్చిన వ్యక్తిగా కనబడుతుంది గాంధారి. "స్త్రీకి స్త్రీ శత్రువు" అన్న వ్యతిరేక నినాదాన్ని పునాదులతో సహా రూపుమాపిన ఒక ఉన్నతమైన స్త్రీ మూర్తిగా దర్శనమిస్తుంది.

దుర్నీతిపరుడైన దుర్యోధనుడు ద్రౌపది విషయంలో చేసిన అవినీతి పని ఆమె హృదయాన్ని తల్లడింప జేసింది. కొడుకుపైనున్న గుడ్డి ప్రేమను తగ్గించుకొని అటువంటి కొడుకు బ్రతికి ఉండటం కంటే చావటం మేలని భావించింది. కొడుకు చావుకంటే కోడలి దుఃఖం ఆమెను ఎక్కువగా బాధపెడుతుంది. ఇక్కడ సాటి స్త్రీ దుఃఖాన్ని పంచుకోవటంతో పాటు గుడిపాటి వెంకటాచలంలాగా 'స్త్రీకి శరీరం ఉంది హృదయం ఉంది' – స్పందనలు సహజమని గ్రహించగలుగుతుంది. సైంధవుడు గాంధారి అల్లుడు 'దుస్సల' భర్త. సైంధవుడు అరణ్యంలో ద్రౌపదిని బలాత్కరించి, ఆమెను అపహరించిన నాడే అతను చచ్చిపోతే స్త్రీలు భవిష్యత్తులో

అపహరణకు గురికాకుండా ఉంటారని ఆలోచనకు వచ్చింది. అల్లుని మరణ దుఃఖం గాని దుస్సల వైధవ్యంగాని బాధను కలిగించలేదు. దీనిని బట్టి స్త్రీలను బాధించినవాడు అల్లుడైనా, కొడుకైనా ఒకేరకంగా న్యాయనిర్ణయం చేసిన గాంధారి న్యాయదేవత. దీనిని బట్టి "మగజాతి చరిత్ర సమస్తం మహిళా వేదన పరాయణత్వం" అన్న భావన స్ఫురించక మానదు.

ఒక్క గాంధారి పాత్ర పోషణ విషయంలోనే కాదు పూరాణేతిహాసాల కాలంలో సాహిత్యంలో స్త్రీశక్తి ఆవిష్కరణను రికార్డు చేయాలనుకున్న తిక్కన, ఎర్రన, పోతన, నాచన సోమనలకు గల హృదయ స్పృహ ప్రపంచ సాహిత్య చరిత్రలోని స్త్రీల సాధికారికతకు అగ్రతాంబూలం ఇచ్చిన ఘనత తెలుగు సంప్రదాయ సాహిత్య విమర్శకు దక్కగలిగింది. మరియు స్త్రీలు అబలలు కారు సబలలే అని వారి రచనల ద్వారా నిరూపించారు.

దుర్యోధన, దుశ్శాసన, సైంధవుడు, కీచకుడులాంటివాళ్ళు ఈ సమాజంలో ఉన్నంతకాలం స్త్రీలపై, బాలికలపై అత్యాచారాలు జరుగుతూనే ఉంటాయి. నిత్యం మనకళ్ళముందు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయ, అక్షయ, అసిఫాలాంటి ముక్కుపచ్చలారని పసికందులు బలైపోతూనే ఉన్నారు, ఉంటారు.

మహాభారతంలోని స్త్రీ పర్వంలో గాంధారి ఒక న్యాయమూర్తిగా దర్శనమిస్తుంది. నేడు స్త్రీలపై బాలికలపై జరుగుతున్న లైంగిక హింసకు, నేరాలకు తగిన శిక్ష వేయగలిగే హృదయం, చైతన్యం ఉన్న మహిళా న్యాయవాదులు, న్యాయమూర్తులు నేటి ఆధునిక కాలంలో రాగలిగితే ఈ అత్యాచారాలను అరికట్టవచ్చు. స్త్రీల విషయంలో నేరాలకు పాల్పడ్డవాడు కొడుకైనా సరే శిక్షకు గురిచేయగల హృదయం ప్రతి తల్లికీ, తండ్రికీ ఉండాలి.

స్త్రీ వాద రచయిత్రి పాటిబండ్ల రజనీగారు అధ్యాపకులు విద్యార్థినులకు –

*"కప్పల్ని కబళించే పాముల్ని గురించే కాక*
*కనుపాప' ల్నే కాటేసే రెప్పల విపరీతాన్ని కూడా*
*ఒప్పుల కుప్ప వయసప్పట్నుంచే హెచ్చరించండి"* అన్నారు

అంతేగాక ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న పరిస్థితుల్ని, స్థితిగతుల్ని వాటిని ఎదుర్కొనే ధైర్యసాహసాలను నేర్పే పాఠ్యాంశాల్ని సిలబస్‌లో చేర్చాలనే అభిప్రాయాన్ని కూడా ఆమె వ్యక్తం చేశారు.

# తెలుగు సాహిత్యంలో స్త్రీ వాద సాహిత్యం నాటి నుండి నేటి వరకు వచ్చిన పెనుమార్పులు

ముద్దాడ మురళీ, లెక్చరర్, ఎం.ఏ, తెలుగు, ఎం.ఇడి
యుజిసి (నెట్), ఎ.పి. సెట్, గురజాడ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్
మున్సబుపేట, శ్రీకాకుళం. – 532001.
సెల్: 9502294186, muddadamurali9@gmail.com

---

**ఉపోద్ఘాతం:**

స్త్రీ అంటే అలుపెరగని జీవన యాత్ర – అడుగడుగునా దర్శనిమిచ్చే అమ్మపాత్ర.
సమస్త మానవసృష్టికి నిజరూపం – వెలకట్టలేని స్త్రీమూర్తి స్థానం అపురూపం

అనురాగ, ఆప్యాయతలకు నిలయం – ఆమె అడుగుపెట్టిన చోట కోలువుతీరిన ఆలయం
కల్మషములేని దేవతామూర్తి – స్వార్ధమనే అర్ధం తెలియని అమృత మూర్తి

మానవత్వం మూర్తి భవించిన నిండు విగ్రహం – మతతత్త్వపు విభేదాలు చూడని ఆమె ఔన్నత్యం శిఖరాగ్రం
మంచిన పంచే మనసే ఆమెకు ఆధారం – వంచన పనులకు సుదూర తీరం
సకల సమస్యల పరిష్కారపు ఊత – మగవాడి విజయానికి మరుపురాని చేయూత

నరకాసుర మరణమే అందుకు నిదర్శనం – శ్రీకృష్ణుని గెలుపే ఇందుకు ప్రత్యక్ష ప్రదర్శనం
సకల మానవ కోటి మెచ్చుకుందాం ఆమె నిగ్రహాన్ని – మనము నిలుపుకుందాం ఆ మహిళా మూర్తి విగ్రహాన్ని

ఈ రోజు మన ముందున్న పెను సవాళ్ళు రెండు ప్రపంచీకరణ పురికొల్పుతున్న అభివృద్ధి నమూనా, రెండోది అతివాద మతోన్మాది ధోరణి. మొదటిది మొత్తం పేద ప్రజలని పిజ్జాలుగా, బర్గర్లుగా మార్చుకొని మింగేయడం అభివృద్ధి పేరిట కడతామనే భ్రమింపజేసే ప్రాజక్టులు. స్పెషల్ ఎకనామిక్ జోనులు కుమ్మరిస్తున్నా, కనక రాసులలో హఠాత్తుగా ధనవంతులౌవుతున్న వాళ్ళు ప్రదర్శిస్తున్న వల్గారిటి ఆఫ్ హెల్త్ పోగుపడుతున్న సంపద వికృతి రూపం. మరొ ప్రక్క పేద ప్రజల్ని ఆత్మ గౌరవం లేని వాళ్ళుగా తయారుచేసి కుప్పలు తెప్పలు గా వస్తున్న ప్రభుత్వ పథకాలు విశ్లేషణాత్మకంగా రచనలోకి జొప్పించాల్సిన అవసరం చాలా ఉంది.

రెండోది అతివాద మతోన్మాదం. ఏ మతమైనా కానీయండి దీనిని అడుగకపోతు దాని కొరడా మొదటిగా తాకేది స్త్రీలనే. స్త్రీలు చదువుకోవాలా? వద్దా? ఉద్యోగాలు చెయ్యాలా వద్దా? బయట తిరగాలా వద్దా? ఎలా మాట్లాడాలి, ఏమి రాయాలి, ఏమి రాయకూడదు, ఏ బొమ్మగీయాలి, ఎంతమంది పిల్లల్ని కనాలి. వీటిన్నంటిమీద తీర్పులు చెప్పడానికి పర్మానాలు జారీచేయడానికి తయారయ్యే అతివాద మతోన్మాద ప్రమాదాల్ని మనం తప్పనిసరిగా జాగురూకతతో అర్ధం చేసుకోవాలి. దాని కుతంత్ర తీర్మానాలను ఎదుర్కొనే ఆయుధాలను సిద్ధం చేసుకోవాలి. ఆ దిశగా రచనలు రావాలి.

వందేళ్ళ తెలుగు సాహిత్యాన్ని తీసుకొని అప్పటి నుండి తెలుగుసాహిత్యం గమనాన్ని పరికిస్తే 110 సంవత్సరాల పూర్వమే ఒక స్త్రీ తెలుగు సాహిత్యంలో పలు ప్రక్రియలో ఆద్యురాలుగా నిలిచింది. తెలుగులో తొలి కథ రాసి తొలిసారి స్త్రీల చరిత్రను గ్రంథస్తం చేసి మొట్ట మొదటి సారి స్త్రీల సంఘాలను సమాజాలను స్థాపించిన వారిలో స్త్రీ వాద కవులు ప్రముఖంగా చెప్పుకోవచ్చు. ఎవరి మనసు ఒప్పుకున్నా, ఎవరి మనసు నొచ్చుకున్నా చరిత్ర చరిత్రే. దాన్ని వక్రీకరించడం ఇంక ఎంతమాత్రం కుదరదు. మహాకవి గురజాడ అశించి నట్లు మన చరిత్ర తిరగరాయడం మొదలు పెట్టాం. మనకు తెలియని మన చరిత్రని మనకు తెలియకుండా ముసుగేసి, దాచేసిన చరిత్రను మనం తప్పకుండా మొదలుపెట్టాం. స్త్రీవాద దృష్టికోనంతో మనం తవ్వుతుంటే మట్టిగడ్డలుగానో మసిబొగ్గుగానో ప్రక్కనపారేసిన నవ్రజపు తూనకలాంటి అనేకమైన స్త్రీ వాద కవులు వెలుగులోకి వస్తున్నారు.

ISBN No-978-93-89488-17-3 

ఆడంబరం లేదు, అట్టహాసం లేదు, ఈ భారతీయ గడ్డమీద సుస్థిరమైన, సాహసోపేతమైన, అద్వితీయమైన, మహోన్నతమైనటు వంటి స్త్రీ జనద్దరణకు కాపాడుట కోసం అనేక రచనలు వెలువడ్డాయి. 70వ దశకంలో అంతర్జాతీయంగా విస్తృత స్థాయిలో మొదలై స్త్రీ ఉద్యమం భారతదేశంలోని ప్రవేశించి 1975ని అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించబడింది. స్త్రీలు అంశాలెన్నో ప్రధాన స్రవంతి చర్చల్లో భాగమయ్యాయి. ఈ పరిణామాలు అనివార్యంగా తెలుగు సాహిత్యాన్ని తద్వారా తెలుగు సమాజాన్ని ఒక ఉప్పెనిలా తాకాయాని చెప్పుకోవచ్చు. తెలుగు సాహిత్య చరిత్ర మొత్తమును ఏ దశాబ్ధములోనూ కనబడనంతమంది స్త్రీలు స్త్రీవాద స్ఫూర్తితో స్త్రీల ఉద్యమాల ప్రేరణతో పెద్దఎత్తున సాహిత్యములోకి దూసుకొచ్చారు.

ఉద్వేగాలు అతి తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు ఆ ఉద్రేకం కవిత్వంలోనే గాఢంగా ఆవిష్కృతముతుందని నిరూపిస్తూ వందల సంఖ్యల్లో స్త్రీలు కవిత్వం రాయడం మొదలుపెట్టారు. ఆ కవిత్వమంతా నీలిమేఘాలుగా గురిచూసి పాడే పాటగా ప్రచురుణ రూపం దాల్చింది. వందలాది కవిత్వ సంకలనాలు వెలువడ్డాయి.

"బందిపోట్లు " కవితతో సావిత్రి తెలుగు సాహిత్యాన్ని ఒక కుదుపు కుదిపింది. 1984లో సావిత్రి "బందిపోట్లు" అనే కవిత రాసింది. స్త్రీయొక్క ఔన్నత్యాన్ని తెలియజేస్తూ స్త్రీ పడే కష్టాలను తెలియజేసింది.

పాటం అప్పజెప్పకపోతే పెళ్ళి చేస్తానని
పంతులుగారన్నప్పుడే భయమేసింది.
ఆఫీసులో నా మొగుడున్నాడని
అవసరం వచ్చినా సెలవు ఇవ్వడని
అన్నయ్య అన్నప్పుడే అనుమానమేసింది.
వాడికేం? మగమహారాజ్.

పై కవితలో సావిత్రిగారు స్త్రీవాద సాహిత్య గొప్పతనాన్ని తెలియజేసింది.
అప్పటి వరకు సాహిత్యంలో అంతరాని వస్తువుగా ఉండి పురుషుని కంటికి ఆనని అన్ని వస్తువులను తీసుకొని స్త్రీలు కవితులుగా అల్లారు.

పెళ్ళంటే పెద్ద శిక్ష అని
మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని
మమ్మల్ని విభజించి పాలిస్తుందని!

పైటను తెగెయ్యాలంటూ జయప్రభ స్త్రీ వాద సాహిత్యాన్ని పతాకస్థాయికి తీసుకువెళ్ళింది.

స్త్రీ వాద కవిత్వంలో విమల రాసిన "వంటిల్లూ" సౌందర్యాత్మక హింస అన్న కవితలు రెండు కూడా చాలా ముఖ్యంగా చెప్పవలసిందిగా.

పాడిపంటలు రజని, ఘంటసాల నిర్మల, మందవరపు హైమావతి, శిలాలోలిత, మహెజబీన్, షాజహానా లాంటి ఎందరో కవయిత్రులు అద్భుతమైన స్త్రీ వాద కవితలు వ్రాసారు. కొండేపూడి నిర్మల, "లేబర్‌రూం కవిత"లో ప్రపంచములోని నరకమో, నరకము లోని ప్రపంచమో త్రీడి లో చూస్తున్నట్టు ఉంటుంది. లేబర్ రూంలో అడుగు పెడితే చాలు బల్ల కొక బాధల నాది. ఈ కవితలో కొండేపూడినిర్మల గారు స్రీలు యొక్క కష్టాలను తెలియజేసింది. మాతృవేదన గురించి, "రైలు పట్టాల మీద నాణేం విస్తరించినంత వేదన" గా చెప్పడం జరిగింది. స్త్రీ అంటే శరీరం మాత్రమే చూసే పితృస్వామ్య సంస్కృతిని దిక్కరిస్తూ, తిరుగుబాటు బావుటా నెగరవేస్తూ, 80వ దశకంలో స్త్రీవాద కవయిత్రులు స్త్రీలను అణచివుంచే అధికారం చలాయించే పురుషాధిక్య భావజాలాన్ని తిరస్కరిస్తూ గొప్ప కవిత్వం రాసారు. ఇంకా రాస్తూనే ఉన్నారు.

ఒక దశలో వరద గోదావరిలా తెలుగు సాహిత్యాన్ని ముంచెత్తిన స్త్రీ వాద కవిత్వం ఉధృతి తగ్గి కుదురుకుని నిదానంగా నలుదిక్కులా పారుతూ కథల్లోకి, నవల్లోకి వేషాల్లోకి ప్రవహించింది. స్త్రీ వాదం అన్ని సాహిత్య ప్రక్రియల్లోకి విస్తరించింది. ఏ ఉద్యమైనా ఉధృతంగా మొదలౌతుంది. ఆ ఒరవడిలో చెత్తంతా కడిగేస్తుంది. ఉధృతి తగ్గినప్పుడు కూడా తన ఉనికిని కోల్పోకుండా నిదానంగా ప్రవహిస్తునే ఉంటుంది. స్త్రీ వాదం దీనికి మినహాయింపు కాదు. 80లో కవితారూపంలో ఉరకలెత్తిని స్త్రీ వాదం 90లో నాటికి కథలోకి ప్రవేశించింది.

జాతిప్రగతికి దిక్సూచిలా

విజ్ఞాన సంస్కరణ సవ్యసాచిలా

అమ్మలాలన, నాన్న పాలనలా

అలుపెరగని జీవన యాత్రలా

అనురాగ ఆప్యాయతలకు నిలయంలా

స్త్రీవాద సాహిత్యం 1990 దశకంనాటికి తెలుగు సమాజంలో అనేక మార్పులు సంభవించాయి. ఎనభైలలో పితృసామ్యాన్ని పురుషాధిపత్యాన్ని సవాల్ చేస్తూ వచ్చిన నాటికి తొంభైలలోని నూతన సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ నేపద్యంలేదు. స్త్రీల అణచివేతల చుట్టూ ఆడపిల్లగా పుట్టే స్త్రీలుగా తయారుచేయబడే క్రమంచుట్టూ కుటుంబాల్లోని అసమసంబంధాల చుట్టూ తెలుగు సమాజంపై పెను సవాళ్లు విసిరిన ప్రపంచీకరణ విద్వాంశాన్ని రచయిత్రులు కథలుగా మలచడంలో సఫలమయ్యారు.

గ్లోబలైజేషన్ నేపథ్యంలో అనేక వందల కథలు వెలువడ్డాయి. పి.సత్యవతి, కుప్పిలి పద్మ, నల్లూరి రుక్మిణి, లాంటి కథకలు ఎన్నో అద్భుతమైన కథలు వ్రాసారు.

ఈ మూడు దశాబ్దాలలో జరిగిన పరిణామాలను వస్తువుగా స్వీకరిస్తూ పెద్ద కాన్వాసుతో నవలలు వ్రాయవలసిఉన్నది. నిజానికి ఈ రోజు వ్రాస్తున్న రచయిత్రలకు, రచయితులకు వస్తువులకు లోటు లేదు. ఎన్నో అంశాలు ఎంతో తీవ్రతతో మనముందు ఉన్నాయి. ఎన్నో దశాబ్దాలుగా కొనసాగుతూ వారసత్వంగా వస్తున్న తీవ్ర సమస్యలు మనముందు ఉన్నాయి. ఇదిగో ఈసమస్య పరిష్కారమయ్యింది. దీని గురించి మనం రాయక్కర్లేదు. అనేలా ఏదీ లేదు.

**ముగింపు:**

చివరగా స్త్రీవాదం పనైపోయింది. నీరస పడిపోయింది. అనే విమర్శకు సమాధానం చెప్పి ముగిస్తాను. ఇది వివక్షతతో అక్కసుతో చేసే విమర్శగానే మనం కొట్టి పారేయాలి. నిజానికి తెలుగునాట ప్రజాస్వామిక పోరాటాలకు అనువైన వాతావరణాన్ని అస్తిత్వ ఉద్యమాలకు సరియైన బాటలేసింది స్త్రీ వాదమే. స్త్రీ వాదములోంచి దళిత వాదం. మైనార్టీ వాదం, బహుజనుల వాదం బలంగా ముందుకొచ్చాయి. స్త్రీలు స్త్రీవాద దృష్టికోనంతో మైనార్టీలు తమదైన గొంతుకుతో, బహుజనులు తమ తమ ప్రత్యేక కోనాలతో అద్భుతమైన రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసారు. తెలుగు సాహిత్యం మీద బలమైన ముద్రవేసిన స్త్రీవాదం సాహిత్యంతోనే అయిపోయిందను కోవడం వెర్రితనమే అవుతుంది. ఎందుకంటే స్త్రీవాదం చదువులో పాటం అయింది. పాలనలో చట్టమైంది, అంతర్జాతీయ ఒప్పందాలలో భాగమైంది. భారతదేశంలో ఎగిసిపడిన స్త్రీల ఉద్యమం వల్లనేని స్త్రీవాద రచనలు ప్రభావం ప్రభుత్వ భాషాగా మారింది. నేటి సమాజం లో స్త్రీవాద సాహిత్యం అన్ని సాహిత్యాలలో ప్రధాన భాగమయింది.

**అనుబంధ పుస్తకాలు:**

ఓల్గా రాసిన నీలిమేఘాలు. స్వేచ్ఛా నవల,

గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకం,

ఈనాడు దినపత్రిక సంచిక, సావిత్రి బందిపోట్లు కవిత

కొండేపూడి నిర్మల లేబర్‌రూం కవిత, పైటను తగలెయ్యాలంటూ రచన.

**CONTENTS**

Papers received


| S. No. | Paper Title | Author | Page Number |
|---|---|---|---|
| 1. | स्त्री सशक्तीकरण और आधुनिक हिन्दी उपन्यास। | प्रोफेसर. यस.वि.यस.यस.नारायणा राजू | 1-5 |
| 2. | इक्कीसवीं सदी की हिन्दी कविता में स्त्रीसंघर्ष । | डॉ पठान रहीम खान . | 6-12 |
| 3. | "अन्तर्वंशी"में चित्रित अप्राकृतिक यौवन संबंध । | डॉ.काकानि श्रीकृष्णा | 13-14 |
| 4. | "हिन्दी लेखिकाऔं की कहानियों में नारी का मानसिक व्दंव्द" । | डॉ.के.जानकी देवी | 15-17 |
| 5. | भीष्म सहानीकथासाहित्य में मध्यवर्गीय नारी । | आर.उदय भास्कर राव<br>डॉ.टी.साई शंकर | 18-21 |
| 6. | नारीसंघर्ष-चेतना : अब्दुल बिस्मिल्लाह की कहानियों की परिप्रेक्ष्य में । | आलपाटि. भानुप्रसाद | 22-25 |
| 7. | डॉ. सुशीला टाकभौरे की कहानियों में दलित नारी संवेदना । | डॉ. जी.विजय रत्ना कुमार | 26-27 |
| 8. | महिला सशक्तीकरण में शिक्षा की भूमिका । | डॉ. के. जास्मिन | 28-31 |
| 9. | साहित्य और  स्त्रीत्ववादी विमर्श । | डॉ. पि.शांति | 32-33 |
| 10. | हिन्दी के आधुनिक उपन्यासों में स्त्री विमर्श । | डॉ. श्रीनिवासराव बंड्ल | 34-36 |
| 11. | समकालीन कथाकर मेहरून्निसा परवेज के उपन्यास 'कोरजा' में चित्रित नारी संघर्ष चेतना । | यस. कृष्णा | 37-41 |
| 12. | महिला सशक्तीकरण में शिक्षा की भूमिका । | शेक. बाजी | 42-49 |
| 13. | नासिरा शर्मा के शाल्मली उपन्यास में पत्नी की समझौतावादी प्रवृत्ति । | के. विजय कुमारी | 50-53 |
| 14. | 'आधे-अधूरे'नाटक में स्त्री सामाजिक परिस्थितियाँ। | शेक. अनवर | 54-55 |
| 15. | समकालीन दौर में स्त्री - विमर्श की चुनौतियाँ । | डॉ .जे .आत्माराम | 56-60 |
| 16. | **कृष्णा सोबती के उपन्यासों में नारी विमर्श।** | **डॉ. के.नीरजा** | 61-63 |
| 17. | भीष्म सहानी कथा साहित्य में चित्रित नारी की सामाजिक समस्याएँ । | डॉ. टी. साईं शंकर | 64-67 |
| 18. | Feedback Form | | 68-69 |
| 19. | Empirical Analysis | | 70-71 |

# स्त्री सशक्तीकरण और  आधुनिक हिंदी उपन्यास

**Prof. S.V.S.S.Narayana Raju**
HOD of Hindi, Dean, School of Social Sciences & Humanities
Central University of Tamilnadu, Thiruvarur – 610 005
Email id profsvssnraju@gmail.com Mobile :  07418715584
Blog: drnarayanaraju.blogspot.com

स्त्री साक्षात् शक्ति है. सृष्टि के विकास क्रम में उसका महत्वपूर्ण स्थान है. वह सौंदर्य, दया, ममता, भावना, संवेदना, करुणा, क्षमा, वात्सल्य, त्याग एवं समर्पण की प्रतिमूर्ति है. इन्हीं गुणों के कारण उसे देवी कहा जाता है. “यत्र नार्यस्तु पूज्यंते रमंते तत्र देवताः”  अर्थात् जहाँ नारियों का मान सम्मान होती है,  वहाँ देवताओं का वास होता है. प्राचीन काल से लेकर वर्तमान काल तक भारतीय स्त्रियों की स्थिति में काफी उतार चढाव आए हैं. वैदिक युग में नारी का जीवन काफी उन्नत एवं परिष्कृत था. ऋग्वेद में स्त्री को यज्ञ में ब्रह्मा का स्थान ग्रहण करने योग्य बनाया है. रामायण और महाभारत काल में स्त्रियों का वर्णन विदुषियों के रूप में कम, गृहस्वामिनी के रूप में अधिक मिलता है. आधुनिक नारी बाहरी तौर पर काफी आगे पहुँची है, लेकिन जितना पहुँचना चाहिए था वहाँ तक  नहीं पहुँच पाई है. स्त्री विमर्श के युग में स्त्री की स्थिति में आये सब से महत्वपूर्ण परिवर्तन यह है कि वह पुरुष के समान ही जीवन के विभिन्न क्षेत्रों में कार्यरत है, लेकिन इसके लिए उसे भीतर और बाहर दोनों ओर से टूटना पडता है. दिन भर नौकरी करके घर लौटती है तो पारिवारिक दायित्व भी निभाना पडता है. इस संदर्भ में मैत्रेयी पुष्पा जी का वक्तव्य यह है कि

“पुरुष के लिए सबसे बडी चुनौती स्त्री ही है. उसको वश में करने के लिए वह जिंदगी भर न जाने कितने प्रयास करता है कि किसी तरह औरत के वजूद को तोड सके.” 1 पुरुषों की निगाहों में स्त्रियाँ उपेक्षिता ही रही हैं. पुरुषों ने उनके स्वतंत्र व्यक्तित्व के निर्माण के लिए कभी कोई सुविधा नहीं दी है.  जब स्त्रियाँ मानवीयता के लिए प्रतिवाद करती हैं तो उनकी स्वतंत्रता को नकारात्मक अर्थों में ही ग्रहण किया जाता है. समाज में आज भी समूचे मूल्य पुरुष द्वारा निर्मित है. क्षमा शर्मा के अनुसार “ पुरुष पचास औरतों के साथ संबंध रखकर अच्छा कहला सकता है, अपने घर लौट सकता है. स्त्री एक प्रेम करके चरित्रहीन कही जा सकती है और अफसोस यह है कि स्त्री की उस छवि को बनाने में न धर्मशास्त्र पीछे है न ही साहित्य.” 2

आज की नारी अपनी शक्ति पहचान ली है. आज वह राष्ट्र निर्माण में महत्वपूर्ण हिस्सेदारी निभा रही है. लेकिन यह संख्या अत्यल्प है.  नारियों के अधिकरों की रक्षा के लिए महान उत्तरदायित्व का निर्वाह उन प्रबुध्द स्त्रियों को करना होगा जिन्होंने समाज में अपना विशिष्ट स्थान बनाने में सफलता प्राप्त की है.  स्त्री विमर्श, स्त्री की शोषण से मुक्ति चाहता है. ताकि वह स्वतंत्र ढंग से जी सके और सोच सके. वह पूर्ण स्वाधीन हो. सामज की निर्णायक शक्ति हो. कात्ययनी के अनुसार  “स्त्री विमर्श अथवा नारीवाद  पुरुष व स्त्री के बीच नकारात्मक भेदभाव की जगह स्त्री के प्रति सकारात्मक पक्षपात की बात करता है. वस्तुतः इस रुप में देखा जाए तो स्त्री

विमर्श अपने समय और समाज के जीवन की वास्तविकताओं तथा संभावनाओं को तलाश करनेवाली दृष्टि है."3 स्त्री विमर्श के बारे में लता शर्मा कहती है कि "स्त्री विमर्श स्त्री को स्वयं को देखने – जाँचने – परखने का पर्याय है. आज तक हम अपने बारे में, अपनी आशाओं - आकांक्षों के बारे में जो कुछ भी जानते हैं, किसी संत – महात्मा विचारक – मनीषी का लिखा पडा है. हम स्वयं को अपनी ही दृष्टि से तौलने, परखने - यह नवीन आयाम है."4 स्त्री विमर्श से संबंधित मैत्रेयी पुष्पा का विचार इस प्रकार है कि "नारीवाद ही स्त्री विमर्श है, नारी की यथार्थ स्थिति के बारे में चर्चा करना ही स्त्री विमर्श है."5

स्त्री चिंतन आज विश्व चिंतन की बहस में सबसे सशक्त चिंतन इसलिए है कि इस में अरबों, करोडों स्त्रियों की दमन, अन्याय एवं उत्पीडन से मुक्ति की सोच निहित है. महिला संबंधित कानून के विशेषज्ञ और लेखक अरविंद जैन कहते हे कि "आज के समय में औरतें बदलीं, पुरुष नहीं बदले. परिवार संस्था और विवाह संस्था यथातथ है. परिवार में बहु की स्थिति बहुत ज्यादा नहीं बदली हैं. आज भी उसे संपत्ति का अधिकार नहीं है न मायके में, न ससुराल में."6

यह सर्वविदित बात है कि कोई भी रचना हो स्त्री पात्र के बिना सोच भी नहीं सकते हैं परंतु सवाल यह है कि किस प्रकार चित्रित किया है. स्त्री विमर्श के संदर्भ में विचार करते वक्त साधारणतः इन बिंदुओं के आधार पर चर्चा करते हैं. 1. स्त्री शोषण. 2. संघर्षशील स्त्री 3.परंपरागत आचार संहिता को चुनौती 4. सार्वजनिक भूमिका में स्त्री.

**स्त्री शोषण :** समकालीन हिंदी उपन्यासकारों में विचारों की परिपक्वता और गहन मानवीय संवेदना को उकेरने की कला में मैत्रेयी पुष्पा काफी चर्चित हैं. उनके उपन्यास इदन्नमम में बुंदेलखंडी बोली की लय में जीवंत और धारदार भाषा के साथ ग्रामीण समाज में उभरती स्त्री चेतना की सशक्त अभिव्यक्ति हुई है. मैत्रेयी पुष्पा ने इदन्नमम में प्रेम के माध्यम से उन भारतीय स्त्रियों को लेकर लिखा है जो पुरुष प्रधान समाज में सदियों से तरह-तरह से अधिकार वंचित और काम शोषित होती आयी है. मंदा की माँ प्रेम को भगा ले जानेवाला रतन यादव उपन्यास में कहीं प्रकट नहीं होता है. उसका सिर्फ सूचित परिचय मिलता है. प्रेम का अपहरण करनेवाला रतन यादव का एक मात्र उद्देश्य उसकी संपत्ती हथियाना है. लेकिन जब वह घर से गायब होती है तब पुरुष ही नहीं स्त्री वर्ग भी उस पर कामवासना का आरोप लगाती हैं. "अपहरन काहे. अपहरन होता बऊ का न हो जाना. जे भी तो भर ज्वानी में विधवा हुई थीं. जे कहो कि मस्तानी हती. ज्वानी की मारी. सो बिना खसम के रहाई नहीं आई.".7 एक विधवा के वेश्या या भिक्षुणी बनना इस समाज को बर्दाश्त हो सकता है. एक विधवा के सती हो जाने के लिए यह समाज मजबूर कर सकता है लेकिन दूसरा विवाह के लिए नहीं, क्योंकि परिवार की प्रतिष्ठा कानून से भी ऊपर है. इदन्नमम में कुसुमा का उदाहरण भी स्त्री शोषण की चरम सीमा है. कुसुमा गरीबी परिवार की लडकी होने के कारण छोड देते हैं. पत्नी का अधिकार उससे छीन लिए थे. लेकिन जब कुसुमा दाऊ जी की वजह से गर्भवती हुई तो उसे कुलटा कहकर पीटने का अधिकार उसने नहीं छोडा था. "खून पी जाऊँगा इस दुष्टनी का या पीट-पीट कर गाँव से बाहर कर दूँगा कुलटा को."8 इतने होने के बावजूद भी बच्चे को जन्म देती है. अंत में दाऊ जी की मृत्यु के बाद वह सफेद वस्त्र धारण कर लेती है.

**ISBN No-978-93-89488-17-3**

शाल्मली नासिरा शर्मा के बहुचर्चित उपन्यास है. शादी के बाद शाल्मली के जीवन में एक ही ध्वनि गूँजती थी कि नरेश पति है और वह पत्नी. स्वामी और दासी का संबंध शाल्मली और नरेश के बीच एक मजबूत दीवार का रूप धारण करने लगी थी. नरेश हमेशा यह वाक्य कहता था कि "तुम ठहरी एक आधुनिक विचार की महिला..... विचारों में स्वतंत्र, व्यवहार में उन्मुक्त, तुम्हारे संस्कार....."9 यह वाक्य नरेश हमेशा रटता रहता है. नरेश के यह वाक्य सनते-सुनते शाल्मली को **आधुनिक** शब्द से घृणा होने लगी थी. शाल्मली समय से पहले जीवन संघर्ष में कूद पडी थी. कम उम्र में ही कामकाजी लडकी बन चुकी थी. उम्र से ज्यादा उस में एक गंभीरता आ चुकी थी. वह नरेश को पूरी तरह समझ गयी थी. लेकिन सवाल समझने की नहीं, उसके नकारात्मक व्यक्तित्व में अपने विकास द्वार ढूँढने का था. नरेश की राय में घरेलु काम पत्नी की जिम्मेदारी है. अपने दोस्तों के लिए भोजन बनाने पर भी उस में हाथ बँटाने को नरेश तैयार नहीं होता है. उसकी दृष्टि में पत्नी हमेशा पति के नीचे रहना चाहिए. शाल्मली बुखार रहने के बावजूद भी नरेश के दोस्तों के लिए खाना बनाकर देती है. नरेश को पत्नी की बीमारी से अधिक दोस्तों की चिंता ही सताता है. सारे दोस्त जाने के बाद काम में कुछ मदद करने के लिए अनुरोध करने से वह कहता है कि "घर औरत का होता है, वह जाने. कमाना मर्द का काम है, वह मैं करता हूँ. अपने आफिस का काम में तुम्हारी सहायता लेता हूँ क्या ? ....ओ...के.. गुड नाईट."10 समस्याओं के बीच ही स्त्रियों का सफर शुरु होता है और अंत भी. आज के बदलते दौर में जीवन मूल्य बदल रहे हैं. स्त्रियों के जीवन में कुछ समस्यायें ऐसी हैं जो सामाजिक व्यवस्था से उत्पन्न हुई हैं और कुछ समस्यायें ऐसे हैं जो स्त्री होने के कारण उत्पन्न हुई हैं. ये समस्यायें पितृसत्तात्मक व्यवस्था द्वारा दी गई हैं. सामाजिक दृष्टिकोण नहीं बदलेगा तो समस्यायें बनी रहेगी.

**संघर्षशील स्त्री** : मैत्रेयी पुष्पा के समूचे कथा साहित्य में नारी अपनी अस्मिता और अस्तित्व के लिए संघर्ष करती दिखाई देती है. यह संघर्ष समाज से है, रूढियों से है, थोपी गयी परंपराओं से है और पुरुष की अहं में लिपटी मानसिकता से है. मैत्रेयी पुष्पा की नारियाँ स्वयं ही अपनी लडाई लडती हैं और पुरुष के वर्चस्व को तोडने का प्रयास करती हैं. इदन्नमम उपन्यास की नायिका मंदा अकेले ही सारे पुरुष समाज से टकराती है. अपने ऊपर हो रहे अन्याय और अत्याचार को वह चुपचाप सहन नहीं करती, अपितु उसका मुकाबला करती है. इदन्नमम में परित्यक्ता कुसुमा दाऊ जी के साथ संबंध रखना बहुत बडा कदम है. इस संबंध में कुसुम् मंदा से कहती है कि "बिन्नु यह जल निरमल है या मैला ? पवित्तर है या पाप का ? इमरत है निस ? नहीं जानते हम. तुम्हारी रामायन में लिखा भी होगा तो लिखनेवाला यह नहीं जानता है कि आदमी जब प्यासा होता है, प्यास से मर रहा होता है तो कहाँ देखता है, कहाँ सोचता है, कहाँ करता हैं कोई भेद ? कोई अंतर ?"11 कुसुमा के मन में दाऊ जी के साथ अपने संबंद को लेकर कोई अपराधबोध की भावना नहीं है. इसलिए जब वह गर्भवती होती है तब भी वह डरती नहीं है. "जैसे ही पूछा कि भाईयों का कौल खाकर बना कुसुमा, यशपाल कबहूँ नहीं आया तेरे हिरकाँय(पास)? कुसुमा भाभी ने घूँघट में से एक नजर सास को देखा, फिर सबको निहारा और सिर हिला दिया, अर्थात् नहीं, कभी नहीं."12 कुसुमा के मन में लेशमात्र भी अपराधबोध नहीं है.

पाप-पण्य, सही-गलत की परिभाषायें उसे झूठी लगती है. कुसुमा के चरित्र में संघर्षशील नारी का रूप उकेरा गया है. सूर्यबाला के प्रमुख उपन्यास यामिनी कथा स्त्री मन की तीव्र संवेदनात्मक धरातल से विकसित होती है. यामिनी का मानसिक संधर्ष इस में चित्रित किया है. यामिनी मामूली स्त्री नहीं है, वह अपने पति विश्वास से जो प्यार चाहती है वह शारीरिक से ज्यादा मानसिक है. विश्वास मानता है कि वह अपनी पत्नी की सारी ख्वगहिशें पूरी कर रहा है. इससे ज्यादा देने के लिए उसके पास कुछ भी नहीं है. यामिनी पूछती है कि "तो मेरे सबसे बडी विडंबना यही है कि मैं आपके जीवन में तब आई जब आपके पास देने लेने के लिए कुछ है ही नहीं."13 यह सुनकर विश्वास को गुस्सा आता है. उसे लगता है कि यामिनी ने उसके पुरुषत्व को चुनौती दी है. लेकिन यामिनी स्पष्ट करती है कि "सुनिए, मैं शरीर की बात नहीं कर रही. आपके शरीर ने मुझे बहुत कुछ दिया, लेकिन पुरुषत्व को सिर्फ शरीर की सीमा में बाँध कर नहीं देखती. आप भी ऐसा कर उसकी बेइज्जती मत कीजिए. पुरुषत्व की सीमा शरीर से कहीं ज्यादा भव्य होती है. मैं उसी भव्यता और ऊँचाई की बात कह रही हूँ."14 यामिनी की बात को समझने की क्षमता विश्वास में नहीं है. दोनों के संबंध में जो तनाव एवं संघर्ष को सूर्यबाला ने संवादों के जरिए व्यक्त किया है.

